20-01Pg1fV.qxd:20-01Pg1fV.qxd 1/1/02 6:37 AM Page 1

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM విశాఖపట్నం : fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

20-1-2026 మంగళవారం సంపుటి: 31 సంచిక: 349 పేజీలు: 16 వెల: 6.50




SHOWROOM: ANDHRA PRADESH: RENAULT VISAKHAPATNAM Ph: 8527240397.

20-1pg2exHMNWJQE.qxd:20-1pg2exHMNWJQE.qxd 1/1/02 6:18 AM Page 1





సోమవారం జ్యూరిచ్‌లో ప్రవాసాంధ్రులతో సిఎం చంద్రబాబు

# మాతృభూమిని మరువకండి

>> రానున్నాయి.

**పెట్టుబడుల్లో 25 శాతం ఎపికే**

ప్రజల ఆశీస్సులు, ఎన్‌ఆర్‌టీల సహకారంతో 93 శాతం స్ట్రైక్ రేట్‌తో అద్భుత విజయం సాధించామన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని తిరిగి పునర్ నిర్మించడం సాధ్యమా? అని అందరూ ఆందోళన చెందారని, కానీ 18 నెలల కాలంలో బ్రాండ్ పునరుద్ధరించి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో పని చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి విషయంలో మంత్రులు, తాను పోటీ పడి పెద్ద ఎత్తున పెట్టుబడులు సాధించామని దేశంలో వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఎపికే వచ్చాయని వివరించారు. తక్కువ ఖర్చుతో కరెంట్ ఉత్పత్తి చేసేలా పరిశ్రమలు స్థాపిస్తున్నామన్న చంద్రబాబు, తక్కువఖర్చుతో విద్యుత్ కొనుగోళ్లు చేపడుతున్నామని తెలిపారు.

**అభివృద్ధి,సంక్షేమం జోడెద్దుల బండి**

చంద్రబాబు విజన్ సాధనకు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు 18 నెలల్లో 23.50 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు జరిగాయని వెల్లడించారు. దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25.3 శాతం ఎపికి వచ్చాయన్నారు. బ్రాండ్ సిబిఎన్ వల్లే కంపెనీలు ఎపికి వస్తున్నాయని, అభివృద్ధి అంటే గుర్తుకు వచ్చేది చంద్రబాబు అని స్పష్టం చేశారు. అంతకుముందు జ్యూరిచ్ చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు విమానాశ్రయంలో స్విట్జర్లాండ్‌లోని భారత రాయబారి మృదుల్ కుమార్ స్వాగతం పలికారు. అలాగే సీఎం చంద్రబాబును సింగపూర్ దేశాధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నం, అసోం ముఖ్యమంత్రి హేమంత్ విశ్వశర్మ, ప్రపంచ బ్యాంకు గ్రూప్ ప్రెసిడెంట్ అజయ్ బంగా మర్యాద పూర్వకంగా కలిశారు. సిఎం వెంట కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉన్నారు. ముఖ్యమంత్రికి జ్యూరిచ్ విమానాశ్రయంలో తెలుగు ప్రజలు ఘన స్వాగతం పలికారు. యూరప్‌లోని 20కి పైగా దేశాల నుంచి తెలుగు ప్రజలు, ఎన్‌ఆర్‌ఐలు, టిడిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో పని చేస్తున్నాం. అభివృద్ధి విషయంలో మంత్రులు, నేను పోటీ పడ్డాం. పెద్ద ఎత్తున పెట్టుబడులు సాధించాం. దేశంలో వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయి. అలాగే దేశానికి వచ్చిన అతి పెద్ద పెట్టుబడి గూగుల్ రూపంలో ఎపికే వచ్చింది. ఆర్సెల్లార్ మిట్టల్ రూ. 1 లక్ష కోట్ల పెట్టుబడితో ఉక్కు పరిశ్రమ స్థాపిస్తున్నారు. కాకినాడలో గ్రీన్ అమోనియ ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశాను. ఏఎం గ్రీన్ సంస్థ 10 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతోంది. తక్కువ ఖర్చుతో కరెంట్ ఉత్పత్తి చేసేలా పరిశ్రమలు స్థాపిస్తున్నాం. యూరప్‌లో లిచెన్ స్టైన్ చాలా చిన్న దేశం. టెక్నాలజీని అందిపుచ్చుకోవడం వల్లే లిచెన్ స్టైన్ సంపన్న దేశంగా ఎదిగింది. అందుకే క్వాంటం, ఏఐ, స్పేస్, డ్రోన్ టెక్నాలజీ అందిపుచ్చుకుంటున్నాం. ఎలక్ట్రానిక్స్, హెల్త్ డివైసెస్, ఫార్మా రంగాల అభివృద్ధిపై రాష్ట్రం దృష్టి సారించింది. సంజీవని ప్రాజెక్టు ద్వారా ప్రజారోగ్యం మెరుగయ్యేలా చర్యలు చేపడుతున్నాం. ప్రకృతి సేద్యం ద్వారా నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఉత్పత్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. నీటి భద్రతకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రస్తుతం ఏపీ రిజర్వాయర్ల లో 958 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. ఏఐకు చిరునామాగా భారతీయులు, తెలుగువాళ్లే ఉన్నారు. దీన్ని అందిపుచ్చుకుని మరింత అభివృద్ధి సాధించాలి."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**ఒకరు ఉద్యోగం... మరొకరు వ్యాపారం..**

ఉద్యోగాలు చేసే వాళ్లుగా కాదు, ఉద్యోగాలు ఇచ్చే వాళ్లుగా తెలుగు జాతి ఎదగాలి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పెట్టాం. స్టార్టప్ కంపెనీలను ప్రోత్సహిస్తాం. ఒన్ ఫ్యామిలీఒన్ ఎంటర్ ప్రెన్యూయర్ అనేది ప్రభుత్వ విధానం. విదేశాల్లో స్థిరపడ్డ తెలుగు వాళ్లల్లో భార్యభర్త ఇద్దరూ ఉద్యోగాలు చేస్తుంటే... ఒకరు ఉద్యోగం చేయండి... మరొకరు వ్యాపారం చేయండి. ఎపిలో వ్యాపారాలకు, పరిశ్రమలకు ఎన్నో అవకాశాలు ఉన్నాయి. వ్యాపార, వాణిజ్య రంగంలోకి రావాలనుకున్న ఎన్నార్టీలకు సహకరిస్తాం. విదేశాల్లోను వ్యాపారాలు చేసుకుంటామంటే చేయండి.. ఎపిలో పెట్టుబడులు పెడతామన్నా స్వాగతిస్తాం. ఎన్నార్టీలను పారిశ్రామిక వేత్తలుగా చేయడానికి ప్రభుత్వం వైపు నుంచి సహకారం అందిస్తూ రూ. 50 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తున్నాం.వివిధ దేశాల్లో ఉన్న తెలుగు వారిని కోఆర్డినేట్ చేసి.. వారిని అభివృద్ధి చేసేలా... పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేలా లోకేష్, రామ్మోహన్ నాయుడు, టీజీ భరత్ వంటి వారు బాధ్యత తీసుకోవాలి. ఆర్థిక అసమానతలు లేని సమాజాన్ని స్థాపించాలి."అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్న తెలుగు డయాస్పోరా కార్యక్రమం ఆసాంతం ఆసక్తిగా సాగింది. ఐరోపాలోని 20 దేశాల నుంచి తెలుగు ప్రజలు తరలి వచ్చారు. డయాస్పోరా కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తెలుగు వారు వచ్చి స్థిరపడ్డారని చెబుతూ చంద్రబాబు రాష్ట్రంలోని వివిధ నియోజకవర్గాల పేర్లు ప్రస్తావించినప్పుడు సభికుల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభించింది. వివిధ దేశాలకు చెందిన ఎన్నార్టీ ప్రతినిధులు ప్లకార్డులు ప్రదర్శించారు. ప్రస్తుతం ప్లకార్డులు ప్రదర్శిస్తున్నా వచ్చే ఏడాది తన పర్యటనలో ఎన్నార్టీల అభివృద్ధి గురించి ప్లకార్డులు ప్రదర్శించాలని సీఎం సూచించారు. స్విట్జర్లాండ్ తెలుగు అసోసియేషన్ నిర్వహించిన సంక్రాంతి పోటీల్లో విజేతలకు సిఎం చంద్రబాబు బహుమతులు ప్రదానంచేశారు. కార్యక్రమం అనంతరం తెలుగు కుటుంబాలను సిఎం చంద్రబాబు ఆత్మీయంగా పలకరించారు. గోదావరి పుష్కరాలకు రావాల్సిందిగా సిఎం చంద్రబాబు తెలుగువారిని ఆహ్వానించారు.

# మిథున్ రెడ్డికి ఇడి నోటీసులు

>> జనవరి 23న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్లు జారీ చేసినట్లు వర్గాలు తెలిపాయి. ఎపి సిట్ అరెస్టు చేసిన తర్వాత మిథున్ రెడ్డి బెయిల్ పై బయటకు వచ్చారు. ఇటీవల, మాజీ ఎంపి విజయ సాయి రెడ్డికి కూడా జనవరి 22న హాజరు కావాలని దర్యాప్తు సంస్థ సమన్లు జారీ చేసింది. ఎక్సైజ్ పాలసీలో అవకతవకలు, సరఫరాదారుల బలవంతం, డిస్టిలరీలు, పంపిణీదారుల నుండి ముడుపులు వంటి వేల కోట్ల రూపాయల కుంభకోణంపై ఈ కేసు కేంద్రీకృతమై ఉంది. 2025లో జరిగిన ఈ కుంభకోణంలో మిథున్ రెడ్డి పాత్ర, ఆర్థిక సంబంధాలు ఉన్నాయని ఆరోపిస్తూ సిట్ ఆయనను అరెస్టు చేసింది. ఆయన అధికారులను ప్రభావితం చేశారని, సమావేశాల్లో పాల్గొన్నారని, రాష్ట్ర ఖజానాకు హాని కలిగించే చర్యలను నిర్దేశించారని సిట్ ఆరోపించింది. మిథున్ రెడ్డి ఒక విధాన రూపకల్పన ప్రక్రియలో భాగంగా గుర్తించబడ్డారు. దర్యాప్తులో భాగంగా కొంతమంది మద్యం సరఫరాదారులకు ప్రయోజనం చేకూర్చేందుకు ఈ ప్రక్రియను తారుమారు చేశారని సిట్ బృందం ఆరోపించింది. 2025 సెప్టెంబర్ చివరలో, దాదాపు 71 రోజుల కస్టడీ తర్వాత కోర్టు మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరు చేసింది.

# అభివృద్ధిలో ఎపి టాప్

>> తెచ్చిన పాలసీలను... పారిశ్రామిక ప్రగతి కోసం తీసుకున్న నిర్ణయాలను భారత్ అంబాసిడర్‌కు సిఎం చంద్రబాబు వివరించారు. 2025లో చేపట్టిన సిఎం చంద్రబాబు దావోస్ పర్యటన సక్సెస్ అయిందని, సుమారు రూ. 2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు సాకారమయ్యాయన్న మృదుల్ కుమార్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు...ఎన్నార్టీల భాగస్వామ్యంతో రాష్ట్రాభివృద్ధికి మరింత దోహదం చేసే విధంగా కృషి చేయాలని సిఎం విజ్ఞప్తి చేసారు. లిచ్టెన్ స్టైన్ అనే దేశంలో జరుగుతున్న ఎఐ ప్రగతికి సంబంధించిన వివరాలను సిఎంకు మృదుల్ కుమార్ వివరించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ లిచ్టెన్ స్టైన్ ఎఐ వినియోగం ప్రయోజిత అంశాలను పరిశీలిస్తామన్నారు.భేటీలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ స్విట్జర్లాండ్ దేశంలోని ఫార్మా కంపెనీలు, యూనివర్సిటీలు ఎపికి రావడానికి మీరు సహకరించగలరన్నారు. వివిధ కంపెనీలతో ఎపిని కనెక్ట్ చేసేందుకు భారత రాయబారి సహకరించాలన్నారు.వివిధ రంగాలకు చెందిన కంపెనీలకు అసరమైన మ్యాన్ పవర్ సప్లై చేసేందుకు ఎపి సన్నద్ధంగా ఉందన్నారు.యువతకు నైపుణ్యంలో శిక్షణను కల్పిస్తున్నామన్నారు.100 కేజీల బరువు మోసే డ్రోన్లు తయారు చేసే కంపెనీలు ఉన్నాయి అన్నారు.వాటిని కనెక్ట్ చేస్తాము.బీ టు బీ ద్వారా ఈ పెట్టుబడులను సాకారం చేద్దామన్నారు.

# బిజెపి సారథిగా నితిన్ నబీన్

>> ప్రతిపాదకులలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా ఉన్నారు. పార్టీ అధినేత జెపి నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీతో సహా పలువురు సీనియర్ బిజెపి నాయకులు ప్రతిపాదకులలో ఉన్నారు. షెడ్యూల్ ప్రకారం, బిజెపి జాతీయ అధ్యక్ష పదవికి నామినేషన్ల ప్రక్రియ సోమవారం మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల మధ్య పూర్తయిందని లక్ష్మణ్ చెప్పారు. "మొత్తంగా, జాతీయ అధ్యక్ష పదవికి నితిన్ నబిన్‌కు మద్దతుగా 37 సెట్ల నామినేషన్ పత్రాలు అందాయి. పరిశీలనలో, అన్ని నామినేషన్ పత్రాలు అవసరమైన ఫార్మాట్‌లో సరిగ్గా నింపబడి, చెల్లుబాటు అయ్యేవిగా ఉన్నాయని తేలింది" అని ఆయన అన్నారు. "ఇప్పుడు, నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత, భారతీయ జనతా పార్టీ, సంఘటన్ పర్వ్ జాతీయ రిటర్నింగ్ అధికారి హోదాలో, భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్ష పదవికి నితిన్ నబిన్ అనే ఒకే ఒక్క పేరు ప్రతిపాదించబడింది" అని లక్ష్మణ్ ఆ ప్రకటనలో తెలిపారు. 36 రాష్ట్రాలలో 30 రాష్ట్రాల అధ్యక్షుల ఎన్నిక పూర్తయిన తర్వాత బిజెపి జాతీయ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియ ప్రారంభించబడిందని, ఇది కనీసం 50 శాతం రాష్ట్రాల ఎన్నికలు పూర్తి చేయడానికి అవసరమైన సంఖ్య కంటే చాలా ఎక్కువ అని ఆయన చెప్పారు.

బిజెపి జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబిన్ మంగళవారం ఉదయం 11గం.లకు పార్టీ కేంద్ర కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. పార్టీ అధ్యక్షుడిగా నబిన్ ప్రమాణస్వీకారోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ సహా పలువురు కేంద్ర మంత్రులు, బిజెపి సీనియర్ నాయకులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారని పార్టీ కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో తెలిసింది.

## జ్యూరిచ్ విమానాశ్రయంలో చంద్రబాబుకు ఘన స్వాగతం

**విజయవాడ,జనవరి19,ప్రభాతవార్తప్రతినిధి**: దావోస్ వేదికగా జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు జ్యూరిచ్ చేరుకున్నారు. విమానాశ్రయంలో స్విట్జర్లాండ్‌లోని భారత రాయబారి మృదుల్ కుమార్ సిఎం చంద్రబాబుకు స్వాగతం పలికారు. అనంతరం సిఎం చంద్రబాబుతో ఆయన మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఆయనతో సమావేశం కావడం తనకు ఆనందంగా ఉందని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. అందుకు సంబంధించిన ఫొటోలను సిఎం చంద్రబాబు నాయుడు తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. దావోస్ క్లోస్టర్స్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సమావేశం కోసం జ్యూరిచ్ చేరుకున్నామని సిఎం చంద్రబాబు తెలిపారు. సంభాషణ స్ఫూర్తి అనే థీమ్‌తో జరిగే ఈ సమావేశం, భవిష్యత్తును రూపొందించడానికి ఉపయోగపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యాపార, ప్రభుత్వం, అంతర్జాతీయ సంస్థలు, పౌర సమాజం, విద్యా సంస్థల నుండి నాయకులను ఒకచోట చేర్చే ప్రపంచ వేదిక ఈ ఫోరమని ఆయన అభివర్ణించారు.ఇక సింగపూర్ అధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నంతో సిఎం చంద్రబాబు భేటీ అయ్యారు.ఈ, భేటీ సందర్భంలో రాష్ట్ర అభివృద్ధిలో విశ్వసనీయ భాగస్వామిగా సింగపూర్ నిలుస్తుందని చెప్పారు. సహకారం, సహవికాసం, శాశ్వత భాగస్వామ్యమే ఎజెండాగా సింగపూర్ పర్యటన ఉంటుందని అన్నారు.

# 'పోలవరం' సందర్శించిన విదేశీ నిపుణులు

>> సిఎస్ ఎంఆర్ఎస్ అధికారులు మనీష్ గుప్తా, రవి అగర్వాల్ , సీడబ్ల్యూపీఆర్ఎస్ ప్రతినిధి వి ఎస్ రామారావు, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ సభ్య కార్యదర్శి ఎం రఘురాం, డైరెక్టర్ కె శంకర్, ఎన్ఐఆర్ఎం డైరెక్టర్ అజయ్ కుమార్ నైతాని ఉన్నారు.

వీరు పోలవరం ప్రాజెక్ట్‌లో గ్యాప్ 1, డి హిల్, గ్యాప్ 2, జి హిల్, ప్రధాన డాం ఎగువ, దిగువ భాగాలు, డి వాల్ , డి వాటరింగ్ ఛానల్, రాక్ ఫిల్, క్లే స్టాక్ పురోగతిని పరిశీలించారు. ప్రభుత్వ సలహాదారు ఏం వెంకటేశ్వరరావు, ఇఎన్‌సికే నరసింహ మూర్తి, సిఇకె రామచంద్రరావు , ఎంఇఐ ఎల్ ప్రతినిధులు పనుల పురోగతిని వివరించారు. నిపుణుల బృందం ఆయా పనులను నిశితంగా పరిశీలించింది. తమకు ఉన్న అనుమానాలను నివృత్తి చేసుకుంది. ఆ తరువాత వారు అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులతో సమావేశం అయ్యి వివిధ అంశాలపై చర్చించారు.

## వారం - వర్జ్యం

20-01-2026, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం,ఉత్తరాషాఢ కార్తె
విదియ రా.2.41, శ్రవణ మ.1.04,
వర్జ్యం : సా.5.13-6.52
దు.ఉ.8.55-9.40, 2) రా.10.28-11.13
శుభసమయం : ఉ.6.30-7.30,
సా.5.30-6.30
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:**అనుకోని అవకాశాలు దగ్గరకు వస్తాయి. బంధువులను కలుసుకొని ఉల్లాసంగా గడుపుతారు.

**వృషభం:** ఇంటా బయటా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆప్తుల నుండి సహకారాలు అందుకుంటారు. వస్తులాభం.

**మిథునం:** సన్నిహితుల నుండి సహాయ సహకారాలతో ఇంటియందు శుభకార్యం నిర్వహిస్తారు. ఆభరణాలు కొనుగోలు.

**కర్కాటకం:**వృత్తి ఉద్యోగాలలో ఎక్కువ శ్రద్ధ కనబరచి అనుకూల ఫలితాలు సాధిస్తారు. స్వల్ప ధనలాభం పొందుతారు.

**సింహం:** ఉత్తర ప్రత్యుత్తరములకు, పత్రికల వారితో సంబంధ బాంధ వ్యాలు పెంచుకోనుటకు అనుకూలం.

**కన్య :**విచారణలు, సంప్రదింపులు, సంభాషణలు సందర్శనలు అనుకూలిస్తాయి. శుభకార్యమును ఖరారుచేస్తారు.

**తుల :** పెద్దలు శ్రేయోభిలాషులు ఇచ్చిన సలహాలు పాటించడానికి కాలం కలిసి రాదు. ఋణాలు తీరుతాయి.

**వృశ్చికం:** విదేశాలలోని మీ స్నేహితుల క్షేమ సమాచారం ప్రశాంతతకు కారణం అవుతుంది. విద్యావకాశాలు లభిస్తాయి.

**ధనుస్సు:** జీవితభాగస్వామి ద్వారా ధన లాభం పొందుతారు. సంక్షేమసంఘాల వలన లాభపడుతారు.

**మకరం:** పొదుపు చేయాలనుకునే ఆలోచనలు కార్యరూపం దాల్చవు. వృత్తి వ్యాపారాలు సానుకూలంగా ఉంటాయి.

**కుంభం:** మీ మేధస్సుతో ఉన్నతాధికారులను ప్రసన్నం చేసుకుంటారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు.

**మీనం:** వదవులలో, హోదాలు లభించటానికి సమయం పడుతుంది. వివాహాయత్నాలు ఫలిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 20 యేళ్ల జైలు, జరిమానా

>> అప్పటి విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు కేసు దర్యాప్తు చేపట్టి, ముద్దాయిని అరెస్ట్ చేసి, రిమాండుకు తరలించి, నిందితుడిపై న్యాయ స్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు.నిందితుడు పూసపాటిరేగ మండలం, పేరాపురం గ్రామంకు చెందిన పాండ్రంకి సురేష్(23) పై నేరారోపణలు రుజువు కావడంతో విజయనగరం పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి కే.నాగమణి 20సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.2,500లు జరిమానా విధించడంతోపాటు, బాధితురాలికి పరిహారంగా రూ.5 లక్షలు మంజూరు చేస్తూ జనవరి 19న తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ తెలిపారు. ఈ కేసులో నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసులు తరుపున ఫోక్సో కోర్టు ఇన్‌చార్జ్ పబ్లిక్ ప్రాసిక్యూటరు ఎం. ఖజానారావు వాదనలు వినిపించారన్నారు. ఈ కేసులో క్రియాశీలకంగా పనిచేసి, నిందితుడిని శిక్షి ంచబడే విధంగా సమర్థవంతంగా పని చేసిన అప్పటి విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, పూసపాటిరేగ ఎస్ఐ దుర్గా ప్రసాద్, సి.ఎం.ఎస్. హెచ్.సి.సిహెచ్.రామకృష్ణ, కోర్టు ఎఎస్ఐ పి.సురేష్ స్పెషల్ పిపి ఎం. ఖజానారావులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.



సోమవారం జ్యూరిచ్‌లో సింగపూర్ అధ్యక్షుడు షణ్ముగరత్నంతో భేటీ అయిన సిఎం చంద్రబాబు

## విజయవాడలో 23, 24 తేదీల్లో బిజెపి జాతీయ మహాసభ పునఃస్మరణ సదస్సు

**విజయవాడ,జనవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ వేదికగా రెండు రోజులపాటు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జాతీయ మహాసభ పునఃస్మరణ సదస్సు జరగనుంది. ఈనెల 23, 24 తేదీల్లో జరగనున్న ఈ కార్యక్రమానికి ఇందిరిగాంధీ మున్సిపల్ స్టేడియం ప్రాంగణాన్ని కృష్ణదేవరాయనగర్‌గా నామకరణం చేయబోతున్నారు. పార్టీ జాతీయ నాయకులతోపాటు కేంద్ర మంత్రులు ప్రత్యక్షంగా ఈ కార్యక్రమానికి తరలిరానున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి అమిత్‌షా వీడియో సందేశం ద్వారా ప్రసంగించనున్నారు.

1965 జనవరి 23, 24 తేదీల్లో విజయవాడలో జనసంఘ్ మహాసభలు జరిగాయి. వాటి స్మృతులను గుర్తుకు చేసుకునేలా ఈనెల 23, 24 తేదీల్లో ఏకాత్మ మానవదర్శన్ పేరిట జాతీయ మహాసభల పునఃస్మరణ సదస్సు నిర్వహణకు భారతీయ జనతా పార్టీ ఏర్పాట్లు చేస్తోంది. ప్రస్తుత ఇందిరాగాంధీ మున్సిపల్ మైదానం ఉన్న ప్రాంగణంలోనే 60 ఏళ్ల క్రితం అంటే 1965లో భారతీయ జనసంఘ్ సదస్సు జరిగింది. జనసంఘ్ మాజీ అధ్యక్షులు పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ ఏకాత్మ మానవ దర్శనాన్ని అధికారిక మార్గదర్శక సిద్ధాంతంగా ప్రకటించారు. నేటికీ బిజెపి అధికారిక తాత్విక సిద్ధాంతంగా ఇది కొనసాగుతోంది. భారతీయ జనతా పార్టీకి మాతృసంస్థ భారతీయ జనసంఘ్. మనిషి జీవితం అనేది వ్యక్తి, సమాజం, ప్రకృతి, పరమాత్మల కలయిక అని వీటి మధ్య సమతుల్యత ఉండాలనేది ఏకాత్మ మానవ దర్శన సిద్ధాంతం ఉద్దేశ్యం. సమాజంలో చివరి వరుసలోని వ్యక్తికి కూడా అభివృద్ధి ఫలాలు అందాలనేదే ఈ సిద్ధాంతం ప్రధాన లక్ష్యం. ఈ సిద్ధాంతాన్ని విజయవాడలోనే 60 ఏళ్ల క్రితం ప్రకటించినందున అదే రోజున రెండు రోజులపాటు సదస్సులు నిర్వహించాలని బీజేపీ నిర్ణయించింది. ఇందుకోసం అప్పుడు ఏ విధంగా ఈ ప్రదేశానికి నామకరణం చేశారో అదే పేరును కృష్ణదేవరాయనగర్‌గా ఇందిరాగాంధీ మైదానంలోని సదస్సు ప్రాంగణానికి పేరు పెట్టాలని నిర్ణయించారు. అప్పట్లో సదస్సు నిర్వహించిన నాటి చిత్రపటాలు, తమ సంస్థాగత పత్రిక జాగృతిలో ప్రచురించిన కథనాలు, ఇతర వివరాలతో కూడిన ఫొటో ప్రదర్శనను ప్రత్యేకంగా ఏర్పాటు చేయబోతున్నారు. ఈ సదస్సులో పాల్గొనేందుకు బీజేపీ జాతీయ సంఘటన ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్, సహ సంఘటన ప్రధాన కార్యదర్శి శివప్రకాష్, కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్, ఇతర కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, భూపతిరాజు శ్రీనివాసవర్మ, సీనియర్ నేతలు రామ్‌మాధవ్, మురళీధరరావు తదితరులు హాజరుకానున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా వీడియో సందేశం ద్వారా ప్రసంగించనున్నారు.పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన ఇంటిగ్రల్ హ్యూమనిజం సిద్ధాంతాన్ని ప్రస్తుత కాలమాన పరిస్థితులకు అనుగుణంగా పునఃసమీక్షించడం, భవిష్యత్ కార్యాచరణను రూపొందించడం ఈ రెండు రోజుల సదస్సు ప్రధాన లక్ష్యాలుగా బీజేపీ నిర్ణయించింది. రాజకీయ, సాంస్కృతిక, ఆర్థిక కోణాలతో పాటు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై సదస్సులో చర్చించనున్నారు. సదస్సు ప్రాంగణంలో కేంద్రంలో బీజేపీ పాలనలో సాధించిన విజయాలపై ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేయనున్నారు. ఈ సదస్సు ఏర్పాట్లను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పర్యవేక్షిస్తున్నారు. జాతీయస్థాయి అగ్రనేతలను మాధవ్‌తోపాటు, కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఇతర నేతలు ఆహ్వానించేందుకు ఢిల్లీలో పర్యటిస్తున్నారు.

## చెవిరెడ్డి బెయిల్ పిటిషన్ విచారణను మూడు నెలలు వాయిదా వేసిన సుప్రీం కోర్టు

**విజయవాడ, జనవరి 19,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి లిక్కర్ కుంభకోణం కేసులో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి సుప్రీం కోర్టులో మరో సారి నిరాశ ఎదురైంది. కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేయలేదు.ముందస్తు బెయిల్ పిటిషన్‌పై సుప్రీం కోర్టు నేడు విచారించింది., ఈ సందర్భంగా తమ క్లయింట్‌కు కేసుతో సంబంధం లేదని,. ఉద్దేశపూర్వకంగా ఆయనను ఇరికించారని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి న్యాయవాదులు ధర్మాసనం దృష్టికి తీసుకుని వెళ్ళారు.వాదోపవాదాలు విన్న తరువాత తదుపరి విచారణ 3 నెలలకు సుప్రీంకోర్టు ధర్మాసనం. వాయిదా వేసింది.

## దావోస్ అనేది కేవలం ఎంఒయులపై సంతకాలు చేసే వేదిక మాత్రమే కాదు: మంత్రి లోకేష్

**విజయవాడ,జనవరి 19,ప్రభాతవార్తప్రతినిధి:** భవిష్యత్‌కు సిద్ధమైన పరిశ్రమలతో లోతైన చర్చలు జరపడం, గ్లోబల్ నాయకులతో అర్థవంతమైన భాగస్వామ్యాలను నిర్మించడం, క్లీన్ ఎనర్జీ, అడ్వాన్స్ మాన్యుఫ్యాక్చరింగ్, డీప్ టెక్, ఇన్నోవేషన్ రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌ను నమ్మకమైన గ్లోబల్ గమ్యంగా నిలపడం వంటి లక్ష్యాలతో దావోస్ 2026కి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. మంత్రి నారా లోకేష్ స్విట్జర్లాండ్‌లోని జ్యూరిచ్ చేరుకున్నారు. విమానాశ్రయం వద్ద ఆయనకు ఎన్ఆర్ఐ తెలుగుదేశం పార్టీ నేతలు, ప్రవాసాంధ్రులు ఘనస్వాగతం పలికారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు లోకేష్ అక్కడి నుంచి దావోస్‌కు వెళ్లనున్నారు. ఏపీని నమ్మకమైన గ్లోబల్ గమ్యంగా నిలపడమే తమ ప్రభుత్వ లక్ష్యమని లోకేష్ అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. 90వ దశకంలోనే భారత్‌కు తొలి గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్లలో సిఎం చంద్రబాబు ఒకరని పేర్కొన్నారు. దావోస్ అనేది కేవలం ఎంఓయూలపై సంతకాలు చేసే వేదిక మాత్రమే కాదని వ్యాపారం, సాంకేతికత, ప్రజా విధానాలు ఏ దిశగా సాగుతున్నాయో తెలుసుకునే ప్రపంచ స్థాయి ఆలోచనా వేదిక అని లోకేష్ అన్నారు. ఇక్కడే దీర్ఘకాలిక సంబంధాలు ఏర్పడతాయని, స్థిరమైన ఆలోచనలు పరీక్షలు ఎదురవుతాయని వ్యాఖ్యానించారు. గ్లోబల్ ధోరణులు అర్థమవుతాయన్నాని మంత్రి తెలిపారు. ముఖ్యమైన నిర్ణయాలకు ముందే ఎన్నో ప్రశ్నలు తలెత్తుతాయని లోకేష్ అన్నారు.

## మత్స్యకార కుటుంబాలకు ప్రమాద బీమా మొత్తం రూ.10లక్షలకు పెంపు

**విజయవాడ,జనవరి 19,ప్రభాతవార్తప్రతినిధి:** మత్స్యకార కుటుంబాలకు ఏపీ ప్రభుత్వం భరోసా కల్పించింది. చేపల వేటపై ఆధారపడి జీవించే మత్స్యకారులు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబాలను ఆదుకునేందుకు బీమా మొత్తాన్ని భారీగా పెంచింది. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్‌వై) పథకం కింద ఇప్పటివరకు రూ.2 లక్షలుగా ఉన్న ప్రమాద బీమా పరిహారాన్ని ఏకంగా రూ.10 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. వేట కోసం సముద్రంలోకి వెళ్లి ప్రాణాలు కోల్పోయిన మత్స్యకారుల కుటుంబాలకు ఈ నిర్ణయం ఆర్థికంగా అండగా నిలవనుంది.

ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద చేపల వేట సమయంలో జరిగే ప్రమాద మరణాలకు మాత్రమే రూ.10 లక్షల పరిహారం వర్తిస్తుంది. అదే సమయంలో సాధారణ మరణాలు లేదా ఇతర ప్రమాదాల్లో మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు కార్మిక శాఖ ద్వారా రూ.2 లక్షల పరిహారం అందుతుంది. ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలంటే మత్స్యకారులు కొన్ని నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. తప్పనిసరిగా మత్స్యకార సహకార సంఘంలో సభ్యులై ఉండాలి. అలాగే, చేపల వేట లైసెన్స్ కలిగి ఉండటం కూడా తప్పనిసరి. సముద్రంలోకి వెళ్లే బోట్లలో పనిచేసే సిబ్బంది తమ పేర్లను మత్స్యశాఖ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలి. ఈ బీమా సాయం కోసం అర్హులైన వారు తమ ఆధార్ కార్డు, మరణ ధ్రువీకరణ పత్రం, పంచనామా రిపోర్ట్, రేషన్ కార్డు, సహకార సంఘం సభ్యత్వ ధ్రువీకరణ పత్రం, సంఘం తీర్మానం కాపీ వంటి పత్రాలను జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో లేదా రైతు సేవా కేంద్రాల్లో సమర్పించాలి.

# సామాజిక సంస్కర్త యోగి వేమన

>> నిచ్చారు. జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ... ప్రజాకవి యోగివేమన బోధనలు సమాజానికి దిశానిర్దేశం చేస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యోగివేమన జయంతోత్సవాన్ని రాష్ట్ర పండుగగా జరుపుకోవడం విశేషం అన్నారు. సమాజంలోని మూఢనమ్మకాలు, అహంకారం, అసమానతలను ప్రశ్నిస్తూ సూటిగా, ఘాటుగా, నిజాన్ని నిర్భయంగా చెప్పిన యదార్థవాది. సాధనమున పనులు సమకూరు ధరణిలోన అని వేమన చెప్పారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి వేమన బోధనలను గుర్తుంచుకొని సమాజంలో ఉన్నతంగా ఎదగాలి అని ఆయన పిలుపునిచ్చారు.. ఎంపీ బికె పార్థసారథి మాట్లాడుతూ... సమాజంలో సామాజిక, ఆధ్యాత్మిక, మూఢాచారాలు, కుల మతాలకు అతీతంగా పామరులకు సైతం అర్థమయ్యేలా చైతన్యం కలిగిస్తూ తన పద్యాలతో విశ్వకవిగా మహనీయుడు యోగివేమన అన్నారు. సత్యసాయి జిల్లాలో ఉన్న ప్రాంతాలన్ని ఒక టూరిజం సర్క్యూట్ గా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కూడా గొప్ప సంకల్పంతో ఉన్నారు.. ఆ దిశగా కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ... శతాబ్దాల క్రిందటే సామాజిక రుగ్మతలను అర్థం చేసుకొని.. తన చిన్న పద్యాలతో ప్రజా చైతన్యం తీసుకువచ్చిన మహనీయుడు యోగివేమన అన్నారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ... నేటి ఆర్టిఫిషియల్ యుగంలో కూడా 17వ శతాబ్దిలో పాడిన ఒక మహనీయుని స్మరించుకుంటున్నామంటే యోగివేమన ఎంత గొప్ప ప్రజాకవో మనమందరము గుర్తుంచుకోవాలన్నారు.

ఈ ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి తన సాయి శక్తుల కృషి చేస్తామన్నారు. ఈ ప్రాంతం, నియోజకవర్గానికి మంచి చేయడానికి అలాగే కటారుపల్లె ,గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ తిమ్మమ్మ మర్రిమాను , శ్రీ లక్ష్మీనరసింహ స్వామీదేవాలయం, పాలపాటిదిన్నె అంజనేయస్వామి ఆలయంను, ప్రశాంతినిలయం, లేపాక్షిని అనుసంధానం చేసి అన్నింటినీ కలుపుతూ ఇక్కడ ఒక టూరిజం హబ్‌ఏర్పాటుకు రూ.6.30 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరుగుతుందన్నారు. యోగి వేమనకు ప్రాచుర్యం కల్పిస్తూ.. ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించడం గర్వంగా ఉందన్నారు. భవిష్యత్తులో కటారపల్లిని యోగివేమన మండలంగా ప్రకటించేలా కృషి చేస్తారని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థులు, కళాకారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి.

**ఏషియన్ బుక్ అఫ్ రికార్డు:**

సోమవారం కటారిపల్లిలో నిర్వహించిన విశ్వ కవి ప్రజా కవి యోగివేమన జయంతోత్సవాలు 2026 పురస్కరించుకొని.. నిర్వహించిన కార్యక్రమంలో ఒకే వేదిక నుంచి ఒకేసారి వేలాది మంది ఒకే ప్రాంతంలో ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధుల సమక్షంలో యోగివేమన పద్యాలు ఆలపించి రికార్డు సృష్టించారు. దీన్ని గుర్తిస్తూ ఏషియన్ బుక్ అఫ్ రికార్డులో యోగివేమనకు స్థానం కల్పిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు ప్రకటించి ఇందుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాన్ని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ మరియు శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్‌కు అందజేశారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

20-1-2026 మంగళవారం సంపుటి: 31 సంచిక: 349 పేజీలు: 16 వెల: 6.50


**ఆర్టీసీ బస్ బోల్తా: ఏడుగురికి గాయాలు**

**టిటిడి ఆలయాలలో అన్నప్రసాద వితరణ** 5లో






# మాతృభూమిని మరువకండి



## బిజెపి సారథిగా నితిన్ నబీన్

### జాతీయ అధ్యక్షుడుగా ఏకగ్రీవ ఎన్నిక

### నేడు ప్రమాణం, హాజరుకానున్న ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు

**న్యూఢిల్లీ, జనవరి 19:** భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబిన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్టీ అధ్యక్ష పదవికి నితిన్ నబిన్ ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు బిజెపి ప్రకటించింది. ఈ మేరకు బిజెపి అధ్యక్ష ఎన్నికల రిటర్నింగ్ అధికారి, బిజెపి సీనియర్ నాయకుడు డా. కె. లక్ష్మణ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బిజెపి జాతీయ అధ్యక్ష పదవికి నబిన్‌కు మద్దతుగా 37 సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలయ్యాయని, అన్ని నామినేషన్ పత్రాలు చెల్లుబాటు అయ్యాయని ఆయన తెలిపారు. బిజెపి జాతీయ అధ్యక్షపదవికి నబిన్ అభ్యర్థిత్వానికి >>2

**ఉద్యోగాలిచ్చేలా ఎన్నార్టీలు ఎదగాలి**

**రూ. 50 కోట్లతో ఏపిఎన్నార్టీ కార్పస్ ఫండ్**

**విదేశీ విద్యకోసం ప్రభుత్వ గ్యారంటీతో రుణాలు**

**జ్యూరిచ్ తెలుగు డయాస్పోరాలో సిఎం చంద్రబాబు**

**20 దేశాలనుంచి కుటుంబాలతో హాజరైన తెలుగువారు**



సోమవారం జ్యూరిచ్ తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో సిఎం చంద్రబాబు, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు మంత్రి లోకేష్

**విజయవాడ,జనవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** యువత సవాళ్లను ఎదుర్కోవడం ఇబ్బందులను అధిగమించటాన్ని నేర్చుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. వివిధ సంస్థలతో మొత్తం 22 లక్షల కోట్ల పెట్టుబడులపై కసరత్తు చేస్తున్నామని ఇది సాకారమైతే 20 లక్షల ఉద్యోగాలు కల్పించగలమని వెల్లడించారు. జ్యూరిచ్‌లోని తెలుగు డయాస్పోరా సమావేశంలో చంద్రబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.జ్యోతి ప్రజ్వలన అనంతరం తెలుగువారిని ఉద్దేశించి ప్రసంగించారు. విజన్ 2020, ఐటీ గురించి తాను మాట్లాడిన రోజుల్లో అందరూ విమర్శించారని, కానీ నేను ఆనాడు తీసుకున్న నిర్ణయం వల్ల 195 దేశాలకు తెలుగు వారు వెళ్లడానికి అవకాశం కల్పించిందని గుర్తు చేశారు. 2047కు భారత దేశం ప్రపంచంలో నంబర్ 1 ఎకానమీ దేశంగా అవతరిస్తుందని చెప్పారు. ఉన్నత విద్యను అభ్యసించిన వారిని, యువకులను పార్టీలో, ప్రభుత్వంలో ప్రోత్సహిస్తున్నామని, అందుకే లోకేశ్, రామ్మోహన్నాయుడు, టిజి భరత్ వంటి వారికి పదవులు దక్కాయన్నారు. పదవులు వస్తే గ్లామరే కాదు రాళ్లు కూడా పడతాయన్న సిఎం వీటిని ఎదుర్కోవడం యువత అలవరుచుకోవాలని సూచించారు.

**సరికొత్త విప్లవానికి కేంద్రం కానున్న అమరావతి**

క్వాంటం టెక్నాలజీ - బయాలజీ కలయికలో సరికొత్త విప్లవానికి రాజధాని అమరావతి కేంద్రం కానుంది. ఆంధ్రప్రదేశ్‌ను క్వాంటం టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యం మేరకు పరిశోధనల విస్తృతి పెంచేలా ప్రభుత్వం నిర్ణయించింది. సాంప్రదాయ కంప్యూటర్ల ద్వారా సాధ్యం కాని, ఆవిష్కరించలేని అంశాలను క్వాంటం బయోఫౌండ్రీ ద్వారా కనుగోనేందుకు గానూ ఈ బయో ఫౌండ్రీని ఏర్పాటు చేయనున్నారు. మొండి వ్యాధులను నయం చేసేలా సరికొత్త ఔషధాలు, ఎంజైమ్ ఇంజినీరింగ్, అత్యాధునిక చికిత్సా విధానాలు, ఆధునిక వైద్య పరికరాల తయారీకి క్వాంటం బయోఫౌండ్రీ ఆవిష్కరణలు చేయనుంది. అమరావతిలో ఏర్పాటు కానున్న క్వాంటం బయో ఫౌండ్రీలో టిసిఎస్, ఐబిఎం, సిఎస్ఐఆర్, ఐఐటీ ఢిల్లీ, సివిజె సెంటర్, సెంటెల్లా ఎఐ వంటి అగ్రస్థాయి టెక్, పరిశోధనా సంస్థలు భాగస్వాములుగా ఉన్నాయి. గ్లోబల్ క్వాంటం బయో ఫౌండ్రీ ద్వారా భారీగా విదేశీ పెట్టుబడులతో పాటు, హైవాల్యూ ఉద్యోగాలు, పరిశోధన ఆధారిత సంస్థలు >>2



## వైసిపి ఎంపి మిథున్ రెడ్డికి ఇడి నోటీసులు

### లిక్కర్ కుంభకోణం కేసు

**విజయవాడ.జనవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** లిక్కర్ స్కామ్ కేసులో వైసిపి ఎంపి మిథున్ రెడ్డికి ఇడి నోటీసులు జారీ చేసింది. ఈ నెల 23న విచారణకు రావాలని అందులో పేర్కొంది. ఇప్పటికే ఆ పార్టీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి ఈ నెల 22న విచారణకు రావాలని ఇడి నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. మద్యం అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని నిబంధనలకు విరుద్ధంగా మళ్లించారనే ఆరోపణలపై ఇడి విచారణ జరుపుతోంది. ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణంలో వైసిపి ఎంపి పివి మిథున్ రెడ్డికి >>2

# అభివృద్ధిలో ఎపి టాప్



సోమవారం స్విట్జర్లాండ్‌లో భారత రాయబారి మృదుల్ కుమార్‌తో సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ భేటీ

**స్విట్జర్లాండ్‌లో భారత రాయబారి మృదుల్ కుమార్‌తో సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ భేటీ**

**ఏ దేశానికి వెళ్లినా భారతీయుల విజయాలు గర్వకారణం: సిఎం**

**విజయవాడ,జనవరి 19,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి దేశంలోనే అత్యంత శక్తివంతమైన రాష్ట్రంగా ఎదుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఇండియా ముందుకు దూసుకుని పోతుందన్నారు.అందులో ఎపి తన ప్రత్యేకతను బలీయంగా చాటుకుంటుందన్నారు. ఏ దేశంలోకి వెళ్లినా భారతీయుల విజయాలు గర్వకారణంగా ఉంటున్నాయి. ఇవాళ ప్రపంచంలో అనేక దేశాలు మానవ వనరులకొరతతో ఉన్నాయి అన్నారుభారత దేశం యువశక్తితో సిద్దంగా ఉంది అన్నారు. ప్రపంచ మానవ వనరుల కొరతకు సమాధానం భారతదేశంలోనే లభిస్తుంది. లిచ్టెన్‌స్టైన్ వంటి దేశంలో ఎఐపురోగతి ఆసక్తిదాయకంగా ఉందన్నారు. ఫిబ్రవరిలో భారతదేశంలో జరిగే ఎఐ సదస్సులో లిచ్టెన్‌స్టైన్ దేశ ప్రతినిధులతో సమావేశమవుతాను.ప్రకృతి సేద్యంలో మేం దేశంలో టాప్‌లో ఉన్నా అన్నారు. స్విట్జర్లాండ్‌లో భారత రాయబారి మృదుల్ కుమార్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు. మంత్రి లోకేష్ భేటీ అయ్యారు.ఈ సందర్భంగా చంద్రబాబు స్విట్జర్లాండ్ దేశంలోని ప్రముఖ కంపెనీల వివరాలు, పెట్టుబడుల సాధనకు ఉన్న అవకాశాలపై చర్చించారు. ఎపిలో పెట్టుబడులు పెట్టేలా స్విట్జర్లాండ్ కంపెనీలతో సంప్రదింపులు జరిపేందుకు సహకరించాలని భారత రాయబారి మృదుల్ కుమార్‌ను ముఖ్యమంత్రి కోరారు. ఈ మేరకు ఎపి >>2



సోమవారం పోలవరం ప్రాజెక్టు పురోగతిని విదేశీ నిపుణులకు వివరిస్తున్న అధికారులు

## 'పోలవరం' సందర్శించిన విదేశీ నిపుణులు

### ప్రాజెక్టు పురోగతిపై పరిశీలన

**విజయవాడ,జనవరి 19,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పురోగతిని విదేశీ నిపుణుల బృందం సోమవారం పరిశీలించింది. ఉదయం ప్రాజెక్ట్ నిర్మాణ ప్రాంతానికి చేరుకున్న విదేశీ నిపుణులు సీన్ హించిబెర్గర్, డేవిడ్ బి పాల్, జియాన్ ఫ్రాంకో డి సీకోలకు జలవనరుల శాఖ ఇఎన్‌సికె నరసింహా మూర్తి, సిఇకె రామచంద్ర రావు, ఎంఇఐఎల్ జనరల్ మేనేజర్ ఏ గంగాధర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ మురళి పమ్మి స్వాగతం పలికారు. వీరు పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ ప్రాంతంలో ఆరో విడత పర్యటిస్తున్నారు. వీరి వెంట కేంద్ర జల సంఘంలోని పలు విభాగాల అధికారులు సరబ్జిత్ సింగ్ బక్షి, మనీష్ రాథోర్, గౌరవ్ తివారి, హేమంత్ గౌతమ్, >>2

## పోక్సో కేసు: నిందితుడికి 20 యేళ్ల జైలు, జరిమానా

### బాధితురాలికి రూ. 5 లక్షల పరిహారం

**విజయనగరం, జనవరి 19 ప్రభాతవార్త:** విజయనగరం జిల్లా పూసపాటిరేగ పోలీస్ స్టేషన్‌లో 2024లో నమోదైన పోక్సో కేసులో నిందితుడు పాండ్రంకి సురేష్(23)కి 20 సంవత్సరాల కఠిన కారాగారశిక్ష విధిస్తూ పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి కె.నాగమణి తీర్పు వెల్లడించారు. అలాగే నిధితుడికి రూ.2,500 జరిమానా, బాధితురాలికి పరిహారంగా రూ.5 లక్షలు మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. వివరాల్లోకి వెళితే.. విజయనగరం జిల్లా, పూసపాటిరేగ మండలం, పేరాపురం గ్రామంకు చెందిన పాండ్రంకి సురేష్ అదే గ్రామానికి చెందిన ఒక బాలికను ప్రేమ పేరుతో శారీరకంగా అనుభవించి పెళ్లి చేసుకుంటానని మోసం చేసాడన్నారు. ఆ బాలిక ఇచ్చిన ఫిర్యాదుపై పూసపాటిరేగ పోలీసు స్టేషను ఎఎస్ఐ 17.10.2024న పోక్సో కేసు నమోదు చేశారన్నారు. అనంతరం >>2

## త్వరలో సంచలనాలు జరుగుతాయి..

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్



**విజయవాడ.జనవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో త్వరలో సంచలనాలు జరగబోతున్నాయని భారతీయ జనతా పార్టీ ఎపి విభాగం అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ తెలిపారు. గత ప్రభుత్వంలో అక్రమాలు, అరాచకాలు జరిగాయని, ఇప్పుడు వాటి అన్నింటిపై దర్యాప్తు సాగుతోందన్నారు. తప్పు చేసిన వారికి శిక్ష తప్పదంటూ మాధవ్ హెచ్చరికలు కూడాచేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఎపి బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. లిక్కర్ అవినీతి మాత్రమే కాదు.. గత ప్రభుత్వం అనేక అరాచకాలు చేసిందని విమర్శించారు. అక్రమార్కులకు తప్పకుండా శిక్ష పడుతుందన్నారు. కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. వైసిపి మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ట్వీట్‌పై ఎపి చీఫ్ మాధవ్ పైవిధంగా స్పందించారు. మాధవ్ మాట్లాడుతూ.. మూడేళ్లకు ఒక్కసారి బిజెపి జాతీయ అధ్యక్షుడు మారుతూ ఉంటారని చెప్పారు. కార్యకర్తలను గుర్తించే పార్టీ బిజెపి అని..ఈ పార్టీకి ప్రత్యేక గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. మంగళవారం బిజెపి జాతీయ అధ్యక్షుడి ఎంపిక జరగనుందని తెలిపారు.



సోమవారం కటారుపల్లి గ్రామంలో యోగివేమన స్మారక గీతం సిడిని ఆవిష్కరిస్తున్న మంత్రి సవిత,ఎమ్మెల్యేలు

## సామాజిక సంస్కర్త యోగి వేమన

### రాష్ట్రస్థాయి జయంతి వేడుకల్లో మంత్రి సవిత

**వేమన పద్యాల ప్లకార్డులతో విద్యార్థుల భారీ ర్యాలీ**

**ఆధికారికంగా జరిగిన వేడుకలకు హాజరైన పలువురు ఎమ్మెల్యేలు, ఎంపి పార్థసారథి**

**అనంతపురం, జనవరి 19 ప్రభాతవార్త బ్యూరో:** విశ్వ కవి, ప్రజాకవి యోగి వేమన తన పద్యాల ద్వారా సత్యం, సమానత్వం, మానవత్వం వంటి విలువలను సమాజానికి అందించారు. కుల, మత భేదాలకు అతీతంగా సామాజిక సామరస్యాన్ని నెలకొల్పడమే వేమన బోధనల ప్రధాన లక్ష్యమని రాష్ట్ర బిసి సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత తెలిపారు.శ్రీ సత్య సాయి జిల్లా కదిరి నియోజకవర్గం గాండ్లపెంట మండలం కటారుపల్లి గ్రామంలో సోమవారం కదిరి శాసనసభ్యుడు కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో అత్యంత వేడుకగా, కన్నుల పండువగా విశ్వకవి, ప్రజాకవి యోగివేమన రాష్ట్రస్థాయి జయంతోత్సవాలు 2026 ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గొల్లపల్లి నుంచి కటారుపల్లి యోగివేమన స్మారక కేంద్రం వరకు సాంప్రదాయ చెక్కభజన బృంద కళాకారులు, డప్పు వాయిద్యాలు, 'యోగివేమన పద్యాల' ప్లకార్డులతో వందలాది విద్యార్థిని విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ వేడుకలలో రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, ఎంపీ బికె పార్థసారథి, శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్, అమిలినేని సురేంద్రబాబు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ముందుగా ముఖ్య అతిథులందరూ యోగి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి సవితమ్మ మాట్లాడుతూ... వేమన ప్రజాకవి, సంఘసంస్కర్త అని కొనియాడారు. విశ్వదాభిరామ వినురవేమ అంటూ వేమన రాసిన పద్యాలు తెలుగునాట ఎంతో ప్రాచుర్యం పొందాయన్నారు. వేమన కనుమూసిన కటారుపల్లి గ్రామంలోనే ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించుకోవడం ఆనందకర విషయమన్నారు. వేమన సందేశాలను యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషిచేయాలని మంత్రి సవిత పిలుపు >>2

# బిజెపి,ఆర్ఎస్ఎస్‌ది అధికార కేంద్రీకరణ, కాంగ్రెస్‌ది వికేంద్రీకరణ

## ఇరుపార్టీలకు తీవ్ర సైద్ధాంతిక వ్యత్యాసముంది, ప్రజల స్వేచ్ఛ కోసం పోరాటం కొనసాగిస్తాం: రాహుల్ గాంధీ



**కొచ్చి, జనవరి 19:** బిజెపి, కాంగ్రెస్ పార్టీల మధ్య తీవ్ర సైద్ధాంతిక వ్యత్యాసముందని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. బిజెపి- ఆర్ఎస్ఎస్ అధికార కేంద్రీకరణను విశ్వసిస్తే, కాంగ్రెస్ వికేంద్రీకరణకు గట్టిగా కట్టుబడి ఉందన్నారు. 'వారు భాగస్వామ్యాన్ని కాదు, విధేయతను కోరుకుంటున్నారు. వారు ప్రజల గొంతు వినడానికి ఇష్టపడరు' అని అధికార పక్షంపై ఆరోపణలు గుప్పించారు. దేశ సంపదను, ఆస్తులను కొన్ని కార్పొరేట్ సంస్థల చేతుల్లో కేంద్రీకరించడానికి వారు 'మౌన సంస్కృతి'ని ప్రోత్సహిస్తున్నారని దుయ్యబట్టారు. సోమవారం కొచ్చిలో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యుడిఎఫ్) నిర్వహించిన భారీ మహా పంచాయతీ సభలో మాట్లాడుతూ, డిసెంబర్ 2025 స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించిన సుమారు 7,800 మంది కాంగ్రెస్ ప్రతినిధులను అభినందించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇది ఆత్మవిశ్వాసాన్ని నింపిందని పేర్కొన్నారు. ఈ తీర్పును 'అద్భుతమైన విజయం'గా అభివర్ణిస్తూ, రాజ్యాంగాన్ని పరిరక్షించడం అనేది ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంతో విడదీయరానిదని రాహుల్ గాంధీ అన్నారు. 'మనం రాజ్యాంగాన్ని పరిరక్షించాలంటే, మనం మూడవ స్థాయి పాలనను పరిరక్షించాలి.అక్కడే మీరు విజయం సాధించారు' అని స్థానిక స్వపరిపాలన సంస్థలకు అధికారం కల్పించే 73వ, 74వ రాజ్యాంగ సవరణలను కాంగ్రెస్ రూపొందించిందని గుర్తుచేశారు. ఆ తరువాత ప్రముఖ రచయిత డాక్టర్ లీలావతికి ప్రియదర్శిని సాహిత్య అవార్డు ప్రదానోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ మాట్లాడుతూ, దేశమంతటా మౌనం వ్యాప్తిస్తోందని డాక్టర్ లీలావతి ఆందోళన వ్యక్తం చేశారని గుర్తు చేస్తూ, కేరళ గొంతుకను ఎవరూ అణిచివేయలేరని తాను వందశాతం ఖచ్చితంగా చెప్పగలనన్నారు. రాబోయే ఎన్నికలు కేరళ గట్టిగా మాట్లాడుతుందని చూపిస్తాయన్నారు. ప్రజల స్వేచ్ఛ కోసం కాంగ్రెస్ పార్టీ ముందుండి పోరాటం కొనసాగిస్తుందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని రాహుల్‌గాంధీ పునరుద్ఘాటించారు.

# అమెరికాపై 'ట్రేడ్ బజూకా' ప్రయోగానికి ఇయు సిద్ధం

**బ్రెస్సెల్స్, జనవరి 19:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నుంచి ఎదురవుతున్న టారిఫ్ బెదిరింపులను ఎదుర్కొనేందుకు ఐరోపా సమాఖ్య (ఈయూ) సిద్ధమవుతోంది. గ్రీన్‌లాండ్ అంశంలో తమపై ఒత్తిడి తెచ్చేందుకు ట్రంప్ ప్రయత్నిస్తుండటంతో 'యాంటీకోయెర్షన్ ఇన్‌స్ట్రుమెంట్'ను ప్రయోగించేందుకు సిద్ధమవుతోంది. ఈ పరిణామం అమెరికా-ఈయూ మధ్య వాణిజ్య సంబంధాలను మరింత ఉద్రిక్తంగా మార్చింది. ఏదైనా దేశం ఆర్థికంగా బెదిరింపులకు పాల్పడితే, వారిపై వాణిజ్యపరమైన ఆంక్షలు విధించేందుకు 'యాంటీ కోయెర్షన్ ఇన్‌స్ట్రుమెంట్'ను 2023లోఈయూ రూపొందించింది. దీనిని 'ట్రేడ్ బజూకా'అని కూడా పిలుస్తారు. ఇప్పటివరకు దీనిని ఎప్పుడూ ఉపయోగించలేదు. రాబోయే రోజుల్లో దావోస్‌లో జరిగే సమావేశంలో ఈఅంశంపై కీలకచర్చలు జరిగే అవకాశం ఉంది.

# కర్ణాటకలో డిజిపి స్థాయి అధికారి ఛాంబర్‌లోనే రాసలీలలు

## వివాదంలో చిక్కిన అధికారి కె.రామచంద్రరావు



**బెంగళూరు, జనవరి 19:** కర్ణాటకలో డీజీపీ స్థాయి అధికారి కె.రామచంద్రరావు తీవ్ర వివాదంలో చిక్కుకున్నారు. ఓ మహిళతో రాసలీలల వీడియోలు వైరల్ అయి పెనుదుమారం రేపుతున్నాయి. తన కార్యాలయంలోనే ఓ మహిళతో అభ్యంతరకర రీతిలో ప్రవర్తించినట్లు ఆయన ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోమవారం సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ ఆరోపణలను రామచంద్రరావు ఖండించారు. అవన్నీ మార్ఫింగ్ చేసిన వీడియోలని స్పష్టం చేశారు. గతంలో గోల్డ్ స్మగ్లింగ్ కేసులోనూ రామచంద్రరావుపై ఆరోపణలు వచ్చాయి. ఈ కేసులో అరెస్టయిన నటి రన్యా రావుకు ఈయన సవతి తండ్రి. ఈ కేసు నేపథ్యంలో 2025 మార్చిలో ప్రభుత్వం ఆయన్ను నిర్బంధ సెలవుపై పంపించి, ఇటీవలే తిరిగి విధుల్లోకి తీసుకుంది. ప్రస్తుతం ఆయన సివిల్ రైట్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ డీజీపీగా పనిచేస్తున్నారు. కాగా, ఈ వీడియోల వ్యవహారంపై న్యాయవాదిని సంప్రదించి తదుపరి చర్యలు తీసుకుంటానని రామచంద్రరావు మీడియాకుతెలిపారు. ఈ వివాదంపై వివరణఇచ్చేందుకు రామచంద్రరావు సోమవారం హోంమంత్రి జి. పరమేశ్వర కార్యాలయానికి వెళ్లారు. అయితే, ఆయనతో భేటీకి మంత్రి నిరాకరించినట్లు సమాచారం. ఈపరిణామంపై ముఖ్యమంత్రి సిద్దరామయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారని, ఘటనపై పూర్తి నివేదిక సమర్పించాలని హోంశాఖను ఆదేశించారని తెలిసింది.

# విమానం ల్యాండ్ అవుతుండగా ఊడిన టైరు..



**వాషింగ్టన్, జనవరి 19:** అమెరికాకు చెందిన ప్రముఖ విమానయాన సంస్థ యునైటెడ్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఓ విమానానికి త్రుటిలో ప్రమాదం తప్పింది. ఆదివారం ఓర్లాండో అంతర్జాతీయ విమానాశ్రయంలో విమానం ల్యాండ్ అవుతున్న సమయంలో దాని టైరు ఊడి పడింది. పైలట్ చాకచక్యంగా వ్యవహరించడంతో ప్రాణనష్టం తప్పింది. చికాగోలోని ఓహేర్ అంతర్జాతీయ విమానశ్రయం నుంచి ఓర్లాండోకు సిబ్బందితో సహా 206మంది ప్రయాణికులతో యునైటెడ్ఎయిర్‌లైన్స్ బయల్దేరింది. ఆదివారం ఓర్లాండో అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ అవుతుండగా సాంకేతిక లోపం తలెత్తడంతో ముందు టైరు ఊడి రన్‌వేపై పడింది.

# కుల్దీప్ సెంగర్‌కు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురు

**న్యూఢిల్లీ, జనవరి 19:** ఉన్నావ్ అత్యాచార బాధితురాలి తండ్రి కస్టోడియల్ డెత్ కేసులో దోషిగా తేలి పదేళ్ల జైలుశిక్ష అనుభవిస్తున్న బిజెపి బహిష్కృత నేత కుల్దీప్ సింగ్ సెంగర్‌కు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురైంది. ఈ కేసులో పదేళ్లశిక్షను నిలిపివేయాలంటూ దాఖలు చేసిన ఆయన పిటిషన్‌ను న్యాయస్థానం తోసిపుచ్చింది. శిక్షలో ఉపశమనం కల్పించేందుకు సరైన కారణాలు లేవని జస్టిస్ రవీందర్ పేర్కొన్నారు. తదుపరి విచారణను ఫిబ్రవరి 3కు వాయిదా వేశారు. ఉన్నావ్ అత్యాచారం కేసులో కుల్దీప్ సెంగర్ దోషిగా తేలి జీవితఖైదు అనుభవిస్తున్నారు. ఇటీవల ఈ శిక్షను నిలిపివేస్తూ ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అంతేకాదు షరతులపై బెయిల్ కూడా ఇచ్చింది. ఈ తీర్పుపై సిబిఐ అధికారులు, బాధితురాలి తరపు న్యాయవాదులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దాంతో శిక్ష నిలిపివేతపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. కస్టడీ నుంచి విడుదల చేయవద్దని పోలీసు శాఖను ఆదేశించింది.

# ప్రియురాలిని దహనం చేసిన రిటైర్డ్ రైల్వే ఉద్యోగి



**ఝాన్సీ(యుపి), జనవరి 19:** ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీలో అత్యంత దారుణమైన ఘటన వెలుగుచూసింది. సహజీవనం చేస్తున్న మహిళను ఓ రిటైర్డ్ రైల్వే ఉద్యోగి కిరాతకంగా హత్య చేశాడు. ఆధారాలు లేకుండా చేసేందుకు మృతదేహాన్ని ముక్కలుగా చేసి, ఓ ఇనుప పెట్టెలో పెట్టి రోజుల తరబడి కాల్చేశాడు. చివరకు ఆ పెట్టెను తరలిస్తుండగా ఆటో డ్రైవర్‌కు వచ్చిన అనుమానంతో ఈ ఘోరం బయటపడింది. ఝాన్సీకి చెందిన రామ్ సింగ్ పరిహార్ (64) అనే రిటైర్డ్ రైల్వే ఉద్యోగి ప్రీతి (35) అనే మహిళతో గత ఆరేళ్లుగా సహజీవనం చేస్తున్నాడు. డబ్బు విషయంలో వారిద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో జనవరి 8న తేదీన ప్రీతిని హత్య చేసిన పరిహార్ మృతదేహాన్ని అద్దె ఇంట్లో ఉంచి, ఆనవాళ్లు లేకుండా చేసేందుకు ప్రయత్నించాడు. మృతదేహాన్ని ముక్కలుగా చేసి, రోజూ కొన్ని భాగాలను ఓ పెద్ద ఇనుప పెట్టెలో పెట్టి కాల్చడం మొదలుపెట్టాడు. శనివారం రాత్రి, మిగిలిన శరీర భాగాలు, కాలిపోయిన ఎముకలు ఉన్న పెట్టెను తన రెండో భార్య ఇంటికి తరలించేందుకు ఓ లోడర్ ఆటోను మాట్లాడుకున్నాడు. అయితే, పెట్టె నుంచి వస్తున్న తీవ్రమైన దుర్వాసన, కారుతున్న ద్రవాలతో అనుమానం వచ్చిన ఆటో డ్రైవర్ పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు వచ్చేలోపే ప్రధాన నిందితుడు రామ్ సింగ్ అక్కడి నుంచి పరారయ్యాడు.

# డ్రగ్స్,వ్యభిచారం నేరాలపై భారత్ దంపతుల అరెస్టు



**వర్జీనియా(యుఎస్), జనవరి 19:** అమెరికాలో భారీ సెక్స్, డ్రగ్స్ రాకెట్ నిర్వహిస్తున్నారన్న ఆరోపణలపై భారత సంతతికి చెందిన దంపతులతో పాటు మరో ముగ్గురిని ఫెడరల్, స్థానిక పోలీసులు అరెస్ట్ చేశారు. వర్జీనియా రాష్ట్రంలో వీరు తమ సొంత మోటల్‌నే అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మార్చి ఈ దందా నడిపినట్లు అధికారులు గుర్తించారు. 52ఏళ్ల కోశా శర్మ, 55 ఏళ్ల తరుణ్ శర్మ దంపతులు వర్జీనియాలో 'రెడ్ కార్పెట్ ఇన్' అనే మోటెల్ నిర్వహిస్తున్నారు. తమ మోటల్‌లోని మూడో అంతస్తును పూర్తిగా డ్రగ్స్ అమ్మకాలు, వ్యభిచారం కోసం కేటాయించి, కింది అంతస్తులలో సాధారణ అతిథులకు గదులు ఇచ్చేవారు. ఈ అక్రమ కార్యకలాపాల ద్వారా వచ్చే లాభాల్లో వాటాలు తీసుకునేవారని ఫెడరల్ అధికారులు తెలిపారు. వీరితో పాటు ఈ రాకెట్‌లో భాగస్వాములైన మార్గో పియర్స్ (51), జాషువా రెడ్డిక్ (40), రషార్ద్ స్మిత్ (33) అనే మరో ముగ్గురిని కూడా అరెస్ట్ చేశారు.

# 18.3 ట్రిలియన్ డాలర్లకు పెరిగిన బిలియనీర్ల సంపద



**దావోస్, జనవరి 19:** ప్రపంచంలోని అపర కుబేరుల సంపద గత ఏడాది రికార్డు స్థాయికి చేరింది, ఇది అత్యంత ప్రమాదకరమైన రాజకీయ పరిణామాలకు దారితీస్తుందని స్వచ్ఛంద సంస్థ ఆక్స్‌ఫామ్ హెచ్చరించింది. సోమవారం జరగనున్న ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యుఇఎఫ్) సదస్సు ప్రారంభానికి ముందు తన వార్షిక నివేదికలో సంచలన విషయాలను వెల్లడించింది. ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారం ప్రపంచ కుబేరుల మొత్తం సంపద 18.3 ట్రిలియన్ డాలర్లకు పెరిగింది. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే వీరి సంపద 16.2 శాతం పెరిగింది. చరిత్రలో మొదటిసారిగా ప్రపంచంలో బిలియనీర్ల సంఖ్య 3,000 దాటిందని పేర్కొంది.

# ఓస్లో చేరిన మచాడో సాహసకృత్యం వైరల్

**కారకాస్, జనవరి 19:** వెనిజువెలా ప్రభుత్వ కళ్లుగప్పి, దేశం విడిచి పారిపోయిన ప్రతిపక్ష నేత,మరియా కొరినా మచాడో సాహసోపేత పలాయనానికి సంబంధించిన వీడియో తాజాగా వెలుగులోకి వచ్చింది. నార్వేలోని ఓస్లోలో జరిగే నోబెల్ బహుమతి ప్రదానోత్సవానికి హాజరయ్యేందుకు ఆమె దేశం విడిచి వెళ్లాలని నిర్ణయించుకుని 'ఆపరేషన్ గోల్డెన్ డైనమైట్'లో భాగంగా మచాడో విగ్గుతో మారువేషం ధరించి, కారకాస్‌లోని ఓరహస్య ప్రాంతంనుంచి బయలుదేరారు. మార్గమధ్యంలో సుమారు 10పైగా చెక్‌పోస్టులనుదాటుకుని ఓ మారుమూల చేపలరేవుకు చేరుకున్నారు. అక్కడ నుంచి ఓ చిన్న పడవలో కరేబియన్ సముద్రంలోకి ప్రయాణమయ్యారు. ఆ సమయంలో వాతావరణం అత్యంత ప్రతికూలంగా మారింది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో గ్రేబుల్ రెస్క్యూ బృందం ఆమెను తమ నౌకలోకి సురక్షితంగా చేర్చింది. అక్కడి నుంచి ఆమెను కురకావో దీవికి, ఆ తర్వాత ప్రైవేట్ విమానంలో ఓస్లోకు తరలించారు. అప్పటికే ఆమె కుమార్తె తన తరఫున నోబెల్ బహుమతిని స్వీకరించగా, ఆ తర్వాత మచాడో కార్యక్రమంలో ప్రత్యక్షమయ్యారు.

# సమయం ఆసన్నమైంది.. గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ కీలక పోస్ట్



**వాషింగ్టన్, జనవరి 19:** వనరుల పరంగా ఎంతో కీలక దీవి అయిన గ్రీన్‌లాండ్‌ను చేజిక్కించుకుంటామంటూ ట్రంప్ చేస్తున్న హెచ్చరికలను గ్రీన్‌లాండ్, డెన్మార్క్‌లతోపాటు ఐరోపా దేశాలు వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డెన్మార్క్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ట్రంప్ నార్వే ప్రధాని జోనాస్ గహర్ స్టోర్‌కు లేఖ రాశారు. అందులో తాను 8యుద్ధాలు ఆపినప్పటికీ తనకుశాంతి బహుమతి ఇవ్వలేదని పేర్కొన్నారు. దీంతో ఇకపై కేవలం శాంతి గురించి మా త్రమే ఆలోచించాల్సిన అవసరం తనకు లేదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. నాటోకు పంపిన మరో లేఖలో ట్రంప్ గ్రీన్‌లాండ్ గురించి ప్రస్తావిస్తూ ఆ దేశాన్ని చైనా, రష్యాల నుంచి డెన్మార్క్ రక్షించలేనప్పుడు గ్రీన్‌లాండ్‌పై దానికి యాజమాన్య హక్కు ఎలా ఉంటుందని ప్రశ్నించారు. గ్రీన్‌లాండ్‌పై మనకు పూర్తి నియంత్రణ లేకపోతే ప్రపంచం సురక్షితంగా ఉండదని హెచ్చరించారు. గ్రీన్‌లాండ్ విషయంలో తమకు మద్దతు తెలపని దేశాలపై 10శాతం అదనపు సుంకాలను విధిస్తున్నట్లు ట్రంప్ చేసిన ప్రకటనపై బ్రిటన్‌తోపాటు ఇయుదేశాలు మండిపడడంతో అమెరికా అధ్యక్షుడు ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా చర్యపై ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ మాట్లాడుతూ లొంగేది లేదన్నారు.

# స్పెయిన్‌లో రెండురైళ్లు ఢీ: 39 మంది మృతి



**మ్యాడ్రిడ్, జనవరి 19:** స్పెయిన్‌లో ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. రెండు హైస్పీడ్ రైళ్లు ఒకదానినొకటి ఢీకొన్న దుర్ఘటనలో 39 మంది ప్రాణాలు కోల్పోగా, సుమారు 100 మంది గాయపడ్డారు. దేశ దక్షిణ ప్రాంతంలోని కొర్డోబా ప్రావిన్స్‌లో ఆదివారం సాయంత్రం ఈ విషాదం జరిగింది. మాలాగా నుంచి రాజధాని మాడ్రిడ్ వెళ్తున్న ఇర్యో అనే ప్రైవేట్ హైస్పీడ్ రైలు అదుపుతప్పి పట్టాలు తప్పింది. దాని వెనుక బోగీలు పక్కనే ఉన్న మరో ట్రాక్‌పైకి దూసుకెళ్లాయి. అదే సమయంలో ఆ ట్రాక్‌పై మాడ్రిడ్ నుంచి హుయెల్వా వెళ్తున్న ప్రభుత్వ రంగ 'రెన్ఫే' రైలు వేగంగా వచ్చి పట్టాలు తప్పిన ఇర్యో రైలు బోగీలను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రెన్ఫే రైలు డ్రైవర్ కూడా మృతి చెందాడు. కొర్డోబా ప్రావిన్స్‌లోని అడముజ్ గ్రామం సమీపంలో ఈ ప్రమాదం జరిగింది.

# మహిళల్లో కేన్సర్ చికిత్సకోసం ప్రత్యేక జెల్



**న్యూఢిల్లీ, జనవరి 19:** మహిళల్లో వచ్చే క్యాన్సర్ల చికిత్సలో ఒక సరికొత్త అధ్యయనం ఆశాజనక ఫలితాలను ఇచ్చింది. రేడియేషన్ చికిత్స సమయంలో క్యాన్సర్ కణితికి, సమీపంలోని ఆరోగ్యకరమైన అవయవాలకు మధ్య దూరం పెంచేందుకు 'స్టెబిలైజ్డ్ హయలురోనిక్ యాసిడ్'ఎస్‌హెచ్ఎ అనే ప్రత్యేక జెల్ ను వాడటం సురక్షితమని, సాధ్యమేనని ఆస్ట్రేలియా పరిశోధకులు ప్రపంచంలోనే తొలిసారిగా నిరూపించారు. మోనాశ్ యూనివర్సిటీ నిపుణుల బృందం ఈ పరిశోధన చేపట్టింది.12 మంది రోగులపై జరిపిన ఈ అధ్యయనంలో, జెల్‌ను వాడటం చాలా సులభమని, ఎంఆర్ఐ స్కాన్‌లలో స్పష్టంగా కనిపించిందని వైద్యులు తెలిపారు. దీని ద్వారా మరింత ప్రభావవంతమైన చికిత్సలకు మార్గం సుగమం చేయాలని ఆశిస్తున్నామని పరిశోధన బృందానికి నేతృత్వంవహించిన డాక్టర్ కార్మినియా లాపుజ్ వివరించారు. ఈ అధ్యయన వివరాలు 'జర్నల్ ఆఫ్ మెడికల్ రేడియేషన్ సైన్సెస్'లో ప్రచురితమయ్యాయి.

# నష్టాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

## ఈక్విటీ సూచీలపై గ్లోబల్ ఎఫెక్ట్



**ముంబయి, జనవరి 19:** అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి ప్రతికూల సంకేతాలు ఎదురుకావడంతో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం నష్టాల్లో ముగిశాయి. త్రైమాసిక ఫలితాల్లో నిరుత్సాహకర ఫలితాలను ప్రకటించిన నేపథ్యంలో రిలయన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. అదే సూచీలపై ఒత్తిడి పెంచింది. గ్రీన్‌లాండ్ విషయంలో తమకు మద్దతు తెలపని యూరోపియన్ దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 10 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించడం అంతర్జాతీయ మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపింది. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ సోమవారం ఉదయం 83,494.49 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 82,898.31 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 324.17 పాయింట్ల నష్టంతో 83,246.18 వద్ద స్థిరపడింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 90.91గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో రిలయన్స్, ఐసిఐసిఐ, ఎటర్నెల్, టైటాన్, అదానీ పోర్ట్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఇండిగో, టెక్ మహీంద్రా, హిందుస్థాన్ యూనిలీవర్, కోటక్ మహీంద్రా బ్యాంక్, మారుతీ సుజుకీ షేర్లు లాభపడ్డాయి. విప్రో 7.95శాతం, రిలయన్స్ 3.04శాతం, ఐసిఐసిఐబ్యాంకు 2.26శాతం చొప్పున నిఫ్టీలో భారీగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ ముడిచమురు బ్యారెల్ 63.57 డాలర్ల వద్ద కొనసాగుతుండగా బంగారం ఔన్సు 4,667 డాలర్ల వద్ద ట్రేడయింది. ఎంసిఎక్స్‌లో ఫ్యూచర్స్ పసిడిధరలు ఫిబ్రవరి ఐదునాటి సెటిల్‌మెంట్లు 1.81శాతంపెరిగి రూ.1,45,102 వద్ద కొనసాగాయి. మార్కెట్లపరంగా బిఎస్ఇలో 1226 కంపెనీలషేర్లు పెరిగితే 3075 కంపెనీలషేర్లు క్షీణించాయి. మొత్తం 191 కంపెనీలషేర్లుమాత్రం యధాతథంగా కొనసాగాయి. భారత్ కోకిక్‌కోల్ బిఎస్ఇలో 40.66 వద్ద ముగిసింది. 76.78శాతం ప్రీమియంకు కొనుగోళ్లుజరిగాయి. ఇష్యూధర రూ.23 కంటే భారీ ఎత్తున డిమాండ్ పెరిగింది.

# చుక్కలను తాకిన వెండి ధరలు




## కిలో రూ.3 లక్షలకు చేరిక!

**ముంబయి,జనవరి 19:** వెండి ధరల పెరుగుదల అప్రతిహతంగా కొనసాగుతోంది. పెట్టుబడిదారుల ఆసక్తిని చూరగొంటూ ఈ తెల్లని లోహం సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. ఈ జనవరి నెలలోనే ఇప్పటివరకు 22 శాతం మేర ధర పెరిగి, ప్రధాన పెట్టుబడి సాధనాల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తోంది. ప్రస్తుతం కిలో వెండి ధర రూ. 3 లక్షల మైలురాయికి అత్యంత చేరువలో ఉంది. పారిశ్రామిక సంస్థల్లో వెండి వినియోగం పెరగడం, చిప్ తయారీ సంస్థలు కొనుగోళ్లు పెంచడంతోపాటు సోలార్ వాల్టాయిక్ ఫాయిల్స్ తయారీలో వెండి వినియోగాన్ని పెంచడం, ఆభరణాల తయారీకూడా పెరగడంతో వెండిధరలు చుక్కలను తాకుతున్నాయి. ఎంసీఎక్స్‌లో కిలో వెండిధర రూ. 2,87,762 వద్ద ముగిసింది. గత ఏడాది ఏప్రిల్‌లో రూ. 95,917గా ఉన్న ధర, అప్పటి నుంచి దాదాపు 200 శాతం పెరిగింది. సాధారణంగా మల్టీబ్యాగర్ స్టాక్స్‌లో కనిపించే ఈ తరహా రాబడి, కమోడిటీలో నమోదు కావడం విశేషం. గత వారంలోనే కిలో వెండి రూ. 2,92,960 వద్ద సరికొత్త రికార్డును సృష్టించింది. వెండి ధరకు ఇంతటి డిమాండ్ రావడానికి పలు అంతర్జాతీయ అంశాలు దోహదం చేస్తున్నాయి. గత మూడేళ్లుగా పెద్ద ఎత్తున బంగారాన్ని కొనుగోలు చేసిన ప్రపంచ కేంద్ర బ్యాంకులు, ఇప్పుడు తమ నిల్వల్లోకి వెండిని కూడా చేర్చుకుంటున్నట్లు వస్తున్న నివేదికలు ధరలకు మరింత ఊతమిస్తున్నాయి. దీనికి తోడు, మార్కెట్లో భౌతిక వెండి నిల్వలు తగ్గడం కూడా ధరల పెరుగుదలకు మరో కారణంగా నిలుస్తోంది. 2025 ప్రారంభంలో వెండిపై పెట్టుబడిదారులు పెద్దగా ఆసక్తి చూపలేదు. గత ఏడాది చివరి నాటికి వెండి ధర రూ.1.10లక్షలకు చేరుకుంటుందని విశ్లేషకులు అంచనా వేయగా, ఆ మార్కును చాలా ముందే దాటేసింది. ఆ తర్వాత కూడా ఆగకుండా రూ. 2.54లక్షల స్థాయిని తాకి, అంచనాలను తలకిందులు చేసింది. ప్రస్తుత ముగింపు ధర ప్రకారం చూస్తే, రూ.3 లక్షల మైలురాయిని దాటడానికి వెండికి కేవలం 4.2 శాతం పెరుగుదల మాత్రమే అవసరం. ఈ నేపథ్యంలో పెట్టుబడిదారుల దృష్టి ఇప్పుడు పూర్తిగా వెండిపైనే కేంద్రీకృతమై ఉంది.

**బంగారం ధర కూడా పైపైకి**

భౌగోళిక ఉద్రిక్తతలసమయంలోను, ఈక్విటీల నష్టాల్లోనేకాకుండా ఫెడ్‌రిజర్వు రేట్ల సడలింపులకు అనుగుణంగా బులియన్ మార్కెట్ ధరలు పెరుగుతున్నాయి. బంగారం, వెండి ధరలు సోమవారం ఆల్‌టైమ్ గరిష్టాలకు చేరాయి. గ్రీన్ లాండ్ వివాదం నేపథ్యంలో పలు యూరోపియన్ దేశాలపై కొత్తగా సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించడంతో ఇన్వెస్టర్లు బంగారం వైపు పరుగులు పెట్టారు. దీంతో అంతర్జాతీయంగా, దేశీయంగా పసిడి, వెండి ధరలు కొత్త రికార్డులు సృష్టించాయి. దేశీయ మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసిఎక్స్ )లో ఫిబ్రవరి ఫ్యూచర్స్ బంగారం ధర 1.68 శాతం పెరిగి 10 గ్రాములకు రూ. 1,44,905 పలికింది. అలాగే మార్చి ఫ్యూచర్స్ వెండి ధర ఏకంగా 4.39 శాతం వృద్ధితో కేజీకి రూ. 3,00,400 వద్ద ఆల్ టైమ్ హై రికార్డును నమోదు చేసింది.

అంతర్జాతీయ స్పాట్ మార్కెట్‌లో కూడా ఔన్స్ బంగారం ధర 1.6 శాతానికి పైగా పెరిగి 4,700 డాలర్ల స్థాయిని తాకింది. గ్రీన్‌లాండ్‌ను కొనుగోలు చేసేందుకు అమెరికాను అనుమతించే వరకు యూరప్‌లోని ఎనిమిది దేశాల నుంచి దిగుమతులపై సుంకాలు పెంచుతామని ట్రంప్ హెచ్చరించారు. ఈ పరిణామంతో ఇన్వెస్టర్లలో ఆందోళన పెరిగి, వారు తమ పెట్టుబడులను సురక్షితమైన బంగారం, వెండి వైపు మళ్లించారు. రాజకీయ అస్థిరత, అమెరికా ద్రవ్య విధానంపై నెలకొన్న సందేహాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కూడా బంగారం ధరల పెరుగుదలకు దోహద పడ్డాయని మెహతా ఈక్విటీస్ ఉపాధ్యక్షుడు రాహుల్ కలాంత్రి తెలిపారు. సౌరశక్తి, ఎలక్ట్రిక్ వాహనాలు, ఏఐ వంటిరంగాల్లో వెండికి పెరుగుతున్న డిమాండ్ కూడా దాని ధరల పెరుగుదలకు కారణమవుతోంది. డాలర్ ఇండెక్స్‌లోని ఒడిదొడుకులు, సుంకాలపై యూఎస్ సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో ఈవారంకూడా బులియన్ మార్కెట్‌లో హెచ్చుతగ్గులు ఉంటాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# 3.96 లక్షల దరఖాస్తులు..

## రూ.52,300 కోట్ల రుణాలు జారీ



**న్యూఢిల్లీ జనవరి 19:** ప్రభుత్వరంగ బ్యాంకులు ఎంఎస్ఎంఇ రంగంలో ఏప్రిల్‌నుంచి డిసెంబరు మధ్యకాలంలో 3.96 లక్షల రుణదరఖాస్తులను పరిష్కరించి రుణాలు జారీచేసాయి. మొత్తం రూ.52,300 కోట్ల రుణాలను ఎంఎస్ఎంఇ రంగానికి విడుదల చేసినట్లు కేంద్రం ప్రకటించింది. కొత్తగా విడుదలచేసిన క్రెడిట్ అస్సెస్‌మెంట్ మోడల్ (కామ్) ఆధారిత రుణాలు వేగవంతంగా జరిగినట్లు అంచనా. ఈ మోడల్ డిజిటల్ క్రెడిట్ వ్యవస్థలను అమలు చేస్తోంది. సాంప్రదాయబద్ధమైన సెక్యూరిటీ ఆధారిత రుణ వ్యవస్థనుంచి రియల్‌టైమ్ డిజిటల్ ఫుట్‌ప్రింట్స్ ఆధారంగా ఇపుడు ఎంఎస్ఎంఇ రంగానికి రుణం మంజూరుచేస్తోంది. ప్రస్తుతం రుణగ్రహీతలతోపాటు కొత్త ఎంఎస్ఎంఇ రుణగ్రహీతలకు కూడా ఇదే వర్తింపచేస్తున్నారు. జిఎస్టీ డేటా విశ్లేషణ, బ్యాంకు నివేదిక అకౌంట్ అగ్రిగేటర్లనివేదిక, ఐటిఆర్ పరిశీలన వంటివి ఈ వ్యవస్థలో ఉన్నాయి. కెవైసి ధృవీకరణ, మొబైల్, ఇమెయిల్ తనిఖీలు, క్రెడిట్ ఇన్‌ఫర్మేషన్ కంపెనీలనుంచి డేటా సేకరించి వెనువెంటనే రుణాలను అందచేస్తున్నాయి. క్రెడిట్‌గ్యారంటీ స్కీమ్‌లను వీటిలో ఏకీకరణచేసి రుణాలను అందచేసే వ్యవస్థను కూడా అమలుచేస్తోంది. చిన్న పరిశ్రమలకు తోడ్పాటుగా సిజిటిఎంఎస్ఇకూడా అందిస్తున్న సంగతి తెలిసిందే. జన్‌సమ్మర్థ్ పోర్టల్‌తో ఏకీకృతంచేసి డిజిటల్‌క్రెడిట్ ఎకో వ్యవస్థనుంచే ఎంఎస్ఎంఇలకు ఆన్‌లైన్ రుణాలు పంపిణీచేస్తున్నట్లు పిఎస్‌బిలు చెపుతున్నాయి. ఈకొత్త వ్యవస్థ వల్ల ఎంఎస్ఎంఇ రంగం మరింతగా విస్తృతం అవుతుందని కేంద్రం భావిస్తోంది.

# భెల్ నికరలాభం రూ.382.49కోట్లు




**న్యూఢిల్లీ, జనవరి 19:** ప్రభుత్వరంగంలోని ఇంజినీరింగ్ దిగ్గజం భారత్ హెవి ఎలక్ట్రికల్స్ (భెల్) నికరలాభంలో మూడు రెట్లు వృద్ధి సాధించింది. డిసెంబరు త్రైమాసికంలో రూ.382.49 కోట్ల లాభం వచ్చిందని ప్రకటించింది. అదే గత ఏడాది ఇదే కాలంలో రూ.124.77 కోట్లు మాత్రమే రాబట్టుకో గలిగింది. కార్యకలాపాలద్వారా రాబడులు కూడా 16.4శాతం పెరిగి రూ.8473.10 కోట్లకు చేరాయి. విద్యుత్,పారిశ్రామిక విభాగాల్లో భారీ వృద్ధిని నమోదుచేయడంతో రాబడులు పెరిగాయి. కంపెనీ ఆపరేషనల్ వ్యవస్థను క్రమేపీ విస్తరించడంతో రాబడులు కూడా ఊపందుకున్నట్లు చెపుతోంది. ఇంజినీరింగ్ దిగ్గజం రాబడులు విద్యుత్ విభాగంలో రూ.6322.36 కోట్లుగా ఉంది. ఇక పారిశ్రామిక విభాగంలో రూ.2150.74 కోట్లుగా ఉన్నాయి. భెల్ కూడా ప్రభుత్వం ప్రకటించిన నాలుగు లేబర్‌కోడ్‌లను అమలుచేస్తున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం ఉన్న 29 కార్మికచట్టాలను క్రమబద్ధీకరించి నాలుగు కోడ్‌లుగా తెచ్చింది. నికరలాభాలు పెరగడంతో భెల్‌షేర్లు కూడా ర్యాలీ తీసాయి. ప్రస్తుతం షేర్లు రూ.187.45 వద్దట్రేడ్ అయ్యాయి. ఈనాలుగు లేబర్‌కోడ్‌ల అమలుతో భవిష్యత్తులో ఆర్థికసేవల్లో కొంత భారం పెరగవచ్చన్న అంచనా కూడా వేసింది. వృత్తిపరంగాభద్రత, ఆరోగ్యం, వర్కింగ్ పరిస్థితులు, గిగ్ ప్లాట్‌ఫామ్ వర్కర్లు అందరికీ అమలుచేస్తున్న కేంద్రం పారిశ్రామిక విధానాలకు కూడా కొత్తకోడ్‌లను అన్వయింపచేసింది. గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్లు అందరికీ పిఎఫ్, ఇఎస్ఐసి, బీమా వంటి సామాజికభద్రతా పథకాలను అమలుచేస్తామని ప్రకటించింది.

# వచ్చే ఐదేళ్లలో బీమా మార్కెట్ 6.9% వృద్ధి





**న్యూఢిల్లీ, జనవరి 19:** భారత్ బీమా రంగంలో భారీ వృద్ధి ఉంటుందని బీమారంగ నిపుణులు అంచనావేస్తున్నారు. బీమారంగంలోనికి నూరుశాతం విదేశీ పెట్టుబడులను అనుమతిస్తూ కేబినెట్ నిర్ణయించడం ఇందుకు మరింత ఊతం ఇచ్చింది. భారత్‌లో బీమా మార్కెట్ 6.9శాతం వృద్ధిచెందుతుందని, 2039 వరకూ ఈ వృద్ధి నమోదవుతుందని అంచనాలున్నాయి. రీఇన్సూరెన్స్ కంపెనీ స్విస్‌రే తన సర్వే నివేదికలో భారతీయ బీమారంగం కొత్తశకానికి చేరిందని, మధ్యంతర వృద్ధిని నమోదుచేసిందని, పటిష్టమైన స్థూల ఆర్థిక వనరులు పెరగడంతో వినియోగదారులనుంచి డిమాండ్‌కూడాపెరిగిందని తెలిపారు. జీవితబీమా రంగం సాలీనా 6.8శాతం వృద్ధితో ఉంటే ఆరోగ్యబీమా రంగం 7.2శాతం వృద్ధిని నమోదుచేసిందని, మోటారు వాహన బీమా 7.5శాతం చొప్పున ఈ ఐదేళ్లలో వృద్ధి నమోదవుతుందని స్విస్‌రే సంస్థ అంచనావేసింది. బీమా నియంత్రణ సంస్థచేపట్టి సంస్కరణలు, డిజిటల్ ఒరవడి, ఆకర్షణీయమైన ఉత్పత్తులు కూడా వినియోగదారులను ఆకర్షిస్తున్నట్లు తేలింది. భారత్‌లో రానున్న కాలంలో బీమారంగానికి మంచి రోజులున్నట్లు స్విస్‌రే మార్కెట్ హెడ్ అమితాభా రాయ్ తెలిపారు. ఐఆర్‌డిఎఐ సంస్కరణలు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమితులు పెంచడం వంటివి జిఎస్టీ రేట్ల మార్పులు కూడా బీమారంగ వృద్ధికి దోహదంచేసింది. బీమారంగం వృద్ధి ఎక్కువగా పంపిణీ నెట్‌వర్క్, రిటైర్ అయినవారి ఉత్పత్తులమీద ఆధారపడి ఉంటుంది.

20-1Pg5exHMNWJQETC.qxd:20-1Pg5exHMNWJQETC.qxd 1/1/02 5:54 AM Page 1



# నవ్యాంధ్రకు స్విస్ తోడ్పాటు



## రాష్ట్ర అభివృద్ధి కలల సాకారం దిశగా మంత్రి లోకేష్ అడుగులు

**విజయవాడ,జనవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా మార్చే ప్రయత్నంలో భాగంగా ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేపట్టిన స్విట్జర్లాండ్ పర్యటన ఆరంభమైంది.రాష్ట్ర పారిశ్రామిక ముఖచిత్రాన్ని మార్చే ఒక వ్యూహాత్మక ముందడుగు.జ్యూరిచ్‌లోని హిల్టన్ హోటల్ వేదికగా కార్యచరణలో పెట్టారు.స్విట్జర్లాండ్‌లో భారత రాయబారి మృదుల్ కుమార్‌తో జరిగిన భేటీ కేవలం మర్యాదపూర్వకమైనది మాత్రమే కాదు, రాష్ట్ర భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే ఒక ప్రణాళికాబద్ధమైన చర్చ. స్విట్జర్లాండ్ ఫార్మా రంగం విలువ దాదాపు 100 బిలియన్ డాలర్లకు పైమాటే. ఈ రంగంలో ప్రపంచ దిగ్గజాలైన నోవార్టిస్‌రోచె, లోంజా, ఆల్కాన్ వంటి కంపెనీలను ఏపీకి ఆహ్వానించడం ద్వారా రాష్ట్రంలో లైఫ్ సైన్సెస్ విప్లవాన్ని తీసుకురావాలని లోకేష్ భావిస్తున్నారు.అదే విషయాన్ని ఆయన ఒక ప్రకటనలో స్పష్టం చేసారు. ఈ సంస్థలు అడుగుపెడితే, రాష్ట్రంలో కేవలం మందుల తయారీ కేంద్రాలే కాకుండా, అంతర్జాతీయ స్థాయి రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటవుతాయి. ఇది విశాఖ వంటి నగరాలను గ్లోబల్ ఫార్మా హబ్‌లుగా మారుస్తుంది. జ్యూరిచ్, బాసెల్, బెర్న్ మరియు జెనీవా వంటి విశ్వవిద్యాలయాలు ప్రపంచంలోనే అత్యుత్తమ పరిశోధనా కేంద్రాలు. ఏపీలో ప్రతిపాదించిన స్కిల్ యూనివర్సిటీ మరియు తి. యూనివర్సిటీలను ఈ స్విస్ వర్సిటీలతో అనుసంధానించడం లోకేష్ విష్‌లిస్ట్‌లో కీలకమైన అంశం. ఏపీ యువతకు కృత్రిమ మేధస్సులో ప్రపంచ స్థాయి శిక్షణ. మన విద్యార్థులు స్విస్ వర్సిటీల్లో పరిశోధనలు చేసే అవకాశం, తద్వారా అంతర్జాతీయ నైపుణ్యాల బదిలీ.యంత్రాల తయారీ, రైలు విడిభాగాలు , ఎలక్ట్రానిక్స్ రంగాల్లో తితీతీ, లైబెం వంటి సంస్థల సహకారాన్ని మంత్రి కోరారు. స్విస్ ఇంజనీరింగ్ నైపుణ్యం ఏపీకి రావడం వల్ల, రాష్ట్రంలోని పారిశ్రామిక క్లస్టర్లు అత్యాధునిక సాంకేతికతతో పునరుజ్జీవం పొందుతాయి. ఇది స్థానిక యువతకు భారీగా ఉపాధిని అందించడమే కాకుండా, విదేశీ ఎగుమతుల ద్వారా రాష్ట్ర ఖజానాకు భారీ ఆదాయాన్ని తెచ్చిపెడుతుంది.స్విట్జర్లాండ్‌లో స్థిరపడిన దాదాపు 27,000 మంది భారతీయుల్లో అధిక శాతం తెలుగు వారే. వీరిని కేవలం ప్రవాసీయులుగా కాకుండా, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములుగా మార్చాలని లోకేష్ సంకల్పించారు. "ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త" అనే నినాదంతో, అక్కడ సంపాదించిన జ్ఞానాన్ని, పెట్టుబడులను ఏపీ స్టార్టప్ వ్యవస్థలోకి మళ్లించడం ఈ వ్యూహం వెనుక ఉన్న అసలు ఉద్దేశం.స్విట్జర్లాండ్‌లో సాంకేతిక నిపుణుల కొరతను ఏపీ యువతతో భర్తీ చేయాలన్న ప్రతిపాదన విప్లవాత్మకమైనది. ఖివర్క్ ఫ్రమ్ హోమ్‌ఖి పద్ధతి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన యువత కూడా స్విస్ కంపెనీలకు సేవలు అందించేలా చేయడం ద్వారా, ఐటీ రంగాన్ని టైర్2, టైర్3 నగరాలకు విస్తరించవచ్చు.ఈ విష్‌లిస్ట్ సాకారం కావడానికి అక్టోబర్ 2025 నుండి అమల్లోకి వచ్చిన ఒప్పందం ఒక గొప్ప అవకాశంగా లోకేష్ వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందం ద్వారా స్విట్జర్లాండ్ వంటి దేశాలు భారత్‌లో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాయి. మంత్రి లోకేష్ చేస్తున్న ఈ ముందస్తు ప్రయత్నాలు, ఆ భారీ నిధుల్లో సింహభాగాన్ని ఆంధ్రప్రదేశ్‌కు మళ్లించడానికి మార్గం సుగమం చేయవచ్చు. మంత్రి లోకేష్ ప్రతిపాదనలు కేవలం పారిశ్రామిక ఒప్పందాలకే పరిమితం కాకుండా, ఒక నాలెడ్జ్ ఎకానమీని నిర్మించే దిశగా ఉన్నాయి. కేవలం ఫ్యాక్టరీలు రావడం మాత్రమే కాదు, స్విస్ మేధస్సు ఆంధ్ర గడ్డపై కొత్త ఆవిష్కరణలకు నాంది అయ్యే అవకాశం ఉంది.

## 'డిస్కవర్ ఆంధ్రప్రదేశ్ 360' పేరుతో ప్రచార కార్యక్రమాలు

### ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమైన ఈరోస్ ఇన్నోవేషన్ సంస్థ చైర్మన్ కిషోర్ లుల్లా

**విజయవాడ,జనవరి 19,ప్రభాతవార్తప్రతినిధి:** ఈరోస్ ఇన్నోవేషన్స్ కో ఫౌండర్, కోప్రెసిడెంట్ రిధిమా లుల్లా, కోప్రెసిడెంట్ స్వనీత్ సింగ్‌లతో కలిసి ఆ సంస్థ చైర్మన్ కిషోర్ లుల్లా ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు.ఈ బేటీలో సుహృద్భావ వాతావరణంలో ఆశాజనకంగా సాగింది.సమావేశంలో ..దావోస్ మ్యాన్ అంటూ తన సహచరులకు ముఖ్యమంత్రి చంద్రబాబును పరిచయం ఈరోస్ చైర్మన్ కిషోర్ లుల్లా చేసారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, జనరేటివ్ ఏఐ, డీప్ టెక్, డిజిటల్ కంటెంట్ ఎకానమీ రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై ఇరువురి మధ్యా చర్చ జరిగింది. ఆంధ్రప్రదేశ్‌ను ఏఐ ఆధారిత సృజనాత్మక సంస్థలకు కేంద్రంగా అభివృద్ధి చేయడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి ఈ సమావేశంలో తెలిపారు.యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా డిజిటల్ మీడియా, వర్చువల్ ప్రొడక్షన్, గేమింగ్, యానిమేషన్, ఫిల్మ్ టెక్నాలజీ రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నట్టు సీఎం వివరించారు.ఈరోస్ జెన్ ఏఐ, ఏఐ ఆధారిత ఫిల్మ్ సిటీ, వర్చువల్ ప్రొడక్షన్ స్టూడియోలు, ఏఐ క్రియేటివ్ టెక్ హబ్ తదితర ఉత్పత్తుల తయారీని ఈరోస్ ప్రతినిధులు చంద్రబాబుకు వివరించారు.డిస్కవర్



ముఖ్యమంత్రి చంద్రబాబు, ఏపీ పరిశ్రమల మంత్రి టీజీ భరత్‌తో సమావేశమైన ఈరోస్ ఇన్నోవేషన్ సంస్థ చైర్మన్ కిషోర్ లుల్లా

ఆంధ్రప్రదేశ్ 360 పేరుతో వర్చువల్ రియాలిటీ పర్యాటక ప్రచార కార్యక్రమాలను రూపొందిస్తున్నట్టు ఈరోస్ సంస్థ ప్రతినిధులు సీఎంకు వివరించారు. ఏపీ పరిశ్రమల మంత్రి టీజీ భరత్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## అధికారంలోకి వస్తే లోకేష్‌ను వదలం: లక్ష్మీపార్వతి



**విజయవాడ.జనవరి 19.ప్రభాతవార్తప్రతినిధి:** అధికారంలోకి వస్తే ఏపీ మంత్రి నారా లోకేష్‌ను వదిలేది లేదని దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సతీమణి వైసీపీ నేత లక్ష్మీ పార్వతి స్పష్టం చేసారు. 'ఎక్స్' వేదికగా ఆమె ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై తీవ్ర వ్యాఖ్యలుచేశారు. మోసాలు, వెన్నుపోటు రాజకీయాలు చంద్రబాబుకు కొత్తకాదని, ఇవన్నీ ఆయనకు అలవాటేనని వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ పేరుతో రాజకీయాలు చేయడం తప్ప, నిజంగా ఆయనపై ప్రేమ, గౌరవం చంద్రబాబుకు లేవని ఆరోపించారు. ఎన్టీఆర్ భారీ విగ్రహం ఏర్పాటు చేస్తామని ఇస్తున్న హామీలు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకేనని లక్ష్మీ పార్వతి అన్నారు. ఇతర రాష్ట్రాల నాయకులు తమ రాష్ట్రానికి చెందిన మహానీయులకు భారతరత్న ఇప్పించేందుకు కేంద్రంపై పోరాటం చేస్తుంటే ఎన్టీఆర్ లాంటి మహానాయకుడి విషయంలో చంద్రబాబు ఎందుకు వెనకడుగు వేస్తున్నారని ప్రశ్నించారు. నిజంగా ఎన్టీఆర్‌పై గౌరవం ఉంటే, కేంద్రంపై ఒత్తిడి చేసి భారతరత్న ఇప్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో హత్యలు, దౌర్జన్యాలు జరుగుతున్నాయని, దీనికి కూటమి ప్రభుత్వమే కారణమని అన్నారు. మంత్రి నారా లోకేశ్ పై కూడా తీవ్ర వ్యాఖ్యలు చేస్తూ, వైసీపీ అధికారంలోకి రాగానే ఆయనపై ఎంక్వైరీ కమిషన్ వేసి అరెస్టు చేస్తామని హెచ్చరించారు. లోకేశ్ ను జైల్లో పెడతామని అన్నారు. కూటమి ప్రభుత్వ అరాచకాలపై ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాస్తానని చెప్పారు. దుర్మార్గులకు అండగా నిలవడం అన్యాయమని, ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారని లక్ష్మీ పార్వతి పేర్కొన్నారు.

## మెడికల్ కౌన్సిల్‌లో ఖాళీగా ఉన్న సభ్యులకు ఎన్నికలు

**రిటర్నింగ్ ఆఫీసర్, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్, కేవీఎన్ చక్రధర్ బాబు**

**నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ**

**ఫిబ్రవరి 9న ఆన్ లైన్ ద్వారా ఓటింగ్..10 న ఫలితాల వెల్లడి**


**విజయవాడ.జనవరి 19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర మెడికల్ కౌన్సిల్‌లో 13 మంది సభ్యులకు ఎన్నికలను ఫిబ్రవరి 9 వ తేదీన ఆన్ లైన్ విధానంలో నిర్వహించడం జరుగుతుందని సెకండరీ హెల్త్ డెరెక్టర్, రిటర్నింగ్ ఆఫీసర్, కేవీఎన్ చక్రధర్ బాబు తెలిపారు. స్థానికతాడేపల్లి సెకండరీ హెల్త్ డెరెక్టర్ కార్యాలయంలో సోమవారం ఏపీఎంసీ 2026 ఎన్నికల ప్రక్రియపై సెకండరీ హెల్త్ డెరెక్టర్, రిటర్నింగ్ ఆఫీసర్, కేవీఎన్ చక్రధర్ బాబు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ హైకోర్టు 6 వారాల్లోపు ఏపీ మెడికల్ కౌన్సిల్ లో (ఏపీఎంసీ) 13 మంది సభ్యులకు ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించిందన్నారు. గౌరవ హైకోర్టు ఆదేశాల మేరకు ఏపీఎంసీ ఎన్నికలను పూర్తి చేయాల్సి ఉందన్నారు. మెడికల్ కౌన్సిల్ చరిత్రలో తొలిసారిగా ఆన్ లైన్ (ఈఓటింగ్) పద్దతిలో ఎన్నికలు నిర్వహిస్తున్నామన్నారు. ఏపీ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ చట్టం (1968) ప్రకారం రిజిస్టర్ అయిన ఎంబీబీఎస్ ఆపైన అర్హత కల్గిన డాక్టర్లు ఓటు వేసేందుకు అర్హులన్నారు. గత నెల రోజుల్లో 316 మంది కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, 1871 మంది రిజిస్ట్రేషన్ పునరుద్దరణ (రెన్యువల్) చేసుకున్నారని, ప్రస్తుతం 55,504మంది వైద్యులు ఓటర్ల జాబితాలో రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు.రాష్ట్ర వైద్య మండలి (ఏపీ మెడికల్ కౌన్సెల్) సభ్యుల ఎంపిక కోసం వచ్చేనెల 9న ఆన్లైన్ ద్వారా ఎన్నికలను నిర్వహించనున్నట్లు డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ చక్రధర బాబు వెల్లడించారు. మండలి చట్టంలో సెక్షన్ 3 (2) (బి) కింద నిర్దేశించిన 13 మంది సభ్యుల ఎంపిక కోసం ఎన్నికల నోటిఫికేషన్ ను సోమవారం జారీ చేసినట్లు పేర్కొన్నారు. చివరిగా ఏపీ వైద్య మండలి ఎన్నికలు 2006 లో జరిగాయన్నారు. అర్హత కలిగిన వైద్యులు ఎక్కడ నుంచైనా ఓటు హక్కు వినియోగించుకోవడానికి అవకాశం ఉందని, ఇందుకు మొబైల్ ఫోన్ సైతం ఉపయోగించుకోవచ్చునని పేర్కొన్నారు.

**27వ తేదీ వరకు నామినేషన్ల దాఖలుకు అవకాశం:** మండలిలో సభ్యత్వం కలిగిన 55,504 మందిలో ఎవరైతే రాష్ట్రం (లోకల్) లో ఐదేళ్లపైబడి ఉంటున్నారో వారు మాత్రమే ఎన్నికల్లో పోటీచేయడానికి అర్హత కలిగి ఉంటారన్నారు. ఎన్నికల్లో పోటీచేయదల్చుకున్న వారి నామినేషన్లను మంగళవారం నుంచి ఈ నెల 27వ తేదీ వరకు స్వీకరిస్తారన్నారు. ఈ నెల 28, 29 తేదీల్లో నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చునని, ఫిబ్రవరి 2 వ తేదీన ఎన్నికల్లో పోటీచేసే అర్హత కలిగిన అభ్యర్దుల తుది జాబితా ప్రకటిస్తామన్నారు. ఫిబ్రవరి 9వ తేదీన ఇందుకు సంబంధించిన వెబ్ సైట్ లో లాగిన్ అవ్వడం ద్వారా ఆన్ లైన్ మోడ్‌లో ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల మధ్యలో తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చన్నారు. మరసటిరోజు ఫిభ్రవరి 10 వ తేదీన ఉదయం 11 గంటల నుండి ఫలితాలు ప్రకటిస్తారన్నారు.

## వరకట్న హత్య కేసులో భర్తకు మూడేళ్ల జైలు

**విజయనగరం, జనవరి 19 ప్రభాతవార్త:** విజయనగరం జిల్లా పూసపాటిరేగ పోలీసు స్టేషనులో 2021లో నమోదైన వరకట్నం వేధింపులు, హత్యా నేరం కేసులో నిందితుడు మడపాన సుధీర్ (31)కు 3సంవత్సరాలు జైలుశిక్ష, రూ.5వేలు జరిమానా విధిస్తూ విజయనగరం 5వ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి ఎన్. పద్మావతి తీర్పు వెల్లడించారు. నిందితుడు మడపాన సుధీర్‌కు శ్రీకాకుళం జిల్లా, పొందూరు మండలం, ఎగటిపేట గ్రామానికి చెందిన సోనియాతో 2021, మే నెలలో వివాహం జరిగింది. వివాహం అనంతరం వీళ్ళు పూస పాటిరేగలో నివాసం ఉండేవాళ్ళు. కొన్నాళ్ళు తరువాత సోనియ భర్త మడపాన సుధీర్, అతని తల్లితండ్రులు అదనపు కట్నంకోసం ఆమెను శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురించేసేవాళ్ళు. తన భర్త, అత్తమామమల వేధింపులు తట్టుకోలేక మనస్థాపం చెంది సోనియా 2021 డిసెంబర్ 15న ఇంటిలో ఉరి వేసుకొని చనిపోయింది. ఈ విషయమై ఆమె తల్లి జి.పైడమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి పూసపాటిరేగ ఎస్ఐ ఆర్.జయంతి వరకట్న వేధింపులు, హత్యా నేరం క్రింద కేసు నమోదు చేశారు.

## ఎపిజెన్కో ఎండిగా అదనపు బాధ్యతలు చేపట్టిన పుల్లా రెడ్డి



**విజయవాడ, జనవరి 19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఏపీసీపీడీసీఎల్ ) ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్న పి.పుల్లారెడ్డి, సోమవారం ఆంధ్రప్రదేశ్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీ జెన్కో) మేనేజింగ్ డైరెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు (ఎఫ్ఏసి) స్వీకరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ (ఏపీఎస్ఈసిఎం) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధనసామర్థ్య అభివృద్ధి సంస్థ (ఏపీ సిడ్కో) మేనేజింగ్ డైరెక్టర్‌గా కూడా బాధ్యతలు చేపట్టారు.

## ఆర్టీసీ బస్ బోల్తా: ఏడుగురుకి గాయాలు

**గరివిడి (విజయనగరం జిల్లా), జనవరి 19 ప్రభాతవార్త:** విజయనగరం జిల్లా గరివిడి మండల శివారు,అప్పన్నవలస సెంటర్ వద్ద సోమవారం ఉదయం జరిగిన బస్సు ప్రమాదంలో ఏడుగురు ప్రయాణీకులకి గాయాలయ్యాయి. గాయపడ్డ వారికి చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి గరివిడి పోలీసులు తరలించారు. రాజాం నుండి విజయనగరం వెళ్తున్న ఆర్టీసీ బస్సు అప్పన్నవలస సెంటర్‌కి చేరుకునే సమయంలో డ్రైవర్ తీవ్ర అస్వస్థతకు లో నయ్యారు. అదేసమయంలో బస్సు అదుపుతప్పి రహదారికి ఆనుకొని ఉన్న పొల్లాల్లోకి బోల్తా పడింది. ప్రమాద వార్త తెలిసిన వెంటనే చీపురుపల్లి డిఎస్పీ సూరాడ రాఘవులు, చీపురుపల్లి సిఐ శంకరరావు, గరివిడి ఎస్ఐ లోకేశ్వరరావు, సిబ్బంది హుటాహుటిన ప్రమాద స్థలికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం తరలించారు. అలాగే సమీప గ్రామస్తులు ప్రయాణీకులను బస్సు నుండి బయటకు తీసుకు వచ్చేందుకు ప్రయతించి మానవత్వాన్ని చాటుకున్నారు. మాజీ ఎంపీపీ పైల బలరాం ఇతర నాయకులు కూడా బాధితులకు సాయాన్ని అందించి తమ దాతృత్వాన్ని ప్రదర్శించారు. ఈ ప్రమాదంలో కొయ్యాన రాము(జోగివలస), డోకలి సాయి విశాలాక్షి(ఆదర్శ నగర్), వెలగాడ పార్వతి (పెరుమాళి),మల్లిక ప్రణీత (తాలాడ), పతివాడ జయమ్మ(రెల్లివలస), సిద్ధాంత లక్ష్మి(జగన్నాధ



వలస), పతివాడ సత్యం (రెల్లివలస) గాయపడ్డారు. గాయపడ్డ వారు చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఎస్.ఐ బి.లోకేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## టిటిడి ఆలయాలలో మార్చి నెలాఖరుకు అన్నప్రసాద వితరణ

**టిటిడి ఆలయాల నిర్మాణాలపై కార్యాచరణ**

**భక్తుల ఇ మెయిల్స్‌పై విశ్లేషణ**

**టిటిడి ఇఒ ఎకె సింఘాల్**

**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మిక భావంతో ...ఆలయాల సందర్శనకు వస్తున్న యాత్రికులకు అవసరమైన మేరకు అన్నప్రసాదం వితరణ చేసేలా చర్యలు చేపట్టాలని టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ అధికారులకు ఆదేశాలిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టిటిడికి చెందిన అన్ని ఆలయాల్లో మార్చి నెలాఖరుకు అన్నప్రసాద వితరణ చేపట్టాలని స్పష్టం చేశారు. సోమవారం టిటిడి పరిపాలనా భవనంలో ఇఒ ఛాంబర్‌లో సింఘాల్ అధికారులతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ ప్రస్తుతం టిటిడి పరిధిలోని 56 ఆలయాలలో అన్నప్రసాద వితరణ కొనసాగుతోందని, మార్చి నెలాఖరుకి అన్ని ఆలయాలలో రెండు పూటలా అన్నప్రసాద వితరణ జరిగేలా ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు. అలాగే దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలలో టిటిడి ఆలయాల నిర్మాణాలకు చర్యలు చేపట్టాలన్నారు. అస్సాం రాష్ట్రంలోని గౌహతి, బీహార్‌లోని పాట్నా, తమిళనాడులోని కోయం



బత్తూరు, కర్ణాటకలోని బెల్గాం ప్రాంతాలలో టిటిడి ఆలయాల నిర్మాణానికి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదించి నిర్మాణాలకు స్థలాలను కూడా కేటాయించినట్లుఇఒ వెల్లడించారు.సంబంధిత రాష్ట్రాల అధికారులతో టిటిడి అధికారులు చర్చించి, కేటాయించిన స్థలాలను స్వాధీనం చేసుకునే అంశాన్ని రాబోయే పాలక మండలి సమావేశం దృష్టికి తీసుకురావాలని సూచించారు.అదేవిధంగా చెన్నైలో కేటాయించిన స్థలంలో ఆలయ నిర్మాణానికి అవసరమైన డిజైన్‌లు, పరిపాలనా అనుమతుల అంశాలను టిటిడి బోర్డు ఆమోదానికి తీసుకురావాలని ఆదేశించారు. రుషికేష్‌లోని పీఏసీ యాత్రికుల వసతి సముదాయం కూలిపోయే స్థితిలో ఉందని ,టిటిడి ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించి ,వచ్చే ఫిబ్రవరి నెలాఖరులోపు నూతన పిఎసి నిర్మాణానికి కార్యాచరణ రూపొందించాలని సూచించారు.టిటిడిలోని ఇంజనీరింగ్ విభాగంలో ఖాళీగా ఉన్న ఎఇ పోస్టుల భర్తీ కి వచ్చే ఏప్రిల్‌లో పరీక్షలు నిర్వహించేందుకు తేదీలను ఖరారు చేయాలని అధికారులను ఆదేశించారు. వేద పారాయణదారులుగా ఎంపికైన వారిలో 164 మందిని టిటిడి ఆలయాలలో నియమించగా, మిగిలిన 536 మందిని ఇతర ఆలయాలలో నియమించేందుకు వీలుగా ఫిబ్రవరిలో ఉత్తర్వులు జారీ చేయాలని ఇఒ సూచించారు. టిటిడి ప్రమాణాలకు అనుగుణంగా 150 మంది అర్చకులకు, 68 మంది పోటు వర్కర్లకు ఫిబ్రవరిలో మూడు విడతలుగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.భక్తుల సౌకర్యార్థం మరింత మెరుగైన సదుపాయాలు, టిటిడి సేవలు, సమాచారం తదితర అంశాలపై భక్తుల నుండి వస్తున్న ఇ మెయిల్స్‌ను విశ్లేషించి, పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు పంపాలని ఆదేశించారు. భక్తులు కోరుతున్న తాజా సమాచారాన్ని టిటిడి వెబ్‌సైట్‌లో నిరంతరం అప్‌డేట్ చేయాలని ఇఒ సింఘాల్ స్పష్టంగా సూచించారు.ఈ సమావేశంలో టిటిడి జెఇఒ వి. వీరబ్రహ్మాం, ఎఫ్ఎసిఎఒ ఓ. బాలాజీ, సిఇ టి.వి. సత్యనారాయణ,సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు.


# తిరుమల సమాచారం

## ఒకరోజు బ్రహ్మోత్సవం విజయవంతానికి అధికారుల ఏర్పాట్లు



**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** సూర్యజయంతి పర్వదినం సందర్భంగా రానున్న ఆదివారం రథసప్తమిన ఏడువాహనాలపై ఏడుకొండలస్వామి భక్తులను కటాక్షించనున్నారు. ఇందుకు ఆలయ మాఢవీధుల్లో ఏడువాహనాల వీక్షణకు రెండులక్షలమంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున గ్యాలరీల్లోకి సాఫీగా ప్రవేశించేలా, తిరిగి వెలుపలకువెళ్ళేలా ప్రవేశ,నిష్క్రమణ మార్గాలు ఏర్పాటుచేయడం జరిగింది. మాఢవీధుల్లో అత్యాధునిక సౌకర్యాలతో జర్మన్ షెడ్లు నిర్మిస్తున్నారు. అందులో అత్యవసర మరుగుదొడ్ల సదుపాయం, అగ్నిమాపక నివారణ పరికరాలు, పోలీసు,విజిలెన్స్, ఆక్టోపస్, ఎస్‌పిఎఫ్ బలగాలతో భద్రత కల్పిస్తున్నారు. మాఢవీధుల్లోని గ్యాలరీల్లో 1.25లక్షలమంది భక్తులు వేచివుండే అవకాశం ఉంది. ఒకరోజు బ్రహ్మోత్సవానికి రథసప్తమికి పటిష్టంగా ఏర్పాట్లు చేయడంతోబాటు భక్తుల నియంత్రణపై సమన్వయంతో వ్యవహరించేలా అధికారులు ముందు చూపుతో వ్యవహరిస్తున్నారు.

## మేల్‌చాట్ వస్త్రాల ఇ వేలం



**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవారి ఆలయంతోపాటు ఇతర అనుబంధ ఆలయాలకు భక్తులు కానుకగా సమర్పించిన మేల్‌చాట్, ఉల్చాట్, ఉత్తరీయం వస్త్రాలను ఈనెల 22వ తేదీ వరకు ఇ వేలం (ఆన్‌లైన్‌లో) చేపట్టారు.కొత్తవి/ఉపయోగించిన/పాక్షికంగా దెబ్బతిన్న వస్త్రాలు 137లాట్లు ఉన్నాయి. మరిన్ని వివరాలకు తిరుపతిలోని టీటీడీ మార్కెటింగ్ కార్యాలయాన్ని గానీ, 0877 -2264429 నంబరులో, టీటీడీ వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.తిరుమల.ఒఆర్‌జి/ డబ్ల్యుడబ్ల్యు డబ్ల్యు.కొనుగోలు.ఎపి.జిఒటి.ఇన్ సంప్రదించగలరని టిటిడి తెలిపింది.

## ఫిబ్రవరి 26నుండి శ్రీవారి తెప్పోత్సవాలు



**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వార్షిక సాలకట్ల తెప్పోత్సవాలు ఫిబ్రవరి 26వతేదీ నుండి ఐదురోజులు వైభవంగాజరగనున్నాయి. ఇందుకోసం ప్రత్యేకంగా టిటిడి ఇంజనీరింగ్ అధికారులు, నీటివిభాగం అధికారులు బలమైన తండ్లుతో తెప్పను తీర్చిదిద్దుతారు. తిరుమలలో శ్రీవారి ఆలయానికి పక్కనే ఉన్న పవిత్రమైన స్వామివారి పుష్కరిణిలో ఐదురోజులు జరిగే ఈ తెప్పోత్సవాలకు టిటిడి అన్ని చర్యలు తీసుకుని ఏర్పాట్లు చేస్తుంది. ఫిబ్రవరి 26వతేదీ గురువారం సాయంత్రం నుండి మార్చి 2వతేదీ సోమవాంర వరకు ఐదురోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తారు.ఈ తెప్పోత్సవాలు ప్రతిరోజూ రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు ఆలయ పుష్కరిణిలో వేడుకగా నిర్వ హిస్తారు. తెప్పోత్సవాల్లో తొలిరోజుసాయంత్రం సీతాలక్ష్మణ ఆంజనేయస్వామిసమేత శ్రీరామచంద్రమూర్తిగా తెప్పలపై పుష్కరిణిలో మూడుచుట్లు తిరిగి భక్తులకు అభయమిస్తారు. రెండవరోజు మూడుచుట్లు, మూడవరోజు ఐదుచుట్లు.నాలుగు,ఐదు రోజుల్లో పలురకాల అలంకరణల్లో మలయప్ప తెప్పలపై విహరిస్తారు. తొలి రెండురోజులు సహస్ర దీపాలంకారసేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీ పాలంకార సేవలు రద్దు చేశారు.

## డా.భీమన్న ఖండ్రే మృతికి డిసిఎం పవన్ సంతాపం

**విజయవాడ,జనవరి 19,ప్రభాతవార్తప్రతినిధి:** స్వాతంత్ర్య సమరయోధులు డా.భీమన్న ఖండ్రే మృతికి ఏపీ డీసీఎం పవన్ కల్యాణ్ సంతాపం ప్రకటించారు.కర్ణాటక రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి, మిత్రులు ఈశ్వర్ ఖండ్రే తండ్రి(మాజీ మంత్రి), ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు డా.భీమన్న ఖండ్రే మృతికి చింతిస్తున్నట్లు ఏపీ డీసీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వృద్ధాప్య సంబంధిత వ్యాధుల కారణంగా ఆయన తుదిశ్వాస విడిచారని తెలిసింది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. స్వాతంత్ర్య సమరంలో, హైదరాబాద్ కర్ణాటక విముక్తి, కర్ణాటక సమైక్యత ఉద్యమాల్లో డా.భీమన్న ఖండ్రే కీలక పాత్ర పోషించారు. ఈశ్వర్ ఖండ్రేకు, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ ట్వీట్ చేశారు.

## ఘనంగా యోగి వేమన జయంతి



వేమన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించిన సిఎస్ విజయానంద్

**విజయవాడ, జనవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతి సంవత్సరం జనవరి 19న యోగి వేమన జయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందుకు అనుగుణంగా సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా యోగి వేమన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు.ఎపి సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి శ్యామల రావు,సియం కార్యదర్శి ఎవి.రాజమోళి తదితరులు యోగి వేమన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ సెక్రటరి రామ సుబ్బయ్య,ఎపి సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రామకృష్ణ, సచివాలయ అధికారులు,వివిధ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ హుండీ ఆదాయం రు.2.60 కోట్లు

**ఇంద్రకీలాద్రి, జనవరి 19 ప్రభాతవార్త:** దుర్గమ్మవారి హుండీ ఆదాయం రు.2,60,86,479ల నగదు, 135 గ్రాముల బంగారం, 2కిలోల 858 గ్రాముల వెండితో పాటు 804 యుఎస్ డాలర్లు, 235 యూరోలు, 185 యుఎయి దిర్హామ్స్, 1500 నైజీరియా నైరాలు, 100 కెనడా డాలర్లు, 6 కువైట్ దినార్లు, 6 సింగపూర్ డాలర్లు, 25 ఇంగ్లాండ్‌పౌండ్లు, 15 ఆస్ట్రేలియా డాలర్లు, 15 న్యూజిలాండ్ కరెన్సీ, 30 సౌదీ రియాల్స్, 4 మలేషియా రింగేట్స్, 4 ఖతార్ రియాల్స్‌లు లభించాయని ఇఒ వికె శీనా నాయక్ తెలిపారు. దుర్గమ్మవారి ఆలయంలో జరుగుతున్న మాస్టర్ ప్లాన్ పనులు 2028 కృష్ణా పుష్కరాలకల్లా పూర్తి చేసి అందుబాటులో తేవాలని కాంట్రాక్టర్లను ఇఒ వికె శీనా నాయక్ ఆదేశించారు. సోమవారం ఆయన అన్నదాన భవనం, లడ్డూపోటు, ఎలివేటెడ్ క్యూకాంప్లెక్స్ పనుల నిర్మాణ ప్రక్రియను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ త్వరగా ఎటువంటి లోపాలు జరగకుండా అనుకున్న గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశాలిచ్చారు. ఇఒ వికె శీనా నాయక్ సోమవారం శ్రీ చక్రనవణార్చన, తదితర పూజల మండపాలను తనిఖీ చేసి అక్కడ పూజలకు వినియోగించే పూజా ద్రవ్యాలను పరిశీలించారు. భక్తులకు అందించే ప్రసాదాలను తనిఖీ చేశారు. పూజాద్రవ్యాలు, ప్రసాదాలకు వినియోగించే పాత్రలు అన్ని స్వచ్ఛతతో వుండాలని ఇఒ ఆదేశాలిచ్చారు.



## రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు సలహాలు అందించాలి

### ఎన్జీరంగా వర్సిటీ విసి,శాస్త్రవేత్తలతో మంత్రి అచ్చెన్నాయుడు సమీక్ష

**సచివాలయం,జనవరి 19,ప్రభాతవార్త :** రైతులు ఎదుర్కొంటున్న వాతావరణ మార్పులు,పంటల తెగుళ్ళు నేపద్యంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు మరింత బాద్యతగా పనిచేయాల్సిన అవసరం ఉందని వ్యవసాయ,సహకార,మార్కెటింగ్,పశుసంవర్థక,పాడి పరిశ్రమ,మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు.సోమవారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మీదేవి,శాస్త్రవేత్తలతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పురుగులు,తెగుళ్ళూ లేదా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు వెంటనే ఆయా ప్రాంతాలను సందర్శించి రైతులకు,వ్యవసాయాధికారులకు సరైన సమయంలో సరైన సలహాలు అందించాలని సూచించారు.రాయలసీమ,ప్రకాశం జిల్లాలను ఉద్యానవన పంటల హబ్‌లుగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని,అందుకు అనుగుణంగా విశ్వవిద్యాలయంలోని కృషి విజ్ఞాన కేంద్రాలు స్పష్టమైన ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని కోరారు. ఆధునిక సాంకేతికతతో కూడిన సలహాలు అందించి రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయ క్యాలెండర్ మరియు డైరీను మంత్రి ఆవిష్కరించారు.కార్యక్రమంలో విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు డాక్టర్ జి.శివనారాయణ,రిజిస్ట్రార్ ఎం.వి.రమణ,డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ చెరుకూరి శ్రీనివాసరావు,డీన్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్,టెక్నాలజీ డాక్టర్ ఎ.మణి,డీన్ ఆఫ్ పిజి స్టడిస్ డాక్టర్ ఎ.వ.రమణ,డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ రామచంద్రరావు,డీన్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్ డాక్టర్ సాంబశివరావు,కంట్రోలర్ డాక్టర్ బి.వి.ఎస్.ప్రసాద్,కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ సంపత్,ఎస్టేట్ ఆఫీసర్ ఎర్.పి.రవి,యూనివర్సిటీ లైబ్రేరియన్ డాక్టర్ జి.కరుణా సాగర్‌తో పాటు బోధనాసిబ్బంది పాల్గొన్నారు.

20-Pg6exHMNWJQE.qxd OK:20-Pg6exHMNWJQE.qxd 1/1/02 6:31 AM Page 1





## యోగి వేమనకు సిఎం చంద్రబాబు నివాళి

కడప, జనవరి 19 ప్రబాతవార్త: వేమన శతకం తెలుగు సాహిత్యంలో ఓ కీర్తి కిరీటమని సిఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. సోమవారం యోగివేమన జయంతి సందర్భంగా యోగివేమన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ యోగివేమన పేరు తెలియని తెలుగు వారు ఉండరని, ప్రాథమిక విద్య తెలుగు వాచకంలో వేమన పద్యం పాఠ్యాంశం తప్పనిసరిగా ఉంటుందని, వేమన శతకం తెలుగు సాహిత్యంలో ఓ కీర్తి కిరీటమని పేర్కొన్నారు. 17వ శతాబ్దంలో ఆనాటి సమాజంలోని అసమానతలను చూసి తనదైన శైలిలో పద్యాలతో అప్పటి సామాజిక పరిస్థితులపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేశారన్నారు. అక్షరాయుధంతో సామాజిక విప్లవం తెచ్చిన సహజకవి వేమన అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

## ఆర్టీసీ హౌస్‌లో యోగి వేమన జయంతి వేడుకలు

సచివాలయం, జనవరి 19 ప్రభాతవార్త: యోగి వేమన జయంతిని పురస్కరించుకొని ఆర్టీసీహౌస్‌లో ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమానికి సంస్థ విసి, మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్ ద్వారకా తిరుమలరావు ముఖ్యఅతిధిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి యోగి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (అడ్మిన్) కె.ఎస్.బ్రహ్మానంద రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) అప్పలరాజు, ఫైనాన్షియల్ అడ్వైజర్ సుధాకర్, చీఫ్ మేనేజర్ (పర్సనల్) వి.వి.శ్రీధర్, వివిధ విభాగాల అధికారులు, ఆర్టీసీ హౌస్ ఉద్యోగులు, పలు అసోసియేషన్ల ప్రతినిధులు, ఔట్‌సోర్సింగ్, సెక్యూరిటీ, పిఎన్‌బిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఆత్మహత్యాయత్నంను అడ్డుకుంటున్న పోలీసులు

## కలెక్టరేట్ ఎదుట రైతు ఆత్మహత్యాయత్నం

● తన భూమి ఆక్రమణకు గురైనా అధికారులు పట్టించుకోలేదని ఆవేదన

చిత్తూరు, జనవరి 19 ప్రభాతవార్త: తన భూమి ఆక్రమణకు గురైందని, తన భూమిని తనకు ఇప్పించడానికి చర్యలు తీసుకోవాలని అధికారుల చుట్టూ ప్రదిక్షిణలు చేసి వేసారిన ఓ రైతు సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంను కలెక్టర్ సుమిత్‌కుమార్ నిర్వహిస్తుండగా కలెక్టరేట్ ఎదుట తన శరీరంపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డాడు. కలెక్టరేట్‌లో వ్యక్తి కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యాయత్నంకు పాల్పడటం సంచలనమైంది. వెదురుకుప్పం మండలం మాంబేడు పంచాయతీ గరిగదొన గ్రామంకు చెందిన నాగరాజుకు 2.17 ఎకరాల భూమి వుంది. ఈ భూమిని స్థానికుడైన సుకుమార్ అనే వ్యక్తి ఆక్రమించుకున్నాడు. ఈ విషయంపై నాగరాజు మండల స్థాయి అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్ళినా న్యాయం జరుగలేదు. అలాగే ఉన్నత అధికారుల దృష్టికి ఈ విషయంను తీసుకెళ్ళినా ఫలితం లేకపోయింది. దీంతో తనకు ఎలాగైనా న్యాయం దక్కాలని భావించి సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతున్న సమయంలో అక్కడికి చేరుకుని తన శరీరంపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకోవడానికి ప్రయత్నించాడు. అయితే అక్కడ వున్న పోలీసులు అతనిని అడ్డుకుని శరీరంపై పడిన నిప్పును ఆర్పి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.



## ముగ్గురు పోలీసు అధికారుల సస్పెన్షన్

పుట్టపర్తి, జనవరి 19 ప్రభాతవార్త: శ్రీ సత్యసాయి జిల్లాలో రౌడీల ఆట కట్టించడంతోపాటు, అవినీతి, నిర్లక్ష్య ధోరణి వహించే పోలీస్ అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటూ పోలీస్ శాఖను ప్రక్షాళన దిశగా జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో పుట్టపర్తి అర్బన్ పోలీస్ స్టేషన్‌లో సివిల్, భూ తగాదాల్లో తలదుర్చి అవకతవకులకు పాల్పడిన సిఐ శివాంజనేయులుపై చర్యలు తీసుకున్నారు. అలాగే జిల్లాలోని తనకల్లు పోలీస్ స్టేషన్ ముందు జరిగిన హత్య కేసు సంఘటనలో నిర్లక్ష్యం వహించిన ఆ స్టేషన్ ఎస్ఐ గోపి, కానిస్టేబుల్ రామాంజనేయులను సస్పెండ్ చేశారు. ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని డ్రోన్ల సహాయంతో పేకాట స్థావరాలపై ఎప్పటికప్పుడు దాడులు నిర్వహిస్తూ జూదరుల ఆట కట్టిస్తున్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను వారి స్వగ్రామాల్లో ఊరేగిస్తూ ఎవరైనా ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవంటూ సందేశాన్ని ప్రజల్లో చేరవేస్తున్నారు. అలాగే పోలీసు శాఖలో సైతం అవినీతికి పాల్పడిన, విధుల్లో నిర్లక్ష్యం వహించిన వేటు తప్పదంటూ ఎస్పీ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ హెచ్చరికలు జారీ చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పశుగణ రంగమే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఆధారం

● గుడ్లు, పాలు, మాంస ఉత్పత్తుల్లో ఏపి అగ్రస్థానం ● వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



సచివాలయం. జనవరి 19 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ లో పశుగణ రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. పశువుల ఆరోగ్య పరిరక్షణ, ఉత్పాదకత పెంపు, వ్యాధుల నియంత్రణ, పశుపోషణ ఖర్చుల తగ్గింపే లక్ష్యంగా జన్మభూమి తరహాలో రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ నెల 19 నుంచి 31వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే ఈ శిబిరాల కార్యక్రమాన్ని విజయవాడ రూరల్ మండలంలోని నిడమానూరు గ్రామంలో సోమవారం ఉదయం ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుతో కలిసి మంత్రి అచ్చెన్నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, పశుపోషణ రైతులకు ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న నేపథ్యంలో పశువుల ఆరోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని పశు పాలకులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం, పశువులకు వ్యాధులు రాకుండా ముందస్తు చికిత్సలు చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టిందన్నారు. పశువులకు ఉచిత వైద్య సేవలు, వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందుల పంపిణీతో పాటు శాస్త్రీయ పశు యాజమాన్యంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. పశుగణ రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలమైన ఆధారంగా నిలుస్తోందని, ముఖ్యంగా మహిళల జీవనోపాధికి ఈ రంగం కీలకమని పేర్కొంటూ, పశుపోషకులకు పూర్తి భరోసా కల్పించేలా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న పశు సంవర్ధక రంగం ముఖ్యంగా మహిళల జీవనోపాధికి కీలకమని పేర్కొన్న మంత్రి అచ్చెన్నాయుడు, స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంగా పాలు, మాంసం, గుడ్లు ఉత్పత్తుల్లో దేశంలో తొలి మూడు స్థానాల్లో నిలవాలనే దిశగా స్పష్టమైన కార్యాచరణ అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, మచిలీపట్నం పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు వీరంకి గురుమూర్తి, గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, గన్నవరం నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్, బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, టిడిపి నాయకులు గొడ్డళ్ల చిన్న రామారావు, బండి వెంకట్రావు (నాని), దయాల రాజేశ్వరరావు, గూడపాటి తులసిమోహన్, కోనేరు నాగేంద్ర కుమార్, బిజెపి నాయకులు కురుమద్దాలి ఫణి కుమార్, కానూరి శేషు మాధవి, నాదెండ్ల మోహన్, ఉయ్యూరు వెంకటేశ్వరరెడ్డి, జనసేన పార్టీ నాయకులు పొదిలి దుర్గారావు, మేకల స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు భారత రత్న ఇవ్వాలి

● గల్ఫ్ దేశాల తెలుగువారితో ఆత్మీయ సమ్మేళనంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు

విజయవాడ, జనవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి: ఎన్టీఆర్ సేవలు అమోఘం.. ఆయనకు భారత రత్న ఇవ్వాలని శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతిని పురస్కరించుకుని సౌదీ అరేబియా, బహ్రెయిన్, కువైట్ దేశాల్లో నివసిస్తున్న ప్రవాస తెలుగు వారి ఆహ్వానం మేరకు ఏర్పాటు చేసిన జూమ్ కాన్ఫరెన్స్‌లో స్పీకర్ అయ్యన్నపాత్రుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్‌తో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని, ఆయనతో గడిపిన మధుర జ్ఞాపకాలను స్పీకర్ నెమరువేసుకున్నారు. ఎన్టీఆర్ కేవలం ఒక నటుడిగానే కాకుండా, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసిన దూరదృష్టి గల నేతగా చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. పేద ప్రజల కోసం ఎన్టీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, తీసుకున్న సంచలన నిర్ణయాలు తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటాయన్నారు. ఆయన సేవలు అమోఘమని, రాబోయే తరాలకు ఆయన జీవితం ఆదర్శనీయమని పేర్కొన్నారు.

వచ్చే మే నెల 8వ తేదీన బహ్రెయిన్‌లో వైభవంగా నిర్వహించనున్న శ్రీనివాస కల్యాణం మహోత్సవానికి హాజరుకావాల్సిందిగా నిర్వాహకులు స్పీకర్ అయ్యన్నపాత్రుడుని కోరారు. ఈ అంతర్జాల సమావేశంలో బహ్రెయిన్ నుండి రఘునాథ్, హరిబాబు, సతీష్ సెట్టి, రామ్ మోహన్, కువైట్ నుండి వెంకట్ కొడూరి, సౌదీ అరేబియా నుండి వర ప్రసాద్, ఉమా మహేశ్వరరావు తదితర తెలుగు ప్రముఖులు పాల్గొన్నారు.

# నేతన్నలకు త్రిఫ్ట్ గిఫ్ట్

● మొదటి విడత త్రిఫ్ట్ నిధుల విడుదల ● 133 సహకార సంఘాల ఖాతాల్లో రూ.1.67 కోట్లు జమ ● 5,726 మందికి లబ్ధి: మంత్రి సవిత వెల్లడి

విజయవాడ, జనవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి: నేతన్నలకు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత మరో గుడ్ న్యూస్ అందించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి విడత త్రిఫ్ట్ ఫండ్ నిధులను జారీచేసినట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తెలియజేశారు. చేనేత సహకార సంఘాల బ్యాంకు ఖాతాల్లో రూ.1.67 కోట్లు జమ చేశామన్నారు. ఈ మేరకు సోమవారం మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. ఏటా రూ.5 కోట్ల మేర త్రిఫ్ట్ ఫండ్ నిధులు చేనేత సహకార సంఘాలకు అందజేస్తామని సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ ఎన్నికల ముందు హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీకి కట్టుబడుతూ, 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి త్రిఫ్ట్ ఫండ్ నిధులను విడుదల చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 133 చేనేత సహకార సంఘాల బ్యాంకు ఖాతాల్లో రూ.1.67 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు. ఈ నిధుల విడుదలతో 5,726 మంది నేతన్నలకు లబ్ధి కలుగనుందన్నారు. ఈ నెలలోనే సంక్రాంతి ముందు ఆప్కో ద్వారా రూ.5 కోట్లు బకాయిలను చేనేత సహకార సంఘాల బ్యాంకు ఖాతాల్లో జమ చేసిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. గడిచిన డిసెంబర్‌లో కూడా రూ.2.42 కోట్ల మేర ఆప్కో బకాయిలు చెల్లించిన విషయాన్ని కూడా మంత్రి గుర్తు చేశారు. ఇలా కేవల రెండు నెలల వ్యవధిలో రూ.9 కోట్లకుపైగా నిధులను చేనేత సహకార సంఘాలకు జమ చేసినట్లు మంత్రి సవిత వెల్లడించారు. మొదటి విడత త్రిఫ్ట్ నిధుల విడుదల చేయడంపై చేనేత సహకార సంఘాల ప్రతినిధులు, నేతన్నలు సిఎం చంద్రబాబుకు, మంత్రి సవితకు ధన్యవాదాలు తెలియజేశారు.



## మదనపల్లి డిఇఓ కార్యాలయంలో లంచం తీసుకుంటూ ఎసిబికి పట్టుబడ్డ ఎడి, సీనియర్ అసిస్టెంట్

మదనపల్లె క్రైమ్, జనవరి 19 ప్రభాతవార్త: విద్యాశాఖలో అవినీతి తిమింగలాలపై ఎసిబి అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు. స్కూల్ అనుమతి కోసం ఓ వ్యక్తి నుంచి భారీగా లంచం డిమాండ్ చేసిన అధికారులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. అన్నమయ్య జిల్లా గుర్రంకొండలోని ఎబిసి స్కూల్ కరస్పాండెంట్ శేషాద్రి నాయుడు, తన పాఠశాలలో 8, 9, 10వ తరగతుల అప్ గ్రేడేషన్ కోసం అనుమతి కోరుతూ గత ఏడాది అక్టోబర్‌లో మదనపల్లి డివైఇఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. నెలరోజుల అనంతరం ఆ ఫైల్ డిఇఓ కార్యాలయంలోని ఎడి బెంచ్‌కు చేరింది. అయితే, ఈ ఫైల్‌ను ముందుకు కదిలించి అనుమతి మంజూరు చేయడానికి అసిస్టెంట్ డైరెక్టర్ రాజశేఖర్, సీనియర్ అసిస్టెంట్ మహబూబ్ బాష అలియాస్ మున్నా రూ.70వేలు డిమాండ్ చేశారు. అంత డబ్బు ఇవ్వలేని కరస్పాండెంట్ శేషాద్రి నాయుడు తెలపటంతో కనీసం రూ.45వేలు ఇవ్వాల్సిందేనని పట్టుబట్టారు. వారి కోరిన నగదు ఇవ్వకపోవడంతో అనుమతి కోసం దరఖాస్తు చేసిన ఫైల్లో లోపాలు ఉన్నాయంటూ డివైఇఓ కార్యాలయానికి పంపేశారు. అధికారులు కోరిన సొమ్ము ఇచ్చుకోలేక బాధితుడు కడప ఎసిబి అధికారులను ఆశ్రయించారు. పక్కా ప్రణాళికతో రంగంలోకి దిగిన ఎసిబి డిఎస్పీ సీతారామారావు, సిఐ నాగరాజు నేతృత్వంలోని బృందం సోమవారం మధ్యాహ్నం నిఘా పెట్టింది. మదనపల్లిలోని డిఇఓ కార్యాలయంలో శేషాద్రినాయుడు నుంచి రూ.45వేలు లంచం తీసుకుంటుండగా రాజశేఖర్, మున్నాలను ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎసిబి డిఎస్పి సీతారామారావు స్కూల్ పర్మిషన్ కోసం బాధితుడిని వేధించి లంచం డిమాండ్ చేసిన ఇద్దరు అధికారులను అదుపులోకి తీసుకున్నామన్నారు. నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసామన్నారు. విచారణ జరుపుతున్నామన్నారు. విచారణ అనంతరం నెల్లూరు ఎసిబి కోర్టులో హాజరు పరుస్తామన్నారు.

## జగన్ ఐదేళ్ల పాలనపై చర్చకు రావాలి

● మంత్రి ఎన్ఎండీ ఫరూక్, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్

విజయవాడ, జనవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి: దిగజారుడు రాజకీయాలకు, ఫేక్ ప్రచారాలకు చిరునామాగా వైసీపీ పార్టీ నిలిచిందని మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్ ధ్వజమెత్తారు. సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో మాట్లాడిన ఇరువురు జగన్ ఐదేళ్ల కాలంలో ప్రజలకు ఏం చేశారని క్రెడిట్ చోరీ చేయడానికి అని ప్రశ్నించారు. ఇతరుల క్రెడిట్ దొంగిలించడమే జగన్‌కు ఉన్న ఏకైక క్రెడిట్ అని విమర్శించారు. ఆ సందర్భంగా మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ.. ఐదేళ్లలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేయలేదు. పైగా క్రెడిట్ చోరీ అంటున్నారు. భోగాపురం ఆయన తెచ్చాడా? హంద్రీనీవాకు నీరు ఆయన తెచ్చాడా? జగన్ సొంత జిల్లా అయిన కడపలోనే జిల్లా అభివృద్ధికి ఏమీ చేయలేదని మండిపడ్డారు. జగన్ ఐదేళ్ల పాలనపై దమ్ముంటే చర్చకు రావాలని సవాల్ చేశారు. గన్ నోబుల్ ప్రైజ్ కావాలంటున్నాడు. ఏం చేశాడని నోబుల్ ప్రైజ్ ఇస్తారని ప్రశ్నించారు.

శాసన మండలి సభ్యులు బీదా రవిచంద్ర యాదవ్ మాట్లాడుతూ.. దిగజారుడు రాజకీయాలకు, ఫేక్ ప్రచారాలకు చిరునామాగా వైసీపీ పార్టీ నిలిచిందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏం చేసినా వైసీపీ పార్టీ తామే చేశామని.. క్రెడిట్ ఛోరీ చేస్తున్నారని విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఐదు సంవత్సరాలు అరాచక పాలన, విధ్వంస పాలన చేసిన జగన్మోహన్ రెడ్డికి ఏం క్రెడిట్ ఇవ్వాలని ప్రశ్నించారు. "రాజధాని లేని రాష్ట్రంగా ఏపీని మార్చినందుకు జగన్ కు క్రెడిట్ ఇవ్వాలా.. లేదా మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడినందుకు జగన్మోహన్ రెడ్డికి క్రెడిట్ ఇవ్వాలా. జే బ్రాండ్ లతో లక్షల మంది ఆరోగ్యాలను పాడు చేసినందుకు జగన్ కు క్రెడిట్ ఇవ్వాలా. పాస్ పుస్తకాలపై జగన్ ఫొటోలు ముద్రించుకున్నందుకు క్రెడిట్ ఇవ్వాలా. రాయలసీమకు జగన్ చేసిన నష్టానికి క్రెడిట్ ఇవ్వాలా" అని దుయ్యబట్టారు. క్రెడిట్ ఛోరీ అంటూ విష ప్రచారం చేస్తోన్న జగన్మోహన్ రెడ్డిని నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరన్నారు.

## ఖజానా ఖాళీ చేసిన కూటమి ప్రభుత్వం

వైసిపి పంచాయత్ రాజ్ శాఖ అధ్యక్షులు వెన్నపూస రవీంద్రా రెడ్డి

విజయవాడ, జనవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఖజానాని ప్రైవేట్ వ్యక్తులకి దోచి పెట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్నదని అందుకే నిదర్శనమే పంచాయత్‌రాజ్ శాఖ ఖజానా ఖాళీ అని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్ట్‌కి చెప్పిన సమాధానమే అంటూ వైస్సార్సీపీ పంచాయత్ రాజ్ శాఖ రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి మండిపడ్డారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ గత వైస్సార్సీపీ ప్రభుత్వంలో గ్రామ స్వరాజం దిశగా అడుగులు వేస్తే ప్రస్తుత కూటమి కనీసం ప్రజాప్రతినిధులకి జీతాలు ఇవ్వడానికి కూడా డబ్బులు లేకుండా చేసిన ఘనత సిఎం చంద్రబాబు నాయుడు, ఆ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ది అంటూ లేని వారిని దిగజార్చి ఉన్నవారికీ దోచిపెట్టు అన్న చందంగా వీరి పాలన సాగుతున్నదంటూ ఆరోపించారు. పద్ధతి మార్చుకొని శాఖ అభివృద్ధిపైన వారు దృష్టి సాధించి వెంటనే గౌరవ వేతనాలని స్థానిక ప్రజా ప్రతినిధులకి జమ చేయాలనీ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మధ్యవర్తిత్వంలో న్యాయవాదులదే కీలక పాత్ర



జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్

విజయవాడ, జనవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి: మీడియేషన్‌లో కేసుల సెటిల్మెంట్ విషయంలో న్యాయవాదులదే ప్రముఖ పాత్ర అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షులు జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్‌పేర్కొన్నారు. అందుకే న్యాయవాదులకు శిక్షణా కార్యక్రమం చేపట్టారని వివరించారు. న్యాయవాదులు అందరూ కేసుల పరిష్కారం విషయంలో తమ పూర్తి సహాయ సహకారాలు అందించాలని పిలుపు నిచ్చారు. సుప్రీంకోర్టు మీడియేషన్ అండ్ కన్సిలేషన్ ప్రాజెక్టు కమిటి, ఆధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు లాయర్లకు "మధ్యవర్తిత్వము" అనే అంశం పై విజయవాడ కోర్ట్ ప్రాంగణంలో శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నారు. సదరు శిక్షణా తరగతులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షులు జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 35 మంది లాయర్లకు "కాన్సెప్ట్ అండ్ టెక్నిక్స్ ఆఫ్ మీడియేషన్" అనే అంశంపై తరగతులను నిర్వహించడానికి తమిళనాడు హైకోర్టు న్యాయవాదులు, సీనియర్ ట్రైనర్స్ ఆర్.విజయకమల, సత్యారావులు నియమింపబడ్డారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ కక్షిదారులకు తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో త్వరితగతిన పరిష్కారం అందించుట కోసం సుప్రీమ్ కోర్టు ఈ మీడియేషన్ అనే అంశాన్ని ప్రవేశ పెటారని, దానిలో భాగంగానే ఉమ్మడి కృష్ణా జిల్లాలో 35 మంది న్యాయవాదులకు రెండో విడతలో శిక్షణ ఇస్తున్నారు అని జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్ తెలియచేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుట్టాల గోపి మాట్లాడుతూ, ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఇప్పటి వరకు 64 మంది ట్రైన్డ్ అడ్వొకేట్ మీడియేటర్స్ ఉన్నారు అని, ఈ రెండో విడతలో మరో 35 మందికి ఈ శిక్షణ ఇస్తున్నట్లుగా తెలిపారు. ఎపిఎస్ఎల్ఎస్ఏ సభ్య కార్యదర్శి బిఎస్‌వి హిమబిందు, అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి సత్యానంద్, డిఎస్ఎల్ఏ కార్యదర్శి కె.వి. రామకృష్ణయ్య, ఎపిఎస్ఎల్ఎస్ఏ డిప్యుటి సెక్రటరి హెచ్. అమర రంగేశ్వర రావు, ఇతర న్యాయమూర్తులు, బెజవాడ బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు. అనంతరం శిక్షణా తరగతులు ప్రారంభం అయ్యాయి. ఇవి 23వ తేదీ వరకు కొనసాగుతాయి. ఈ శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకుని కేసులను సత్వరం పరిష్కరించే దిశలో అడుగులు వేయాలని వక్తలు సూచించారు.



## తిరుమల పార్వేటి మండపం వద్ద ఏనుగుల సంచారం

తిరుమల, జనవరి 19ప్రభాతవార్త ప్రతినిధి: శేషాచలంఅడవులు విస్తరించిన తిరుమలకొండల్లో పార్వేటిమండపం ప్రాంతంలో ఏనుగుల గుంపు సోమవారం తెల్లవారుజామున సంచరించాయి. ఆ సమయంలో ఆ మార్గంలో పాపవినాశనంవెళ్ళే భక్తుల రాకపోకలు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందనేది అటవీవర్గాల సమాచారం. భక్తుల సంచారం సమయంలో ఏనుగుల గుంపు రోడ్డుపైకి వస్తే పరిస్థితి ఊహించలేనివిధంగా ఉంటుంది. వేసవికాలం ఆరంభానికి ముందే ఏనుగులు శేషాచలం అడవిని వదలి ఇలా దారితప్పి జనవాసాల్లోకి ,యాత్రికులు సంచరించే మార్గాల్లోకి వచ్చేస్తున్నాయి. ఇటీవల తిరుమల మొదటిఘాట్‌లో ఏనుగుల ఆర్చి దాటిన తరువాత అటవీమార్గంలో ఘాట్‌రోడ్డుపైకి వచ్చేందుకు నాలుగు ఏనుగులు సంచారం కనిపించింది. వీటిని చూసిన యాత్రికులు భయంతో వాహనాలను హారన్‌ల శబ్దాలతో కేకలతో అడవిలోకి తరిమివేశారు. ఇప్పుడు సోమవారం వేకువజామున పాపవినాశనం మార్గంలోని పార్వేటమండపం ప్రాంతంలో ఏనుగుల గుంపు రావడాన్ని అక్కడే శ్రీగంధవనాల్లో, వనాల్లో విధుల్లో ఉన్న అటవీశాఖ సిబ్బంది గమనించారు. గుంపుగా రోడ్డుపైకి రావడాన్ని గమనించిరు. వెంటనే అప్రమత్తమై ఏనుగుల గుంపును అడవిలోకి తరిమేసేలా చర్యలు తీసుకున్నారు. గతంలోనూ వేసవికాలంలో ఏనుగులు ఆహారం, నీటికోసం శ్రీగంధవనంలోకి ప్రవేశించి చెట్లను ధ్వంసం చేశాయి. టిటిడి కంచేలను కూడా కూలదోసేశాయి. ఏనుగులుఅడవిని వదలి బయటకు రాకుండా టిటిడి అటవీశాఖ పటిష్టంగా చర్యలు తీసుకున్నా ఏనుగులు అవేమీ లెక్కచేయకుండా యధేచ్చగా గుంపుగా రోడ్లపైకి, యాత్రికుల సంచారం ఉన్న ప్రాంతాల్లోకి వచ్చేస్తున్నాయి. ఏనుగుల గుంపు వేసవికాలంలో కూడా రోడ్లపైకి, యాత్రికుల సంచారం ఉండే ప్రాంతాల్లోకి రాకుండా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. రుమల మొదటి ఘాట్‌లో తరచూ ఏనుగులు రోడ్డుదాటుతూ భక్తులను భయాందోళనకు గురిచేస్తున్న విషయం తెలిసిందే. ఏనుగుల పాదముద్రలు, అవి వేసిన పేడ ఆధారాలతో పదివరకు ఏనుగుల గుంపు ఇటుగా దారితప్పి వచ్చినట్లు కనుగొన్నారు. తిరుమల శేషాచలం అడవిలో ఏనుగులు సంచారం ఉంది. ప్రతి ఏడాది వేసవిలో నీటికోసం ఏనుగులు దారితప్పి సమీపంలోని శ్రీగంధవనంలోకి, పార్వేటమండపం ప్రాంతంలోకి వచ్చేస్తుంటాయి.

## వేటగాళ్ళ ఉచ్చులో పడి గజరాజు మృతి



గంగవరం, జనవరి 19 ప్రభాతవార్త: కీలపట్ల అటవీ ప్రాంతంలో ఆదివారం అర్ధరాత్రి వేటగాళ్ళ విద్యుత్ ఉచ్చులో పడి ఓ భారీ మదపుటేనుగు బలైన హృదయ విదారక సంఘటన ఇది. వివరాల్లోకి వెళ్ళితే.. గంగవరం మండలం కల్లుపల్లె సమీపంలోని పెద్ద పంజాణి మండలం కోగిలేరు రెవెన్యూ పరిధిలో సమీపంలో గల కీలపట్ల అటవీ ప్రాంతంలో సోమవారం ఉదయం గజరాజు మృతదేహాన్ని పశువుల కాపర్లు గుర్తించారు. అటవీశాఖ అధికారులకు, పోలీసులకు సమాచారం అందించడంతో విషయం తెలుసుకున్న పలమనేరు అటవీ శాఖ అధికారి నారాయణ, గంగవరం పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి జిల్లా అటవీశాఖ అధికారి సుబ్బరాజుకు సమాచారం ఇవ్వడంతో ఆయన వెంటనే ఘటన స్థలాన్ని పరిశీలించారు. వన్యమృగాల వేట కోసం ఈ ప్రాంతానికి చెందిన కొందరు వేటగాళ్ళు విద్యుత్ ఉచ్చులు ఏర్పాటు చేయడంతో అర్ధరాత్రి నీటి కోసం, మేత కోసం వచ్చిన గజరాజు వేటగాళ్ళు అమర్చిన విద్యుత్ ఉచ్చులో పడి మృత్యువాత పడినట్లు జిల్లా అటవీశాఖ అధికారి సుబ్బరాజు పేర్కొన్నారు.



చిలకలూరిపేటలో ఎడ్ల బల ప్రదర్శనకు హాజరైన మంత్రి పార్థసారథి

## బ్రెజిల్ ఆర్థికస్థితిని మార్చిన ఒంగోలు గిత్తలు

ఎడ్ల పెంపకందారులకు ఆర్థికసాయం అందించే అంశాన్ని సిఎం దృష్టికి తీసుకెళ్తా : మంత్రి పార్థసారథి

చిలకలూరిపేట (పల్నాడుజిల్లా), జనవరి 19 ప్రభాతవార్త: ఒంగోలు జాతి ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణమైన పశుజాతి అని, బ్రెజిల్ దేశ ఆర్థిక పరిస్థితిని పూర్తిగా మార్చేసిన ఏకైక జాతి కూడా ఇదేనని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార ప్రసార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. చిలకలూరిపేటలోని గోల్కొండ గార్డెన్స్‌లో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు నేతృత్వంలో జరుగుతున్న జాతీయ స్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలకు ప్రత్యేక అతిథులుగా మంత్రి పార్థసారథి, నరసరావుపేట, తాడికొండ శాసనసభ్యులు చదలవాడ అరవిందబాబు, తెనాలి శ్రావణ్ కుమార్ హాజరయ్యారు. మంత్రి పార్థసారథి, ఎమెల్యేలు అరవింద బాబు, శ్రావణ్ కుమార్, ప్రత్తిపాటి సంయుక్తంగా ఎడ్ల పందేల్లో గెలుపొందిన ఎడ్ల యజమానులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం, భారమైన ఖర్చులవల్లే రైతులు పశుపోషణకు దూరమవుతున్నారు. ఒంగోలు జాతి ఎడ్ల పోషణ ఆర్థిక భారమైనందునే వాటి పెంపకంపై రైతుల్లో ఆసక్తి సన్నగిల్లుతున్నాయని, ఈ జాతి సంతతిని పెంచి పోషిస్తే అన్నివిధాల రైతులకు ప్రయోజనకరమని పార్థసారథి తెలిపారు. ఒకప్పుడు గ్రామాల్లో భూమి, ఎడ్లు ఉన్నవారినే గౌరవంగా చూసేవారని గుర్తుచేశారు. సంక్రాంతికి అందరూ కోడి పందేలు అంటుంటే, ప్రత్తిపాటి ఎడ్ల పందేలు నిర్వహించడం అందరూ అభినందించాల్సిన విషయమన్నారు. కూటమిప్రభుత్వం వచ్చాకే రైతు కుటుంబాల్లో నిజమైన సంక్రాంతి, సంతోషం చూస్తున్నామన్నారు. ఎడ్లు పెంచేవారికి ప్రభుత్వం నుంచి కూడా కొంత ఆర్థికసాయం అందించి రైతుల్ని ప్రోత్సహించాలనే నిర్ణయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నట్టు పార్థసారథి స్పష్టంచేశారు. వ్యవసాయంలో యాంత్రీకరణ ఎక్కువయ్యాక ఎడ్లపెంపకం తగ్గిపోయినప్పటికీ, వాటి ఉనికిని కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రభుత్వం నుంచి ఎడ్ల పెంపకం దారులకు మద్దతు లభించాలన్న మంత్రి పార్థసారథి నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని, వారితో పాటు ఈ విషయంపై ముఖ్యమంత్రితో మాట్లాడేందుకు తానూ సిద్ధమేనని శ్రావణ్ కుమార్ స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వాహకులు, ఎడ్ల పందాల నిర్వాహకులు, వివిధ హోదాలలో ఉన్న టీడీపీ నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొలుకుంటున్న తెలంగాణ ప్రభుత్వ ఖజానా

## రూ.1,24,911 కోట్లు వసూళ్లు
## పెరిగిన పన్నుల ఆదాయం
## రూ.1,77,204 కోట్ల వ్యయం
## ఆర్థిక లోటు రూ.65,930.31 కోట్లు
## సర్కార్‌కు చేరిన కాగ్ నివేదిక

హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఖజానా ఆర్థిక పరిస్థితి క్రమంగా మెరుగుపడుతోంది. తెలంగాణ మొత్తం ఆదాయ వసూళ్లు రూ.1,24,911.19 కోట్లుగా ఉన్నాయి. బడ్జెట్ అంచనాలైన రూ.2,29,720.63 కోట్లలో 54.38 శాతం సాధించాయి. 2024-25లో ఇదే కాలంలో సాధించిన 50.76 శాతం కంటే 3.62 శాతం మెరుగుదల చోటు చేసుకుంది. ఖర్చుల విషయానికొస్తే రూ.1,77,204.16 కోట్లకు చేరుకుంది. ఇది బడ్జెట్ మొత్తంలో 67.25 శాతం. గత సంవత్సరం ఇది 61.87 శాతం కంటే ఎక్కువ. డిసెంబర్ 2025 తో ముగిసిన కాలానికి తెలంగాణ ఆర్థిక స్థితిపై కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో ఆదాయ స్థితిలో గణనీయమైన మెరుగుదలను హైలైట్ చేసింది. గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే రసీదులు గణనీయమైన పెరుగుదలను నమోదు చేశాయి. స్టాంపులు, రిజిస్ట్రేషన్లు, రాష్ట్ర ఎక్సైజ్ సుంకాలు, పన్ను, సేవల పన్ను నుంచి బలమైన వసూళ్లతో పాటు, పన్నుయేతర ఆదాయాలలో స్థిరమైన పెరుగుదల నమోదైంది.

కాగ్ నివేదిక ప్రకారం పన్నుల ఆదాయం ఖజానా ఆర్థిక పరిస్థితి మెరుగుదలకు అతిపెద్ద సహకారిగా కొనసాగుతోంది. రూ.1,13,985.07 కోట్లకు చేరుకున్న పన్నుల ఆదాయం బడ్జెట్‌లో 65.02 శాతంగా (గత ఏడాది 62.07 శాతం) ఉంది. గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ వసూళ్లు రూ.39,004.84 కోట్లకు చేరుకున్నాయి. స్టాంపులు, రిజిస్ట్రేషన్ ఆదాయం గణనీయంగా పెరిగి రూ.11,304.19 కోట్లతో వార్షిక లక్ష్యంలో 59.22 శాతానికి (41.28శాతం) చేరుకుంది. రాష్ట్ర ఎక్సైజ్ సుంకాలు గణనీయంగా పెరిగి రూ.17,507.01 కోట్ల వసూళ్లతో బడ్జెట్‌లో 63.38 శాతంగా (54.96 శాతం) ఉంది. ఇక పన్నుయేతర ఆదాయం రూ.7,120.53 కోట్లుగా నమోదైంది. ఇది బడ్జెట్ అంచనాలలో 22.52 శాతం కాగా, గత ఏడాది ఇదే కాలంలో నమోదైన 15.59 శాతం కంటే ఎక్కువ. అయితే గ్రాంట్స్-ఇన్-ఎయిడ్ మరియు విరాళాలు రూ.3,805.59 కోట్లతో సాపేక్షంగా తక్కువగా ఉన్నాయి. ఇది వార్షిక అంచనాలో 16.7 శాతానికి మాత్రమే. అంతకుముందు ఇది 22.05 శాతంగా ఉంది. అలాగే మూలధన వసూళ్లు అంచనాలను మించిపోయాయి. బడ్జెట్ అంచనా అయిన రూ.55,116.67 కోట్లకు గాను రూ.65,965.32 కోట్లు సమకూరింది ఇది 119.68 శాతం విజయాన్ని ప్రతిబింబిస్తుంది. ఇది ఎక్కువగా రుణాలు, ఇతర అప్పుల ద్వారా నమోదై వార్షిక లక్ష్యాన్ని దాటి రూ.65,930.31 కోట్లుగా నిలిచింది.

రెవెన్యూ వ్యయం రూ.1,34,512.21 కోట్లు కాగా, జీతాలు మరియు వేతనాలు సహా ప్రధాన భాగాలు రూ.35,746.99 కోట్లు, వడ్డీ చెల్లింపులు రూ.21,454.17 కోట్లు, పెన్షన్లు రూ.14,126.99 కోట్లు ఖర్చు చేసింది. గతంలో అంచనా వేసిన మిగులు స్థితితో పోలిస్తే డిసెంబర్ 2025 నాటికి రాష్ట్రం రూ.9,601.02 కోట్ల రెవెన్యూ లోటు, ఆర్థిక లోటు రూ.65,930.31 కోట్లుగా ఉంది. రెవెన్యూ వసూళ్లు మెరుగుపడినప్పటికీ, పెరుగుతున్న వ్యయం మరియు అధిక రుణాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడిని కొనసాగిస్తున్నాయని కాగ్ పేర్కొంది.

# ప్రమాదకరంగా పొగమంచు



- విజయవాడ విమానాశ్రయాన్ని కమ్మేసిన పొగమంచు
- రద్దయిన విజయవాడ - విశాఖ విమాన సర్వీసు
- ఆలస్యంగా విమానాలు రాకపోకలు, ప్రయాణీకుల ఇబ్బందులు

విజయవాడ, జనవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో పొగమంచు ప్రమాదకరంగా మారుతుంది.. ఉత్తరాంధ్ర, కోస్తా, ఉభయగోదావరి, కృష్ణా జిల్లా మంచు ప్రభావం తీవ్రంగా ఉంది. రహదారులను కమ్మేయడంతో జనం ఇబ్బందులు పడుతున్నారు. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో సోమవారం ఉదయం దట్టమైన పొగమంచు కారణంగా విమాన ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులను కలిగించింది. ఈరోజు తెల్లవారుజాము నుంచే ఎయిర్ పోర్టు పరిసరాలను మంచు దుప్పటిలా కమ్మేయడంతో విజిబిలిటీ గణనీయంగా పడిపోయింది. దీనివల్ల రన్ వేపై విమానాల ల్యాండింగ్‌కు ఆటంకం ఏర్పడటంతో పలు విమాన సర్వీసులు గంటల తరబడి ఆలస్యంగా నడిచాయి. ముఖ్యంగా హైదరాబాద్, చెన్నై నగరాల నుంచి ఉదయం విజయవాడ చేరుకోవాల్సిన ఇండిగో విమాన సర్వీసులు సుమారు గంటకు పైగా ఆలస్యమయ్యాయి. పొగమంచు విడిపోయేవరకు విమానాలు సురక్షితంగా ల్యాండ్ అయ్యే అవకాశం లేకపోవడంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. దేశ రాజధాని ఢిల్లీ నుంచి రావాల్సిన ఎయిరిండియా విమానం కూడా పొగమంచు కారణంగా గంట ఆలస్యంగా గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంది. దట్టమైన మంచు ప్రభావంతో ఉదయం 9.55 గంటలకు విశాఖపట్నం నుండి రావాల్సిన ఇండిగో సర్వీసును విమానయాన సంస్థ రద్దు చేయడంతో ప్రయాణికులు తీవ్ర అసహనానికి గురయ్యారు. గంటల తరబడి వేచి ఉన్న ప్రయాణికులకు విమాన సంస్థల ప్రతినిధులు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. శీతాకాలం కావడంతో తరచూ ఏర్పడుతున్న పొగమంచు వల్ల విమాన రాకపోకలకు అంతరాయం కలుగుతోందని, ప్రయాణికులు తమ విమాన సమయాలను ముందుగానే సరిచూసుకోవాలని ఎయిర్ పోర్ట్ అధికారులు సూచించారు. ఇక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాను పొగమంచు కమ్ముకుంది. నక్కిలెదీవెల్లి మండలములోని ప్రధాన రహదారి కేపెన్ ఎస్ రోడ్డును పూర్తిగా పొగమంచు కమ్మేయడంతో రోడ్డు పై 50 మీటర్ల కంటే తక్కువ విజిబిలిటీ ఉంది. కనుచూపును పొగమంచు మంచు దుప్పటిలా కప్పేయడంతో వాహనాలు అతి జాగ్రత్తగా ఫోర్ సిగ్నల్ లైట్స్ (పార్కింగ్ లైట్స్) వేసుకొని జాగ్రత్తగా తక్కువ వేగంతో వెళుతున్నారు. రోజా కళ్ళ ముందు కనిపించే కొబ్బరి చెట్లు, మంచు దుప్పటిలో దాగినట్టు కనిపిస్తున్నాయి. చూపరులకు పొగమంచు కనువిందు చేస్తున్నప్పటికి, వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. అల్లూరి జిల్లా మన్యంలో కొన్ని రోజులుగా సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలే నమోదవుతున్నాయి. చలి తీవ్రత కొనసాగుతోంది. దీంతో ఏజెన్సీ వాసులు వణుకుతూ ఉదయం వేళల్లో బయటకు రాలేకపోతున్నారు. దట్టంగా పొగ మంచు కమ్మేస్తోంది. వాహనాలు లైట్లు వేసుకుని రాకపోకలు కొనసాగిస్తున్నాయి. మరోవైపు వాతావరణానికి ప్రకృతి అందాలు మరింత సుందరంగా దర్శనమిస్తుండడంతో పర్యాటకులు పరవశించి పోతున్నారు. ఏజెన్సీలో ఆదివారం జి.మాడుగులలో 3.5 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదు కాగా, అరకులోయలో 3.8, చింతపల్లిలో 3.9, ముంచింగిపుట్టులో 4.3, పెదబయలులో 4.8, హుకుంపేటలో 6.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ప్రతిరోజూ ఉదయం 10 గంటల వరకు పొగమంచు కురుస్తోంది. మధ్యాహ్నం మాత్రమే మోస్తరుగా ఎండ కాస్తోంది. జనం ఉన్ని దుస్తులు ధరిస్తూ, చలి మంటలు వేసుకుంటూ చలి నుంచి ఉపశమనం పొందుతున్నారు.

# 'సీ మిత్ర'తో బాధితులకు ఊరట

హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త: రాష్ట్రంలో సైబర్ నేరాల నివారణకు కొత్తగా ఏర్పాటు చేసిన సీ మిత్ర మెరుగైన ఫలితాలను సాధించింది. పది రోజుల క్రితం ఏర్పాటైన ఈ విభాగం బషీర్‌బాగ్ కేంద్రంగా వున్న సైబర్ క్రైం పోలీసు స్టేషన్ పనిచేస్తుండగా వెయ్యి మందికి పైగా బాధితులకు సీ మిత్ర సిబ్బంది నేరుగా ఫోన్‌లు చేసి వారి సమస్యలను అడిగి తెలుసుకుని కేసులు నమోదు చేశారు. సీ మిత్రకు నిత్యం వంద ఫోన్ కాల్స్ వస్తున్నా యని ఈ విభాగం అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను వాడుకుని 200 మంది వరకు బాధితులకు న్యాయం అందించాలని సీ మిత్ర విభాగం నిర్ణయించింది. సీ మిత్ర అమలు కోసం ఆయా ప్రాంతాలలో గల పోలీసు స్టేషన్లలో ఏర్పాట్లు చేశారు.

వీటి ద్వారా వచ్చే ఫిర్యాదులను పరిశీలించి, దీనిపై బాధితులతో సీ మిత్ర అధికారులు నేరుగా మాట్లాడి, ఎఫ్ఐఆర్ చేయదగ్గ ఫిర్యాదులను కేసులు నమోదు చేస్తు న్నారు. ఇప్పటి వరకు 100కి పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. బాధితులు గంటల వ్యవధి పోలీసు స్టేషన్లలో వుండే అవకాశం లేకుండా సీ మిత్ర అధికా రులు నేరుగా వారితో వర్చువల్‌గా మాట్లాడుతూ ఎఫ్ఐఆర్ కాపీలను వారికి వాట్సాప్‌లలో పంపుతున్నారు. కాగా సైబర్ నేరాలపై బాధితులు ఇంటి నుంచే ఫిర్యాదు చేసేందుకు సీ మిత్ర ద్వారా అవకాశం ఇచ్చారు. 1930 లేదా జాతీయ సైబర్ క్రైం పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు వీలుంది. దీని తరువాత సీ మిత్ర రంగంలో దిగి బాధితులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి కేసు వివరాలను తెలుసుకుని వారికి చేయాల్సిన సహాయం అందిస్తోంది.

# 14 యేళ్లకంటే ఇప్పుడే ఎసిబి కేసులు ఎక్కువ: ఎసిబి డిజి చారుసిన్హా

హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త: రాష్ట్రంలో గడచిన 14 ఏళ్లతో పోలిస్తే 2025 చివరి త్రైమాసికంలో వెలుగు చూసిన అవినీతి కేసులు ఎక్కువగా వున్నాయని ఎసిబి డిజి చారు సిన్హా తెలిపారు. సర్కారీ విభాగాల్లో అవినీతిని అంతమొందించేందుకు ఎసిబి చేస్తున్న కృషి వల్ల పెద్ద సంఖ్యలో అక్ర మార్కులు పట్టుబడు తున్నారని ఆమె అన్నారు. 2025 త్రైమాసికంలో నమోదైన కేసులతో పాటు వాటి విచారణ ఏ స్థాయిలో వుందనే విషయమై ఆమె సోమవారం నాడు ఉన్నతాధికారులతో సమీక్షించారు. చారుసిన్హా మాట్లాడుతూ ప్రభుత్వ విభాగాల్లో ఎక్కడ అవినీతి వున్నా దానిని వెలికి తీయా ల్సిందేనని, దోషులను పట్టు కోవాల్సిందేనని తెలిపారు. ఈ విషయంలో ఎవరికీ మినహాయింపు వుండకూడదని ఆమె అన్నారు. 2025 చివరి మూడు నెలల కాలంలో ఎసిబి అధికారులు కనబరచిన పనితీరును ఈ సందర్భంగా ఆమె సమీక్షించడంతో పాటు ఉత్తమ ప్రతిభ కన బరచిన వారికి నగదు రివార్డులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఎసిబి అధికా రులు క్షేత్రస్థాయిలో చక్కగా పని చేసి, అవినీతిని అంతమొందించి. ప్రజల మనస్సులను గెలవాలని ఆమె కోరారు. ఎసిబి కేసుల్లో విచారణ పారదర్శకంగా జర గాలని, ఎలాంటి ఒత్తిడులకు తలొగ్గ కూడదని ఆమె తెలిపారు. కేసుల విచారణలో అధికారులు వృత్తి నైపుణ్యతను చూపాలని, అవినీతి అధికారులకు కోర్టుల్లో శిక్షలు పడేందుకు కావా ల్సిన అన్ని సాక్షాలు, ఆధారాలు పక్కాగా సేకరించాలని ఆమె కోరారు.

# నీతులు చెప్పే డిజిపి ఖాకీ బుక్ కాకి ఎత్తుకుపోయిందా?

## కాంగ్రెస్ నేతలపై వస్తున్న ఆరోపణలపై ఎందుకు మౌనం: హరీశ్‌రావు




ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 19: కాంగ్రెస్ నాయకుల అరాచకాలపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు నిప్పులు చెరిగారు. సోమవారం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ వ్యాపారులను తుపాకులతో బెదిరించి, కమీషన్లు వసూలు చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ కుమార్తె చెప్పిందని గుర్తుచేశారు. సీఎం సన్నిహితుడు రోహిన్ రెడ్డి బెదిరించాడని మంత్రి కుమార్తె చెప్పిందని తెలిపారు. అలంపూర్‌లో రేవంత్‌రెడ్డి సన్నిహితుడు, ఏఐసీసీ నేత ఎమ్మెల్యే సంపత్‌కుమార్ రూ.8 కోట్లు కావాలని కాంట్రాక్టర్లను బెదిరించాడని తెలిపారు. ఈ ఘటనపై స్వయంగా కాంట్రాక్టరే వచ్చి ఫిర్యాదు చేశాడని.. అయినా ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. దీనిపై సిట్ ఏది అని ప్రశ్నించారు. జర్నలిస్టులను వేధించడానికి సిట్‌లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులను వేధించడానికి సిట్‌లు, కమీషన్లు ఏర్పాటు చేస్తున్నారని.. మరి సంపత్ మీద సిట్ ఉండదా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఖాకీ బుక్ అందరికీ సమానమే అని నీతులు చెప్పారు కదా.. ఇప్పుడు ఏమైందని డీజీపీ శివధర్ రెడ్డిని ప్రశ్నించారు. మీ ఖాకీ బుక్‌ను కాకి ఎత్తుకుపోయిందా అని ఎద్దేవా చేశారు. జర్నలిస్టులను బెదిరించిన సీపీ సజ్జనార్ రూల్ బుక్ ఏమైందని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి తెల్వకుండా సిట్ వచ్చిందని చెబుతున్నారని హరీశ్‌రావు అన్నారు. రేవంత్ రెడ్డికి తెల్వకుండా సిట్ వస్తే ముఖ్యమంత్రిగా ఫెయిల్ అయినట్లే కదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రికి తెలియకుండా సిట్ ఎలా వస్తుందని నిలదీశారు. రాష్ట్ర అడ్మినిస్ట్రేటర్ అయిన సీఎం ఏం చేస్తున్నాడని అడిగారు. చట్టాన్ని రాజకీయాల కోసం వాడితే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హరీశ్‌రావు హెచ్చరించారు.

# బండ్ల గణేష్ సంకల్పయాత్ర ప్రారంభం



సంకల్ప యాత్రలో నాయకులు

షాద్‌నగర్, జనవరి 19, ప్రభాతవార్త: సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ సంకల్పించిన సంకల్ప యాత్ర సోమవారం షాద్‌నగర్ నుంచి ప్రారం భమైంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జైలుకు వెళ్లిన సమయంలో ఆయనకు బెయిల్ లభిస్తే షాద్‌నగర్ నుంచి తిరుపతి వరకు పాదయాత్ర చేస్తానని బండ్ల గణేష్ మొక్కుకున్న విషయం తెలిసిందే. కొద్ది రోజులకే చంద్రబాబు నాయుడికి బెయిల్ రావ డంతో, తన మొక్కును తీర్చుకునే ఉద్దేశంతో బండ్ల గణేష్ ఈ సంకల్ప యాత్రను ప్రారంభిం చారు. ఈ యాత్ర ప్రారంభ కార్యక్రమంలో నటుడు శివాజీ, అమలాపురం ఎంపి అప్పలనాయుడు, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తోపాటు పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండ్ల గణేష్ మాట్లాడుతూ, చంద్రబాబునాయుడిపై ఉన్న అభిమానంతోపాటు ప్రజాస్వామ్య విలువల పట్ల తన నిబద్ధతకు ప్రతీకగా ఈ పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు.

# తెలంగాణ ఉన్నత విద్యామండలి ఇసి మీటింగ్ నేడు

హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త: తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్(ఇసి) మీటింగ్‌కి నేడు(మంగళవారం) జరగనుంది. ఉదయం 11.30 గంటలకు మాసబ్‌ట్యాంక్‌లో గల ఉన్నత విద్యా మండలి కార్యా లయంలో సమావేశం జరగనుంది. ఇప్పటికే రెండుసార్లు వాయిదా పడిన సమావేశం నేడు జరగనుంది. ఏడాదిన్నర అనంతరం నేడు (శనివారం) సమావేశం జరగనుంది. సమావేశంలో 30కి పైగా అంశాలపై చర్చించనున్నారు. 2026లో జరిగే సెట్స్‌పై కూడా సమావేశంలో చర్చించనున్నారు. ఉన్నత విద్యా మండలి సమావేశంలో 2024 ఆగస్టు చివరి వారంలో జరిగింది. అనంతరం 2024 అక్టోబర్ 17న ఉన్నత విద్యా మండలి ఛైర్మన్‌గా ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. బాలకిష్టారెడ్డి ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఇప్పటి వరకు ఉన్నత విద్యా మండలి ఈసీ మీటింగ్ జరగలేదు. ఆయన ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి 15 నెలలు పూర్తికావొస్తుంది. ఉన్నత విద్యా మండలి ఈసీ మీటింగ్ జరగక సుమారు ఏడాదిన్నర కావొస్తోంది. ఈ నేపథ్యంలో సాధారణంగా ఈసీలో అనుమతి తీసుకోవల్సిన అంశాలతోపాటు ఆర్థిక అవసరాల కోసం బడ్జెట్ ఆమోదం కూడా తీసుకోవల్సి ఉంటుంది. ఇలా ఏడాదిన్నరలో పలు నిర్ణయాలు తీసుకున్నందున వాటిన్నింటికీ ఈసీలో ఆమోదం తీసుకోవల్సి ఉంటుంది. సమావేశంలో విద్యా శాఖ కార్యదర్శితోపాటు ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి కూడా ప్రభుత్వం తరపున పాల్గొనాల్సి ఉంటుంది.

# స్థానిక నిధి ఆడిటర్లు, రాష్ట్ర ఆడిట్ విభాగాల పాత్ర కీలకం

## ఎన్ఐఆర్‌డిపిఆర్‌లో ఆడిట్ విభాగాల కోసం జాతీయ వర్క్‌షాప్




సమావేశంలో మాట్లాడుతున్న ఎన్ఐఆర్‌డిపిఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ నరేంద్ర కుమార్ తదితరులు

హైదరాబాద్ (అత్తాపూర్), జనవరి 19, ప్రభాతవార్త : స్థానిక నిధి ఆడిట్ (ఎల్ఎఫ్ఎ) డైరెక్టరేట్లు, రాష్ట్ర ఆడిట్ విభాగాల కోసం మూడురోజుల జాతీయ వర్క్‌షాప్ సోమవారం రాజేంద్రనగర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్ మెంట్ అండ్ పంచాయతీరాజ్ (ఎన్ఐఆర్‌డిపిఆర్)లో ప్రారంభ మైంది. ఈ వర్క్ షాప్‌ను కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా (సిఎజి) మార్గ దర్శకత్వంలో ఇంటర్నే షనల్ సెంటర్ ఫర్ ఆడిట్ ఆఫ్ లోకల్ గవర్నెన్స్ (ఐసి ఎఎల్) సహకారంతో సెంటర్ ఫర్ ఇంటర్నల్ ఆడిట్ ఇన్ రూరల్ డెవల ప్‌మెంట్ (సిఐఎఆర్‌డి), ఎన్ఐఆర్‌డిపిఆర్ నిర్వ హిస్తున్నాయి. ఈనెల 21 వరకు జరగనున్న ఈ వర్క్‌షాప్, దేశవ్యాప్తంగా ఉన్న పంచాయతీరాజ్ సంస్థలు (పిఆర్ఐలు), పట్టణ స్థానిక సంస్థల్లో ఆడిట్ వ్యవస్థల ప్రభావం, ఏకరూపత ప్రభావాన్ని పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. ఎన్ఐ ఆర్‌డిపిఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ నరేంద్ర కుమార్ ప్రసంగించారు. స్థానిక ప్రభుత్వాల్లో జవాబు దారీతనం, పారదర్శకత, ఆర్థిక క్రమశిక్షణను నిర్ధారించడంలో స్థానిక నిధి ఆడిటర్లు, రాష్ట్ర ఆడిట్ విభాగాల కీలక పాత్రను ఆయన నొక్కి చెప్పారు, స్థానిక ప్రభుత్వ ఆడిట్ వ్యవస్థలను బలోపేతం చేయడంలో రాష్ట్రాలకు మద్దతు ఇవ్వడానికి ఎన్ఐఆర్‌డిపిఆర్ నిబద్ధ తను పునరుద్ఘాటించారు. అనంతరం డిప్యూటీ కంప్ట్రోలర్, ఆడిటర్ జనరల్ (స్థానిక ప్రభుత్వ ఆడిట్) మనీష్‌కుమార్ మాట్లాడుతూ.. పిఆర్ఐలు యూఎల్ బిల్లో ఆడిట్ రాజ్యాంగ ఆదేశాన్ని, పారదర్శకత, జవాబుదారీతనాన్ని నిర్ధారిం చడంలో స్థానిక నిధి ఆడిట్ కీలక పాత్రను హైలైట్ చేశారు. పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి సుశీల్ కుమార్ లోహని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుండి ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్స్, అకౌంటెంట్ జనరల్స్, పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ, ఎన్ఐఆర్‌డిపిఆర్, ఐసి ఎఎల్ నుండి సీనియర్ అధికారులు, నిపు ణులు, రాష్ట్ర ఆడిట్, స్థానిక నిధి ఆడిట్ విభాగాల డైరెక్టర్లు/ప్రతినిధులు పాల్గొన్నారు.




సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్

# కేంద్ర కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

## రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగర్, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్

హైదరాబాద్ (ముషీరాబాద్), జనవరి 19, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ పిలుపునిచ్చారు. సోమవారం కార్మిక కర్షక పోరాట దినాన్ని పురస్కరించుకుని సీఐటియూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో అశోక్‌నగర్ చౌరస్తా నుంచి ఇందిరాపార్కు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో సీఐటియూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ అధ్యక్షులు ఎం.దశరథ్ అధ్యక్షతన నిర్వహించిన నిరసన కార్యక్రమంనుద్దేసించి సాగర్, పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే విబిజి-రామ్‌జీ 2025 చట్టాన్ని, విత్తన సవరణ చట్టాన్ని, విద్యుత్ సవరణ బిల్లు 2025లను తక్షణమే ఉపసంహరిం చాలని డిమాండ్ చేశారు. కార్మికులకు అండగా ఉండే యూనియన్స్ లేకుండా చేయాలనే కుట్రలో భాగంగా నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకువచ్చారని ఆరోపిం చారు. పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తున్న ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలంటే ఫిబ్రవరి 12న కార్మిక, కర్షక మైత్రితో దేశవ్యాప్త సమ్మెలో సకల జనులు పాల్గొని, జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# నిమ్స్‌లో స్టెమ్‌సెల్ ల్యాబ్ ప్రారంభం

## పేదలకు అత్యాధునిక వైద్యం లక్ష్యం: మంత్రి దామోదర రాజనర్సింహా



స్టెమ్‌సెల్ లాబ్ ప్రారంభించిన వైద్య మంత్రి దామోదర రాజనర్సింహా

హైదరాబాద్ (జూబ్లీహిల్స్), జనవరి 19, ప్రభాతవార్త: పేద ప్రజలకు అత్యాధునిక వైద్యాన్ని అందిం చడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా స్పష్టం చేశారు. నిమ్స్‌లో ఏర్పాటు చేసిన స్టెమ్ సెల్ ల్యాబ్‌ను ఆయన సోమవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ, ప్రముఖ అమె రికన్ బయోటెక్నాలజీ సంస్థ తులసి థెరప్యుటిక్స్ సహకారంతో నిమ్స్‌లో ఈ స్టెమ్ సెల్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సామాన్య ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా వివరిస్తూ, ఒక పెద్ద వృక్షానికి విత్తనం ఎంత ముఖ్యమో, మన శరీరానికి స్టెమ్ సెల్స్ కూడా అంతే ముఖ్యమని అన్నారు. విత్తనం నుంచి మహావృక్షం ఎలా తయారవుతుందో, అలాగే స్టెమ్ సెల్స్ నుంచి కొత్త కణాలు, అవయవాలు కూడా అభివృద్ధి చెందుతాయన్నారు. మన శరీరంలోని ఏదైనా భాగం దెబ్బతిన్నప్పుడు లేదా వ్యాధికి గురైన ప్పుడు, ఆ భాగాన్ని మరమ్మతు చేసే అద్భుతమైన శక్తి స్టెమ్ సెల్స్‌కు ఉందని మంత్రి తెలిపారు. మందులతో నయం కాని మొండి వ్యాధులను కూడా నయం చేసే సామర్థ్యం ఈ చికిత్సకు ఉందన్నారు. ముఖ్యంగా క్యాన్సర్, రక్త సంబంధిత వ్యాధులు, తలసేమియా వంటి రుగ్మతలతో బాధపడే వారికి ఈ చికిత్స సంజీవని లాంటిదని తెలిపారు. ప్రస్తుతం స్టెమ్ సెల్ థెరపీ కొన్ని కార్పొరేట్ ఆస్పత్రులకే పరిమితమై, లక్షల రూపాయల ఖర్చుతో మాత్రమే అందుబాటులో ఉందని గుర్తు చేశారు. సామాన్య ప్రజలకు కూడా ఈ అత్యాధునిక వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో నిమ్స్‌లో ఈ ల్యాబ్‌ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఈ ల్యాబ్‌లో స్టెమ్ సెల్స్‌పై లోతైన పరిశోధనలు జరుగుతాయని, తులసి థెరప్యుటిక్స్ శాస్త్రవేత్తలతో పాటు నిమ్స్ వైద్యులు కలిసి పరిశోధనలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ పరిశోధనల ఫలితంగా భవిష్యత్తులో నిమ్స్‌లోనే పేద రోగులకు అతి తక్కువ ఖర్చుతో స్టెమ్ సెల్ థెరపీ అందించగలమని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే ఈ ల్యాబ్‌లో జరిగే పరిశోధనల ఫలాలు ప్రజలకు అందుతాయన్నారు. కార్యక్రమంలో తులసి థెరప్యూటిక్స్ స్థాపకుడు, సీఈఓ డా. సాయిరాం ఆట్లూరి, నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వీధికుక్కల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

## సినీనటి రేణుదేశాయ్



హైదరాబాద్, జనవరి 19,ప్రభాతవార్త: దేశంలో వీధి కుక్కల సమస్యకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాశ్వత పరిష్కారం చూపా లని ప్రముఖ సినీ నటి, జంతు ప్రేమికు రాలు రేణూ దేశాయ్ కోరారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేకించి హైదరాబాద్ మహానగరంలో వీధి కుక్కలను చంపడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. వీధి కుక్కల అంశంపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో స్పందించారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రముఖ దర్శకుడు టిక్కా శశికిరణ్, యాంకర్ రష్మి గౌతంతో కలిసి మాట్లాడారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సాధారణంగా సమాజంలో కుక్క మనిషిని కరవడం తప్పేనని, ఆఒక్క మూగజీవి కోసం మిగతా కుక్కలను ఎందుకు బలిచేయాలి? అంటూ రేణూ దేశాయ్ ప్రశ్నించారు. వంద కుక్కలు ఉంటే అందులో 5 కుక్కలు మాత్రమే మనుషులను కరిస్తే మిగతా 95 కుక్కలను కూడా చంపేస్తున్నారని ఆవిధానం సరికాదని స్పష్టం చేశారు. మనిషిని కుక్క కరిస్తే స్పందించే వ్యవస్థలు, రోడ్డు ప్రమాదాలు, హత్యలు, అత్యాచారాలు, డెంగీ, మలేరియా, ఇతర వ్యాధుల బారినపడి సంభవించే మరణాలు, హెల్మెంట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపి ప్రాణాలు కోల్పోవడం, చిన్నారుల జరుగుతున్న అత్యాచారాలపై ఎందుకు స్పందించడం లేదు? అని ఆమె సూటిగా ప్రశ్నించారు. ప్రత్యేకించి సమాజంలో జరిగే చిన్నారులపై అత్యాచారాలు జరిగినప్పుడు ఎందుకు స్పందించరు? అని రేణూ దేశాయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వీధి వీధిన మద్యం దుకాణాలు ఉంటున్నాయి. లిక్కర్ తాగి రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న వ్యక్తుల గురించి ఎందుకు స్పందించరు? అంటూ దుయ్యబట్టారు. అలా గాలిలో కలిసిపోయేవి ప్రాణాలు కావా? ఒక్క కుక్క కరిచి మరణిస్తేనే అది ప్రాణమా? అని ప్రశ్నించారు. ఇటీవల నిజామాబాద్ జిల్లాలో పలు గ్రామ పంచాయతీ సర్పంచులు సామూహికంగా కుక్కలను చంపించడం అమానవీయం కాదా? అవి ప్రాణాలు కాదా? ఒక్క కుక్కే కాదు? ఆవు, గేదె, పిల్లి, కోతి అన్నీ కూడా ప్రాణులే కదా? అని ఆవేదన వ్యక్తం చేశారు. యాంకర్ రష్మీ మాట్లాడుతూ "ప్రభుత్వ వ్యవస్థలు ఏం చేస్తున్నాయి. అవి పూర్తిగా విఫలం కావడం వల్లే కుక్కల్లో దూకుడు స్వభావం పెరుగుతోంది. వీధి కుక్కలకు ప్రత్యేక షెల్టర్లు, మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పించాలి. విదేశీ బ్రీడ్స్ పెంచుకునే యజమానులు కూడా జాగ్రత్తలు తీసుకోవాలి. అవి పెంచుకోవాలంటే నెలకు రూ.15 నుంచి రూ.25 వేలు ఖర్చవుతోంది. అదేదో దేశీయ కుక్కలు పెంచుకుంటే విశ్వాసంగా ఉంటాయి. వీధి కుక్కల నిర్వహణకు ప్రభు త్వాలు, వ్యవస్థలు శాశ్వత పరిష్కారం చూపాలి" అన్నారు. దర్శకుడు శశి కిరణ్ టిక్కా మాట్లాడుతూ తక్షణమే వీధి కుక్కల నివారణ కోసం ప్రభుత్వం, జీహెచ్‌ఎంసీ అధికారులు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలతో పాటు యాంటీ రేబిస్ వాక్సిన్లు వేసి షెల్టర్లలో పెట్టి సంరక్షించాలని కోరారు.

20-01pg10fVRS.qxd:20-01pg10fVRS.qxd 1/1/02 6:21 AM Page 1



# ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో ఆల్ట్ పై సిలిక్ అద్భుత విజయం



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియన్ ఓపెన్-2026లో మాజీ ఫైనలిస్ట్ మారిన్ సిలిక్ వరుస సెట్లలో ఆల్ట్‌మైర్‌ను ఓడించగా, 2014 ఛాంపియన్ వావ్రింకా జెరెతో జరిగిన సెట్ నుండి పుంజుకుని తన చివరి మెల్‌బోర్న్ పార్క్ ప్రదర్శనలో పురోగతి సాధించాడు. సోమవారం మెల్‌బోర్న్ పార్క్‌లో జరిగిన తొలి రౌండ్‌లో మాజీ ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనలిస్ట్ మారిన్ సిలిక్ 6-0, 6-0, 7-6(3) తేడాతో జర్మనీకి చెందిన డేనియల్ ఆల్ట్‌మైర్‌ను ఓడించాడు. 2018 రన్నరప్ అయిన సిలిక్, మూడవ సెట్ ప్రారంభంలో బ్రేక్ పాయింట్‌ను కాపాడుకుని ట్రాక్‌లో కొనసాగాడు. కానీ ఆల్ట్మేయర్ అకస్మాత్తుగా గేర్‌లోకి క్లిక్ చేశాడు. జర్మన్ ఆటగాడు 1-1తో విజయం సాధించాడు. గత వారం అడిలైడ్ ఇంటర్నేషనల్‌లో జౌమ్ మునార్ చేతిలో 6-3, 6-0 తేడాతో ఓటమి పాలైన అతడు 25 ఆటల పరాజయాలకు తెరదించాడు. అంతేకాకుండా 37 ఏళ్ల ఈ అత్యున్నత ఆటగాడు తొలి 12 ఆటను గెలిచి అరుదైన గ్రాండ్ స్లామ్ మెయిన్ డ్రా "ట్రిపుల్ బాగెల్"కు దారితీశాడు, దీనిని ప్రొఫెషనల్ కాలంలో కేవలం ఐదుగురు ఆటగాళ్ళు మాత్రమే సాధించగా, చివరిగా 1993 ఫ్రెంచ్ ఓపెన్‌లో సెర్గి బ్రుగ్యురా సాధించాడు. అలాగే సహచర 2014 ఆస్ట్రేలియన్ ఓపెన్ ఛాంపియన్ స్టాన్ వావ్రింకా రెండవ రౌండ్‌లో సిలిక్‌తో చేరాడు. స్విస్ ఆటగాడు ఒక సెట్ నుండి పరాజయం పాలైన తర్వాత అన్‌సీడెడ్ సెర్బ్ లాస్లో జెరెను 5-7, 6-3, 6-4, 7-6(4)తో ఓడించాడు.

# అల్కరాజ్ శుభారంభం

## చరిత్ర సృష్టించిన వీనస్ ఓటమి



**న్యూఢిల్లీ:** ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ, పురుషుల సింగిల్స్‌లో స్పెయిన్ స్టార్ కార్లోస్ అల్కరాజ్ శుభారంభం చేశాడు. సోమవారం జరిగిన తొలి రౌండ్ మ్యాచ్‌లో అల్కరాజ్ 6-3, 7-6(7 6), 6-2 తేడాతో ఆస్ట్రేలియా ప్లేయర్ ఆడమ్ వాల్టన్‌ను ఓడించాడు. జర్మనీకి చెందిన యానిక్ హాన్ఫ్‌మాన్‌తో అతను రెండో రౌండ్‌లో ఆడనున్నాడు. గత నాలుగు ఆస్ట్రేలియా ఓపెన్ గ్రాండ్ స్లామ్ టోర్నీల్లో అల్కరాజ్‌కు నిరాశే ఎదురైంది. అతను క్వార్టర్ ఫైనల్స్ కూడా ధాటలేదు. గతేడాది నొవాక్ జకోవిచ్ చేతిలో ఓడిన అల్కరాజ్, అంతకుముందు అలెగ్జాండర్ జ్వెరెవ్ చేతిలో ఖంగుతిన్నాడు. ఈ సారి ఆస్ట్రేలియా ఓపెన్‌లో విజేతగా నిలిస్తే ఏడు గ్రాండ్ స్లామ్ టైటిళ్లు గెలిచిన అతి పిన్న వయస్కుడిగా నిలుస్తాడు. 24 ఏళ్ల వయసులో రాఫెల్ నాదల్, 23 ఏళ్ల వయసులో బోర్గ్ ఈ ఫీట్ సాధించారు. ఇక అమెరికా టెన్నిస్ స్టార్ వీనస్ విలియమ్స్ ఓటమిపాలై చరిత్ర సృష్టించింది. 45 ఏళ్ల వయసులో ఆమె ఈ టోర్నీ ఆడి ఈ అరుదైన ఘనతను అందుకుంది. ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ చరిత్రలోనే సింగిల్స్ ఆడిన ఆమె జపాన్‌కు చెందిన కిమికో డేట్ (44 ఏళ్లు) రికార్డ్‌ను బద్దలు కొట్టింది. కాగా మహిళల సింగిల్ తొలి రౌండ్ మ్యాచ్‌లో వీనస్ విలియమ్స్ 7-6, 3-6, 4-6 తేడాతో సెర్బియాకు చెందిన ఓల్గా డానిలోవిచ్ చేతిలో ఓటమిపాలైంది. ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌ను వీనస్ విలియమ్స్ తృటిలో చేజార్చుకుంది. తొలి సెట్ గెలిచిన ఆమె రెండో సెట్‌లో ఓటమిపాలైంది. మూడో సెట్‌లో 4-0తో ఆధిక్యంలో నిలిచి ఆధిపత్యం చెలాయించింది. కానీ ప్రత్యర్థి ఓల్గా పుంజుకొని వీనస్ విలియమ్స్‌ను మట్టికరిపించింది.



# ఇండియా ఓపెన్‌లో ఛాంపియన్లుగా యంగ్, లిన్

**న్యూఢిల్లీ:** ఇండియా ఓపెన్ బ్యాడ్మింటన్‌లో ఆన్ సే యంగ్, లిన్ చున్‌యి మహిళల మరియు పురుషుల సింగిల్స్ ఛాంపియన్లుగా నిలిచారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ సూపర్ 750 ఈవెంట్ ఇండియా ఓపెన్ 2026లో డిఫెండింగ్ ఛాంపియన్ అన్ సే యంగ్ మరోసారి చైనాకు చెందిన వాంగ్ జి యిని ఓడించి తన ఆధిపత్యాన్ని చాటుకుంది. ప్రపంచ నంబర్ 1 కొరియన్ క్రీడాకారిణి మహిళల సింగిల్స్ ఫైనల్‌లో చైనా రెండవ సీడ్ క్రీడాకారిణిపై 21-13, 21-11 తేడాతో విజయం సాధించింది. పురుషుల సింగిల్స్ ఫైనల్ కూడా ఏకపక్షంగా ముగిసింది. లిన్ క్రిస్టీని కేవలం 38 నిమిషాల్లో 21-10, 21-18 తేడాతో ఓడించి తన మొదటి బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ సూపర్ 750 టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్‌లో థాయ్‌లాండ్‌కు చెందిన డెచాపోల్ పువారానుక్రోహ్-సుపిస్సారా పవ్‌సంప్రాన్ రెండవ గేమ్‌లో 4 మ్యాచ్ పాయింట్లను కాపాడుకుని, డానిష్ జంట మథియాస్ క్రిస్టియన్‌సెన్-అలెగ్జాండ్రా బోజేను 19-21, 25-23, 21-18 తేడాతో ఓడించింది. చైనా మహిళల మరియు పురుషుల డబుల్స్ టైటిళ్లను విభిన్న రీతిలో గెలుచుకుంది. మహిళల డబుల్స్ సమ్మిట్ పోరులో, లియు షెంగ్ షు మరియు టాన్ నింగ్ జపాన్‌కు చెందిన యుకి ఫుకుషిమా మరియు మయు మట్సుమోటోలను 2111, 2118 తేడాతో ఓడించగా, పురుషుల డబుల్స్ ఫైనల్‌లో లియాంగ్ వీ కెంగ్ మరియు వాంగ్ చాంగ్ 17-21, 25-23, 21-16 తేడాతో జపాన్‌కు చెందిన హిరోకి మిడోరికావా మరియు క్యోహీ యమషితపై విజయం సాధించారు.

# ప్రపంచ కప్: పరుగుల కింగ్స్

## అగ్రస్థానంలో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ




**న్యూఢిల్లీ:** గత కొన్ని సంవత్సరాలుగా, ఐసీసీ పురుషుల టి20 ప్రపంచ కప్ టోర్నీ పలువురు అసాధారణ బ్యాటర్లకు వేదికగా నిలిచింది. చాలా మంది ఆటగాళ్ళు వివిధ ఎడిషన్లలో అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చినప్పటికీ, ఎంపిక చేసిన కొద్దిమంది బహుళ టోర్నమెంట్లలో ఆధిపత్యం చెలాయించడం ద్వారా ఆల్‌టైమ్ రన్ స్కోరింగ్ చార్టులలో అగ్రస్థానానికి చేరుకున్నారు. ఐసీసీ టి20 ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో టాప్ ఐదు అగ్రశ్రేణి పరుగుల స్కోరర్ల జాబితాలో భారత్ స్టార్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ అగ్రస్థానంలో ఉన్నారు. విరాట్ కోహ్లీ 33 ఇన్నింగ్స్‌లలో 1,292 పరుగులు సాధించాడు. 2014లో ఒకే టీ20 ప్రపంచ కప్ ఎడిషన్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిగా కూడా అతను రికార్డు సృష్టించాడు. అతని సగటు 58.72, స్ట్రైక్ రేట్ 128.81. టీ20 ప్రపంచ కప్‌లో విధ్వంసకర ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ గాను, టీమిండియా సక్సెస్ నాయకుడిగా రోహిత్ శర్మ శాశ్వత ముద్ర వేశాడు. ఈ కుడిచేతి వాటం బౌలర్ 47 మ్యాచ్‌ల్లో 1,220 పరుగులు సాధించి, 12 హాఫ్ సెంచరీలతో టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాళ్ల జాబితాలో రెండవ స్థానంలో ఉన్నాడు. శ్రీలంక అత్యుత్తమ బ్యాట్స్‌మెన్లలో ఒకరైన మహేల జయవర్ధనే టి20 ప్రపంచ కప్ చరిత్రలో ఆల్‌టైమ్ రన్‌స్కోరర్ జాబితాలో మూడవ స్థానంలో ఉన్నాడు. 2007 మరియు 2014 మధ్య 31 మ్యాచ్‌ల్లో ఆడిన అతను 39.07 సగటుతో 1,016 పరుగులు చేశాడు. అతని జాబితాలో ఒక చిరస్మరణీయ సెంచరీ మరియు ఆరు అర్ధ సెంచరీలు ఉన్నాయి. ఇంగ్లాండ్ బ్యాటింగ్ విజయానికి జోస్ బట్లర్ మూలస్తంభంగా నిలిచాడు. తన పేలుడు స్ట్రోక్ ఆటతో స్థిరంగా మ్యాచ్ నిర్వచించే ప్రదర్శనలను అందిస్తున్నాడు. 2022లో ఇంగ్లాండ్ టీ20 ప్రపంచ కప్ విజయానికి కీలక పాత్ర పోషించిన ఈ కుడిచేతి వాటం బౌలర్ టోర్నమెంట్ చరిత్రలో 1,013 పరుగులు సాధించాడు. అతని రికార్డులో ఒక సెంచరీ మరియు ఐదు అర్ధ సెంచరీలు ఉన్నాయి, అలాగే టీ20 ప్రపంచ కప్ చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన ఐదవ ఆటగాడిగా డేవిడ్ వార్నర్ ఉన్నాడు. ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ 41 మ్యాచ్‌ల్లో 984 పరుగులు సాధించి, అగ్రస్థానంలో తన నిలకడను ప్రదర్శించాడు. డైనమిక్ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మెన్ అయిన వార్నర్ ఈ టోర్నమెంట్‌లో ఎనిమిది హాఫ్ సెంచరీలు నమోదు చేశాడు. వ్యక్తిగత అత్యుత్తమ స్కోరు 89 నాటౌట్. 2021 ఎడిషన్ సమయంలో తమ తొలి ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్ టైటిల్‌ను గెలుచుకోవడంలో కీలక పాత్ర పోషించాడు.




# ప్రో రెజ్లింగ్ లీగ్‌లో.. మహారాష్ట్ర ఘన విజయం

## ముంబయి 6-3తో చిత్తు

**న్యూఢిల్లీ:** ప్రో రెజ్లింగ్ లీగ్-2026లో ముంబై దంగల్స్‌పై మహారాష్ట్ర కేసరి 6-3 తేడాతో ఘన విజయం సాధించడంలో మనీషా భన్వాలా ఆధిపత్య ప్రదర్శన చేసింది. మహిళల 57 కిలోల విభాగంలో భన్వాలా సాధించిన ఈ విజయంతో మహారాష్ట్ర ఈ సీజన్‌లో తొలి గెలుపు సాధించింది. మహారాష్ట్ర ఆది నుంచే ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. తొలి 62 కిలోల మహిళల పోటీలో దుడోవా బిల్యానా జివ్కోవా తొలి దశలోనే ఓటమి చెందినా, తర్వాత కోలుకుని సరికా మాలిక్‌పై 11-2 తేడాతో విజయాన్ని సాధించింది. పురుషుల 74 కిలోల విభాగంలో జరిగిన హై ఇంటెన్సిటీ పోటీలోనూ ఇదే జోరు కొనసాగింది, రెండవ పీరియడ్‌లో కేసరికి చెందిన యష్ బౌట్‌ను నిర్ణయాత్మకంగా మారి నవీన్ మాలిక్‌ను 13-5తో ఓడించాడు. ఈ భారీ గెలుపు మహారాష్ట్రను మరింత బలోపేతం చేసింది. 125 కిలోల పోటీలో కెప్టెన్ రాబర్ట్ బరాన్ టేక్‌డౌన్ చేసి ఒలెక్సాండర్ ఖోట్సియానివ్స్కీని 5-3తో ఓడించాడు. ఆ తర్వాత, మనీషా సాయంత్రం అత్యుత్తమ ప్రదర్శనతో అలీనా ఫిలిపోవిచ్‌ను పదే పదే పుష్‌అవుట్‌లతో ఓడించి మహారాష్ట్ర ఆధిక్యాన్ని 4-0కి పెంచింది. 65 కిలోల పురుషుల విభాగంలో టెవాన్యన్ వాజ్జెన్ వరుసగా ఐదవ విజయాన్ని నమోదు చేసి టైను నిర్ధారించడంతో మహారాష్ట్ర పోటీని ముగించింది. 86 కిలోల పురుషుల విభాగంలో ముకుల్ దహియా అద్భుత ప్రదర్శన చేసినా ముంబైకు చివరి దశల్లో ఎదురుదెబ్బ తగిలింది. ఉత్కంఠ పోటీలో ముకుల్ అమిత్‌ను 18-11తో ఓడించాడు. మహిళల 76 కిలోల పోటీలో హర్షిత మోర్ జ్యోతి బెర్వాల్‌ను 4-1తో ఓడించి ప్రారంభ ముంబై లోటును అధిగమించింది.





**Visakhapatnam: Varun Motor - Siripuram**: 9966739777, **Pendurthi:** 7799224440 **Gajuwaka:** 7799122258, **Muralinagar:** 9052267733 | **Jayabheri Automotives Maddilapalem** : 8008333557, **Gopalapatnam** :7780636899 | **Srikakulam: Varun Motor** : 8886521999 | **Vizianagaram: Jayabheri Automotives** : 8886662205 | **Rajahmundry: SB Motor(Auto nagar)** : 9885173738 | **Varun Motors(Hukumpeta)** : 8886616717 | **Kakinada: SB Motor** : 8886661920.

*నిబంధనలు మరియు షరతులు వర్తిస్తాయి. వివరణాత్మక నిబంధనల కోసం దయచేసి సమీపంలోని డీలర్‌షిప్‌ను సందర్శించండి. **ధృవీకరించబడిన కారు చరిత్ర & వారంటీ True Value ధృవీకరించబడిన కార్లపై వర్తిస్తుంది. ఉచిత సర్వీస్ లేబర్ ఛార్జీలపై మాత్రమే వర్తిస్తుంది. ఉపయోగించిన చిత్రాలు దృష్టాంత ప్రయోజనాల కోసం మాత్రమే.


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.




# విశాఖ ఉత్సవ్‌లో స్థానిక కళాకారులకు అవకాశాలివ్వండి

**స్పీకర్ అయ్యన్నపాత్రుడు**

**జిల్లా కలెక్టర్‌కు అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు లేఖ**

# కేంద్ర హోం మంత్రితో అనకాపల్లి ఎం.పీ భేటీ

**అనకాపల్లి జిల్లా అభివృద్ధి అంశాలపై విస్తృత చర్చ**



విశాఖపట్నం, ప్రభాతవార్త

కేంద్ర హోం మంత్రి అమిత్ షాను రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ రమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లాకు సంబంధించిన పలు కీలక అభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించారు. జిల్లాలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశ్రామిక పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి అవకాశాల విస్తరణ, రవాణా-రైల్వే మౌలిక సదుపాయాల బలోపేతం వంటి అంశాలను ఎంపీ సీ.ఎం రమేష్ కేంద్ర హోం మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ఉత్తరాంధ్ర ప్రాంత సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారం మరింతగా అందించాలని కోరారు. ఈ భేటీకి కేంద్ర హోం మంత్రి అమిత్ షా సానుకూలంగా స్పందిస్తూ, రాష్ట్రం, జిల్లా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు.

**విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ అమలుకు**

# భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయండి

**ఆర్డీఓలు, తహశీల్దార్లతో విస్తృతంగా చర్చించిన వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ వి.తేజ్ భరత్**

విశాఖపట్నం, జనవరి 19, ప్రభాతవార్త

ప్రభుత్వ భూముల వినియోగం, భవిష్యత్ అభివృద్ధి అవస´రాల దృష్ట్యా విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ అమలుకు భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత తహశీల్దారులను వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ వి.తేజ్ భరత్ ఆదేశించారు. సోమవారం వీఎంఆర్డీఏ సమా వేశమందిరంలో విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ అమలుపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ భూముల లభ్యత జాబితా తయారీ, ల్యాండ్ పూలింగ్ తదితర అంశాలపై భీము నిపట్నం, విశాఖపట్నం, విజయనగరం రెవెన్యూ డివిజన్లకు చెందిన ఆర్డీఓలు, తహశీల్దారులతో విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో వీఎంఆర్డీఏ ఎస్టేట్ అధికారి దయానిధి తదితరులు పాల్గొన్నారు.



# భారత ప్రజాస్వామ్యంలో సహనశక్తిని వెల్లడించిన అత్యవసర పరిస్థితి

**పీటర్ రోనాల్డ్ డిసౌజా వెల్లడి**



విశాఖపట్నం, డిసెంబర్ 19, ప్రభాతవార్త

దేశంలో 1975 నుంచి 1977 వరకు విధించిన అత్యవసర పరిస్థితి భారత ప్రజాస్వామ్యంలో ఉన్న సున్నితత్వంతో పాటు లోతైన సహనశక్తిని స్పష్టంగా చూపించే కీలక ఉదాహరణగా నిలుస్తుందని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ మాజీ డైరక్టర్ ప్రొఫెసర్ పీటర్ రోనాల్డ్ డిసౌజా పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సోమవారం నిర్వహించిన 50 సంవత్సరాల ఎమర్జన్సీ" పుస్తకంపై జరిగిన చర్చా కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ పుస్తకాన్ని ఆయనే సంపాదకత్వం వహించారు. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ప్రకటించిన 21 నెలల అత్యవసర సరిస్థితి నియంత్రణలేని కార్యనిర్వాహక అధికారానికి ప్రజాస్వామ్యం వ్యవస్థలు ఎంత సున్నితంగా మారతాయో స్పష్టంగా చూపిందని ప్రొఫెసర్ డిసౌజా తెలిపారు. అదే సమయంలో ఎన్నికల ద్వారా ప్రజలు అత్యవసర పరిస్థితిని తిరస్కరించడం భారత ప్రజాస్వామ్యానికి ఉన్న అపారమైన సహనశక్తికి నిదర్శనమని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యాన్ని తాత్కాలికంగా నిలిపివేయవచ్చు గానీ, దాని ఆత్మను శాశ్వతంగా అణచివేయలేం" అని ఆయన వ్యాఖ్యానించారు. నాడు ఇందిరాగాంధీ అత్యవసర పరిస్థితి విధింపునకు దారితీసిన అంతర్గత, బాహ్యాకారకాలు రాజకీయ ఒత్తిళ్లు పాలనా సవాళ్ల తదితర అంశాలపై ఆయన వివరించారు. పౌర హక్కుల సస్పెన్షన్, అధికారాల కేంద్రీకరణతో కూడిన ఈ కాలాన్ని అధ్యయనం చేయటం నేటి ప్రజాస్వామ్య రాష్ట్ర నిర్మాణానికి కీలక పాఠాలను అందిస్తుందని ఆయన అన్నారు. సమర్థవంతమైన పాలన మాత్రమే కాదు, బాధ్యత, పౌర హక్కుల రక్షణ, సంక్షోభకాలంలోను న్యాయ పాలనను కాపాడే సంస్థగత రక్షణలే బలమైన ప్రజాస్వామ్యానికి ఆధారం అని ఆయన స్పష్టం చేశారు. ఈ పుస్తకంలో ఒక ఆధ్యాయాన్ని రచించిన గీతం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ ఎరోల్‌డిసౌజా అత్యవసర పరిస్థికి ముందు ఉన్న ఆర్థిక పరిస్థితులపై సమగ్ర విశ్లేషణ అందించారు. ఆర్థిక ఒత్తిళ్లు, విధానపరమైన సవాళ్లు అప్పటి రాజకీయ నిర్ణయాలపై ఎలా ప్రభావం చూపాయో ఆయన వివరించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ 10వ పేజీలో

# సి.ఐ.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో 'వందేమాతరం కోస్టల్ సైక్లోథాన్

**ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతాల్లో 8 రోజుల పాటు 964కి.మీ. సైక్లింగ్ యాత్ర -డి.ఐ.జి. సిఐఎస్ఎఫ్ డా.ఎం.జి.రాఘవేంద్ర కుమార్**

విశాఖపట్నం, డిసెంబర్ 19, ప్రభాతవార్త

భారత ప్రభుత్వ కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (సి.ఐ.ఎస్.ఎఫ్) ఆధ్వర్యంలో వందేమాతరం గీత రచనకు 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రతిష్టాత్మకమైన 'వందేమాతరం కోస్టల్ సైక్లోథాన్-2026' రెండో ఎడిషన్‌ను ఘనంగా నిర్వహిస్తున్నామని సి.ఐ యస్. యఫ్. డి.ఐ.జి డా.ఎం.జి.రాఘవేంద్ర కుమార్ వెల్లడించారు. హర్బర్ పార్క్ పోర్ట్ గెస్ట్ హౌస్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ "సురక్షిత తీరాలు- సమృద్ధ భారతం" అనే నినాదంతో చేపట్టిన ఈ సైక్లింగ్ యాత్ర దేశవ్యాప్తంగా 9 తీరప్రాంత రాష్ట్రాల గుండా సుమారు 6,500 కిలోమీటర్లు ప్రయాణిస్తోందని, ఈ సైక్లోథాన్ ఫిబ్రవరి 4న చిలికా/సోంపేట వద్ద ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశించి, రాష్ట్రంలో 8 రోజుల పాటు 964 కిలోమీటర్లు సాగనుందని చెప్పారు. ఈ యాత్రలో శ్రీకాకుళం, విశాఖపట్నం, కాకినాడ, మచిలీపట్నం, చీరాల, కావలి, నాయుడుపేట ప్రాంతాలను కవర్ చేయనుందని తెలిపారు. యాత్రలో భాగంగా ఫిబ్రవరి 6న (11వ రోజు) సైక్లోథాన్ విశాఖపట్నం చేరుకోనుందని 7న ఈ సందర్భంగా ఆర్కే బీచ్ వద్ద భారీ బహిరంగ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని తెలిపారు, తీరప్రాంత భద్రతపై అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ సైక్లోథాన్?ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా తీర గ్రామాల్లో నివసించే మత్స్యకారులను దేశ భద్రతలో భాగస్వాములుగా మార్చడంతో పాటు, అనుమానాస్పద కార్యకలాపాలపై అప్రమత్తత పెంపొందించడమే ఈ యాత్ర ఉద్దేశమన్నారు. అలాగే 10వ పేజీలో




# ఉపమాక క్షేత్రంలో ఘనంగా వెంకన్న పెండ్లి రాటోత్సవం



(నక్కపల్లి,ప్రభాతవార్త)

మండలంలోని ఉపమాక వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో స్వామి వారి వార్షిక కల్యాణోత్సవాలకు సంబంధించిన సోమవారం పెండ్లి రాటోత్సవం ఘనంగా జరిగింది. ఫాల్గుణ శుద్ధ ఏకాదశి (ఫిబ్రవరి 27న) స్వామివారి కళ్యాణోత్సవం జరుగుతుంది. ఇందుకు సంబంధించి ఆలయ సంప్రదాయాల మేరకు ధ్వజస్తంభం ప్రాంగణంలో స్వామివారి పెండ్లి (పందిరి) రాటోత్సవాన్ని ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. శ్రీవారి సేవకులు పాల్గొన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ప్రముఖ 10వ పేజీలో

**రిటైల్ విద్యుత్ సరఫరా టారిఫ్‌పై**

# హైబ్రిడ్ విధానంలో బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ

**ఏపీఈపీడీసీఎల్ విశాఖపట్నం సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆపరేషన్) జి.శ్యాంబాబు**

విశాఖపట్నం, జనవరి 19, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ కమిషన్ (ఏపీఈఆర్‌సీ) ఆధ్వర్యంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రిటైల్ విద్యుత్ సరఫరా టారిఫ్‌పై బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ హైబ్రిడ్ విధానంలో నిర్వహించనున్నట్లు ఏపీఈపీడీసీఎల్ విశాఖపట్నం సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆపరేషన్) జి.శ్యాంబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 20వ తేదీన తిరుపతిలో, 22, 23 తేదీల్లో విజయవాడలో, 27న కర్నూల్‌లో ప్రజా విచారణలు జరుగుతాయని తెలియజేశారు. ఈ విచారణలు హైబ్రిడ్ మోడ్ ద్వారా నిర్వహిస్తారని వివరించారు. ఉదయం 10.30 గంటల నుంచి 1.30 గంటల వరకు ప్రత్యక్ష విధానంలో, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరుగుతాయని పేర్కొన్నారు. ప్రజలకు విస్తృతంగా అందుబాటులో ఉండేలా, ఈ ప్రజా విచారణల ప్రత్యక్ష ప్రసారం ఫేస్ బుక్, ఎక్స్, వాట్సాప్, యూట్యూబ్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా కూడా విస్తృతంగా ప్రచారం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రజా విచారణల లైవ్ స్ట్రీమింగ్ లింకులను స్థానిక దినపత్రికల్లో ప్రకటన ద్వారా ముందుగానే ప్రజలకు

# కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్






# జేసీగా బాధ్యతలు స్వీకరించిన జి.విద్యాధరి




# సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**విభాగాధిపతులకు వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్‌భరత్ ఆదేశం**

విశాఖపట్నం, జనవరి 19, ప్రభాతవార్త

వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్. తేజ్ భరత్ ఆధ్వర్యంలో సోమవారం వీఎంఆర్డీఏ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదుదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులను మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ స్వయంగా స్వీకరించి, ఫిర్యాదుదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి న్యాయపరమైన చిక్కులు లేనటువంటివాటిని.. కాలపరిమితిలోగా సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుదారులు పదేపదే కార్యాలయం చుట్టూ తిరగకుండా చర్యలు తీసుకోవాలని విభాగాధిపతులను ఆయన ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మొత్తం 12 ఫిర్యాదులు అందాయని, వాటిలో ప్రణాళికా విభాగానికి చెందినవి 7, ఎస్టేట్ విభాగానివి 2, పరిపాలన విభాగానికి ఒకటి, ఇంజనీరింగ్ విభాగానివి రెండు వున్నాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో వీఎంఆర్డీఏ జాయింట్ కలెక్టర్ కమిషనర్ రమేష్, కార్యదర్శి మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సింహాద్రి అప్పన్న సేవలో విశాఖ మేయర్, పీలా శ్రీనివాసరావు




# రోడ్డు ప్రమాదంలో బీబీఏ విద్యార్థి మృతి

**రోడ్డు దాటుతున్న సమయంలో బైకు ఢీ కొనడంతో ఘటన**



## సి.ఐ.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో 'వందేమాతరం కోస్టల్ సైక్లోథాన్

7వపేజీ తరువాయి ..

పాఠశాల విద్యార్థులు, యువతలో దేశభక్తిని పెంపొందించి, భద్రతా దళాల్లో చేరేందుకు ప్రోత్సహించడం, సైక్లింగ్ వంటి శారీరక వ్యాయామాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం కూడా ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యాలుగా పేర్కొన్నారు. యాత్ర మార్గంలో కొప్పిలి, ఉప్పాడ, తాళ్లపాలెం, రామపురం, తుమ్మలపెంట వంటి తీర గ్రామాల్లో సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తీరప్రాంత భద్రతతో పాటు జాతీయ సమగ్రతను చాటిచెప్పే ఈ వందేమాతరం కోస్టల్ సైక్లోథాన్-2026 కార్యక్రమం ఫిబ్రవరి 22న ముగియనుందని, ప్రజలు, యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని సి.ఐ.ఎస్.ఎఫ్ అధికారులు పిలుపునిచ్చారు. ముందుగా సైక్లోథాన్-2026కు సంబంధించిన ఏవితోపాటు టీజర్లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కమాండెంట్ సతీష్ కుమార్ బాజ్ పాయి, కమాండెంట్ జితేంద్ర బాబు ఇతర సి.ఐ.ఎస్.ఎఫ్ అధికారులు పాల్గొన్నారు.

## విశాఖ ఉత్సవ్‌లో స్థానిక కళాకారులకు..

**విశాఖపట్టణం, జనవరి 19 ప్రభాతవార్త**

ఈ నెల 23 నుంచి ప్రారంభం కానున్న ప్రతిష్టాత్మక ఖివిశాఖ ఉత్సవ్ఖీ సంబరాల్లో స్థానిక కళాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం విశాఖపట్నం జిల్లా కలెక్టర్‌కి ఒక లేఖ రాశారు. విశాఖ ఉత్సవ్ జరగనుండటం పట్ల స్పీకర్ అయ్యన్న హర్షం వ్యక్తం చేస్తూ, గతంలో జరిగిన ఉత్సవాల్లో స్థానిక కళాకారులను ప్రోత్సహిస్తూ జిల్లా యంత్రాంగం వారికి అవకాశాలు కల్పించిన విషయాన్ని గుర్తుచేశారు. నిన్న ఆదివారం స్థానిక కళాకారులు తనను కలిసి, ఉత్సవాల్లో తమ కళను ప్రదర్శించేందుకు అవకాశం ఇప్పించాలని వినతిపత్రం సమర్పించినట్లు ఆయన లేఖలో పేర్కొన్నారు. వేలాది కళాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనపై ఉందని, వారి కోరిక సమంజసమని స్పీకర్ అభిప్రాయపడ్డారు. ప్రధాన వేదిక వద్ద వీలుకాకపోయినా, వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసే వేదికల వద్దనైనా స్థానిక కళాకారులకు అవకాశం కల్పిస్తే బాగుంటుందని ఆయన సూచించారు. కళాకారులు ఇచ్చిన వినతిపత్రాన్ని పరిశీలించి, గతంలో మాదిరిగానే వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్‌ను కోరారు.

## కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్

**ఎలమంచిలి,జనవరి 19, ప్రభాతవార్త:**

పట్టణములో ధర్మవరంలో గల ఉత్తరాంధ్రలో ప్రఖ్యాతిగాంచిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి తీర్థ మహోత్సవ సందర్భంగా అమ్మవారిని ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ దర్శించుకున్నారు. ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్‌కు పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు ఉత్సవ కమిటీ వారు స్వాగతం పలకగా, అమ్మవారికి ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఉత్సవ కమిటీ చైర్మన్ కొటారు సాంబశివరావు అమ్మవారి చిత్రపటాన్ని ఎమ్మెల్యే కు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కొటారు నరేష్, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బోద్దపు శ్రీనివాసరావు, ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, గుర్రాల శేఖర్ ,చిట్టిబాబు, లాలం సోమనాయుడు, పాల్గొన్నారు.

## సింహాద్రి అప్పన్న సేవలో విశాఖ మేయర్, పీలా శ్రీనివాసరావు

**గోపాలపట్నం, 19 జనవరి, ప్రభాతవార్త**

శ్రీవరాహ లక్ష్మీ నరసింహస్వామి వారిని విశాఖపట్నం మహా నగర పాలక సంస్థ మేయర్ పీలా శ్రీనివాసరావు దంపతులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రీయ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం పర్యవేక్షణాధికారి కె.వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలోని అంతరాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కప్పస్తంభాన్ని వారు ఆలింగనం చేసుకున్నారు. దర్శనానంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారిని స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## భారత ప్రజాస్వామ్యంలో సహనశక్తిని ..

7వ పేజీ తరువాయి ..

కార్యక్రమంలో నిపుణులు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొని పుస్తకంలోని వివిధ అంశాలపై చర్చించారు. పుస్తకం భారత చరిత్రలోని ఈ కీలక ఘట్టాన్ని అర్థం చేసుకునేందుకు బహుశాఖ దక్పధాన్ని అవలంబించిందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు. రాజకీయ, చారిత్ర, న్యాయ ఆర్థిక, అనుభవాత్మక, సాంస్కతిక కోణాల నుంచి అత్యవసర పరిస్థితి భారత ప్రజాస్వామ్యంపై చూపిన ప్రభావాన్ని ఈ గ్రంథం ద్వారా అర్థం చేసుకోవచ్చునని వారు పేర్కొన్నారు.

## ఉపమాక క్షేత్రంలో ఘనంగా వెంకన్న పెండ్లి రాటోత్సవం

7వపేజీ తరువాయి ..

పుణ్య క్షేత్రమైన నక్కపల్లి మండలం ఉపమాక వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం ఫిబ్రవరి 27 జరుగుతుందని ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు చెప్పారు. సోమవారం ఉదయం ఆయన వెంకన్న ఉత్సవాల వివరాలు వెల్లడించారు. ఫిబ్రవరి 27న స్వామివారి ఎదుర సన్నాహ మహోత్సవం, అదేరోజు రాత్రి రథోత్సవం అనంతరం వార్షిక కళ్యాణం జరుగుతుందని చెప్పారు. భక్తులంతా పాల్గొనాలని కోరారు.

## మీ బిడ్డ పేరు జనన రిజిస్టర్‌లో నమోదు చేయించుకోండి

**తుది గడువు జనవరి 21, 2026 వరకు మాత్రమే : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**

**విశాఖపట్నం, జనవరి 19, ప్రభాతవార్త:**



బిడ్డ జననంను జనన రిజిస్టర్‌లో నమోదు అయి ఉండి, 15 సంవత్సరాలు దాటి మీ బిడ్డ పేరు జనన రిజిస్టర్‌లో ఇప్పటికీ ఇంకా నమోదు చేయించుకోకుండా ఉంటే వెంటనే మీ బిడ్డ పేరు జనన రిజిస్టర్‌లో నమోదు చేయించుకోవాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సోమవారం పత్రికా ప్రకటన ద్వారా నగర ప్రజలకు తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న తల్లిదండ్రులు తమ బిడ్డ పేరు జనన రిజిస్టర్‌లో నమోదు చేసుకునేందుకు చివరి తేదీ 21.01.2026 వరకు మాత్రమే ఉందని కమిషనర్ తెలిపారు. జీవీఎంసీ పరిధిలోని అన్ని జోనల్ కార్యాలయాలలోని జనన రిజిస్టర్ అధికారులను సంప్రదించి సంబంధిత పత్రాలతో మీ బిడ్డ పేరును జనవరి 21, 2026 తేదీ లోపు నమోదు చేసుకునే సదవకాశాన్ని వినియోగించుకోవాలని, అలా కాని యెడల పుట్టిన తేదీ నుండి 15 సంవత్సరములు దాటిన బిడ్డలకు 2026 జనవరి 22 వ తేదీ నుండి బిడ్డ పేరు నమోదు చేసే అవకాశం లేదని కమీషనర్ తెలిపారు.

## బంగ్లాదేశ్‌లో బందీగా ఉన్న మత్స్యకారులకు విముక్తి

**విశాఖపట్నం, జనవరి 19, ప్రభాతవార్త:**



బంగ్లాదేశ్‌లో గత మూడు నెలలుగా బందీగా ఉన్న 9 మంది బోటు కలాసీలకు విముక్తి లభించనుంది గత ఏడాది అక్టోబర్ 22న ఎంఎం 735 నెంబర్ గల బోటు సముద్రం లో చేపల వేట చేస్తుండగా ఇంజిన్ చెడిపోవడంతో సముద్రపు అలలకు ఆ బోటు బంగ్లాదేశ్ సరిహద్దుల్లోకి కొట్టుకుపోయింది. బంగ్లాదేశ్ కోస్టు గార్డులు ఈ 9 మంది మత్స్యకారులను అదుపులోకి తీసుకొని జైల్లో పెట్టారు. వారిని విడిపించేందుకు గత మూడు నెలలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ తీవ్రంగా కృషి చేసింది. ఇందుకు ప్రత్యేకంగా అడ్వకేట్ బెనర్జీ సాయాన్ని తీసుకొంది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రి కె. రామ్మోహన్నాయుడు రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, కె. అచ్చంనాయుడు, పార్లమెంట్ సభ్యులు ఎం. శ్రీభరత్, కె. అప్పలనాయుడు శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్, లోకం మాధవి, మరియు దక్షి ణ నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి సీతంరాజు సుధాకర్ ల కృషి ఫలితంగానే మత్స్యకారుల విడుదలకు మార్గం సుగమమైందన్నారు. బోటు డ్రైవర్ భార్య కొండమ్మకు వివరాలు తెలియజేసి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాష్ట్ర మరపడవల సంఘం గౌరవాధ్యక్షులు పిసి అప్పారావు అధ్యక్షులు ఎం. లక్ష్మణరావు ఉపాధ్యక్షులు పరశురాముడు కార్యదర్శి మున్నం బాలాజీ,జనసేన నాయకులు గరికిన రవి. బోటు ఓనరు సత్యనారాయణ ఉన్నారు.

## రిటైల్ విద్యుత్ సరఫరా టారిఫ్‌పై..

7వపేజీ తరువాయి ..

తెలియజేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ప్రజాప్రతినిధులు సంబంధిత సంస్థలు, ఆసక్తి కలిగిన ప్రజలు ఈ ప్రజా విచారణలో ప్రత్యేకంగా గాని వీడియో కాన్ఫరెన్స్ లైవ్ స్ట్రీమింగ్ ద్వారా ఈ క్రింది తెలిపిన విద్యుత్ కార్యాలయంలో పాల్గొని తమ అభిప్రాయాలు సూచనలు తెలియజేయాలని విశాఖపట్నం సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆపరేషన్) శ్యాంబాబు విజ్ఞప్తి చేశారు. సూపరింటెండింగ్ ఇంజనీర్/సర్కిల్ కార్యాలయం, జోన్-1/విద్యుత్ శాఖా భవన్/విశాఖపట్నం 9440812487, 9440812488, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్/డివిజన్ కార్యాలయం/విద్యుత్ శాఖా భవన్/జోన్-2/ కంచరపాలెం 9440812489, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్/డివిజన్ కార్యాలయం/విద్యుత్ శాఖా భవన్/జోన్-3/ మధురవాడ 9490606924 అభిప్రాయాలు చెప్పదలచుకున్నవారు ముందుగానే 'డబ్ల్యూడబ్ల్యూ డబ్ల్యూ.ఈలైవ్ఈవెంట్స్.కార్/ఏపీఈఆర్‌సి2026' వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని, నమోదు చేయనివారు విద్యుత్ నియంత్రణ మండలి అనుమతి తీసుకుని అభిప్రాయాలు తెలియజేయవచ్చునని ఏపీఈపీడీసీఎల్ విశాఖపట్నం సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆపరేషన్) జి.శ్యాంబాబు తెలియజేశారు.

## దొంగిలించబడిన సూట్ కేస్ లభ్యం.. బాధితుడుకు అందజేత

**ఆనందపురం, జనవరి 19, ప్రభాతవార్త**



బస్సులో వెళ్తున్న ప్రయాణికుడు సూట్ కేస్ దొంగి లించబడగా అందిన ఫిర్యాదు మేరకు ఆనందపురం పోలీసులు విచారణ జరిపి సూట్ కేస్ ను బాధితుడుకు అప్పగించారు. వివరాలిలా ఉన్నాయి. తగరపువలస నమ్మివాని పేటకు చెందిన కానూరి కిషోర్ అనే యువకుడు చెన్నైలో పనిచేస్తున్నాడు. చెన్నై నుంచి విశాఖ వచ్చిన అయన అక్కడ బస్సు ఎక్కి తగరపువలస వస్తున్నాడు. ఆ బస్సు పెద్దిపాలెం చేరుకునే సరికి కిషోర్ తన వెంట తెచ్చుకున్న సూట్ కేస్ కనిపించలేదు. దీంతో వెంటనే 112కి ఫోన్ చేసి బస్సులో తన యొక్క సూట్ కేసు పోయినట్టు ఫిర్యాదు చేసాడు. ఆ మేరకు ఆనందపురం పోలీసులు బాధితుడుతో మాట్లాడి వివరాలు సేకరించారు. ఆ సూట్ కేసులో రెండు లాప్ టాప్ లు, ఒక ట్యాబు, సెల్ ఫోన్, పర్సు ఉన్నట్టు తెలియజేశాడు. వెంటనే స్పందించిన పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి అక్కడ సీసీ కెమెరాలను పరిశీలించడంతో పాటు స్థానికులను విచారించగా బస్సులో నుంచి ఒక వ్యక్తి సూట్ కేస్ పట్టుకొని దిగినట్లు ఆనందపురం జంక్షన్ లో ఉన్న సీసీ కెమెరా ద్వారా గుర్తించారు. వెంటనే ఆ చుట్టుపక్కల విచారణ జరిపి అతను విజయనగరం జిల్లా, డెంకాడ మండలం, జొన్నాడ పంచాయితీ, దిండివారి తాళ్ళవలసకు చెందిన ఎచ్చెర్ల రాజుగా గుర్తించారు. ఆ వ్యక్తి ఓ కార్పెంటర్ వద్ద పని చేస్తున్నట్లు కనుగొన్నారు. వెంటనే అతనికి పట్టుకొని సూట్ కేస్ ని స్వాధీనం చేసుకున్నారు. ఆ సూట్ కేస్ లోని వస్తువులన్నీ భద్రంగా ఉన్నట్టు దాన్ని బాధితుడుకు అప్పగించినట్టు పోలీసులు తెలిపారు.

## జేసీగా బాధ్యతలు స్వీకరించిన జి.విద్యాధరి

**విశాఖపట్టణం, జనవరి 19 ప్రభాతవార్త**

నూతన జాయింట్ కలెక్టర్ గా గొబ్బిళ్ల విద్యాధరి బాధ్యతలు స్వీకరించారు. ఆదివారమే నగరానికి విచ్చేసిన ఆమె కలెక్టరేట్ ప్రాంగణంలోని కార్యాలయాలను, జేసీ కార్యాలయాన్ని ముందుగా పరిశీలించారు. అందుబాటులో ఉన్న అధికారులతో మాట్లాడి జిల్లాకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాత్రి నగరంలోనే బస చేసిన ఆమె సోమవారం ఉదయం 12.10 గంటలకు జేసీగా తన ఛాంబర్లో బాధ్యతలు స్వీకరించారు. సంబంధిత ఫైళ్లపై సంతకం చేసి బాధ్యతలను చేపట్టారు. అనంతరం మీటింగు హాలులో నిర్వహించిన పీజీఆర్ఎస్ లో భాగస్వామ్యమయ్యారు. జిల్లా కలెక్టర్ తో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, సిబ్బంది ఆమెకు పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అడ్మినిస్ట్రేషన్ తరఫున స్వాగతం పలుకుతూ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## జీవీఎంసీ 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో 57 వినతులు

**విశాఖపట్నం, జనవరి 19, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో జీవీఎంసీ లో అన్ని విభాగాలకు కలిపి 57 వినతులు వచ్చాయని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం పాత సమావేశ మందిరంలో జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 57 అర్జీలు / ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా మధురవాడ జోన్ కు 04, ఈస్ట్ జోన్ కు 07, వెస్ట్ జోన్ కు 08, నార్త్ జోనుకు 06, సౌత్ జోన్ కు 02, పెందుర్తి జోన్ కు 07, అగనంపూడి జోన్ కు 01, గాజువాక జోన్ కు 07, అనకాపల్లి జోన్ కు 01, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 14 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్, అకౌంట్సు విభాగమునకు 03, రెవెన్యూ విభాగమునకు 04, ప్రజారోగ్య విభాగమునకు 04, పట్టణ ప్రణాళిక విభాగమునకు 30, ఇంజినీరింగు విభాగమునకు 15, మొక్కల విభాగమునకు 01 కలిపి మొత్తంగా 57 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ, పి.నల్లనయ్య, ప్రధాన ఇంజనీర్ సత్యనారాయణ రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్‌కుమార్, సిసిపి ఏ.ప్రభాకర రావు, డిసిఆర్ ఎస్.శ్రీనివాసరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి, కార్యదర్శి బి.వి.రమణ, పర్యవేక్షక ఇంజనీర్లు పళ్ళమరాజు, ఏడుకొండలు, సంపత్ కుమార్, ఇంచార్జి డిడిహెచ్ వాసుకి, స్పోర్ట్స్ డైరెక్టర్ ఇ.ఎ.రాజు, డిసీపీలు, ఏసీపీలు, కార్యనిర్వాహక ఇంజినీర్లు, బయాలజిస్ట్, ఆరచవతీతీచఫచవతీతీచ కృపావరం, ఎస్టేట్ ఆఫీసర్ పి.ఎస్.నాయుడు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బీబీఏ విద్యార్థి మృతి

### - రోడ్డు దాటుతున్న సమయంలో బైకు ఢీ కొనడంతో ఘటన

**(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త):**

మోటారు బైకు ఢీ కొనడంతో గాయత్రి కళాశాల విద్యార్థి దుర్మరణం పాలైన విషాదఘటన నగరం లో చోటుచేసుకుంది. స్థానిక ఓల్డ్ డైరీ ఫార్మ్, విశాఖ వ్యాలీ జంక్షన్ వద్ద సోమవారం ఉదయం ఈ సంఘటన జరిగింది. ఋషికొండ, గాయత్రీ కళాశాలలో బిబిఏ రెండవ సంవత్సరం చదువు తున్న శశాంక్(20) విశాఖ వ్యాలీ జంక్షన్ వద్ద జాతీయ రహదారిలో రోడ్డు క్రాస్ చేస్తుండగా డైరీ ఫార్మ్ నుండి ఎండాడ వైపు వెళ్తున్న గీతం కళాశాల విద్యార్థుల ద్విచక్ర వాహనం వేగంగా ఢీ కొట్టింది. ఈ సంఘటనలో తలకు తీవ్ర గాయాలైన శశాంక్ అక్కడికక్కడే మృతి చెందినట్లు ఆరిలోవ ట్రాఫిక్ ఎసచవతీతీచ ధర్మేంద్ర తెలిపారు. ఇదే తరుణంలో బైక్ పై వెళ్తున్న విద్యార్థులకు కూడా గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించగా ప్రస్తుతం వారు చికిత్స పొందుతున్నారన్నారు. ప్రమాదంలో మృతి చెందిన విద్యార్థి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురికి తరలించారు. ఆరిలోవ ట్రాఫిక్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## విశాఖ పోలీస్ కమిషనరేట్‌లో యోగివేమన జయంతి వేడుకలు

### - నివాళులు అర్పించిన నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి

**(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)**



దార్శనికుడు ప్రజాకవి, సంఘ సంస్కర్త యోగివేమన జయంతి సందర్భంగా నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి పోలీస్ కమిషనరేట్ ఆవరణలో యోగివేమన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు. తెలుగు సాహితీ, సామాజిక చరిత్రలో తనదైన ముద్ర వేసిన మహనీయుడు యోగి వేమన పోలీసు కమిషనర్ కొనియాడారు. ఈ సందర్భంగా సీపీ యోగి వేమనని స్మరించుకుంటూ 350 సంవత్సరాల క్రితమే సమాజంలోని మూఢాచారాలను నిర్మూలనకు కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని, విశ్వదాభిరామ వినురవేమా అంటూ ఆయన చెప్పిన నీతి సూత్రాలు అనుసరణీయమన్నారు. వేమన ఆవిష్కరించిన నైతిక విలువలను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

## రెండు రోజులలో ట్రావెల్ బస్సులపై 7.22 లక్షల జరిమానా





### రెండు బస్సులు సీజ్,42 బస్సులపై కేసులు నమోదు

**మాధవధార,, జనవరి 19, ప్రభాతవార్త**

సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రైవేట్ బస్సులు ప్రయాణికులు నుంచి అధిక ఛార్జీలు వసూల్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఉప రవాణా కమీషనర్ ఆర్‌సి హెచ్ శ్రీనివాస్ పేర్కొన్నారు.ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఛార్జీలను నిరంతరం పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు గుర్తించిన వెంటనే సంబంధిత ప్రైవేట్ బస్సు యజమానులతో అధికారులు సమన్వయం చేసి, ఛార్జీలను తక్షణమే తగ్గించి నియంత్రించే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆర్ టిసి నిర్దేశించిన ఛార్జీలపై గరిష్టంగా 50శాతం మాత్రమే అదనంగా వసూలు చేయాలని స్పష్టం చేస్తూ, దానికంటే ఎక్కువ ధరకు టికెట్లు విక్రయిస్తే సంబంధిత బస్సు యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుం టున్నామని పేర్కొన్నారు. ప్రయాణికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా 24.7 హెల్ప్‌లైన్ నెంబర్ - 92816 07001ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆదివారం, సోమవారం జరిపిన తనిఖీలలో నిబంధనలు ఉల్లంఘించిన రెండు బస్సులను సీజ్, 42 బస్సులపై కేసులు నమోదు చేసి రూ.7,22,000 జరిమానా విధించారు. ఈ ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయన్నారు.

## 69వ వార్డులో ఘనంగా వేమన జయంతి వేడుకలు



**గాజువాక,జనవరి 19,ప్రభాతవార్త**

జీవీఎంసీ 69వ వార్డు తుంగ్లాం గ్రామంలో వేమన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వేమన భవనంలో సోమవారం వేమన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వార్డ్ కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి పాల్గొని వేమన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వేమన పద్యాల ద్వారా ఆయన బోధించిన సమాజ సంస్కరణ, సమానత్వ భావాలను వక్తలు వివరించారు. వేమన బోధనలు నేటి యువతకు ఆదర్శప్రాయమని, మూఢనమ్మకాలను విడిచిపెట్టి విజ్ఞాన దృక్పథంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం పెద్దలు కొల్లి అప్పల రెడ్డి, కొల్లి పెంటయ్య రెడ్డి, దూడ పాపారావు,స్థానిక నాయకులు, సంఘ సభ్యులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రగ్స్ దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన

**ఆనందపురం, జనవరి 19, ప్రభాతవార్త:**




విశాఖ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఆనందపురం సీఐ వాసు నాయుడు, సిబ్బంది సోమవారం డ్రగ్స్ వినియోగం వలన కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పాఠశాలలు, కళాశాలకు వెళ్లి డ్రగ్స్ వినియోగిస్తే కలిగే దుష్పరిణామాలు తెలియజేస్తూ డ్రగ్స్ వినియోగించకూడదని విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ ఎవరైనా వినియోగిస్తే తమకు సమాచారం అందించాలని కోరారు. వేములవలస జంక్షన్‌లో ప్రజలకు అవగాహన కల్పించారు.

## పాత భవనం పూర్తి కాలేదు, కొత్త భవనం ప్రారంభం లేదు

**పద్మనాభం,జనవరి 19, ప్రభాతవార్త**



మండలంలో రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో గతంలో నిర్మించిన పాత భవనం పూర్తి కాలేదు. కొత్త భవనం ప్రారంభం కాలేదు. దీంతో సిబ్బంది, రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఆసుపత్రి వైద్య సిబ్బంది సమావేశాల నిర్వాణకు గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన సమావేశ మందిరం అసంపూర్తిగా నిలిచి పోయింది. దీంతో సిబ్బంది




సమావేశాలను చెట్ల కింద, ఇరుక భవనంలోను నిర్వహిస్తున్నారు. అలాగే ఆసుపత్రి ఆవరణలో లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ ప్రారంభానికి సిద్దమయి సంవత్సరం పూర్తయిన ప్రారంభం కాలేదు. ఇప్పటికైన అధికారులు, భమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పందించి అసంపూర్తిగా ఉన్న భవనంను పుర్తిచేయాలని, నిర్మాణం పూర్తయిన భవనంను ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

## నీటి ప్రవాహం తగ్గినా పనులు ప్రారంభం కాని పాండ్రంగి బ్రిడ్జి నిర్మాణం

**పద్మనాభం,జనవరి 19,ప్రభాతవార్త**



మండలంలో పాండ్రంగి గ్రామం వద్ద గోస్తనీ నది నీటి ప్రవాహం తగ్గినా బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభం కాలేదు.సుమారు ఆరు నెలల కిందట పనులు ప్రారంభానికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు భూమి పూజ చేసారు. అనంతరం నెలరోజుల పాటు బ్రిడ్జి నిర్మాణ పనులను కాంట్రాక్టర్ చేపట్టారు. అనంతరం సెప్టెంబరు నుండి వర్షాలు కురవడంతో డిసెంబరు వరకు గోస్తనీ నది ప్రవహించేది. ప్రస్తుతం నదీ ప్రవాహం పూర్తిగా తగ్గిపోయింది.పనులు చేయడానికి ఎటువంటి ఆటంకం లేదని ప్రజలు వాపోతున్నారు. దీని గురించి స్థానిక నాయకులు కూడా పై అధికారులకి తెలియజేయలేదు.దీంతో బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి పాండ్రంగి బ్రిడ్జి పనులను చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## విద్యుత్ మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**గాజువాక,జనవరి 19,ప్రభాతవార్త**



విద్యుత్ శాఖలో పనిచేస్తున్న మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించి, నెలవారీ వేతనాలు చెల్లించడంతో పాటు విద్యుత్ సంస్థల్లోనే ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమ వారం విశాఖలో నిరసన చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏపీ విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న సుమారు 3,800 మంది మీటర్ రీడర్లకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ నెల 19, 20, 21 తేదీల్లో మూడు డిస్కంల పరిధిలో రిలే దీక్షలు నిర్వ హించడంతో పాటు 22న సీఎండీకి వినతిపత్రం అందజేయనున్నట్లు నేతలు తెలిపారు. ఏళ్లతరబడి ఇళ్లు, వాణిజ్య సముదాయాలకు వెళ్లి కరెంట్ బిల్లులు అందిస్తున్నప్పటికీ, పీస్‌రేట్ విధానంలో ఒక్కో బిల్లుకు నగరాల్లో రూ.3 నుంచి రూ.3.62 మాత్రమే వేతనం చెల్లిస్తున్నారని వారు వాపోయారు. పండగలు, అత్యవసర పరిస్థితుల్లోనూ సెలవులు లేకుండా పనిచేయాల్సి వస్తోందన్నారు. కరోనా మహ మ్మారి సమయంలో ప్రాణాలను లెక్కచేయకుండా బిల్లింగ్ పూర్తి చేశామని, ఆ కాలంలో రాష్ట్రవ్యాప్తంగా ఆరుగురు మీటర్ రీడర్లు మృతి చెందగా వందలాది మంది కరోనా బారిన పడ్డారని తెలిపారు. అయి నప్పటికీ మృతి చెందిన కుటుంబాలకు ఎలాంటి ఆర్థిక సహాయం అందలేదని ఆరోపించారు. నెలలో 20 రోజులుగా ఉన్న రీడింగ్ పనిని 11 రోజులకు కుదించడం నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. స్మార్ట్ మీటర్ల అమలుతో ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని, ఇప్పటికే పని దినాలు తగ్గడంతో ఆదాయం గణనీయంగా తగ్గిపోయిందన్నారు. నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో తమ వేతనాలు కుటుంబ పోషణకు సరిపోవడం లేదని, అర్హత ఆధారంగా విద్యుత్ సంస్థల్లోనే ప్రత్యా మ్నాయ ఉపాధి కల్పించాలని మీటర్ రీడర్లు ప్రభుత్వాన్ని కోరారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీఎస్‌ఏ అచ్చుతరావు, మీటర్ రీడర్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రామకృష్ణ పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్‌కు తాళాలు

**గాజువాక,జనవరి 19,ప్రభాతవార్త**



గాజువాక పోర్ట్ రోడ్డులోని డంపింగ్ యార్డ్ వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. జీవీఎంసీ 76వ వార్డు పరిధిలోని డంపింగ్ యార్డ్‌కు సోమవారం ఉదయం తాళాలు వేసి నిరసన చేపట్టారు. డంపింగ్ యార్డ్‌కు ఆనుకొని వేలాది మంది నివసిస్తుండగా, దుర్వాసనతో పాటు విషజ్వరాలు, ఇతర వ్యాధులు వస్తున్నాయని ఆరోపించారు. గత 15 రోజులుగా చెత్తను తొలగించ కుండా వదిలేయడంతో భరించలేని దుర్వాసన వెదజల్లుతోందన్నారు. ఒక్కరోజు చెత్త తరలించకపోతేనే ఇబ్బంది అయితే, పక్షం రోజులుగా నిరక్ష ్యల్ల చేయడం అన్యాయమని వాపోయారు. అధికారుల నిరక్ష ్యల్ల వల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు మాట్లాడుతూ, డంపింగ్ యార్డ్ సమస్యపై ఎన్నిసార్లు జీవీఎంసీ కౌన్సిల్‌లో ప్రస్తావిం చినా ఫలితం లేదన్నారు. కమిషనర్, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదని విమర్శించారు. డంపింగ్ యార్డ్‌ను తరలించాలా లేదా క్లోజ్డ్ డంపింగ్ యార్డ్‌గా అభివృద్ధి చేయాలా అన్నదానిపై అధికారులు తక్షణమే నిర్ణయం తీసుకుని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

## విశాఖ పోలీస్ కమిషనర్ పీజీఆర్ఎస్‌కు 75 ఫిర్యాదులు

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**




విశాఖ నగర పోలీస్ కమిషనరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి 75 ఫిర్యాదులు అందాయి. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి స్వయంగా ఫిర్యాదులను పరిశీలించారు. ఫిర్యాదుదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదును గంభీరంగా తీసుకుని న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

ong-6_ong-6.qxd 1/19/2026 11:55 PM Page 1






# ఘనతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష

**పాడేరు,జనవరి19, (ప్రభాతవార్త):**

జిల్లాలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా గతంలో ఎన్నడూ లేని విధంగా నిర్వహించాలని జిల్లా అధికారులకు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల జనవరి 26న నిర్వహించనున్న 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల, పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ వేడుకలను జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలను అట్టహాసంగా, క్రమశిక్షణతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.



తాగునీరు ఏర్పాటుకై రెవెన్యూ,జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులకు ఆదేశించారు. అత్యవసర వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు, పారిశుద్ధ్యం సంబంధించి జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ నెల జనవరి 25న జరగనున్న జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం నియోజకవర్గస్థాయిలో, మండల స్థాయిలో ర్యాలీ నిర్వహించి, ప్లే కార్డ్స్ ద్వారా స్లొగన్స్ ద్వారా అవేర్నెస్ క్యాంప్ నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో గల అన్ని కళాశాలలో 18 సంవత్సరాలు నిండిన విద్యార్థిని విద్యార్థులకు ఓటర్ ఎన్రోల్మెంట్ అవేర్నెస్ క్యాంపు నిర్వహించి ఓటర్ ఐడి లేని ప్రతి ఒక్కరికి ఓటర్ ఐడి కార్డు అప్లికేషన్ ద్వారా నమోదు జరిగే విధంగా చూడాలని, అలా నమో చేసుకున్న ఓటర్లకు ఐడి కార్డులు ఇచ్చే విధంగా చూడాలన్నారు. కొత్తగా నమోదైన వాళ్లకు, ఎక్కువసార్లు ఓటర్ ప్రక్రియలో పాల్గొన్న సీనియర్ సిటిజనులకు, ఓటర్ నమోదు ప్రక్రియ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బూత్ లెవెల్ అధికారులకు, సిబ్బందికి, నేషనల్ ఓటర్స్ డే ర్యాలీ సమావేశం అనంతరం వారిని సత్కరించాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ కె.సాహిత్, జిల్లా ఇంచార్జి డిఆర్ఓ అంబేద్కర్, ఇంచార్జి ఆర్డిఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఏం వి ఎస్ లోకేశ్వరరావు, ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ పి బి కె పరిమళ, పిడి ఐ సి డి ఎస్ ఝాన్సీరామ్ పాడల్ , డివిజనల్ పంచాయతీ అధికారి, డి ఈఇ ఆర్డబ్ల్యూఎస్, డిఇఓ, అసిస్టెంట్ డైరెక్టర్ పరిశ్రమల శాఖ ఆర్ వి రమణ రావు, పిడి డిఆర్డిఏ వి మురళి, అడిషనల్ డి ఏం అండ్ హెచ్ ఓ డా. టి ప్రతాప్, వ్యవసాయ, డి ఎస్ ఓ, ఉద్యానవన,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 18నుండి21వరకు జరుగు ప్రచార ఆందోళనలను జయప్రదం చేయండి

**హుకుంపేట, జనవరి 19,(ప్రభాతవార్త):**



గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునర్దించాలని18 నుండి 21 వరకు జరుగు ప్రచార ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండలం, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి వి లక్ష్మణ్ రావుకోరారు. ఇంటింట ఉపాధి ప్రచార ఆందోళన కార్యక్రమం సందర్భంగా మాట్లాడుతూఇటీవలి కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుచేసి కొత్తచట్టం తీసుకు వచ్చిందన్నారు. కొత్తచట్టం వల్ల భవిష్యత్లో చట్టమే లేకుండ చేసే కుట్ర దాగివుందని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టం పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. చట్టం నిర్వీర్యం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కపట నాటకాలను ప్రజలకు తెలియజేయడం కోసం సిపిఎం పార్టీ కేంద్రకమిటీ ఇంటింట ఉపాధి ప్రచార ఆందోళన కార్యక్రమనికి పిలుపించిందని వారు తెలిపారు. అందులో భాగంగానే ఈ నెల 18 నుండి 21 వరకు మండలంలో సిపిఎం పార్టీ హుకుంపేట మండల ఆధ్వర్యంలో ప్రచార ఆందోళన కార్యక్రమలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమనికి నాయకులు బి నాగరాజు, దేవయ్య బి.కొండబాబు,రామకృష్ణ,సింహాచలం, పందన్న, రాజారావు తౌడమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## టైమ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ అవగాహన కార్యక్రమం

**అరకులోయ, జనవరి 19, ప్రభాతవార్త :**



అరకులోయ లో సోమవారం టైమ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ చైర్మన్ పి.వి. జైన్ ముఖ్య అతిథిగా హాజరై ట్రస్ట్ కు సంబంధించిన సేవా విధానాలు, లక్ష్యాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులకు సేవ చేయడం, పేద, నిరుపేద రోగులకు వైద్యాధికారుల సహకారంతో ఉచిత వైద్య సేవలు అందించడమే ట్రస్ట్ ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. ట్రస్ట్ సేవల కోసం ఇటువంటి నగదు చెల్లించి అవసరం లేదని తెలియజేశారు. సమయాన్ని కేటాయిస్తూ పేదలకు సహాయం చేయడమే నిజమైన సేవని, మానవ సేవే మాధవ సేవ అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 60 మంది యువతి, యువకులు ట్రస్ట్ సభ్యత్వం కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ అరకు మండల కన్వీనర్ సమర్ధి గోపాల రావు, కోకన్వీనర్ కిల్లో బుద్ధు, వంతల కామేశ్వరరావు, కిల్లో ఆనంద్, కిల్లో రామచందర్, పూజారి గణేష్, జన్ని బలరాం, తంగుల నగేష్, కిల్లో కామరాజు, ఆర్.టి.ఐ సామాజిక కార్యకర్త, హుకుంపేట మండలం మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## 19నుండి పశు వైద్య శిబిరాలు

**హుకుంపేట, జనవరి 19,(ప్రభాతవార్త):**



ఈనెల19నుండి 31వరకు నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను నియోగించుకో వాలని పశు వైద్యాధికారి కూడా చరణ్ తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం హుకుంపేట మండలంలో గడికించుమండా పంచాయతీలో నీలం పుట్టు గ్రామంలో మరియు భీమవరం గ్రామం లో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. 242 గొర్రెలకు షీప్ పాక్స్ వాక్సిన్, 246 చిన్న జీవలకు మరియు 101 పశువులకు నట్టల నివారణ మందులు పంపిని చేయబడి తెలిపారు ఈ కార్యక్రమం లో భాగంగా రైతులకు ప్రస్తుతం పశు సంవర్ధక శాఖ ద్వారా అమలు అవుతున్న పథకాలు ఐనా పశు భీమా, బహు వార్షిక పశుగ్రశాల సాగు, పశు కిసాన్ క్రెడిట్ కార్డ్స్ మరియు నాణ్యమైన ఇన్ పుట్స్ సరఫరా గురించి రైతులకు వివరించి ప్రతి ఒక్కరు ఈ పథకాలను తప్పని సరిగా ఉపయోగించుకోవాలి అని కోరారు.

## 98 పాఠశాలలకు క్రీడా సామాగ్రి పంపిణీ

**రాజవొమ్మంగి, జనవరి 19, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలంలో గల 98 పాఠశాలల్లో విద్యార్థినీ, విద్యార్థులకు క్రీడలకు అవసరమైన క్రీడా సామాగ్రి రాగా, పంపిణీ కార్యక్రమం జరిగింది. ఐదు కాంప్లెక్స్ పాఠశాలల్లో ఆ క్రీడా సామాగ్రిని ఉంచి ఆ పరిధిలో గల పాఠశాలలకు పంపిణీ జరిగిందని యం. ఇ. ఓ కె. వి. వి. సత్యనారాయణ దొర తెలిపారు. సోమవారం రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్. యం. ఆదిలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు క్రికెట్ బ్యాట్లు, క్యారమ్ బోర్డులు, వాలీబాల్ కిట్లను రాజవొమ్మంగి మండల విద్యాధికారి కె. వి. వి సత్యనారాయణ దొర పంపిణీ చేశారు. విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలుగులోకి తేవడానికి పోటీలు అవసరమని యం. ఇ. ఓ కె. వి. వి. సత్యనారాయణ దొర అన్నారు. ఈకార్యక్రమంలో హెచ్. యం. ఆది లక్ష్మీ, సి. ఆర్పీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు తీగల బొజ్జయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గాయపడిన అరుణ్ సంజయ్‌కు ఎంపీటీసీ దురియా ఆనంద్ పరామర్శ

**అరకులోయ, జనవరి 19, ప్రభాతవార్త :**



మండలంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన పెదలబుడు పంచాయితీ, పెదలబుడు గ్రామంనికి చెందిన వైయస్సార్ సిపి సీనియర్ నాయకుడు దురియ సంజీవరావు తనయుడు దురియా అరుణ్ సంజయ్ ను సోమవారం అరకులయ్య టౌన్షిప్ ఎంపీటీసీ దూరియా ఆనంద్ పరామర్శించారు. ఆదివారం రాత్రి ద్విచక్ర వాహనం ప్రమాదంలో అరుణ్ సంజయ్ గాయాల పాలు అయినట్లు విషయం తెలుసుకున్న ఎంపీటీసీ ఆనంద్ క్షత గాత్రుని ఇంటికి వెళ్లి రామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమర్శించిన వారి లో వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు బోయి మోహన్ రావు, కొర్ర సాల్మన్, బోయి అర్జున్, కొర్ర భీమన్న, గ్రామ యువ నాయకులు , పాంగి సంజీవ్ , గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బాబోయ్.. బస్సు ప్రయాణమే..

**రాజవొమ్మంగి, జనవరి 19, ప్రభాతవార్త**



ఒక్కరోజు బస్సులు కోసం ఎక్కడ చూసినా బారీగా ప్రయాణికులు తిరునాళ్ళను తలపించేలా ఉన్నారు. పండక్కి వచ్చి ఆదివారం ప్రయాణంకు స్వస్తి చెప్పి, సోమవారం బయలు దేరారు. బస్సులో కిక్కిరిసిన ప్రయాణికులతో నిండిపోయాయి. ఏలేశ్వరం నుండి నర్సీపట్నం ఉదయం బస్సులో నర్సీపట్నం వరకూ 150 మంది ప్రయాణికులు ఉన్నారు. కాలు కద పడానికి కనీసం చోటు లేదు. 100 కి. మీ. ఒక వైపు ప్రయాణంలో ఏ ప్రాంతంలో కూడా ప్రయాణికులు, విద్యార్థులు తగ్గలేదు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, లగేజీతో బస్సులు నిండిపోయాయి.టిక్కెట్లు ఇవ్వడానికి కండక్టర్ నానా ఇక్కట్లు ఎదుర్కొవడం జరిగింది.

## పేదల పొట్ట కొడుతున్న బిజెపి విధానాన్ని వ్యతిరేకించండి

**అరకులోయ, జనవరి 19, ప్రభాతవార్త :**



వామపక్ష పార్టీలు పోరాడి యూపీఏ ప్రభుత్వం పాలనలో ఒత్తిడి తీసుకొచ్చి ఉపాధి హామీ చట్టాన్ని సాధించారని, అయితే నేడు కేంద్రంలో ఉన్న బిజెపి ఎన్ డి ఏ కూటమి ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసిందని, ఉపాధి హామీ పథకాన్ని యధా విధంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అల్లూరి జిల్లా అరకులోయ మండలంలో విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహిస్తూ చట్టాన్ని రక్షించుకునేందుకు ప్రజలను చైతన్యం చేస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వి ఉమామహేశ్వరరావు అన్నారు. సోమవారం పద్మపురం పంచాయతీ దుమ్మగూడ కాలనీలో మండల కమిటీ సభ్యులు భగత్ రామ్ తో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూస్వాములకు మేలు చేసేందుకే చట్టంలో మార్పులు తీసుకొస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టంలో మార్పులు అమలు జరిగితే పథకం భవిష్యత్తులో కనుమరుగయ్యే పరిస్థితి ఉందని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలు, పేదలు పొట్ట కొట్టి నిర్వీర్యం చేస్తున్నారని తెలిపారు. పేదలందరూ ఐక్యంగా బిజెపి విధానాల్ని త్రిపుకొట్టాలని, ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ సభ్యులు ధర్మ, బలరాం తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు గిరిజన సంఘం ఆర్థిక సహాయం

**రాజవొమ్మంగి, జనవరి 19, ప్రభాతవార్త**



కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం సార్లలంక గ్రామంలో ఇటీవల జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో సుమారు 50ఇల్లు అగ్నికి ఆహుతై కట్టుబట్టలతో గిరిజన కుటుంబాలు మిగిలాయి. వీరికి రాజవొమ్మంగి మండల గిరి జన సంఘ ఉపాధ్యక్షులు పాండవుల సత్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసు కుని అండగా ఉంటామని తెలిపారు. అగ్ని ప్రమాదం బాధిత గిరిజనకుటుంబాలకు గిరిజన సంఘం ఆధ్వర్యంలో చికిలింత పంచాయితీ గ్రామాల్లో సేకరించిన గి బియ్యం,ఇతర నిత్యావసర సరుకులు, బట్టలు, నగదుని అందజేశారు. మరింత సహాయం అందించేందుకు కృషి చేస్తామని సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు పొత్తూరి రాంబాబు, పాండవుల దుర్గ, ఎం శ్రీలక్ష్మి, కె రాజమణి, కె సత్తిబాబు, పి రాంబాబు, సిద్దా లోవరెడ్డి పాల్గొన్నారు.

## భూదాతలకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలి

**డుంబ్రిగూడ: జనవరి: 19:(ప్రభాతవార్త):**



ఏకలవ్య పాఠశాల నిర్మాణానికి భూములు ఇచ్చిన భూదాతలకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని భూ బాధితులు సోమవారం పాఠశాల ప్రాంగణంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా భూ బాధితుడు గొల్లూరి డుంబు మాట్లాడుతూ పాఠశాల నిర్మాణానికి గొల్లూరి భగవాన్ ఎకరా 80 సెంట్లు, గొల్లూర్ సోమన్న ఎకరా 10 సెంట్లు, గొల్లూరి డుంబు ఎకరా 50 సెంట్లు ముగ్గురం రైతులు కలిసి నాలుగు ఎకరాల 40 సెంట్లు వరకు పాఠశాల నిర్మాణానికి అధికారులు పూర్తిస్థాయిలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామంటే రాతపూర్వకంగా ఇవ్వడం జరిగిందని డుంబు తెలిపారు. అయితే భగవాన్ కు సోమన్నకు వారిచ్చిన భూమినిబట్టి న్యాయం జరిగిందని, డుంబుకు మాత్రం పాఠశాల నిర్మాణానికి ఎకరా 50 సెంట్లు కాకుండా మరో రెండు ఎకరాల 34 సెంట్లు భూమిను పాఠశాల నిర్మాణానికి అధికారులు ఆక్రమించుకున్నారని ఆయన తెలిపారు. 2ఎకరాల 34 సెంట్లు భూమినీ అదనంగా అధికారులు ఆక్రమించుకోవడం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ భూమికి సంబంధించి న్యాయం తనకు పూర్తిస్థాయిలో చేయలేదని భూభాధితుడు ఆరోపిస్తున్నాడు. అధికార యంత్రంగా స్పందించి తనకు పూర్తిస్థాయిలోన్యాయం చేయాలని లేనిపక్షంలో ఆందోళన ఉదృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. అలాగే రెండు ఎకరాల 34 సెంట్లు నిర్మాణం చేపట్టిన భవనాలను స్వాధీనం చేసుకుంటానని ఆయన హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండలసీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి టి.రాందాస్, లైగండ ఎంపీటీసీ రామారావు బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పశు ఆరోగ్య శిబిరాలను వినియోగించుకోవాలి

**కొయ్యూరు, జనవరి 19 ప్రభాతవార్త**



మండలంలోని శరభన్నపాలెంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సోమవారం పశు ఆరోగ్య శిబిరాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ ఈనెల 19 నుంచి 31 వరకు మండలంలోని అన్ని పంచాయతీలలో ఈ పశు ఆరోగ్య శిబిరాలు కార్యక్రమం నిర్వహించబడుతుందని మండల పశువైద్యాధికారి డా. కె రాజేష్ కుమార్ తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరాలలో సంతానలేమి సమస్య ఉన్న పశువులకు చికిత్స, పెద్ద పశువులు, దూడలు, గొర్రెలు మేకలకు నులిపురుగు నివారణ మందులు, టీకాలు వేస్తామన్నారు. పశువుల యజమానులు ఈ పశు ఆరోగ్య శిబిరాలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమం అనంతరం డా. కే రాజేష్ కుమార్ రైతులతో మాట్లాడుతూ పశువులలో వచ్చే వ్యాధుల పట్ల రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలనన్నారు. మొత్తం 19 పశువులకు చికిత్స, 36 పెద్ద పశువులకు, 42 దూడలకు, 163 గొర్రెలు మేకలకు, నట్టల నివారణ మందులు వేయడం జరిగిందని తెలిపారు అలాగే 163 కోళ్లకు ముందస్తుగా వ్యాక్సిన్ చేశామని తెలిపారు. కార్యక్రమంలో శరభన్నపాలెం గ్రామ సర్పంచ్ కిముడు సత్యనారాయణ, వైస్ సర్పంచ్ సంపరి త్రిమూర్తులు, జెవివో ఆశాజ్యోతి, వెటర్నరీ అసిస్టెంట్ శ్రీనివాస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ఎస్సై అవగాహన

**కొయ్యూరు జనవరి 19 ప్రభాతవార్త**



మండలంలోని పంప పోలీస్ స్టేషన్ పరిధిలోని మారుమూల సాకులపాలెం, నూక రాయి తోట, బాల రేవుల గ్రామాలలో మంప ఎస్సై సీదరి శ్రీనివాస్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామస్తులతో మాట్లాడుతూ వారి ఆర్థిక స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. సంఘ వ్యతిరేక కార్యక్రమాలలోనూ, చట్ట వ్యతిరేక పనులలోను పాల్గొనవద్దని సూచించారు. సైబర్ క్రైమ్స్ పట్ల, మహిళలపై జరుగుతున్న అత్యాచారాల పట్ల అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు. బాలరేవుల అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహార వివరాలను అడిగి తెలుసుకుని తగు సూచనలు సలహాలు అందించారు.

## 21న జిల్లా అభివృద్ధి సమన్వయ..పర్యవేక్షణ కమిటీ సమావేశం: జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్

**పాడేరు,జనవరి19, ప్రభాతవార్త:**

జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం ఈనెల 21న జరగనుందని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఛైర్పర్సన్ డా. గుమ్మ తనూజ రాణి అధ్యక్షతన జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10.30 గంటల నుంచి జరగనున్న ఈ సమావేశాలకు ఎం పీ పీలు, ఎం ఎల్ ఏ లు హాజరుకావాలని కోరారు. అన్ని విభాగాల అధికారులు పూర్తి నివేదికలతో హాజరు కావాలన్నారు.

## నూతన ఎస్సై నీ సన్మానించిన వైసీపీ నాయకులు

**డుంబ్రిగూడ: జనవరి: 19:( ప్రభాతవార్త):**



డుంబ్రిగూడ మండల నూతన ఎస్సై ఎల్ సురేష్ ని ఆ రమ పంచాయితీ సూపర్ ఎంపీటీసీ తున్నాథ్, వైసిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి టి రాందాసులు సోమవారం నూతన ఎస్ఐ నీ దుస్సాలు క పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజల సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి సారించి పరిష్కార మార్గానికి తోడ్పాటు నీ వ్వాలని వారు ఆకాంక్షించారు.

## ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎస్.బి. పోతురాజు డిమాండ్**

**డుంబ్రిగూడ: జనవరి 19:( ప్రభాతవార్త):**



ఉపాధి హామీ పథకంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని గతంలాగే ఉపాధిహామీ పథకాన్ని కొనసాగించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎస్. బి. పోతురాజు డిమాండ్ చేశారు. మండలం లోని కితలాంగి పంచాయితీ పరిధిలో నున్న పలు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఉపాధి పథకం పై తీసుకొచ్చిన జీవోలతో ఎటువంటి నష్టం వాటిల్లుతుందో అన్నదానిపై ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వామపక్ష పార్టీల ఉద్యమం వల్ల 2005లో ఉపాధి హామీ చట్టం అమల్లో వచ్చిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఉపాధ్యాయుని పథకాన్ని గతంలోనే కొనసాగించాలని అర్హులైన ప్రతి ఒక్కరికి పని ఎక్కువ కల్పించాలని కనీసం రోజుకు కూలి ఆలు 600 వరకు పెంచాలని పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## తాడి చెట్టు నుండి జారి పడి గిరిజనుడు మృతి.. పలువురు సంతాపం

**రాజవొమ్మంగి, జనవరి 19, ప్రభాతవార్త**





రాజవొమ్మంగి పంచాయితీ ముర్లవానిపాలెం గ్రామానికి చెందిన సోముల సోమరాజు (45) సం. ఆదివారం సాయంత్రం తాటి చెట్టు నుండి కల్లు తీయడానికి ఎక్కి మోకు తెగి పడిపోవడం జరిగింది. రాజవొమ్మంగి ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. సోమవారం సోమరాజు బౌతిక కాయానికి పలువురు నివాళులు అర్పించి కుటుంబీకులను పరామర్శించారు. మృతుడు సోమరాజుకు భార్య శంకు మణి, కుమారులు వరప్రసాద్ (18) సం., లోవ కుశల (15) సం. ఉన్నారు. సోమరాజు కల్లు తీసి అమ్మి కుటుంబాన్ని పోషించుకొంటున్నాడు. మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్ధిరాజు, టిడిపి నేతలు మరిచర్ల శ్రీనివాస్, మరిచర్ల గోపి, వైస్సార్సీపీ నేతలు కనిగిరి దుర్గాప్రసాద్, నాగులపల్లి కుశరాజు, జనసేన గుర్రం సాయి పలువురు నివాళులను అర్పించారు. సోమవారం ముర్లవానిపాలెంలో సోమరాజు అంత్యక్రియలు జరిగాయి.

## దేవుళ్ళు రాతి విగ్రహాలు కావాల్సిన వారు తెలుపండి..

**రాజవొమ్మంగి, జనవరి 19, ప్రభాత వార్త**



గ్రామాల్లో ఏఆలయం లేని చోట హను మాన్, దేవతలు రాతి విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్య పూజలు చేయాలనుకునే హిందువులు విగ్రహాల కోసం సంప్రదించాలని దాన ధర్మ చారిటబుల్ ట్రస్టు సేవా ప్రతినిధి డి. వి. డి. ప్రసాద్ తెలియజేస్తున్నారు. ఉచితంగా విగ్రహాలను ఇస్తామన్నారు. విగ్రహాలు కావాలనుకున్న వారు మీగ్రామంలో గ్రామస్తులు కలిసి వీడియో చేసి మాకు అడ్రస్ కు మీ పూర్తి వివరాలతో పంపాలన్నారు. అలాగే వాట్సాప్ మెసేజ్ లో గ్రామస్థుల రెండు మూడు ఫోన్ నెంబర్స్ కూడా తప్పక పెట్టాలన్నారు. మరిన్ని వివరాలకు..9492673017, 6281748119సంప్రదించవచ్చునని తెలిపారు.

## సంక్రాంతి అనంతరం బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ

**- బస్సుల కొరతతో గిరిజన వాసుల అవస్థలు**

**అడ్డతీగల జనవరి 19 ప్రభాతవార్త**




పోలవరం జిల్లా సంక్రాంతి పండుగ ముగియడంతో అడ్డతీగల ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణికులతో కిటకిటలాడుతోంది. పండుగను స్వగ్రామాల్లో జరుపుకునేందుకు తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన గిరిజన వాసులు నాలుగు రోజుల పాటు ఆనందంగా సంబరాలు నిర్వహించి, తిరిగి తమ నివాస ప్రాంతాలు లేదా ఉపాధి కోసం పనిచేస్తున్న ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధమవడంతో బస్టాండ్‌లో భారీ రద్దీ నెలకొంది. పండుగ వేడుకల అనంతరం స్వగ్రామాన్ని విడిచి వెళ్లాల్సి వస్తోందన్న భావోద్వేగం ప్రయాణికుల్లో కనిపిస్తోంది. ఒకపక్క బంధుమిత్రులను, ఊరిని వదిలి వెళ్తున్నామన్న బాధ, మరోపక్క జీవనోపాధి కోసం తప్పనిసరిగా తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి తమను కుదిపేస్తోందని పలువురు గిరిజన ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు గంటల తరబడి బస్టాండ్‌లో నిరీక్షించాల్సి వస్తుండగా, మరికొందరు బస్సులు దొరకక తీవ్ర అసహనానికి గురవుతున్నారు. వృద్ధులు, మహిళలు, పిల్లలు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని ప్రయాణికులు వాపోయారు.

## మండలంలో ప్రత్యేక పశు ఆరోగ్య,భీమ శిబిరాలు

**గూడెం కొత్త వీధి, జనవరి 19, (ప్రభాతవార్త)**




మండలంలోని రింతాడ పంచాయతీ ముళ్ళమెట్ట గ్రామంలో ప్రభుత్వం ప్రత్యేక ఆదేశాల మేరకు రాష్టంలో జనవరి 19 నుండి 31 వరకు ప్రత్యేక పశు ఆరోగ్య శిభిరాలు నిర్వహణలో భాగంగా మండలంలో 3 టీంలతో ప్రత్యేక వైద్యబృందాలను ఏర్పాటుచేసి మండలం మొత్తం 13 మెగా పశువైద్య శిభిరాలు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో 125 పశువులకు గాలి కుంటు వ్యాధి టీకాలు,128 కోళ్లకు రానికెట్ వ్యాధి కీ సంబందించిన టీకాలు , 183 మేకలకు గోట్ పాక్స్, 90 గొర్రెలకు షీప్ పాక్స్ ముందస్తు టీకాలు వేయటం జరిగిందని. అలాగే అన్ని పశువులకు పాముల మందు పంపిణి చేయటం జరిగింది. ఇందులో భాగంగా 10 పశువులకు 30,000 రూపాయలకు బీమా సౌకర్యం కేవలం 298(15శాతం రైతువాటా) ( 85 శాతం ప్రభుత్వ సబ్సిడీ ) రూపాయలు తో 3 సంవత్సరాలకు భీమాసౌకర్యం కల్పించటం జరిగిందని. అలాగే మేకలకు,గొర్రెలకు కేవలం 27 రూపాయలుతో 2000 రూ బీమా ఒక సంవత్సరం పాటు 15 మేకలకు గొర్రెలకు కల్పించటం జరిగిందని తెలియజేశారు.పూర్తిగా 100 శాతం సబ్సిడీ తో పశుగ్రాసాలు విత్తనాలు ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ ద్వారా సాగుచేసుకోవచ్చు అని పశు వైద్యాధికారి లోకుల రమేష్ తెలిజేశారు. ఈ వైద్య శిబిరాలను మరియు బీమా సౌకర్యాన్ని రైతులందరు వినియోగించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ఉప సర్పంచ్ మడపల సోమేశ్ కుమార్, పిఏసి సెక్రెటరీ,జనసేన నాయకులు గబులంగి గణేష్,పశువైద్య సిబ్బంది వి.జే.ఓ రజని,ఏ హెచ్.ఏ.ఎస్ శశికాంత్, కృష్ణ,సత్యనారాయణ పాల్గొన్నారు.

ong-8_ong-8.qxd 1/19/2026 11:56 PM Page 1



## గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



**అనకాపల్లి, జనవరి 19: (ప్రభాత వార్త)**

గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. వేడుకల నిర్వహణ, ఇతర ఏర్పాట్లపై కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి ఆదేశాలు జారీచేసారు. జనవరి 26న స్థానిక ఎన్.టి.ఆర్. స్టేడియంలో వేడుకల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయాలని, ప్రోటోకాల్, సంప్రదాయం ప్రకారం అందరినీ ఆహ్వానించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతిబింబిస్తూ శకటాలను తీర్చిదిద్దాలని, స్టాళ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. మైదానం సిద్ధం చేయాలని, అక్కడ అలంకరణ ఏర్పాట్లు చేయాలని, వీఐపీ, వీవీఐపీలు కూర్చునేందుకు వీలుగా సీటింగ్ ఏర్పాట్లు, సాధారణ పౌరులు వేడుకలను వీక్షించేందుకు అనువుగా గ్యాలరీలను ఏర్పాటు చేయాలని చెప్పారు. పి.ఎ. సిస్టమ్, శానిటేషన్ నిర్వహణ, తాగునీటి ఏర్పాట్లు చేయాలన్నారు. బహుమతుల అందజేత, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన, గీతాలపన, ప్రగతి నివేదిక తదితర కార్యక్రమాల ఏర్పాట్లలో అధికారులంతా సమన్వయంతో వ్యవహరించాలని, పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు.సమావేశంలో జిల్లా రెవిన్యూఅధికారివై.సత్యనారాయణరావు, జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాగిత ఉద్దండ పురంలో ఆంజనేయస్వామి పండ

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



మండలంలో కాగిత, ఉద్దండపురం గ్రామాల్లో ఆంజనేయ స్వామి వారి పండగను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వహకులు భారీ ఏర్పాట్లు చేశారు. ప్రతి ఏట సంక్రాంతి పండగ తర్వాత వచ్చే మంగళవారం ఈ పండుగను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. దీనిలో భాగంగా ఉదయం ఈ ఆలయాల్లో ప్రత్యేకంగా సింధూరం, తమలపాకులతో అభిషేకాలు అర్చనలు నిర్వహిస్తారు. ఉద్దండపురం ఆంజనేయ స్వామి ఆలయంలో జరిగే ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుండి వందలాది మంది భక్తులు, పలు పార్టీల రాజకీయ ప్రముఖులు స్వామివారిని దర్శించుకుంటారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద తీర్థం జరుగుతుంది. రాత్రికి తప్పెటగుళ్ళు, కోలాటం వంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసి సంబరాలు నిర్వహిస్తారు. కాగిత ఆంజనేయస్వామి ఆలయంలో ఉదయం పూజలు నిర్వహించి ఆలయం వద్ద భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## 34మందికి రూ.19లక్షల సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

**కసింకోట, జనవరి 19, ప్రభాతవార్త;**



మండలంలోని తేగాడ,బయ్యవరం, జమ్మాదులపాలెం,ఉగ్గినపాలెం, కశింకోట, తాళ్లపాలెం మేజర్ పంచాయతీలు, వెదురుపర్తి, పరవాడపాలెం, అచ్చెర్ల మరియు ఎన్జీ పాలెం గ్రామాలలో సీఎం సహాయ నిధి చెక్కులను సోమవారం నియోజకవర్గ ఇన్చార్జ్ పీలా గోవింద సత్యనారాయణ అందజేశారు.ఈ సందర్భంగా 34మందికి 19లక్షల 82వేల రూపాయిల సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత సీఎం సహాయ నిధి చెక్కులను ఆయన అందజేశారు.వారికీ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం,అభివృద్ధి వైపు తీసుకువెళ్తున్న ఘనత నారా చంద్రబాబు , పవన్ కళ్యాణ్ దే అని అన్నారు.విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ విద్యా శాఖలో మంచి సంస్కరణలు తీసుకువస్తున్నారని అన్నారు.కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను 100 శాతం అమలుపారుస్తాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు, టీడీపీ జనసేన బీజేపీ పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.

## నూతన ఈవి వాహనాలను ప్రారంభించిన వీరారెడ్డి...

**యలమంచిలి జనవరి 19 (ప్రభాతవార్త):**



మండలంలోని మునకపల్లి గ్రామం లో గల మైహోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (సిమెంట్ ఫ్యాక్టరీ) యాజమాన్యం, పర్యావరణాన్ని కాపాడాలనే ఉద్దేశ్యంతో కంపెనీ నుండి సిమెంట్ వంపిణీకి , ముడి సరుకు తీసుకొని వచ్చుటకు గాను, మాంట్రా ఎలక్ట్రిక్ అవేజ్ లిమిటెడ్ సి.ఇ.ఓ. శ్రీ మహేష్ వర్మ వారిద్వారా 8 ఎలక్ట్రికల్ వెహికల్స్ కొనుగోలు చేయడం జరిగినదని మురుగప్ప గ్రూప్ రీజనల్ మేనేజర్ సతీష్ కుమార్ ద్వారా ఎలక్ట్రికల్ వెహికల్స్ కొరకు ఛార్జింగ్ స్టేషన్స్ 2 మొత్తం రూ 10 కోట్లు ఖర్చుతో కొనుగోలు చేయడం జరిగినదని ఫ్యాక్టరీ యూనిట్ హెడ్ బి. రామస్వామి తెలియజేసారు. కంపెనీ కొనుగోలు చేసిన ఎలక్ట్రికల్ వాహనములు సోమవారం మార్కెటింగ్ సీనియర్ జి.ఎమ్ (లాజిస్టిక్స్) టి. వీరారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భముగా అవేజ్ లిమిటెడ్ సి.ఈ.ఓ శ్రీ మహేష్ వర్మ మాట్లాడుతూ ఎలక్ట్రికల్ వెహికల్స్ 35 టన్నులు బరువుతో 130 కిలోమీటర్లు ప్రయాణం సాగిస్తుందని, బరువు లేకుండా 190 కిలోమీటర్లు ప్రయాణం చేస్తుందని అన్నారు. ఫ్యాక్టరీ యూనిట్ హెడ్ బి.రామస్వామి మాట్లాడుతూ, ఫ్యాక్టరీలో ఇప్పటికే 4 మెగావాట్స్ ఉత్పత్తి గల సోలార్ వాడుతున్నామని, ఇప్పుడు ఎలక్ట్రికల్ వాహనములు ప్రవేశపెట్టడం జరిగినదని, దక్షిణ భారతదేశంలో మొట్టమొదటి సారిగా మైహోమ్ గ్రూప్ నందు ఈ ఎలక్ట్రికల్ వెహికల్స్ ప్రారంభించడమైనదని, వీటిని వాడటం వలన 400 టన్నులు కార్బన్ పొల్యూషన్ (సిఓ2) తగ్గుతుందని భవిష్యత్ లో మరిన్ని వాహనములు పెట్టుటకు ప్రాధాన్యత ఇస్తామని తెలియజేసారు. ఈ వాహనములు ఒక గంటలో ఛార్జింగ్ పూర్తి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ సీనియర్ జి.ఎమ్ (లాజిస్టిక్స్) టి. వీరారెడ్డి , ఫ్యాక్టరీ యూనిట్ హెడ్ బి.రామస్వామి , ఎ.జి.ఎమ్ (లాజిస్టిక్స్) అజయ్ గారు, సీనియర్ డి.జి.ఎమ్ (పి.అండ్.ఎ) ఎల్.శ్రీనివాసరావు , సీనియర్ డి.జి.యమ్ (మెకానికల్) ఎస్.ఎస్. స్వామి , సీనియర్ మేనేజర్ (ఎలక్ట్రికల్) ఎన్. తిరుమలరావు ఇతర అధికారులు పాల్గొన్నారని తెలియజేసారు.

## బాధిత కుటుంబానికి సహాయం

**(నక్కపల్లి/ ఒడ్డురోడ్డు, ప్రభాతవార్త)**



ప్రమాదవశాత్తు గాయపడిన తాపీ మేస్త్రి శ్రీనుకు, యూత్ రాక్స్ యాక్టివ్ బాయ్స్ హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్ సోమవారం ఆర్థిక సహాయము అందజేశారు. మండలంలోని చిన దొడ్డిగల్లు గ్రామానికి చెందిన తాపీ మేస్త్రి మేడిశెట్టి శ్రీనుకు సెంటరింగ్ మిషన్ తో పని చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలు పై పడి తీవ్రంగా గాయ పడిన విషయం తెలిసినదే.! ఈ విషయం తెలుసుకున్న స్థానిక యూత్ రాక్స్ యాక్టివ్ బాయ్స్ హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్ సభ్యులు శ్రీను కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## జానకయ్య పేటలో పశు వైద్య శిబిరం

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



మండలంలోని జానకయ్య పేట గ్రామంలో సోమవారం ఉచిత శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పలు వ్యాధులకు సంబంధించిన పాడి పశువులకు తీసుకోవలసిన జాగ్రత్త చర్యలు పై అవగాహన కల్పించారు. మొదటి మొదటగా మండలంలో జానకయ్య పేట గ్రామంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కరుదాసు నూకరాజు, కరం దాసు అప్పలరాజు, దేవర బాబ్జి పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికోన్నత పాఠశాలలో మండల స్థాయి "స్పెల్ బి" పోటీలు

**చోడవరం, జనవరి 19, ప్రభాతవార్త:**



చోడవరం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల లో సోమవారం ఉదయం మండల స్థాయి "స్పెల్ బి" పోటీలు 6 నుంచి10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు తరగతుల వారీగా యంఇఓ పాండురంగారావు, సింహాచలం, హెచ్ఎం రామిరెడ్డి ఆధ్వర్యంలో ఆంగ్ల భాషోపాధ్యాయులు నిర్వహించుట జరిగింది.ఈపోటీలలో గెలుపొందిన విద్యార్థులు తరగతికి ఒక్కరిని జిల్లా స్థాయి పోటీలకు మండలం నుంచి పంపించుట జరుగునని తెలియజేసారు. ఈపోటీలలో 6వ తరగతి వి.జ్యోత్స్న,బాలికోన్నత పాఠశాల, చోడవరం,7వ తరగతి బి.లక్ష్మీప్రసన్న,లక్ష్మీపురం ఉన్నత పాఠశాల ,8వ తరగతి సి.హెచ్.చందు, దుడ్డు పాలెం ఉన్నత పాఠశాల, 9వ తరగతి ఆర్.లేఖన,బాలికోన్నత పాఠశాల,చోడవరం, 10వ తరగతి ఆర్.జోత్స్న జ్యోతి రావు పూలే,చోడవరం గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయులు సి.ఆర్.యమ్.టి లు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి: ఎమ్మెల్యే సుందరపు ఆదేశం

**అనకాపల్లి,జనవరి19:( ప్రభాతవార్త)**



అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజక వర్గం అచ్యుతాపురం ఎస్ టి బి ఎల్ వద్ద సోమవారం పంచాయతీ, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులతో సమావేశమైన నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ వివిదశాఖల అధికారులతో అభి వృద్ధి కార్యక్రమాల అమలుపై చర్చించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో నియోజకవర్గంలో గల 107 గ్రామాలలో ఎక్కడైనా నీటి ఎద్దడి కలిగే అవకాశం ఉన్న గ్రామాలపై ఆరా తీశారు. అవసరం ఉన్న చోట తగుజాగ్రత్తలు ఇప్పటి నుంచే తీసు కోవాలని సూచించారు.అదే విధంగా పంచాయతీ శాఖ అధికారులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు గాను ఇప్పటివరకు ఏయే ప్రపోజల్స్ పెట్టారు.. ఎంతవరకు నిధులు మంజూరయ్యాయన్న విషయంపై సుదీర్ఘంగా చర్చించారు.ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుతూ చెరువులు, కాలువల నిర్వహణకు ఎంత ఖర్చు అవుతుందనేది చర్చించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల పైన వ్యవసాయ శాఖ తనిఖీలు

**ఎలమంచిలి, జనవరి 19, ప్రభాతవార్త**



మండలంలోని ఎరువుల దుకాణాలు మీద వ్యవసాయ సహాయ సంచాలకులు టి. శ్రీదేవి తనిఖీ నిర్వహించారు. పులపర్తి గ్రామం లో గల శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్, పిఏసిఎస్ పీ. లక్కవరం మన గ్రోమోర్ సెంటర్ ఎలమంచిలి, రైతు సేవా కేంద్రములలో యూరియాతో పాటు అదనపు ఎరువులు వినియోగం లభ్యత వాటి యొక్క నిలవ సామర్థం గురించి తనిఖీ చేస్తూ ఎరువుల డీలర్లు అందరికీ ప్రభుత్వ నిర్దేశించిన ధర కంటే అధిక ధరలకు విక్రయించిన రైతులకు ఎటువంటి బిల్లు రసీదు ఇవ్వకపోయినా శాఖా పరంగా తగు చర్యలు తీసుకొనబడతాయ ని అన్నారు. రైతుల వద్ద నుంచి ఏ వివిధ రకమైన కంప్లైంట్లు లేకుండా మలుచుకోవాలని డీలర్లతోపాటు వ్యవసాయ అధికారులకు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఏఓ మోహనరావు పాల్గొన్నారు.

## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**నక్కపల్లి, ప్రభాతవార్త**

నక్కపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం అధ్యక్షతన జరగనున్నదని ఎంపీడీవో బీ. చైతన్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీటీసీ సర్పంచ్ సభ్యులతోపాటు అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు సంబంధిత నివేదికలతో హాజరుకావాలని పేర్కొన్నారు.

## యూనిట్ క్యాపిటల్ ఓవర్‌హాల్ పనులు ప్రారంభం

- రూ.30 లక్షలతో పనులు చేపట్టిన ఏపీ జెన్‌కో


**గూడెం కొత్త వీధి/డొంకరాయి, జనవరి19 (ప్రభాతవార్త):**



సీలేరు కాంప్లెక్స్ పరిధిలోని డొంకరాయి జలవిద్యుత్ కేంద్రంలో ఉన్న 25 మెగావాట్ల సామర్థం గల యూనిట్‌కు ఏపీ జెన్‌కో అధికారులు క్యాపిటల్ ఓవర్‌హాల్ పనులు చేపట్టారు. తరచూ మరమ్మతులకు గురవుతున్న ఈ యూనిట్ పనితీరు మెరుగుపర్చేందుకు రూ.30 లక్షల అంచనా వ్యయంతో ఓవర్‌హాల్‌కు ప్రతిపాదనలు పంపగా, విజయవాడలోని ఏపీ జెన్‌కో హెడ్‌క్వార్టర్స్ (విద్యుత్ సౌధా) నుంచి అనుమతులు లభించాయి.ఈ మేరకు టెండర్లు పిలవగా, శ్రీ అభిరామి ఇంజినీరింగ్ కంపెనీ పనులు దక్కించుకుంది. ప్రస్తుతం సంస్థ డొంకరాయి జలవిద్యుత్ కేంద్రంలో యూనిట్ క్యాపిటల్ ఓవర్‌హాల్ పనులను చురుగ్గా నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా యూనిట్‌లోని రోటార్‌ను బయటకు తీసినట్లు అధికారులు తెలిపారు. అలాగే యూనిట్ రన్నర్‌లో లీకేజీలు ఉన్నట్లు గుర్తించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం యూనిట్‌కు సంబంధించిన భాగాలను విడదీసే ప్రక్రియ కొనసాగుతోందని, అన్ని పార్టులను పూర్తిగా బయటకు తీసిన అనంతరం వాటి పరిస్థితి, లోపాలను పరిశీలించి ఓవర్‌హాల్ పనులకు ఎంత సమయం పడుతుందో స్పష్టత వస్తుందని డొంకరాయి డీ.ఈ బాస్కరరావు తెలిపారు.

## గుండెపోటుతో టిడిపి నాయకుడు మృతి: విషాదంలో డిఎల్‌పురం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



గుండెపోటుతో మండలంలోని డిఎల్ పురం గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకులు వేగేశ్న సూర్యనారాయణ రాజు (62) సోమవారం మృతి చెందారు. సూర్యనారాయణ రాజుకు గుండెలో నొప్పి వచ్చిన విషయాన్ని గమనించిన వెంటనే స్థానిక 50 పడకల ఆసుపత్రికి తరలించగా అప్పటికే తీవ్రమైన నొప్పి రావడంతో మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ విషయం తెలిసిన వెంటనే టిడిపి శ్రేణులు, గ్రామస్తులు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. ఉదయకాలంలోనే మా అందరి మధ్యనున్న ఆయన ఒక్కసారిగా కుప్ప కూలిపోవడం ఆశ్చర్యంగా ఉందని, ఒక మంచి వ్యక్తిని కోల్పోయామని గ్రామస్తులు, పలువురు నాయకులు కన్నీరు పెట్టుకున్నారు. విషయం తెలిసిన వెంటనే టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం కొప్పిశెట్టి వెంకటేష్, మండల శాఖ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి బంగార్రాజు, అయినంపూడి పేర్రాజు (బాబు), మండల కో ఆప్షన్ సభ్యులు లోడగల చంద్రరావు, విజయ్ బాబు ,అయినంపూడి సురేష్ రాజు ,గింజల శ్రీనివాసరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు కమ్మెళ్ల శివరామకృష్ణంరాజు, అయినంపూడి రామకృష్ణంరాజు తో పాటు పలువురు టిడిపి నాయకులు, అభిమానులు చేరుకొని కుటుంబ సభ్యుల పరామర్శించి నివాళులర్పించారు. మన సూరిబాబు రాజు మన నుంచి దూరమయ్యారంటూ గ్రామం అంత విషాదంలోనికి మునిగింది. ఆయన్ని చూసేందుకు పెద్ద ఎత్తున గ్రామస్తులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తరలివచ్చి కన్నీటి వీడ్కోలు పలికారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## జిల్లా పశు వైద్య శాఖ అధికారిగా డాక్టర్ మంచు కరుణాకర్ నియామకం

**పాడేరు,జనవరి19, ప్రభాతవార్త:**



అల్లూరి జిల్లాలో జిల్లా పశు వైద్య శాఖ అధికారిగా పదోన్నతి పై వచ్చిన డాక్టర్ మంచు కరుణాకర్ శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలో అసిస్టెంట్ డైరెక్టర్ పశువర్ధక శాఖలో పనిచేస్తూ, పదోన్నతి పై అల్లూరి జిల్లాకు వచ్చారు.ఎ సందర్భంగా సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ వారిని వారి ఛాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచాన్ని అం దాజేసారు.

## అధికారి తప్పిదాలకే సిబ్బంది బలి ?

**అడ్డతీగల జనవరి 19 ప్రభాతవార్త**

పోలవరం జిల్లా అడ్డతీగల ఫారెస్ట్ రేంజ్ పరిధిలో అక్రమ కలప స్మగ్లింగ్, అరణ్య భూముల్లో అనుమతుల్లేని రోడ్డు నిర్మాణం లో వ్యవహారాలకు పై స్థాయి అధికారి కారణమన్న వాదనలు వినిపిస్తుండగా, ప్రతి ఘటనలోనూ కింద స్థాయి సిబ్బందే సస్పెన్షన్లకు గురవుతున్నారు.గత సంవత్సరం జనవరిలో వై. రామవరం డిఆర్ఓ, చవిటి దెబ్బలు బీట్ ఆఫీసర్ సస్పెండ్ కాగా, ఆరు నెలల కిందట అడ్డతీగల డిఆర్ఓ, వేటమామిడి బీట్ ఆఫీసర్‌పై చర్యలు తీసుకున్నారు. తాజాగా అడ్డతీగల, కల్లుమామిడి బీట్ ఆఫీసర్లను సస్పెండ్ చేయడంతో ఇదే అధికారి తప్పిదాల వల్ల వరుసగా సిబ్బంది బలవుతున్నారన్న ఆరోపణలు బలపడుతున్నాయి.సస్పెండ్ అయిన సిబ్బంది పై అధికారి చేసిన తప్పులకు మేం శిక్ష అనుభవిస్తున్నాం. సస్పెన్షన్‌తో మా కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వచ్చింది అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల ప్రకారం చలానా ప్రక్రియ జరగడం లేదని, అన్నీ రేంజ్ అధికారి చేతుల్లో లోనే ఉండేవని సస్పెండ్ అయిన ఓ కింద స్థాయి సిబ్బంది ఆరోపించినారు. ఇటువంటి అధికారి ని గతంలోనే సస్పెండ్ చేసి ఉండుంటే కొంతమంది సస్పెండ్ అయిన సిబ్బంది కుటుంబాలు రోడ్డున పడేవి కాదని కింద స్థాయి సిబ్బంది మరియు గ్రామస్తులు తెలిపారు

## అల్లూరి జిల్లా బీజేపీ మైనారిటీ మోర్చా నూతన కమిటీ ప్రధాన కార్యదర్సులుగా షేక్ బాబ్జిన్ ,పాంగి సైమాన్,సయ్యద్ రఫీ అహ్మద్ నియామకం

**పాడేరు,జనవరి19, ప్రభాతవార్త:**

అల్లూరి సీతారామరాజు జిల్లా బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా పధాతి కారులు కమిటీ సోమవారం పాడేరు బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు రాస పాపిటి రాజు అధ్యక్షత న జరిగిన సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతకుమారి, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ద్వారా ప్రకటన చేశారు, జిల్లా ప్రధాన కార్యదర్సులుగా ముగ్గురు పాంగి సైమాన్ (అరకువేలి) ,షేక్ బాబ్జిన్ (పాడేరు అసెంబ్లీ) సయ్యద్ రఫీ అహ్మద్,తోపాటు ఆరుగురు ఉపాధ్యక్షులు ,ఐదు గురు కార్య దర్సులు, జాన్ని రామారావు కోశాధికారిగా 21 మందితో జిల్లా కమిటీని ప్రకటించారు, ఈ సందర్భంగా బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవి కుమార్ మాట్లాడుతూ జిల్లాలో మైనారిటీ మోర్చా ని బలోపేతం చేస్తామని రాబోయే రోజుల్లో మరింత గా బీజేపీ బలోపేతం కోసం క్రిస్టియన్, ముస్లింలు, జైనులు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సంక్షేమ పథకాలు అందరికీ చేరుతున్నారు. జిల్లా కమిటీ ని బీజేపీ అధ్యక్షులు శాంతకుమారి అభినందించారు, ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు కెజియా రాణి,యువమోర్చా అధ్యక్షుడు గోపాల పాత్రుడు, గిరిజన మోర్చా అధ్యక్షుడు లకే అబ్బాయి దొర, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కెవి రమణ,బీజేపీ మైనారిటీ జిల్లానేత రీమల చంద్రరావు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి రిఫరీగా శరభవరం యువకుడు

**రాజవొమ్మంగి, జనవరి 19, ప్రభాతవార్త**



మండలంలోని శరభవరం గ్రామానికి చెందిన యువకుడు ధర్నాలకోట డేవిడ్ రాజు ఉత్తరాఖండ్, డెహ్రాడూన్ లో జరిగే 38వ జాతీయస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు రెఫరీగా వెళ్లారు. రాష్ట్రం నుంచి ముగ్గురు రిఫరీలు ఎంపిక కాగా అందులో డేవిడ్ రాజు ఒకరు. డేవిడ్ రాజు ప్రస్తుతం ఎంపీఈడి కోర్సు చదువుతున్నారు. రామచంద్రపురం బాస్కెట్ బాల్ అసోసియేషన్ నుంచి జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించడమే గాక ఇప్పుడు జాతీయ స్థాయికి చేరుకున్నాడు. డేవిడ్ రాజు తండ్రి రామకృష్ణారాజు ఎలక్ట్రీషియన్, తల్లి గృహిణి. బీపీఈడి శిక్షణ పూర్తి చేసుకున్న డేవిడ్ రాజు హైదరాబాద్ లో కోచ్ గా పని చేస్తూ రిఫరీగా ఎదిగారు. శరభవరం గ్రామానికి చెందిన డేవిడ్ రాజు మేనమామ గొట్టుముక్కల శ్రీనివాస్, తదితర కుటుంబ సభ్యులు డేవిడ్ రాజును అభినందించారు.

## ఏజెన్సీలో ఆర్‌ఓఎఫ్‌అర్ రైతులకు సహకార బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు

- ఉమ్మడి విశాఖపట్నం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ (డిసిసిబి) చైర్మన్ కో నతాతారావు

**పాడేరు,జనవరి19, ప్రభాతవార్త:**



ఏజెన్సీలో ఉన్న అర్‌ఓఎఫ్‌అర్ భూమి యజమానులకు (రైతులకు) పీఏసిఎస్ బ్యాంకుల ద్వారా అర ఎకరం పైబడి ఉన్న అర్హత కలిగిన ప్రతి రైతుకు యాభై ఐదువేల రూపాయలు రుణాలు మంజూరు చేయనున్నామని అలాగే అర్ ఓ ఎఫ్ అర్ భూముల్లో సాగుకు అవసరమైన పంట రుణాలు కూడా ఇవ్వనున్నారని దీనిని గిరిజన రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి విశాఖపట్నం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ (డిసిసిబి) చైర్మన్ కోన తాతారావు వెల్లడించారు.పాడేరు కో ఆపరేటివ్ బ్యాంక్ ను సోమవారం చైర్మన్ కోనతాతారావు సందర్శించారు.ఈ సందర్భంగా ఏజెన్సీ లో ఉన్న పీఏసిఎస్ చైర్మన్లు,కార్యదర్శులు,డ్వాక్రా సంఘాలు,రైతులతో సమీక్ష సమావేశం చైర్మన్ కోన తాతారావు నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అర్ ఓ ఎఫ్ అర్ భూములపై రతులకు రుణాలు మంజూరు చేయనున్నామని వీటిని రైతులు సద్వినియోగం చేసుకునేలా అవగాహన తీసుకురావాలన్నారు.అలాగే డ్వాక్రా సంఘాలకు 75 పైసలు వడ్డీ తో సుమారు 20 లక్షల రూపాయలు వరకు రుణాలు మంజూరు చేయనున్నామని డ్వాక్రా మహిళకు వ్యక్తి గతంగా 7లక్షల రూపాయలు వరకు రుణాలు కూటమి ప్రభుత్వం మంజూరు చేయాలని నిర్ణయించామని ఈ రుణాలు సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ తాతారావు పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి,డి సి సి బి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వర్మ, జనరల్ మేనేజర్ డి.శ్రీనివాసరావు,పాడేరు మేనేజర్ వై.శ్రీనివాసరావు, జి సి సి డైరెక్టర్,మాజీ డి సి సి బి డైరెక్టర్ బొర్రా నాగరాజు,పాడేరు పీ ఎ సి ఎస్ చైర్మన్ డప్పొడి వెంకటరమణ,(బుజ్జి), చింతపల్లి చైర్మన్ గేమ్మెలి అబ్బాయి నాయుడు, డ్బుబ్రిగూడ చైర్మన్ పాంగి సుబ్బారావు, హుకుంపేట చైర్మన్ మోహన్ దాస్,జి. కె.వీధి చైర్మన్ ముట్టడం నూకరాజు,కొయ్యూరు చైర్మన్ సాంబ మూర్తి,పెదబయలు చైర్మన్ ప్రసాద్,ముంచంగిపుట్టు చైర్మన్ బాబ్జికార్యదర్శులు,డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్:

**పాడేరు,జనవరి19, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అల్లూరి జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జాతీయ పశు వ్యాధి నియంత్రణ పధక సౌజన్యంతో జిల్లాలో ఈ నెల 19 నుండి 31వరకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరుగు తుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు దీనికి సంబందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, పాడి రైతుల సంక్షేమం మరియు పశువుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం ఈ ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమం 2026 జనవరి 19 నుండి జనవరి 31 వరకు (పక్షోత్సవాలుగా) జిల్లా వ్యాప్తంగా జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్ బి ఎస్ నంద్, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్లు ఎమ్ కరుణాకర్ రావు,జయరాం, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సృజన సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద కుటుంబానికి జమాల్ ఖాన్ చేయూత

**ఎటపాక: జనవరి 19 (ప్రభాతవార్త):**



మండల పరిధిలోని రాఘవాపురం గ్రామానికి చెందిన నిరుపేద గిరిజన కుటుంబం కొర్రి బాబు,అనూష ఇల్లు ప్రమాద వశాత్తు శనివారం నాడు అగ్ని ప్రమాదానికి గురై కాలిపోయింది. బాధిత కుటుంబానికి ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జే.కే.సి. ట్రస్టు చైర్మన్ తెలుగు దేశం పార్టీ చింతూరు మండల అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ సోమవారం బాధిత కుటుంబాని సందర్శించి ఇంటి నిర్మాణానికి ఇనుప పైపులు సిమెంట్ రేకులు 2 రగ్గులు,30 కేజీల బియ్యం అందజేశారు. బాధితుల కదనం ప్రకారం భార్య భర్త ఇద్దరు పొలం పనులకు వెళ్ళినారు. చిన్న పిల్లలు పక్క ఇంట్లో ఆడుకుంటున్నారు. ఆసమ యంలో ఆకస్మికంగా ఇంట్లో నుంచి మంటలు ఎగసి పడుతుండటంతో స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేశారనీ. ఈ లోగా పూర్తిగా సామగ్రి, కొంత నగదు సైతం ఇంట్లో ఉన్నాయని, పూర్తిగా కాలి బూడిద అయ్యాయని బాధితులు జమాల్ఖాన్ ముందు వాపోయారు. కట్టు బట్టలతో మిగులామని ఆవేదన చెందరు.ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు కణితి మధు, స్థానిక గ్రామ పెద్దలు కొమరం నాగేశ్వరరావు, దుర్గారావు,ఉయ్క నాగేశ్వరరావు,తెల్లం అనంత బాబు, పోడియం శ్రీను,మాజీ ఎం పి. టి సి. పంద్రం కాంతమ్మ,మడకం సత్యం,శీలం వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ తల్లి తీర్థమహోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

**పాడేరు,జనవరి19, ప్రభాతవార్త:**



సంక్రాంతి సందర్భంగా ఈ నెల 25 వ తేదీన జరగనున్న పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ తల్లి తీర్థ మహోత్సవం కు సంబంధించిన తీర్థ మహోత్సవం కరపత్రాన్నీ ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు, ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ కమిటీ సభ్యులు చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు. ఈనెల 25వ తేదీ ఆదివారం జరుగ నున్న తీర్థానికి గ్రామ పెద్దలు రాజకీయ ప్రముఖులు, అధికారులుఅనధికారులు,గిరిజన సం ఘాలు, ఉద్యోగ సంఘాలు, వ్యాపార సంఘాలు, అమ్మవారి భక్తులు సహాయా సాలు అందించాలని ప్రధాన కార్యదర్శి కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కిల్లు చంద్రమోహన్ కుమార్ గూడెపు సూర్య ప్రకాష్ ఆలయ కమిటీ గుమస్తా ఏ సత్యనారాయణ అమ్మవారి సేవకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని సిపిఎం ప్రచారం

**అరకులోయ, జనవరి 19, ప్రభాతవార్త :**



ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ స్థానంలో నూతనంగా ప్రవేశపెట్టిన వి బి జి రాంజీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అరకులోయ మండలంలో బస్కి పంచాయతీ మొర్రిగూడ గాయ బంద, పూసాలి మరియు బొండాం పంచాయతీ కొత్తవలస, పద్మాపురం పంచాయతీ దుమ్మగూడ కాలనీ లో సోమవారం సిపిఎం నాయకులు ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం జరిగింది . బస్కి పంచాయితీలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు ,బురిడీ దశరథ్ ,పద్మాపురం పంచాయతీ లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. ఉమామహేశ్వరరావు ఉపసర్పంచ్ జన్ని భగత్ రామ్ ,బొండం పంచాయతీలో సిపిఎం మండల నాయకులు గతుం బుజ్జిబాబు ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం చేసారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ, ప్రజలకు పని కల్పించే బాధ్యత నుండి తప్పించుకోవడానికి ఉపాధి హామీ చట్టంలో మార్పులు తీసుకొచ్చారని, ఉపాధి హామీ చట్టం మార్పు వలన పేదలకు పని హక్కు లేకుండా పోతుందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. 2005 జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ప్రకారం కేంద్రం 90 శాతం నిధులు సమకూరుస్తే రాష్ట్రం 10 శాతం మాత్రమే భరించేదని, ప్రస్తుతం నరేంద్ర మోడీ బలవంతంగా ఉపాధి హామీ చట్టంలో మార్పులు తీసుకువచ్చి కేంద్రం 60 శాతం నిధులు కేటాయించారన్నారు. 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వానికి భారం మోపడం జరిగిందని, పేదలకు, ఉపాధి కూలీలకు సకాలంలో కూలీలు చెల్లించే అవకాశం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మాపురం పంచాయతీ ఉపసర్పంచ్ జన్ని భగత్, జి .సీతన్న టీ. సీతారాం జి. రామస్వామి టి. దేవరాజు టి. అప్పలస్వామి జి. రామన్న కే. మార్కండ్ కే. జాయో తదితరులు పాల్గొన్నారు.



## అలజంగిలో నూనె పంటపై అవగాహన సదస్సు

బొబ్బిలి. జనవరి 19 ప్రభాతవార్త

మండలంలో అలజంగి గ్రామంలో నూనె పంట అభివృద్ధి చేయాలని జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ తెల్ల లక్ష్మణరావు ఆధ్వర్యంలో నువ్వు పంటకు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. వేరుశనగ నువ్వులు పంటలపై రైతులకు పండించే విధానాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవ ఎరువులు తీసుకోవలసిన జాగ్రత్తలు హైబ్రిడ్ నువ్వుల పంట రకాలపై అవగాహన కల్పించారు వాస్కో బ్యాక్టీరియం పొటాష్ సాలిబుల్ బ్యాక్టీరియా వంటి రైతులకు అందించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమం వ్యవసాయ అధికారులు మజ్జి శ్యాంసుందర్ వేణుగోపాలరావు పెంట లతా పాల్గొన్నారు.

## గోడపత్రికలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ జగదీశ్వరి

కురుపాం, జనవరి 19ప్రభాతవార్త.



కురుపాం నియోజవర్గ పరిధిలో గుమ్మలక్ష్మీపురం లో గల పార్టీ క్యాంప్ కార్యాలయం వద్ద సోమవారం ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరాలు గోడపత్రికలను ప్రభుత్వం విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ప్రారంభించారు .ఈనెల 19 తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే ఉచిత పశు వైద్య శిబిరాలను పాడి రైతుల కోసం ఈ కూటమి ప్రభుత్వం గ్రామాల్లో చేపట్టడం జరుగుతుందినున్నారు.అందులో భాగంగా పశువులకు ఉచితంగా పశువైద్య చికిత్సలు , గర్భ కోశ వ్యాధులకు చికిత్స, వ్యాధి నిరోధక టీకాలు,నట్టల నివారణ మందులు పంపిణీ, పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, శాస్త్రీయ యాజమాన్యాల అవగాహనపై సదస్సులు, లింగ నిర్ధారణ వీర్య నాలికల పంపిణీ మరియు పశు బీమా పథకము ఇలాంటి ఉచిత వైద్య సేవలను పాడి రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని న్నారు.ఈ కార్యక్రమంలో గుమ్మలక్ష్మీపురం, కురుపాం పశు వైద్యులు పి. లక్ష్మణరావు, కె. శైలజ పశు సంరక్షక సిబ్బంది పాల్గొన్నారు.

## గొంగాడ వలస ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



బొబ్బిలి జనవరి 19 ప్రభాతవార్త

గొంగాడ వలస గ్రామంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని గ్రామ సేవా సమితి అధ్యక్షులు గొంగాడ శంకర్రావు సంతోషం వ్యక్తం చేశారు. సోమవారం శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 135 మంది కంటి రోగులకు పరీక్షలు చేయగా 55 మందికి కాటరక్ట్ సర్జరీ కి సిఫార్సు చేశారని అన్నారు బొబ్బిలి, బలిజిపేట సీతారాంపురం మండల పరిధిలోని గ్రామాలు నుంచి కంటి వైద్య శిబిరానికి హాజరయ్యారు భోజన వసతులు కల్పించాం వీరందరికీ శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రి బస్సు ద్వారా తీసుకుని వెళ్లి ఆపరేషన్ చేసి తరువాత తీసుకువస్తామని తెలియజేశారు సర్జరీకి ఎంపికైన వారందరికీ గ్రామంలో ఉచిత సౌకర్యాలు చేసి పంపించమని తెలియజేశారు సిహెచ్ వెంకటరమణ మరియు సిబ్బంది శంకర్ ఫౌండేషన్ డాక్టర్ పి రేవతి రోగులకు వైద్య సేవలు నిర్వహించారు.

## మున్సిపల్ కార్యాలయంలో ప్రజల ముంగిటకే కలెక్టర్

పార్వతీపురం, జనవరి 19, ప్రభాతవార్త :



ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కారమే లక్ష్యంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకరరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రజల ముంగిటకే కలెక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుండి నేరుగా అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అర్జీదారుల నుంచి క్షేత్రస్థాయి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ?పట్టణం లోని పలు వార్డుల నుండి వచ్చిన డ్రైనేజీ, మంచినీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులకు సూచించారు. పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాల పట్టాలకు సంబంధించిన దరఖాస్తులను పెండింగ్?లో పెట్టకుండా, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని స్పష్టం చేశారు. వినతుల స్వీకరణలో రికార్డులను తనిఖీ చేసిన ఆయన ప్రజలు పదేపదే ఒకే సమస్యపై వినతులు ఇవ్వాల్సిన అవసరం రాకూడదని, క్షేత్రస్థాయిలో సమస్య తీవ్రతను బట్టి అధికారులు స్వయంగా వెళ్లి పరిశీలించాలని ఆదేశించారు. పనుల్లో జాప్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ బోనెల గౌరీశ్వరి, కమిషనర్ డా. డి.పావని, డిఆర్డిఏ ప్రాజెక్ట్ అధికారి ఎం.సుధారాణి, మునిసిపల్ కార్యాలయ వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## జాతి స్థాయి పత్రికలో "దానా" మాస్టారి కార్టూను

రామభద్రపురం, జనవరి 19, ప్రభాతవార్త :



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు, ప్రముఖ కవి రచయిత కార్టూనిస్ట్ కిలపర్తి దాలి నాయుడు(దానా) కార్టూన్లు, ఒకటి జాతీయస్థాయి ప్రముఖ మ్యాగజైన్ "కార్టూన్ వాచ్"ఈ నెల మాస పత్రికలో ప్రచురితమైనదని, అలాగే సూళ్లూరుపేటలో జరిగిన ఫ్లెమింగో ఉత్సవాలలో కార్టూన్ ప్రదర్శనకు ఒక కార్టూన్ ఎంపికై ప్రదర్శింపబడిందని ఆయన తెలిపారు. పర్యావరణ పరంగా మానవ తప్పిదాల వలన ప్రకృతిలో కాలుష్యం పెరుగుతుందని, దానికి చెట్లు పెంచడం అవసరమని తెలియజెప్పే కార్టూన్ "కార్టూన్ వాచ్ "లో ప్రచురితమైంది. అలాగే వలస పక్షులు రాక తగ్గుతుందని, వచ్చిన వాటికి స్థానికంగా రక్షణ తగ్గుతుందని పర్యావరణ రక్షణలో భాగంగా వలస పక్షులను రక్షించుకోవాలని అందుకు మానవ తప్పిదం కారణం కాకూడదని తెలిపే కార్టూన్ సూళ్లూరుపేటలో ప్రభుత్వ ఫ్లెమింగ్ ఉత్సవాలలో భాగంగా ప్రదర్శన అయిందని కార్టూన్ల సంఘం"ఆకసం"తరఫున కార్టూనిస్ట్" దొర శ్రీ"ఈ కార్టూన్లు ప్రదర్శనకు బాధ్యత వహించారు అని "దానా" అన్నారు. తనతో పాటు ఉత్తరాంధ్ర కార్టూన్స్ అసోసియేషన్ వారి కార్టూన్లు కూడా ఈ ప్రదర్శనకి ఎంపిక కాబడ్డాయని ఆయన తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తో పాటు ఉపాధ్యాయులు,పలువురు కవులు ,రచయితలు, అభిమానులు "దానా" మాస్టర్ను అభినందించారు.



## కార్మికుడి కాలర్ పట్టుకొని కొట్టిన శానిటేషన్ సెక్రెటరీ

### యాక్షన్ తీసుకోవాలని యూనియన్ వినతి

సాలూరు జనవరి 19 ప్రభాతవార్త :

సాలూరు పట్టణ మున్సిపల్ కార్యాలయంలో కాంట్రాక్ట్ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న టి.శ్రీనివాస్ శాంటేషన్ సెక్రటరీ ఉంగరాల రమేష్ దాడి చేయడంతో వెంటనే చర్యలు తీసుకోవాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది.ఈ మేరకు సోమవారం శానిటరీ ఇన్స్పెక్టర్ బాలకృష్ణకు పురపాలిక సంఘం కార్మిక నాయకులు వినతిపత్రం అందించారు.వారు తెలియజేసిన వివరాల ప్రకారం పారిశుధ్య కార్మిక విభాగంలో కాంట్రాక్ట్ కార్మికునిగా శ్రీనివాస్ విధులు నిర్వహిస్తున్నా దన్నారు.అందులో భాగంగా జనవరి 15న కాస్త ఆలస్యంగా హాజరవ్వడం తో శానిటేషన్ సెక్రటరీ రమేష్ అతని కాలర్ పట్టుకుని కొట్టి దాడి చేశాడన్నారు.అలాగే మున్సిపల్ అధికారులు అతనిపై యాక్షన్ తీసుకోవాలని కోరారు. గతంలో కూడా ఒక మహిళా కార్మికరాలుపై దాడి చేసినట్టు తెలిపారు. వెంటనే చర్యలు తీసుకోవాలని లేదంటే రాష్ట్ర మున్సి పల్ ఇంకా జిల్లా కలెక్టర్‌కు కంప్లైంట్ చేస్తామని హెచ్చ రించారు.టి.రవి, రాముడు,శీను, పోలరాజు, వెంకటరావు,బోగీస్, కూర్మారావు,లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల ప్రగతి నివేదికలు అందచేయండి : ఎంఈఓ సింహాచలం

బలిజిపేట జనవరి 19 ప్రభాతవార్త



మండలంలోని మూడు క్లస్టర్ల పరిధిలో గల ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రగతి నివేదికలను అందచేయాలని బలిజిపేట ఎంఈఓ 1 సామల సింహాచలం అన్నారు. సోమవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో జీఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమంపై సీఆర్పీ లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ సీఆర్పీలు తమ క్లస్టర్ల పరిధిలో గల పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శించి ప్రగతి నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా గ్యారెంటీ ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం పై దృష్టి సారించాలని, మండలంలోని అన్ని పాఠశాలల్లో జి ఎఫ్ ఎల్ ఎన్ సాధించేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎఫ్ ఏ 3 మార్కులు ఆన్ లైన్ లో నమోదు చేయించాలని, ముస్తాబు, మన్యం డాన్స్ కార్యక్రమాలు చక్కగా జరిగేలా చూడాలన్నారు. పాఠశాల స్థాయిలో ఎక్కడైనా ఎటువంటి సమస్యలున్నట్లైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు మధు, సుభాషిణి, వైకుంఠ రావు, సాంబశివరావు ఎల్డీఏ భద్ర పాల్గొన్నారు.



## 31 లీటర్ల జిలుగు కల్లు ధ్వంసం

కురుపాం, జనవరి19 ప్రభాతవార్త

నిల్వ ఉంచిన 31 లీటర్ల జిలుగు కల్లు ద్వాసం చేసినట్లు ప్రొబిహిషన్, ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. నారాయణ రావు తెలిపారు. సోమవారం ఉన్నత అధికారుల ఆదేశాలు జిలుగు కళ్ళు అమ్మకాలపై కురుపాం ఎక్సైజ్ సర్కిల్ పరిధి లో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. దానిలో భాగంగా జియ్యమ్మ వలస మండల పరిధిలో గల రావాడ మరియు నిడగల్లు గూడ గ్రామాలలో జీలుగు కళ్ళు అమ్ముతున్న వారికి జీలుగు కళ్ళు సేవించడం వలన కలిగే అనర్థాలను గూర్చి అవగాహన కల్పించి వారి వద్ద ఉన్న 30 లీటర్ల జీలుగు కళ్ళు ధ్వంసం చేసినట్లు తెలిపారు..అలాగే వనకాబడి గ్రామంలో గ్రామస్తుల సమక్షంలో శాంపిల్ గా సేకరించిన జీలుగు కళ్ళు యొక్క రసాయనిక పరీక్షల రిపోర్ట్ నందు జీలుగు కళ్ళులో ఎటువంటి హానికర పదార్థాలు కలవలేదని, మత్తు కలిగించే కెమికల్స్ అయిన క్లోరల్ హైడ్రేట్ గాని, డైజోఫాం, అల్ప్రజోలం లేవు అని రిపోర్ట్ లో వెల్లడైంది అని తెలిపారు. మత్తు కలిగించే పదార్థాల రవాణా అమ్మకం నిషేధం అని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ దాడుల్లో , కురుపాం జా× రాజశేకర్ సిబ్బంది పాల్గొన్నారు.



## పరుశురాంపురంలో పశువైద్య శిబిరం

కొమరాడ, జనవరి 19 ప్రభాతవార్త

మండలంలో పరశురాంపురం, మార్కొండపుట్టి, శివిని గ్రామాలలో పశు ఆరోగ్య వైద్య శిబిరాలు సోమవారం నిర్వహించారు. సుమారు300 పశువులకి నట్టల నివారణ , కోళ్లకి టీకాలు , చూడి పరీక్షలను చేపట్టారు. అనంతరం రైతులకు అవగాహన సదస్సులను పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ దిన కుమార్ మరియు మండల పశు వైద్యాధికారి డాక్టర్ సత్యనారాయణ నిర్వహించారు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ పథకాలను పాడి రైతులు వినియోగించుకోవాలని కోరారు.

## కంపోస్టు పిట్లతో సేంద్రియ ఎరువు తయారి



వేపాడ, జనవరి 19, ప్రభాతవార్త

కంపోస్ట్ పిట్ లతో సేంద్రియ ఎరువు తయారు చేసుకోవాలని ఎంపీడీవో సిహెచ్ సూర్యనారాయణ కోరారు. సోమవారం ఆయన వల్లంపూడి సచివాలయం పరిధిలో రైతులు ఏర్పాటు చేసిన కంపోస్ట్ పిట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల్లే స్వభావం ఉన్న వ్యవసాయ వ్యర్థాలను, పశువుల పేడను వేసుకున్నట్లయితే సేంద్రియ ఎరువు తయారవుతుందని తద్వారా రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని ఆయన సూచించారు. ఉపాధి హామీ పథకంలో ఈ కంపోస్ట్ పిట్ లను రైతులందరూ ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ఎస్ ఆదిలక్ష్మి ,ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

## ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం..

గజపతినగరం, జనవరి 19 ((ప్రభాతవార్త



కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గొర్లె శ్రీనివాస్ అన్నారు. మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేక ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలంలోని బంగారమ్మపేట, భూదేవిపేట గ్రామాలలో విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును తీసివేయడంతో పాటు, ఈ చట్టానికి తూట్లు పొడిచే విధంగా అనేక మార్పులు తీసుకొచ్చారన్నారు.60 రోజులకు పని దినాలు కుదించారన్నారు. రాష్ట్రాల,పంచాయతీల హక్కులను హరించి, పనులు నిర్ణయించే అధికారం కేంద్ర పెత్తనంలోకి తీసుకోవడం అన్యాయశీ అన్నారు. ఇలాంటి తరుణంలో భవిష్యత్తు నష్టానికి వ్యతిరేకంగా కూలీలు, రైతులు అంతా కలిసికట్టుగా పోరాటశీ చేసి, ఉపాధి చట్టాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కె.రాము,కె.గురువులు, కే. నారాయణ, ఆర్.బంగారమ్మ,గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతునేతను రిలీజ్ చేయాలని వాల్ పోస్టర్ విడుదల

సాలూరు జనవరి 19 ప్రభాతవార్త



కూటమి సర్కార్ ప్రజల నుండి బలవంతపు భూసేకరణ ఎంటనే నిలిపివేయాలని ఇంకా అనకాపల్లి జిల్లా నాయకులు అప్పలరాజును రిలీజ్ చేయాలని అలాగే ప్రభుత్వం కక్ష పూరితంగా మోపిన పిడిని రద్దు చేయాల ని సీపీఎం డిమాండ్ చేసింది.ఈ మేరకు సోమవారం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఎన్ వై నాయుడు ఇంకా నాయకులు పోలరాజు,రవి,రాముడు వాల్ పోస్టర్ విడుదల చేశారు.అనంతరం నాయుడు మాట్లాడుతూ బలవంత పు భూసేకరణ చేయవద్దని ప్రజలకు మద్దతుగా పోరాడుతున్న అప్పలరాజు పై పిడి యాక్ట్ ప్రయోగించి అరెస్ట్ చేయడం అన్యాయం అన్నారు.అలాగే అనచివేస్తే ఉద్యమాలు ఆగవని చరిత్ర ఒకసారి వెనక్కి చూడాలని గుర్తుచేశారు ప్రభుత్వం చట్టాలను దుర్వినియోగం చేయడం ఆపాలని ప్రజల అభివృద్ధి కోసం పనిచేయాలన్నారు.ప్రజలకు అండగా ఉన్న వాళ్లపై కక్షగట్టి ఇలా నిర్బంధించడం చాలా దారుణమని అందు వలన సంస్థలు, సంఘాలు, మేధావులు,ఉద్యోగులు దీన్నీ ఖండించాలని కోరారు.ప్రభుత్వం వెనకకు తగ్గకుంటే భవిష్యత్తు లోజరిగే పోరాటాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహిస్తుందని హెచ్చరించారు.

## జిల్లాలో పశు రవాణాపై దృష్టి సారించండి...! పశు రవాణాలో నిబంధనలకు తిలోదకాలు

పార్వతీపురం, జనవరి19, ప్రభాతవార్త:



జిల్లాలో జరుగుతున్న పశువుల రవాణా పై కలెక్టర్ దృష్టి సారించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. సోమవారం కలెక్టర్ గ్రీవెన్స్ లో స్థానికంగా మార్కెట్ యార్డులో జరుగుతున్న పశువుల రవాణాపై కాంగ్రెస్ పార్టీ కలెక్టర్కు వినతి పత్రాన్ని అందజేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పశువుల రవాణా జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. దాదాపుగా ఈ రవాణాలో పశువులన్నీ ఇతర రాష్ట్రాల కబేలాకు రవాణా అవుతున్నట్లు ఆరోపించారు. పశువుల రవాణాలో పాటించాల్సిన నిబంధనలు పాటించడం లేదన్నారు. పాలు, పాడికి పనికిరాని పశువుల మాత్రమే కబేళాకు తరలించాల్సి ఉన్నప్పటికీ బలమైన పశువుల్ని తరలిస్తున్నట్లు ఆరోపించారు. ఒకప్పుడు గురువారం మాత్రమే ఉండే ఈ రవాణా ఇప్పుడు ప్రతిరోజు జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయని అన్నారు. పశువుల రవాణాలో కనీసం జంతు హింస నివారణ చట్టం ను పట్టించుకోవడం లేదన్నారు. పశు రవాణాలో అనుసరించాల్సిన నియమాలు పశు వైద్య ధ్రువపత్రం, వేబిల్, కనీసం రెండు చదరపు మీటర్ల స్థలం ఒక్కో జంతువుకి, ప్రథమ చికిత్సతో కూడినపెట్టే, నీరు, ఆహారం, వెలుతురు, గాలి తగిలేలా తదితర నిబంధనలు ఏవి పాటించడం లేదన్నారు. సర్టిఫికెట్లు ఇచ్చే వైద్యాధికారులు, వాహనాలు తనిఖీ చేసే రవాణా అధికారుల చర్యలు శూన్యం అని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కొన్ని రోజులకు పశు సంపద అంతరించిపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు డ్రైవర్లకు జైలు శిక్ష.....

గజపతినగరం జనవరి 19 (ప్రభాతవార్త)

గజపతినగరం సర్కిల్ పరిధిలోని జాతీయ రహదారిపై కొన్ని నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదాల్లో నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు కారకులైన ఇద్దరు డ్రైవర్లకు స్థానిక ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ. విజయ్ రాజ్ కుమార్ మూడు నెలల జైలు శిక్ష విధించారు.కోర్టు కార్యాలయ సిబ్బంది అందించిన వివరాల ప్రకారం,గజపతినగరం పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి పై కారు, మోటార్ సైకిలిస్ట్ ఢీకొన్న ప్రమాద ఘటనలో వంగర సాంబశివరావు అనే కారు డ్రైవర్ కు మూడు నెలల జైలు శిక్ష, 500 రూపాయలు జరిమానా విధిస్తూ స్థానిక మెజిస్ట్రేట్ విజయ్ రాజ్ కుమార్ సోమవారం తీర్పు చెప్పారు.అలాగే పెదమానాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి వద్ద రెండు లారీలు ఢీకొన్న ప్రమాద ఘటనలో లారీ డ్రైవర్ బెహరా కృష్ణ కు మూడు నెలల జైలు శిక్ష విధించారు.

## గుళికలు తిని మేకలు మృతి



మక్కువ జనవరి 19 ప్రభాతవార్త:

మండలంలోని కొండ బుచ్చంపేట గ్రామానికి చెందిన జెర్రీ సుధాకర్ తన మేకలను మేత కోసం శుక్రవారం రోజు మేతకు తోలుకు వెళ్లాడు. కాళీ ప్రదేశంలో మేస్తున్న మేకలు సమీపాన ఉన్న ఈశ్వర రాజు ఆయిల్ పామ్ తోటకు మేతకు వెళ్లాయి. ఆయిల్ ఫామ్ తోటలో గుళికల వాసన రావడంతో సుధాకర్ మేకల వద్దకు వచ్చి పరిశీలించగా ధాన్యంలో విషపు గుళికలు కలిపి ఉన్న మిశ్రమాన్ని మేకలు తినడంతో వెంటనే మేకలను బయటకు తోలాడు. అప్పటికే గుళికలను తిన్నట్లు గుర్తించి సుధాకర్ పశువైద్యులకు సమాచారం అందించాడు.పశు వైద్య సిబ్బంది వచ్చే సమయానికే ఐదు మేకలు హఠాత్తుగా మృతిచెందాయి. వచ్చిన వైద్య సిబ్బంది విషం తిన్నట్లు గుర్తించి వైద్యం చేశారు. వైద్యం చేసినప్పటికీ నాలుగు రోజుల్లో 9 మేకలు మృతి చెందాయి. సోమవారం స్థానిక విలేజ్ యానిమల్ హస్బండ్రీ అసిస్టెంట్ సుశీల మేకలు తిన్న ఆహారాన్ని నమూనాలను తీసుకున్నారు. మంగళవారం మృతి చెందిన మేకలకు పోస్టుమార్టం చేపడుతున్నట్లు పశువైద్యాధికారి ప్రభాకర్ విలేకరులకు తెలిపారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## ఎల్ కె ఎస్ పురంలో ఎన్టీఆర్ విగ్రహం ధ్వంసం చేసిన వ్యక్తుల అరెస్ట్ :డిఎస్పి గోవింద రావు

లక్కవరపు కోట జనవరి 19 ప్రభాతవార్త



మండలం లోని లక్కవరపు కోట సీతారాంపురం గ్రామం లో ఈ నెల 15 వ తేది రాత్రి వేల గ్రామం లో విశాఖపట్నం అరకు ప్రధాన రహదారి ప్రక్కన వున్నా మాజీ సి ఏం దివంగత ఎన్ టి రామారావు విగ్రహం ని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ద్వాంసం చేశారు ఈ క్రమం లో టీడీపీ నాయకురాలు ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆదేశాలు మేరకు పోలీసులు విచారణ చేపట్టారు ఈ క్రమం లో ముక్కా సతీష్ కుమార్ అనే వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు ఇదే గ్రామం కి చెందిన తూర్పటి అనిల్ అలాగే కొట్యాడ పంచాయతీ నాయుడు పేట గ్రామంకి చెందిన జుత్తాడ రవి చంద్ర అనే ఇద్దరు యువకులు ఈ విగ్రహం ద్వాసం లో పాల్గొన్నట్లు తెలిసింది అని విజయనగరం డి ఎస్ పి ఆర్ గోవింద రావు తెలిపారు వీరిని గొలజామ్ గ్రామ జంక్షన్ వద్ద అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి ద్విచక్ర వాహనం ను అలాగే విగ్రహం ద్వాంసం కి ఉపయోగించిన ఇనుప రాడ్ లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం ఎల్ కోట పోలీస్ స్టేషన్ లో అయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి నిందుతుల్ని విలేకరుల ముందు ప్రవేశ పెట్టారు ఈ సందర్భంగా డి ఎస్ పి మాట్లాడుతూ తూర్పటి అనిల్ అలాగే జూత్తడ రవి చంద్ర అనే వారు వైసీపీ పార్టీ అభిమానులు అని వీరు 15 వ తేది రాత్రి 12 గంటల సమయం లో ఇనప రాడ్లు తో ద్విచక్ర వాహనం పై వచ్చి సీతారాం పురం వద్ద గల ఎన్ టి ఆర్ విగ్రహం ద్వాంసం చేసినట్లు విచారణ లో తేలింది అని ఇది ఎందుకు చేశారు ఎవరు చేయమన్నారు అనే విషయాలు పై విచారణ చేస్తున్నామని తెలిపారు ఏది ఏమైనా ఇలాంటి సంఘ విద్రోహక చర్యలకు ఎవరు పాల్పడి శాంతి భద్రతలకు విఘతం కలిగించినా ఉపేక్షించేది లేదని గ్రామాలలో వున్నా నాయకులు తమ తమ పార్టీ అభిమానులకు ఇటువంటి పనులు చేయకుండా ఉండేలా అవగాహనా కల్పించాలని అని సూచనలు చేశారు ఇలాంటి పనులు చేసి కేసుల్లో ఇరుక్కుంటే యువత భవిష్యత్తు నాశనం అవుతుంది అన్నారు ఈ సందర్భంగా కేసు ను త్వరగా పరిష్కరించేందుకు కృషి చేసిన సి ఐ ఎల్ అప్పలనాయుడును పోలీస్ సిబ్బంది ని డి ఎస్ పి అభినందించారు ఈ కార్యక్రమం లో సి ఐ అప్పలనాయుడు ఎస్ ఐ నవీన్ పడాల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఏఎస్పి

మక్కువ జనవరి 19 ప్రభాత వార్త:



సంబర పోలమాంబ అమ్మవారి జాతర సమీపించడంతో జిల్లా యంత్రాంగమంతా జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా ఏఎస్పీ మనీషా రెడ్డి పోలమాంబ చదురు గుడి, వనం గుడి వద్ద బారి కేడ్లను జరుగుతున్న ఏర్పాట్లను ఆమె స్వయంగా పరిశీలించారు. సాలూరు రూరల్ సీఐ రామకృష్ణ జాతర లో పోలీస్ శాఖ ఏర్పాటు చేయబోతున్న బందోబస్తు మిగతా వాటిని ఆమెకు వివరించారు. ఆలయ కార్య నిర్వాహక అధికారి బి శ్రీనివాసరావు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికను ఏర్పాటు చేసుకున్నామని ఆ వివరాలను ఆమెకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై ఎం వెంకటరమణ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి జిల్లా విస్తృతస్థాయి సమావేశం 21న .. పార్టీ అధికార ప్రతినిధి సముద్రపు రామారావు వెల్లడి

నెల్లిమర్ల, జనవరి 19, ప్రభాతవార్త

వైసిపి జిల్లా విస్తృతస్థాయి కార్యకర్తలు సమావేశం ఈనెల 21న బుధవారం ఉదయం 10 గంటలకు విజయనగరం పూల్ బాగ్ రోడ్ లోని జగన్నాథ్ ఫంక్షన్ హాల్ లో జరుగుతుందని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, నెల్లిమర్ల నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు వెల్లడించారు. నెల్లిమర్ల లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, జిల్లా పరిషత్ చైర్మన్ మధ్య శ్రీనివాసరావు చిన్న శ్రీను అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్ కురసాల కన్నబాబు ముఖ్య అతిధులుగా హాజరవుతారని రామారావు తెలిపారు.ఈ ముఖ్య సమావేశమునకు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, పీ ఎ సి సభ్యులు, సి ఇ సి సభ్యులు, ఎస్ ఇ సి సభ్యులు, రాష్ట్ర, పార్లమెంట్ కార్యదర్శిలు, రాష్ట్ర వివిధ అనుబంధవిభాగాల సభ్యులు, జిల్లా వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, జిల్లా పార్టీ కమిటీ కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, అర్బన్ పార్టీ అధ్యక్షులు, పార్టీలో వివిధ కమిటీలలో సేవలు అందిస్తున్న సభ్యులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ చైర్ పర్సన్స్ , వైస్ చైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, సర్పంచ్ లు, సోషల్ మీడియా సైనికులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని రామారావు కోరారు.

## 318 పశువులకు చికిత్సలు : పశువైద్యాధికారిణి గాయత్రి



వేపాడ, జనవరి 19, ప్రభాతవార్త

వేపాడ మండలం వీలుపర్తి పంచాయతీ పరిధిలో నిర్వహించిన ఉచిత పశు ఆరోగ్య శిబిరంలో 318 పశువులకు చికిత్సలు జరిపి మందులను ఉచితంగా పంపిణీ చేసినట్టు పశువైద్యాధికారిని డాక్టర్ కోరాడ గాయత్రి తెలిపారు. మండలంలో గల అన్ని పంచాయతీలలో ఈ నెల 31వ తేదీ వరకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. సోమవారం వీలుపర్తి, దుంగాడ, బొర్రాయ వలస గ్రామాలలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించి..18 పశువులకు చూడి తనిఖీలు ,గర్భ కోశ వ్యాధులకు చికిత్సలు, 12 పశువులకు సాధారణ వైద్య చికిత్సలు, 88 పెయ్యలు, పడ్డలకు మరియు 200 మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేసినట్టు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కి కృషి చేయాలి.

కురుపాం, జనవరి19 ప్రభాతవార్త.



కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కి కృషి చేయాలని ఎ ఐ సి సి లక్టెడ్ మెంబెర్ వైరిచర్ల శృతిదేవి అన్నారు . సోమవారం కురుపాం కోటలో కురుపాం కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కురుపాం ఓకాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు నాయ కత్వంలో పలువురు ముఖ్యమైన పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె శృతిదేవి మాట్లాడుతూ.ఇందులో జిల్లాలోనూ, నియోజకవర్గంలోనూ కాంగ్రెస్ పార్టీని బలపరిచేందుకు తీసుకోవలసిన ప్రణాళిక బద్ధమైన చర్యలు, మరీ ముఖ్యంగా అగ్రనేతలు మల్లికార్జునఖర్గే , రాహుల్ గాంధీ మరియు వైఎస్ షర్మిలా రెడ్డి ఆదేశానుసారం క్షేత్రస్థాయిలో కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు .ప్రస్తుతం దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన వి బి - జిరామ్ జీ బిల్లు అమలుపై నిరసన కార్యక్రమాలను పెద్ద మొత్తంలో చేపట్టి గ్రామీణ ప్రాంతాలలో గల ఉపాధి హామీ పదకపు నష్టాన్ని వివరించాలన్నారు.ఆసక్తి పరులైన వ్యక్తులను పార్టీలోనికి రాబట్టేలా కృషి చేయవలసిందిగా పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా ఉద్బోధించారు. , కురుపాం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు. సమక్షంలో గుమ్మలక్ష్మీపురం మండలానికి చెందిన కూరాసింగి గ్రామ యువకులు మండంగి హరీష్, తోయక ప్రవీణ్ కుమార్, మండంగి సంతోష్ కుమార్ కద్రక చంటిబాబు ( కారివలస) కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ మేరకు శృతిదేవి చేతుల మీదుగా పార్టీ కండువాలను వేసి ఆహ్వానించారు.కురుపాం మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసాల ఫ్రాన్సిస్, గుమ్మలక్ష్మీపురం మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోలక జయరాం మరియు పార్టీ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధి పాలక సంపత్ కుమార్, ముఖ్య కార్యకర్తలు బిడ్డిక శ్రీధర్, పత్తిక లక్ష్మణరావు మున్నగువారు పాల్గొన్నారు.

## యామాలపేటలో ఉచిత నేత్ర వైద్య శిబిరం



సంతబొమ్మాళి, జనవరి 19 ప్రభాతవార్త:
సంతబొమ్మాళి మండలం యామాలపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ శ్రీకాకుళం వారి సౌజన్యంతో శంకర్ ఫౌండేషన్ వారిచే ఉచిత నేత్ర వైద్య శిబిరం జరిగింది. ఈ శిబిరంలో 60 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 15 మందికి కేటరాక్ట్ శస్త్ర చికిత్సలు అవసరమని నిర్ధారించి వీరిని శస్త్ర చికిత్సలు కొరకు శ్రీకాకుళం శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. ఓ.పరిమళ, ఆప్తాల్మిక్ అధికారి ఎమ్ ఆర్ కె దాస్, శంకర్ ఫౌండేషన్ ఆప్టోమెట్రిస్ట్ బి.దినేష్, సర్పంచ్ ముదిలి సంజీవరావు, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ షావుకారి గోవిందరావు, ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాసరావు, ఆరోగ్య విస్తరణ అధికారి గోవిందరావు, ఆరోగ్య పర్యవేక్షకులు ఎస్.మోహనరావు, ఎం.ఎల్.హెచ్.పి. జి.దేవి, ఆరోగ్య కార్యకర్త షేక్ నాగుర్ బీబీ, క్యాంప్ కోఆర్డినేటర్ టి.రామారావు, ఆశ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆడాలి వ్యూ పాయింట్ మలుపు వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు



సీతంపేట, జనవరి 19 ప్రభాతవార్త
ఆడాలి వ్యూ పాయింట్ మలుపు వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేయడం జరిగిందని సీతంపేట ఎస్సై వై.అమన్నరావు తెలిపారు. బిడింది గూడ మలుపు వద్ద ఆదివారం జరిగిన ఆటో ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. వీటిని దృష్టిలో పెట్టుకొని సోమవారం ఆడలి మలుపు వద్ద ప్రమాద బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వాహనదారులకు తరచూ వాహన ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ ప్రాంతంలో వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని వాహనదారులకు అవగాహన కల్పించారు. ఘాట్ రోడ్డులో వాహనాలు క్రిందకి దించేటప్పుడు న్యూట్రల్ చేసి వాహనాలు దింపుతున్నారని దీనివలన అదుపు చేయలేని పరిస్థితి ఏర్పడి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రతి మలుపు వద్ద వాహనాలు నెమ్మదిగా దించాలన్నారు.

## ఐటీడీఏ ప్రజా గ్రీవెన్స్‌లో 14 వినతులు



సీతంపేట, జనవరి 19 ప్రభాతవార్త:
ఐటీడీఏ ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్‌కు 14 వినతులు వచ్చినట్లు ఏపీవో జి.చిన్నబాబు తెలిపారు. పెండింగ్ హౌసింగ్ బిల్లులు చెల్లించాలని, తప్పు పడిన పేర్లు మార్చాలని, వాటర్ సమస్య తీర్చాలని పలువురు వినతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ రమాదేవి, ప్రాజెక్ట్ ఉద్యానవనాల అధికారి వెంకట గణేష్. డిప్యూటీ డిఎంహెచ్ఓ విజయ పార్వతి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించండి

సీతంపేట, జనవరి 19 ప్రభాతవార్త:
ఇంటి పన్నులు, షాపు పన్నులు చెల్లించాలని సీతంపేట పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ స్పష్టం చేశారు. సోమవారం గ్రామంలో దండోరా వేయించి 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంటి పన్నులు బకాయిలు ఉన్నవారు పంచాయతీ కార్యాలయానికి వచ్చి చెల్లించాలని వాటి రసీదు పొందాలని స్పష్టం చేశారు. పంచాయతీలో మూడు లక్షల రూపాయలు వరకు ఇంటి పన్నులు డిమాండ్ ఉందని ఇప్పటివరకు 40 శాతం మంది ఇంటి పన్నులు చెల్లించారని మిగతావారు ఇంటి పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని కోరారు మార్చి 31 నాటికి పూర్తి స్థాయిలో ఇంటి పనులు చెల్లించాలని స్పష్టం చేశారు.

## గుండ నిబద్ధత గల నాయకుడు




ఆమదాలవలస, జనవరి 19 (ప్రభాతవార్త)
మాజీ మంత్రి దివంగత గుండ అప్పల సూర్యనారాయణ రాజకీయాల్లో నిబద్ధతగల నాయకుడని టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్ అన్నారు. పురపాలక సంఘం మాజీ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, మాజీ కౌన్సిలర్స్‌తో కలిసి సోమవారం మాజీ ఎమ్మెల్యే గుండ సతీమణి లక్ష్మీ దేవిని పరామర్శించి ఓదార్పు చేపట్టారు. రాజకీయాల్లో విలువలు నేర్పి పదవులకు వన్నె తెచ్చారని గుర్తు చేశారు. అభివృద్ధి ప్రదాతగా ముక్కు సూటి మనిషిగా పేరు పొందారన్నారు. సున్నితమైన రాజకీయాలు చేసి అందరి అభిమానాన్ని పొందారని అన్నారు. ఎదిగే కొద్దీ ఒదిగే మనిషిగా గుర్తింపు పొందారని చెప్పారు. శ్రీకాకుళం నియోజకవర్గ పరిధిలో ఆమదాలవలస పురపాలక సంఘం నాలుగు వార్డులు ఉన్నాయని వాటి అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారని ఈ సందర్భంగా విద్యాసాగర్ గుర్తు చేశారు. ఊసవానిపేట బస్సు షెల్టర్ సప్తపురాల వింతాల అభివృద్ధి కోసం ఈ వంతు కృషి చేశారన్నారు. అటువంటి వ్యక్తిని పార్టీ కోల్పోవడం బాధాకరమన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవి అమ్మకు సానుభూతి తెలిపి ధైర్యాన్ని చెప్పారు. పరామర్శించిన వారిలో ఆమదాలవలస పట్టణ పార్టీ మహిళా అధ్యక్షురాలు బోయిన సునీత, మాజీ కౌన్సిలర్ రెడ్డి గోక్, కింజరాపు సుప్రియ, పలువురు టిడిపి అభిమానులు శ్రేణులు పాల్గొన్నారు.

## పశు ఆరోగ్య శిబిరాల ద్వారా పశుగణ రంగానికి పునర్వైభవం




కోటబొమ్మాళి, జనవరి 19 (ప్రభాతవార్త):
రాష్ట్రంలో పశుగణ రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని రాష్ట్ర కళింగకోమటి కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్ తెలిపారు. ఈ నెల 19 నుంచి 31వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే ఈ శిబిరాల కార్యక్రమాన్ని సోమవారం మండలంలోగల ఊడికలపాడు గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు, పశు పోషకుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకుందని. ఈ మేరకు ఈ నెల 19వ తేదీ నుంచి 31 వరకు, అనగా 13 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించి తద్వారా మండలంలోని అన్ని గ్రామాల్లో పశువులకు ఉచిత వైద్య సేవలు అందించి తద్వారా పశుపోషకులకు సేవలు అందిస్తారన్నారు. అలాగే మండలంలో అక్కయ్యవలస, నిమ్మాడలలో కూడా ఈ కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం మొత్తం మండలంలో సుమారు 3200 పైగా మేకలు, గొర్రెలకు, 462 పశువులకు నట్టల నివారణ మందులు, 24 గర్భకోశ వ్యాధులకు చికిత్స చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేశం నేతలు వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, కర్రి అప్పారావు, నంబాల పద్మా శ్రీనివాసరావు, పత్ల సింహాచలం, పూజారి శైలజ, రావాడ రాజేష్, నాళ్ల చిన్ని, శిమ్మ సింహాచలం, డాక్టర్ కంచరాన రాజగోపాలరావు, సంయుక్త సంచాలకులు, డాక్టర్ చందక నరసింహులు, టెక్కలి ఉప సంచాలకులు, డాక్టర్ మండ లోకనాథం, కోటబొమ్మాళి సహాయ సంచాలకులు, డాక్టర్ ఆర్.కిషోర్, పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాల సహాయ సంచాలకులు, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ ప్రజ్ఞ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## వేమన పద్యం సమాజ దిక్సూచి



కోటబొమ్మాళి, జనవరి 19 (ప్రభాతవార్త):
వేమన పద్యాలు సాధారణమైనవి కావని, సమాజానికి పాఠాలు నేర్పే శక్తి కలిగినవని రోటరాక్ట్ క్లబ్ పూర్వ అధ్యక్షులు, టిడిపి కోటబొమ్మాళి పట్టణ నాయకులు నొగాపు నాగరాజు అన్నారు. వేమన జయంతి సందర్భంగా సోమవారం కోటబొమ్మాళిలో వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాన్యులకు సైతం అర్థమయ్యే భాషలో సాహిత్యాన్ని అందించిన సమాజాన్ని చైతన్య పరచిన ప్రజాకవి వేమన అని కొనియాడారు. యోగివేమన చెప్పిన పద్యాలు, మాటలు చేతరాతతో కాకుండా ప్రజల నోటి మాటలతో చిరకాలం గుర్తుండిపోయేలా ఉంటాయన్నారు. అలాగే గ్రామ పురోహితులు సునరాపు సూర్యనారాయణ (సూరిబాబు) మాట్లాడుతూ లోక నీతులు సామాజిక చైతన్యంతో సమాజం మార్పు కోసం ఆరాటపడిన అచ్చమైన తెలుగు కవి వేమన అని పేర్కొన్నారు. ఉప్పు కప్పురంబు ఒక పోలికనుండు వంటి సులభంగా అర్థమయ్యేటట్లు అచ్చమైన తెలుగు పదాలతో మరకత్తుల వంటి మాటలతో, నిజాన్ని నిర్భయంగా, సూటిగా హృదయాలను తాకే విధంగా అందమైన ఆట వెలుదులతో అనంతమైన అర్థాన్ని, చిన్నచిన్న వాక్యాలతో, ఎందులోనూ సంస్కృత, భూ ఇష్టమైన పదాలు గాని, నోరు తిరగని వర్ణాలు గానీ, వాక్యాలు గాని ఏమీ లేకుండా, నోటిలో తేనె చుక్క వేస్తే నోరంతా ఒక్కసారి తీయగా మారినట్లు వేమన పద్యాలు చదవడంతోనే అందులో ఉన్న సారాన్ని అమృతం వలె ఆస్వాదిస్తారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్, తలగాపు ఝూన్సీ మెమోరియల్ వ్యవస్థాపకులు టి.వి.రమణ, గాంధీ సేవా సమితి ప్రతినిధులు సకల భక్తుల త్రినాథ్, శిరసాన శ్రీనివాస్, సకలభక్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ



ఇచ్ఛాపురం, జనవరి 19 ప్రభాతవార్త:
ఎమ్మెల్సీ నర్తు రామారావు బాలరాంపురం గ్రామ కొయ్య ధనుంజయ (సోషల్ మీడియా కన్వీనర్) కుటుంబాన్ని పరామర్శించారు. ధనంజయ తల్లి ఇటీవలి మృతి చెందారు. ఆ కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, ఎంపీపీ బోర పుష్ప, జడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, కారింగి మోహన్ రావు, మామయ్య, చిట్టిబాబు, గ్రామస్తులు మోహనరావు, ధర్మయ్య, షణ్ముఖ, వాసు, ఉపేంద్ర, విశ్వనాధం, గురునాధం, యాదవ్, పరశురాం, ఎంపీటీసీ వలసయ్య, సర్పంచ్ తులసిరాం పాల్గొన్నారు.

## సీడ్ కాపిటల్ లబ్ధిదారులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం



ఇచ్ఛాపురం, జనవరి 19 ప్రభాతవార్త
ఇచ్ఛాపురం మండల మహిళా సమైక్యలో సీడ్ కాపిటల్ లబ్ధిదారులకు సోమవారం రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ముఖ్యమంత్రి ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగడానికి అవసరమైన శిక్షణ నైపుణ్యం పెంపొందించే విధంగా ఈ శిక్షణ మొదలైంది. ఆహార తయారీ రంగంలో అసంఘటితంగా ఉన్న వారిని గుర్తించి ఆర్థిక చేయూతనిచ్చి సంఘటిత రంగంలోకి మార్చడమే ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యం. ఈ శిక్షణలో ప్రధాన అంశాలుగా వ్యవస్థాపక మరియు వ్యవస్థాపకులు అందలి రకాలు, వ్యాపార నిర్వహణకు కావలసిన లీగల్ పత్రాలు (ఉద్యమ సర్టిఫికెట్, ఫుడ్ సేఫ్టీ సర్టిఫికెట్, పుస్తక నిర్వహణ, పీఎంఎఫ్ఎంఈ మరియు పీఎంఈజీపీ పథకాల గురించి, ఆర్థిక వనరులు మరియు ఆన్లైన్ రిపోర్ట్స్,డేటా ఎంట్రీ) వంటి విషయాలు మీద కూడా సీఆర్‌పీలతో శిక్షణ ఇవ్వడం జరిగింది. పీఎం ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ పథకం (పీఎంఎఫ్ఎంఈ) జూన్ 2020 సంవత్సరంలో భారత్ ప్రభుత్వం ప్రారంభించింది. ప్రాజెక్టు పరిమితి ఐదు సంవత్సరాలు (2020-25) ఈ పథకం కింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా 60:40 నిష్పత్తిలో పంచుకొనబడుతున్నవి, ఎస్ఈఆర్‌పి (సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పవర్టి) సీడ్ క్యాపిటల్ అమలు చేసే సంస్థ మరియు ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ (ఏపీఎఫ్‌పీఎస్) విజయవాడ ఈ ప్రాజెక్టు కోసం నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తున్నది. ఈ ప్రాజెక్టులో ఇప్పటి వరకు స్వయంశక్తి సంఘాలలో ఉండి ఆహార తయారీలో నిమగ్నమై ఉన్న లబ్ధిదారులను గుర్తించి ఎన్ఆర్ఎల్ఎం పోర్టల్ నందు రికమెండ్ చేయడం జరిగింది, అర్హత కలిగిన ఈ లబ్ధిదారులకు చిన్న పరిశ్రమలు లోయర్ ఆర్డర్ ఎంటర్ప్రైజెస్ కింద 40,000 రుణం మంజూరు కావడం ఆ రుణాన్ని తిరిగి 50 పైసలు వడ్డీకి 24 వాయిదాలకు చెల్లించే విధంగా జరుగుతున్నది. ప్రస్తుతం లోయర్ ఆర్డర్ నుంచి హైర్ ఆర్డర్‌కి ఎవరైతే చేయడానికి ముందుకు వస్తారో వారికి లక్షల పైబడి రుణం మంజూరు కూడా చేయడం జరుగుతున్నది. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎస్.ప్రసాదరావు, ఏపిఎం, సెర్ప్, సీఆర్‌పీలు, సీసీలు, ఆఫీస్ సిబ్బంది, 84 మంది లబ్ధిదారులు పాల్గొన్నారు.

## శ్రీరాంపురం, కత్తివరం గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలు



కంచిలి, జనవరి 19 ప్రభాతవార్త:
సోమవారం ప్రారంభమైన పశు ఆరోగ్య శిబిరాలలో భాగంగా శ్రీరాంపురం, కత్తివరం గ్రామాల్లో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో 45 ఆవు దూడలకు ఏలిక పాముల మందులు, 10 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు, 25 పశువులకు సాధారణ వ్యాధి చికిత్సలు చెయ్యడం జరిగింది. కార్యక్రమంలో డాక్టర్ శిరీష్ మరియు మాదిన రామారావు, గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



కంచిలి, జనవరి 19 ప్రభాతవార్త:
కంచిలి మండలం ఎఫ్‌సీఐ గోడౌన్స్‌కి ఎదురుగా ఆదివారం రాత్రి సుమారు 6:30 గంటల సమయంలో పలాస నుండి ఇచ్ఛాపురం వైపు పోవు ఎన్ హెచ్ 16 రోడ్డు దాటుతున్న ఈసురు పరదేశి (79)ని పద్మతుల గ్రామం కంచిలి మండలం అను అతడని ఏపీ39ఈఎన్9015 నెంబర్ గల మోటార్ సైకిల్ నడుపుతున్న కవిటి మండలం నెలవంక గ్రామానికి చెందిన గద్ది శ్రీను అను వ్యక్తి తన మోటార్ సైకిల్‌ను అతివేగంగా నిర్లక్ష్యంగా నడిపి ఢీకొనడం వలన ఈసురు పరదేశి తల వెనుక భాగంలోబలమైన రక్త గాయాలు తగిలి అక్కడికక్కడే చనిపోయినాడు. తన మనవడు మునకాల జగదీష్ ఇచ్చిన ఫిర్యాదుపై కంచిలి ఎస్సై ప పారినాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రణస్థలంలో పొలంబడి



రణస్థలం, జనవరి 19 ప్రభాతవార్త
మండలంలోని రణస్థలం1 రైతు సేవా కేంద్రం పరిధిలో మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సోమవారం రైతులతో రబీ సీజన్ మొక్క జొన్న పంటలో జీఏపీ పొలంబడి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి డి.విజయ్ భాస్కర్ మాట్లాడుతూ పొలంబడి కార్యక్రమం 14 వారాలు జరుగుతుందని ప్రతివారం యధావిధిగా నిర్వహించాలని సూచించారు. పొలం పరిసరాల విశ్లేషణలో మిత్ర పురుగులు, శత్రు పురుగులు సంఖ్యని లెక్కించడం, పురుగు ఉధృతిని బట్టి పురుగు మందులు వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. ఎక్కువ ఘాడత ఉన్న మందులు ముందుగా వేయడం వలన తరువాత ఏ మందులు వేసిన పని చేయవని, అందుకే మందులు మార్చి పిచికారీ చేయాలనీ రైతులకి వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మండలంలో పలు కుటుంబాలకు పరామర్శించిన లోతుగెడ్డ



కొత్తూరు, జనవరి 19 (ప్రభాతవార్త) :
కొత్తూరు మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను లోతుగెడ్డ తులసీ వరప్రసాద్ రావు సోమవారం పరామర్శించారు. వారి నివాసాలకు వెళ్లి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గుణభద్ర పంచాయతీలో ఏ1 క్లాస్ కాంట్రాక్టర్ పొగిరి అర్జున్ మేనల్లుడు అడపాకల శ్రీరామ్ అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబ సభ్యులను కలిసి తన సానుభూతిని ప్రకటించారు. కుంటిభద్ర గ్రామ సర్పంచ్ ప్రతినిధి అగతముడి రంజిత్ సోదరుడు వెంకటరావు ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న తులసీ వరప్రసాదరావు వారి గృహాన్ని సందర్శించి, రంజిత్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుద్దిగాం గ్రామానికి చెందిన అందవరపు శ్రీనివాసరావు మేనల్లుడు గుండెపోటుతో అకాల మరణం చెందడం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. కొత్తూరు బీసీ కాలనీ ఇటీవల అనారోగ్యంతో మరణించిన సొంట్యానా గజపతి, బియ్యాల తవిటి నాయుడు కుటుంబాలను కలిసి పరామర్శించారు. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమాల్లో లోతుగెడ్డ లక్ష్మీ నారాయణ నాయుడు, కోయిలాపు సంజీవరావు, బోర శ్రీరాములు, చీకటి వీర్రాజు, పడాల వెంకట కృష్ణ, శమ్మాన ఉదయ్, బూరాడ కమలహాసన్, రాకేష్, సునీల్ పాల్గొన్నారు.

## ఆర్ హెచ్ పురంలో జీడి తోటలు దగ్ధం




సంతబొమ్మాళి, జనవరి 19 ప్రభాతవార్త
సంతబొమ్మాళి మండలం రుంకు హనుమంతపురం గ్రామంలో సోమవారం పలువురు రైతులకు చెందిన జీడి తోటలు దగ్ధమయ్యాయి. అగ్నిప్రమాదం సంభవించిన వెంటనే కోటబొమ్మాళి అగ్నిమాపక కేంద్రానికి స్థానిక రైతులు సమాచారం అందించారు. వారు అందుబాటు లేకపోవడంతో నరసన్నపేటకు చెందిన అగ్నిమాపక కేంద్రం సిబ్బంది వచ్చి అగ్ని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో జీడి తోటలు దగ్ధం కావడంతో నష్టం వాటిల్లిందని రైతులు వాపోయారు. అగ్నిమాపక సిబ్బంది రాకముందు గ్రామస్తులు వెంటనే వెళ్లి పక్కనే ఉన్న నీటి గుంటలలో ఉన్న నీటిని బకెట్లలో తీసుకువెళ్లి మంటలు అదుపు చేశారు.

## మానవత్వం చాటుకున్న టీడీపీ నేతలు.. ఎమ్మెల్యే ఎంజీఆర్ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు




పాతపట్నం, జనవరి 19 ప్రభాతవార్త:
పాతపట్నం మండలం సీతారాంపల్లి గ్రామానికి చెందిన వీరస్వామి ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందడంతో మృతుని తల్లి ఒంటరిగా దిక్కుతోచని స్థితిలో ఉన్నట్లు తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు పడ్డ లోకేశ్వరరావు మానవత్వంతో స్పందించారు. సోమవారం ఆమెకను పరామర్శించి 5 వేల రూపాయలు సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావును స్ఫూర్తిగా తీసుకుంటూ ఆమెకు సాయం అందించామన్నారు. ఎమ్మెల్యే అడుగుజాడల్లో నడుస్తూ జీవిత ప్రయాణం సాగిస్తున్నామని పేర్కొన్నారు. ఎంజీఆర్ ఎమ్మెల్యే కాక ముందు నుండి ఒక సామాన్యుడిగా ఉంటూ ఎంతోమంది పేద ప్రజలకు ఒక్క పాతపట్నం నియోజకవర్గమే కాకుండా జిల్లా వ్యాప్తంగా కష్టం అని తన వద్దకు వచ్చిన వారందరికీ తనవంతు వైద్యం, విద్యా, పెళ్లికానుకలు, దేవాలయాలు అభివృద్ధి కోసం పలు సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించారని ఆయన కొనియాడారు. అలానే ఆమెకు ఇంకా ఏదైనా అవసరం ఉంటే తమని సంప్రదించాలని భరోసా ఇచ్చారు. ఆపదలో ఉండి వైద్య ఖర్చులు పెట్టలేనటువంటి నిరుపేదలు ఎవరైనా ఉంటే తమని సంప్రదిస్తే తోచిన సహాయం చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పడ్డ లోకేశ్వరరావుతో పాటుగా పడ్డ శేషగిరి, కె.రామారావు,ఆర్ కృష్ణమూర్తి,రమేష్ బిస్వల్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిదిమంది పేకాట రాయుళ్లు అరెస్ట్



పాతపట్నం, జనవరి 19 ప్రభాతవార్త:
మండలంలోని ఏఎస్ కవిటి గ్రామ సమీపంలోని చీకటితోటలో పేకాట శిబిరంపై దాడిచేసి తొమ్మిది మందిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ కె.మధుసూదనరావు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దొరికిన తొమ్మిది మంది ఒడిశా రాష్ట్రం పర్లాకిమిడి ప్రాంతానికి చెందిన వారని, వీరి నుంచి 29,700 రూపాయల నగదు, 7 సెల్ ఫోన్లు, 6 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## దశాబ్ద కాలపు నిరీక్షణకు తెర ..నివగాం, ఆకులతంపర రోడ్డు నిర్మాణం పూర్తి!




కొత్తూరు, జనవరి 19 (ప్రభాతవార్త) :
మండల పరిధిలోని నివగాం మరియు ఆకులతంపర గ్రామాల మధ్య దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న రహదారి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. స్థానిక ప్రజలు ఎదురుచూస్తున్న ఈ రోడ్డు నిర్మాణ పనులు అధికారికంగా పూర్తి కావడంతో ఆ ప్రాంత వాసుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. సుమారు రూ.2.80 కోట్ల నాబార్డు నిధులతో ఈ రహదారిని అత్యంత నాణ్యతతో నిర్మించారు. గత పదేళ్లుగా ఈ రోడ్డు అస్తవ్యస్తంగా ఉండటంతో నివగాం, మదనపురం, అంగూరు, ఆకులతంపర, సోమరాజుపురం, రామకృష్ణాపురం వంటి గ్రామాల ప్రజలు రవాణా పరంగా తీవ్ర ఇబ్బందులు పడేవారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఈ దారి గుండా ప్రయాణం నరకప్రాయంగా ఉండేదని గ్రామస్థులు గుర్తు చేసుకున్నారు. ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే ఎంజీఆర్ ఇచ్చిన హామీ మేరకు, ఆయన అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రత్యేక చొరవ చూపి పనులను ప్రారంభించారు. అనుకున్న సమయానికే పనులు పూర్తి చేయించి, ప్రజల రవాణా కష్టాలను తీర్చడంపై గ్రామస్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. తమ ఏళ్ల నాటి సమస్యను పరిష్కరించినందుకు ఆయా గ్రామాల ప్రజలు స్థానిక నాయకులకు మరియు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రహదారి అందుబాటులోకి రావడంతో ఏడు గ్రామాలకు నేరుగా రవాణా సౌకర్యం మెరుగుపడనుంది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అగతముడి మాధవరావు,ఆగతముడి అరుణ్ కుమార్, మాతల గాంధీ, కుంచాల నూకరాజు,చోడవరపు లోకేష్, కోటి, ముగితి కృష్ణ, లక్ష్మణ, ఎద్దు శ్రీను, శంకర్, రాజేష్ తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## బోరుభద్రలో పశు ఆరోగ్య శిబిరం



పాతపట్నం, జనవరి 19 ప్రభాతవార్త:
మండలంలోని కొరసవాడ పశు చికిత్సాలయం పరిధిలో గల బోరుభద్ర గ్రామంలో సోమవారం పశు ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది. స్థానిక సర్పంచ్ ప్రతినిధి సవిరిగాన శ్రీను, టిడిపి నాయకులు కలమట భుజంగరావు, నీటి సంఘం అధ్యక్షులు అంగూరు శాంతయ్య ఈ శిబిరాన్ని ప్రారంభించారు. కొరసవాడ పశువైద్యాధికారి డాక్టర్ పారసెల్లి అనిల్ గర్భకోసవ్యాధి పశువులకు చికిత్స చేశారు. పాడి పశువులకు దూడలకు నట్టల నివారణ మందులు అందించారు పశువైద్య సిబ్బంది చిన్నబాబు, కల్పన, శ్యామ్ స్వరూప, బాలకృష్ణ పాల్గొన్నారు.

## బంగారయ్య హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం



కోటబొమ్మాళి, జనవరి 19 (ప్రభాతవార్త):
తెలుగు ప్రజలందరూ ఆనందోత్సవాలుతో సంక్రాతి పండగలు జరుపుకొంటుంటే, వైసీపీ నేతలు మాత్రం ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టి తుని నియోజకవర్గం, కొట్టనందూరు మండలం, అల్లీపూడి గ్రామానికి చెందిన టీడీపీ నాయుకుడు, బీసీ నేత లాలం బంగారయ్యను వైసీపీ నేతలు అతి కిరతకంగా హత మార్చారు. అధికారం కోల్పోయామని జీర్ణించుకోలేక అల్లర్లు సృష్టించి రప్పా, రప్పా అంటూ దాడులకు ప్రోత్సాహం. బడుగు, బలహీన వర్గాలపై దాడులని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కోమటి/వైశ్య సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు అన్నారు. వైసీపీ నేతలకు బీసీలు అంటే ఎప్పుడూ గిట్టదు. అంచెలంచెలుగా ఎదుగుతున్న బీసీ నాయకులను అణిచి వేయడానికి లక్ష్యంగా పెట్టుకున్న వైసీపీ నేతలుపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకొంటుంది. తప్పు చేసిన వారిని ఎవరినీ వదిలిపెట్టేది లేదు. వైసీపీ ప్రభుత్వంలో మరియు ఇప్పుడు మా ప్రభుత్వంలో కూడా జగన్ అండతో వైసీపీ నాయకులు బీసీలపై దౌర్జన్యాలకు, దహనకాండలకు పాల్పడుతున్నారు. ఆధరణ పథకం రద్దు చేసారు. వైసీపీ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికలులో బీసీలకు రాజ్యాంగమిచ్చిన 34శాతం రిజర్వేషన్‌లో కోత పెట్టడం వలన 16800 బీసీ ప్రతినిధులు రాజ్యాంగ బద్దమైన పదవులకు దూరమయ్యారు. వైసీపీ పాలనలో బీసీలకు అడుగు అడుగునా అవమానమేనన్నారు.

## వంశధార నిర్వాసితుల పోరాటానికి విజయం

### -2017 నాటి అక్రమ కేసును కొట్టివేసిన కొత్తూరు కోర్టు





కొత్తూరు, జనవరి 19 (ప్రభాతవార్త) :
వంశధార ప్రాజెక్టు నిర్వాసితుల హక్కుల కోసం సాగిన సుదీర్ఘ పోరాటంలో మరో కీలక విజయం నమోదైంది. గూనభద్ర గ్రామస్తులు మరియు సీపీఎం నాయకులపై 2017లో అప్పటి టీడీపీ ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసును కొత్తూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సోమవారం కొట్టివేసింది. ఈ తీర్పుతో గత ఏడేళ్లుగా న్యాయపోరాటం చేస్తున్న నిర్వాసితులకు పెద్ద ఉపశమనం లభించింది. గూనభద్ర బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు అత్యంత సమీపంలో ఉన్న గూనభద్ర గ్రామాన్ని నిర్వాసిత గ్రామంగా గుర్తించి, తమకు న్యాయం చేయాలని కోరుతూ 2017లో గ్రామస్తులు, సీపీఎం నాయకులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. అయితే, ఆనాటి ప్రభుత్వం ప్రజాస్వామ్యబద్ధంగా సాగుతున్న ఈ నిరసనను అణచివేసేందుకు నిరసనకారులపై సి.సి.38/17 నంబరుతో అక్రమ కేసు నమోదు చేసింది. ఈ కేసుపై సుదీర్ఘ విచారణ అనంతరం, ప్రాసిక్యూషన్ మోపిన అభియోగాలు సరిగ్గా లేవని భావించిన న్యాయమూర్తి కేసును కొట్టివేస్తూ తీర్పునిచ్చారు. బాధితుల తరపున ఐలు (ఏఐఎల్‌యు) రాష్ట్ర నాయకులు, ప్రముఖ న్యాయవాది మహంతి అప్పారావు హాజరై బలమైన వాదనలు వినిపించారు. నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం చేసే పోరాటం నేరం కాదని, ప్రభుత్వం బనాయించిన కేసులు కేవలం వేధింపులకేనని ఆయన కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. న్యాయస్థానం తీర్పుతో సీపీఎం సీనియర్ నేత చౌదరి తేజేశ్వరరావు, ఎం.తిరుపతిరావు, గంగరాపు సింహాచలం, సిర్ల ప్రసాద్, గంగరాపు ఈశ్వరమ్మ, మోహన్‌రావు, కె.మిన్నారావు, శంకర్, ఆఫీసు రాజారావు, ముఖలింగం తదితరులు కేసు నుండి విముక్తి పొందారు. కోర్టు తీర్పు పట్ల సీపీఎం నాయకులు మరియు గూనభద్ర గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. న్యాయం ఆలస్యమైనా చివరికి గెలిచిందని వారు పేర్కొన్నారు. వంశధార నిర్వాసితుల సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యే వరకు తమ పోరాటం ఆగదని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.

## రూ.4,66,699ల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



పాతపట్నం, జనవరి 19 ప్రభాతవార్త:
నియోజకవర్గంలోని హిరమండలం మండలంలో పలువురు కుటుంబ సభ్యులు అనారోగ్యంతో బాధపడుతూ స్థానిక నాయకుల ద్వారా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు దృష్టికి తీసుకురాగా వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొరకు సిఫార్సు చేయించి సిఎం రిలీఫ్ ఫండ్ నుండి ఆ కుటుంబాలకు 4,66,699 రూపాయల చెక్కులను స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అందజేశారు. హిరమండలం మండలం ధనుపురం గ్రామానికి చెందిన కోప్పల ప్రసాద్‌కి రూ.73,790 ల చెక్కు, తంప గ్రామానికి చెందిన చింతం కుమారికి రూ.40,786 ల చెక్కు, సుభలయి ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన కొట్నీ రాముకి రూ.50,000ల చెక్, పిండ్రువాడ గ్రామానికి చెందిన పెద్దిని శ్రీనివాసరావుకి రూ.70,760ల చెక్, ఎం.యల్. పురం గ్రామానికి చెందిన కీర్తి రమేష్ కుమార్‌కి రూ.1,19,635ల చెక్ మరియు కిట్టలాపాడు గ్రామానికి చెందిన లింగుడు రమణయ్యకు రూ.1,11,728ల చెక్కులను ఎమ్మెల్యే గోవిందరావు అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం ఆర్థికస్థోమత లేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని తెలియజేశారు.

## గోపాలపురం గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం



పాతపట్నం, జనవరి 19 ప్రభాతవార్త:
మండలంలోని గోపాలపురం గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని సర్పంచ్ ప్రతినిధి సిర్ల జోగారావు ప్రారంభించారు. శిబిరంలో 176 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందులు, గర్భకోశ వ్యాధుల చికిత్స నివారణ సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.శ్రీవాణి పాడి రైతులకు పశుభీమా పథకం మరియు శాస్త్రీయ పశుపోషణపై అవగాహన కల్పించారు. గ్రామ పశుపాలకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది కుమారి, గుణాలు, యస్వంత్ నారాయణ, జగదీష్ రామ్మోహన్ మరియు వల్లభరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నడిచేటప్పుడు నిటారుగా !

వ్యాయామం చేయాలనుకున్నప్పుడు ప్రతి మహిళా మొదట ఏంచుకునే మార్గం నడక. కానీ, ఆదిలోనే బోలెడన్ని కారణాలు చెప్పుకొని ఆగిపోతుంటారు. అలా కాకుండా ఉండాలంటే ఈ జాగ్రత్తలు తీసుకోండి.



◆ సౌకర్యవంతమైన నడకకు వీలుగా షూస్ ఉండాల్సిందే. ఇవి కాళ్ల నొప్పులు రాకుండా కాపాడతాయి. మృదువైన కుషనింగ్తో కీళ్లకు సపోర్ట్ ఇస్తాయి. అరికాళ్లపై ఒత్తిడిని తగ్గిస్తుంది. అంతేకాదు, మట్టి, రాళ్ల, నీళ్ల, టైల్స్... ఇలా వేటి మీదైనా నడవడానికి అనుకూలంగా ఉంటాయి. అసమానంగా ఉంటే నేలపై నడవడానికి స్థిరత్వాన్ని ఇస్తాయి.

◆. వ్యాయామం ప్రారంభించిన రోజు నుంచే నడుచుకోవాలని అనుకోవద్దు. మొదట ఓ 1015 నిమిషాల దూరాన్ని నడిచి చూడండి. కాస్త శరీరం అలవాటు పడ్డాక క్రమంగా సమయాన్ని పెంచుకోండి. అయితే, వాకింగ్తో పాటు స్ట్రెచింగ్, కూల్డౌన్ ఎక్స్ఆర్ సైజ్లు చేయడమూ ముఖ్యమే. ◆ వాకింగ్ చేసేటప్పుడు నిటారుగా అడుగులు వేయండి. అప్పుడే సరైన పోశ్చర్ సాధ్యమవుతుంది. అంతేకాదు, నడిచేముందు, తర్వాత తగినంత నీరు తాగడం తప్పనిసరి..

ప్రయోజనాలు: నడక గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రమా దాన్ని తగ్గిస్తుంది. రక్తపోటుని అదుపులో ఉంచుతుంది. బరువు తగ్గడానికి సాయపడుతుంది. ఎముకల్ని దృఢంగా మారుస్తుంది. కండరాల బలాన్ని పెంచుతుంది. శరీరాన్ని ఉత్పత్తి చేస్తుంది. □

## నువ్వుల లడ్డు విరగకుండా !

**నువ్వులు, పల్లీలతో చేసిన లడ్డూలు పిల్లలకు బలమని, ఇంట్లో పెట్టమని అంటున్నారు.** వాటిని ఏ పద్ధతిలో చేస్తే మంచిదో తెలుసుకుందాం..

లడ్డూలు చలికాలంలో ఆరోగ్యాన్నీ, రుచినీ కూడా ఇస్తాయి. వీటిలో క్యాల్షియం, ఐరన్, పొటాషియం, పీచు ఉంటాయి కాబట్టి పిల్లల ఆరోగ్యానికి చాలా మంచిది. వీటి కోసం పావు కప్పు పల్లీలు, మూడోవంతు కప్పు తెల్ల నువ్వులు, పావు కప్పు కొబ్బరిపొడి, అర కప్పు బెల్లం తురుము, పావుచెంచ యాలకులపొడి, రెండు చెంచాల నెయ్యి తీసుకోవాలి. మందపాటి అడుగున్న కడాయిలో మొదట నువ్వులు, తర్వాత పల్లీలు దోరగా వేయించు కోవాలి. వాటిని చల్లారనిచ్చి.. ఈ లోపు కొబ్బరిపొడిని బంగారు రంగు వచ్చేంతవరకూ వేయించుకోవాలి. పల్లీల పొట్టు తీసి బరకగా మిక్సీ పట్టుకోవాలి. ఒక



పాత్రలో యాలకుల పొడి, పల్లీల పొడి, నువ్వులు వేసి కలపాలి. స్టౌపై కడాయి పెట్టి దానిలో బెల్లం తురుము వేసి నాలుగు చెంచాల నీళ్ల పోసుకోవాలి. బెల్లం పూర్తిగా కరిగే సమయానికి నువ్వులు, పల్లీలు, కొబ్బరి, యాలకులపొడి వేసుకొని బాగా కలపాలి. చేతికి నెయ్యి రాసుకుని లడ్డూలు చుట్టుకోవడమే. లడ్డూలు పొడిగా రాలిపోతుంటే మరొక్కసారి మొత్తం మిశ్రమాన్ని పొయ్యిమీద పెట్టండి. పాకం ముదిరి చక్కని లడ్డూలు వస్తాయి. నువ్వులు మరీ ఎక్కువ కాకుండా రంగు మారేంతవరకూ వేయిస్తే చాలు. కాసిని వేయించిన జీడిపప్పు పలుకులు కలిపినా కూడా కరకరలాడుతూ రుచిగా ఉంటాయి. □

## నేనెప్పుడూ నిత్య విద్యార్థినే !



**పట్టుదల, క్రమశిక్షణ, శ్రమశక్తి.. వీటినే ఆయుధాలుగా చేసుకుని కెరియర్లో విజయం సాధించారు సంగీత యనమండ్ర.. జావా నుంచి ఏఐ వరకూ.. ఎన్నో నేర్చిన నిత్య విద్యార్థి. ఓపెన్ టెక్స్ట్ టెక్నాలజీస్ హైదరాబాద్ కేంద్రంలో 'వైస్ ప్రెసిడెంట్- ఇంజినీరింగ్, సైట్ లీడర్'గా వందలమందికి నాయకత్వం వహిస్తూ వేలమందికి స్ఫూర్తినిస్తోన్న ఆమె ప్రస్థానం ఇది.**

1987... నాకప్పుడు 13 ఏళ్లు. మోపెడ్ నేర్చుకుంటుంటే అడ్డు చెప్పలేదు నాన్న. అదేకాదు, నేనేదైనా కొత్తగా ప్రయత్నించే మోనంగానే ఆమోదించేవారు. దాంతో నేర్చుకోవాలనే కుతూహలం పెరిగి, బైక్ నడపడమూ నేర్చుకున్నా. ఇప్పటికీ కొత్త ప్రాజెక్టు వస్తే ముందు చేస్తానని చెప్పేసి తర్వాత వివరాల్లోకి వెళ్తా. నాన్న లక్ష్మణరావు, అమ్మ కుసుమకుమారి హైదరాబాద్, ఈసీఐఎల్లో పనిచేసేవారు. ఉదయం ఆరున్నరకే అమ్మ ఆఫీసుకు వెళ్లాలి. అందుకని మూడున్నరకే లేచి వంట చేసేది. ఆమె నుంచే మల్టీ టాస్కింగ్ నేర్చుకున్నా. తన ప్రోత్సాహంతో... బీఎస్సీ ఎలక్ట్రానిక్స్, చేశాను. వై2కే సమస్యవల్ల ఐటీలోకి వెళ్లలేకపోయా. దాంతో బీసీఏ, ఇంజినీరింగ్ విద్యార్థులకు పార్టమ్ క్లాసులు చెప్పేదాన్ని. తర్వాత ఉస్మానియా ఈవెనింగ్ కాలేజీలో చేరి బ్యాచ్ టాపర్గా ఎం.టెక్. పూర్తిచేశా. స్కూల్లో ఉన్నప్పుడు మ్యాథ్స్, సైన్స్ అంటే భయం. రోజూ 2గం. అదనంగా చదివి వాటిపై భయం పోగొట్టుకున్నా. కొత్తవాటిని నేర్చుకుంటే ఆత్మ విశ్వాసం పెరుగుతుంది. పట్టుదలతో పరిమితులను అధిగమించొచ్చు అని తెలుసుకున్నా. మావారు మెహర్జీ, అడ్వొకేట్. తన ప్రోత్సాహంతోనే ఎంటెక్, ఎల్ఎల్బీ పూర్తిచేయగలిగాను..

**నా లక్ష్యం అదే...** ఎంటెక్ తరవాత ఐటీలోకి వచ్చా. ప్రస్తుతం ఓపెన్ టెక్స్ట్ టెక్నాలజీస్ ఇంజినీరింగ్ విభాగాల పర్యవేక్షణ, ప్రొడక్ట్ మేనేజ్మెంట్లతోపాటు అనలిటిక్స్, లీగల్ టెక్ విభాగాలనూపర్యవేక్షిస్తున్నా. లీడర్షిప్ ఉంటే ప్రణాళిక రచన నుండి అమలు వరకు మన బాధ్యత. జావా, సీ. పైథాన్, డాట్నెట్, ఏఐ... ఇలా అన్ని రకాల లాంగ్వేజ్లు, సాఫ్ట్వేర్లతో ముడిపడిన ప్రాజెక్టులు చేశాను. ప్రాజెక్టులో భాగమవు తూనే కొత్త అంశాల్ని ఒకట్రెండు నెలల్లోనే నేర్చుకునేదాన్ని. నా కెరియర్లో నేనెప్పుడూ ఆవిష్కరణలకే ప్రాధాన్యమిచ్చా. ఈ ప్రయాణంలో ఇప్పటివరకూ 5 పేటెంట్లు పొందాను. స్టార్టప్, ఆంత్రప్రెన్యూర్ మైండ్ సెట్తో వేగంగా, నాణ్యంగా ఉత్పత్తులు తెస్తాను. పనులకు ప్రాధాన్యక్రమం నిర్దేశించుకుని, చిన్న భాగాలుగా విభజించుకోవడం వల్ల ఇది సాధ్యమవుతుంది. సమస్యను రివర్స్ ఇంజినీరింగ్ చేసి పరిష్కరిస్తా. రాత్రి ఏ సమయానికి నిద్రపోయినా.. తెల్లవారుజామున మూడింటికే నిద్రలేచి చదువుతుంటా. ఐఐటి హైదరాబాద్ ఏఐ క్లాసులు నిర్వహిస్తుంటే వెళ్లి నేర్చుకున్నా. ఇండిపెండెంట్ డైరెక్టర్ ఫ్రమ్ మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ పరీక్షనీ రాశా. అప్స్కిల్లింగ్ కోసం రోజుకు 15 నిమిషాలు కేటాయించినా పురోగతి ఉంటుంది. అయిదేళ్లలో సిటిఓ/సిఈఓ అవ్వాలన్నది లక్ష్యం. ఇటీవల 3 ఏఐ, హైసియా ద్వారా అనలిటిక్స్ రంగంలో ఇన్స్పైరింగ్ విమెన్ లీడర్గా గుర్తింపు పొందా. విమెన్ ఇన్ సెర్చ్ ఆఫ్ ఎక్స్లెన్స్(వైజ్) హైదరాబాద్లో నెలకోసారి సమావేశమై మహిళలకున్న అవకాశాలూ, అవరోధాలనూ చర్చిస్తాం. సాస్కామ్ లాంటి సంస్థల్లో మెంటార్గాన ఉన్నా. అమ్మాయిలూ తాత్కాలిక సమస్యలకు భయపడి కెరియర్ను వదులుకోకూడదు. లక్ష్యాన్ని సాధించాలంటే క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర అభ్యాసం అవసరం. ఇది మా అమ్మాయి వైష్ణవి నుంచి నేను నేర్చుకున్న పాఠం. □

## రామభక్తిలో హనుమ



శ్రీరాముడి నామ రూప గుణ లీలాదికాలను ఎక్కడ కీర్తిస్తారో, అక్కడ గానంచేస్తారో ఆంజనేయుడు అంజలి ఘటించి కన్నీళ్లతో నిల్చుని ఉంటాడట. నవ విధ భక్తి మార్గాల్లో దాసభక్తి అనిర్వచనీయం. వామే భూసుతా ఉరస్త హనుమాన్ పశ్చాద్వయో లక్ష్మణః అన్నారు. స్వామి సేవలో సీతమ్మ తర్వాత హనుము పేరు చెప్పి ఆ తర్వాతే లక్ష్మణుని లెక్కించారు. అంతటి రామభక్తుడు ఆంజనేయుడు, సీతారాముల వియోగం తర్వాత వారి కలయికకు అగ్రదూతగా నిలిచాడు. రామబంటు, పరంధాముడి కన్నా ఆయన భక్తులను, దాసులను ఆశ్రయిస్తే త్వరగా ముక్తి దొరుకుతుందంటారు. నారాయణుడు నరుడై శ్రీరాముడిగా అవతరించాడు. శంకరుడు నరరూపానికి భక్తుడిగా కొనసాగాలని.. వానర రూపాన్ని ఉత్తమ మార్గంగా ఎంపిక చేసుకున్నాడు. అలా శివుడు హనుమ రూపం దాల్చాడు. గోస్వామి తులసీ దాసు ఈ పరిశీలన తన రచనల్లో హృద్యంగా వర్ణించాడు. హనుమంతుడి రోమరోమంలో రాముడుంటాడు. ఆ స్వామిని వేయి కళ్లతో కాపాడుకుంటాడు. అలాగే తన భక్తులను కని పెట్టుకుంటాడని ప్రతీతి. అందుకే భక్త కవులు హనుమను ఎంతగానో స్తుతించారు. పుట్టిన ప్రతి జీవికీ మరణం తప్పదు. అలాగని అంత్యకాలంలో ముక్తి ఒక్కటే కాకుండా జీవనపర్యంతం బుద్ధి, బలం, కీర్తి, ధైర్యం, నిర్భయత్వం, ఆరోగ్యం, వివేకం, వాక్పటిమ అనే ఎనిమిదింటినీ ప్రసాదించే దైవం హనుము. సీతమ్మకు హనుమ ముద్దుబిడ్డ నిరంతరం ఆమెని సేవిస్తాడు. ఆ తల్లి నుదుటిపై సింధూరం ధరించడం చూసి ఈ తిలకం ఎందుకమ్మా? అనడిగాడు. 'ఇది మంగళదాయకం, సౌభాగ్యకరం, నేనిలా ధరిస్తే నీ స్వామి రామచంద్రుల ఆయువు పెరుగుతుంది' అంది. హనుమ వెంటనే ఒళ్లంతా సింధూరం పులుముకుని వచ్చి 'ఇప్పుడు స్వామి ఆయువు ఇంకా పెరుగుతుంది కదమ్మా! నేనిక జీవితమంతా ఒళ్లంతా సింధూరం ధరిస్తాను' అన్నాడు. □

## నవ్వుతూ మాట్లాడితే అలుసా?

**నాయకత్వ స్థానాల్లో ఉన్న చాలామంది మహిళలు ఈ లైకబిలిటీ అనే ఉచ్చులో పడుతుంటారు.**



అందరిలో మంచివాళ్లుగా పేరొందాలనుకునే తాపత్ర యమే ఇది. అయితే, నాయకత్వం అంటే అదొక్కటే కాదు కదా! అవసరమైనప్పుడు కచ్చితత్వంతోనూ, డిమాండింగ్గానూ ఉండాలి. కచ్చితత్వంతో ఉండడానికీ, అందరూ ఇష్టపడేలా ఉండడానికీ మద్య సన్నని వ్యత్యాసం ఉంటుంది. కచ్చితత్వంతో ఉండడానికీ, అందరూ ఇష్టపడేలా ఉండడానికీ మధ్య సన్నని వ్యత్యాసం ఉంటుంది. మహిళా నాయకురాలిగా ఈ రెండింటినీ సమన్వయం చేసుకోవడం సవాలే. ఎందుకంటే ఎక్కడ మన గురించి చెడుగా అనుకుంటారో అనే భయం. దాంతో బృంద సభ్యులే ఇలా ఇబ్బందికర కామెంట్లు చేస్తున్నా ఏమీ అనలేకపోతారు. ముందు మీరు ఎలాంటి సంశయాలు లేకుండా వాళ్లతో నేరుగా మాట్లాడండి. టీమ్ సభ్యులు ఎలా ప్రవర్తించాలనే విషయాన్ని వాళ్లకు అర్థమయ్యేలా చెప్పండి. మీ మధ్య ఆరోగ్యకరమైన హద్దులూ పెట్టుకోండి. వాటిని వాళ్లు దాటకుండా చూడండి. అప్పుడే మీరు పనిచేయగలుగుతారు. వాళ్లతోనూ పనిచేయించ గలుగుతారు. ఎన్ని చెప్పినా వాటిని పాటించని వాళ్లూ ఉంటారు. అటువంటి వాళ్లను ఎలా డీల్ చేయాలన్నదీ ముందే ఆలోచించు కోవాలి. దానివల్ల ఇలాంటివి మరెప్పుడైనా ఎదురైతే తేలిగ్గా ఎదుర్కో గలుగుతారు. దాన్ని చూసైనా మిగతా వారు జాగ్రత్తగా, హుందాగా మసలు కుంటారు. □

## పచ్చి బఠాణీలో ఎన్నో సుగుణాలు

**తాజా బఠాణీలు..** ఆకుపచ్చ ముత్యాల్లా ఎంత అందంగా ఉంటాయి కదూ! చూస్తుంటేనే నోట్లో వేసుకోబుద్ధేస్తుంది. బఠాణీ లను క్యాలీఫ్లవర్, క్యాబేజ్, బంగాళ దుంప, క్యారెట్.. ఇలా దేనితో కలిపి వండినా వాటి రుచి రెట్టింపవుతుంది. బిర్యానీ, కిచిడీల్లో ఇవి గనుక లేకపోతే.. పెద్ద లోటుగానే ఉంటుంది. వీటితో స్వీట్లు, హాట్లు కూడా చేయొచ్చు. సూప్, సలాడ్ రూపంలోనూ సేవించ వచ్చు. బఠాణీల్లో ఎన్ని సుగుణాలున్నాయంటే.. ఇవి.. పచ్చిబఠాణీలు ఎర్రరక్త కణాలు వృద్ధిచెందడంలో, శరీరం అంతటికీ ప్రాణ వాయువును అందజేయడంలో తోడ్పడతాయి. రక్తంలో చక్కెర స్థాయిని క్రమబద్ధం చేస్తాయి. బఠాణీలు తినడం వల్ల జీర్ణ వ్యవస్థ మెరుగుపడు తుంది. తరచుగా బఠాణీలు తినేవారికి క్యాన్సర్ వచ్చే అవకాశం తక్కువ. వీటిలో ఉన్న సెపోనిన్స్ ద్రవ్యాలు క్యాన్సర్ చేరిన సూక్ష్మ క్రిములను నశింప చేస్తాయి. వీటిల్లో ఉండే కెరోటి నాయిడ్స్, జిక్సాందొథిన్లు కళ్లకు దీర్ఘకాలిక వ్యాధులు రాకుండా కాపాడతాయి. యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు



రోగనిరోధక శక్తిని పెంచుతాయి. మధుమేహం, ఉబకాయం, గుండెజబ్బుల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ఇవి కొన్ని రకాల క్యాన్సర్లను సైతం నిరోధిస్తాయని పరిశోధనల్లో తేలింది. పీచు, పొటాషియం, ప్రొటీన్లు ఉన్నాయి. మాంసాహారం తినని వాళ్లకి మంచి పోషకాహారం. ఇంత మేలు చేసే బఠాణీలను విస్మరిస్తే ఎలా! తరచూ ఏదో రూపంలో తీసుకుందాం. ఆరోగ్యంగా ఉందాం కానీ అవసరమైన దాని కంటే ఎక్కువగా తింటే మాత్రం అనర్థ మేనండోయ్. □

## 'లేడీ సూపర్ స్టార్' పర్ఫెక్ట్ ప్లానింగ్



లేడీ సూపర్ స్టార్ నయనతార సౌత్ లో ఎంత పెద్ద హీరోయిన్ అన్నది చెప్పాల్సిన పనిలేదు. లేడీ సూపర్ స్టార్ నయనతార సౌత్ లో ఎంత పెద్ద హీరోయిన్ అన్నది చెప్పాల్సిన పనిలేదు. దక్షిణాదిన ట్రెడింగ్లో ఉన్న నెంబర్ వన్ బ్యూటీ. అత్యధిక పారితోషికం తీసుకుంటోన్న హీరోయిన్ కూడా ఆమె. సౌత్ లో అన్ని పరిశ్రమలు ఆమెతో సినిమాలు చేయడానికి ఎంతో ఆసక్తి చూపిస్తాయి. స్టార్ హీరోలు సైతం ఆమె డేట్లు కోసం క్యూలో ఉంటారు? అంటే అతి శయోక్తి కాదు. దీనంతటికీ కారణం నయనతార తనను తాను బిల్డ్ చేసుకోవడమే. నలుగురిలో ఒకరిలా కాకుండా? నలుగురికి భిన్నంగా ఉండటమే ఆక్రేజ్కి కారణమైంది. వృత్తి, వ్యక్తగతంగా నయన్ ఎంతో స్పెషల్ గా కనిపిస్తుంది. నటిగా మాత్రం భిన్నమైన స్ట్రాటజీతోనే అడుగులు వేస్తోంది. క్లాస్ మాస్ ఇమేజ్ ని తెలివిగా బ్యాలెన్స్ చేయడం తనకు తెలిసినట్లుగా మరో నటికి తెలియడం లేదనొచ్చు. కోలీవుడ్ స్టార్స్ తో నటిస్తూనే తెలుగులో సీనియర్ హీరోలకు జోడీగా నటిస్తోంది. ఆ తర్వాత తరం హీరోలతో సినిమాలు చేయడం లేదు. అవకాశాలు వస్తున్నా? స్కిప్ కొడుతుంది. వాళ్లతో నటించిన సినిమాలు ఫెయిలైతే? ఆ ప్రభావం తర్వాత సినిమాలపై పడుతోంది అని భావించి సెల్కెవ్ గా ఉంటుంది. సీనియర్ హీరోల సినిమాలు ఫ్లాప్ అయినా? ఆ ఇంపాక్ట్ తనపై పెద్దగా పడటం లేదు. ఫ్లాప్ క్రెడింట్ అంతా హీరో ఖాతాలోకే వెళ్లిపోతుంది. హిట్ అయితే హీరోతో పాటు హీరోయిన్ కి పేరొస్తుంది. ఇది తెలుగు సినిమాల పరంగా నయన్ ఆడుతోన్న తెలివైన ఆట. కోలీవుడ్ లో మాత్రం కమర్షియల్ చిత్రాల్లో నటిస్తూనే లేడీ ఓరియేంటెడ్ నాయికగానూ సత్తా చాటే ప్రయత్నా లు చేస్తోంది. దురదృష్టం కొద్ది లేడీ ఓ రియేంటెడ్ చిత్రాలు సక్సెస్ అవ్వడం లేదు. సోలోగా బాక్సాఫీస్ వద్ద సత్తా చాటాలని కొన్ని సంవత్సరాలుగా ప్రయత్నిస్తున్నా సరైన ఫలితాలు రావడం లేదు. నిజంగా అదే జరిగిన రోజు నయన్ ఇమేజ్ నాలిగింతలు రెట్టింపు అవుతుంది

## 'శంకర వర ప్రసాద్ గారు' 261 కోట్లకు పైగా వసూలు



'మన మెగాస్టార్ చిరంజీవి సంక్రాంతి సంచలనం 'మన శంకర వర ప్రసాద్గారు' 6 రోజుల క్రితం థియేటర్లలో విడుదలైనప్పటి నుంచి బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ చిత్రం రోజులు గడిచే కొద్దీ మరింత జోరుగా దూసుకెల్తుతోంది. కుటుంబ ప్రేక్షకులలో చిరంజీవికి ఉన్న అద్భుతమైన ఆదరణ, అనిల్ రావిపూడి అదిరిపోయే కథనం, విక్టరీ వెంకటేష్ ప్రత్యేక పాత్ర, కథానాయికగా నయనతార ఆకట్టుకునే నటన కలగలిసి థియేటర్లలో పండగ నెలకొంది. బిగ్ ఫిలిమ్స్ సాధించడానికి వారాలు పట్టే విజయాన్ని 'మన శంకర వర ప్రసాద్ గారు' కేవలం ఆరు రోజుల్లోనే సాధించింది. ఈ చిత్రం దేశీయంగా, విదేశాలలో అన్ని ప్రాంతాలలో కేవలం ఆరు రోజుల్లోనే బ్రేక్ ఈవెన్ సాధించింది. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే అద్భుతమైన 261 కోట్లకు పైగా గ్రాస్ రాబట్టి, 300 కోట్ల గ్రాస్ దిశగా దూసుకుపోతోంది. ఈ చిత్రం 'దే కాల్ హిమ్ ఓజీ (2.78 మిలియన్లు) ఫైనల్ సేల్స్ ని అధిగమించి, 6 రోజుల్లో 2.81 మిలియన్లకు పైగా టిక్కెట్ల అమ్మకాలను నమోదు చేసింది. ఏపీ, తెలంగాణలో అత్యధిక షేర్ వసూలు చేసిన చిత్రాలలో ఈ చిత్రం 13.85 కోట్లతో రెండవ స్థానంలో నిలిచింది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రం 14.05 కోట్ల షేర్తో అగ్రస్థానంలో ఉంది. అంతకుముందు, ఈ చిత్రం ఐదవ రోజు అత్యధిక వసూళ్ల సాధించిన చిత్రంగా నిలిచి, RRR యొక్క ఇండస్ట్రీ రికార్డును బద్దలు కొట్టింది. ఇది అనిల్ రావిపూడికి కూడా ఓవర్సీస్లో అత్యధిక వసూళ్ల సాధించిన చిత్రంగా నిలుస్తుంది.

## తెర

## 'మీనాక్షి చౌదరి'కి మంచి విజయం

అందాల మీనాక్షి చౌదరి మంచి విజయంతో కొత్త ఏడాదిలోకి గ్రాండ్ గా అడుగు పెట్టింది. సంక్రాంతి కానుకగా రిలీజ్ అయిన అనగనగా ఒక రాజు తో డీసెంట్ హిట్ అందుకుంది. ఇందులో మీనాక్షి పాత్రకు మంచి పేరొచ్చింది. మరి ఈ విజయంతో ఎలాంటి అవకాశాలు అందుకుంటుందో చూడాలి. గత ఏడాది సంక్రాంతికి కూడా అమ్మడు సంక్రాంతికి వస్తున్నాం తో భారీ విజయాన్నే అందుకుంది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఏకంగా 300 కోట్ల వసూళ్లనే సాధించింది. కానీ ఆ తర్వాత నటిగా మాత్రం బిజీ కాలేకపోయింది. అక్కడో కారణం ఉంది. ఇప్పుడే అసలు పరీక్ష.. హీరోయిన్ పరంగా ఆ సినిమా క్రెడిట్ అంతా ఐశ్వర్యా రాజేష్ కొట్టేసింది. కానీ ఆ సక్సెస్ తో ఐశ్వర్య కూడా బిజీ కాలేదు. మరి తాజా సక్సెస్ తోనైనా మీనాక్షి బిజీ అవుతుందా? అన్నది చూడాలి. కానీ లైనప్ పరంగా చూస్తే? మీనాక్షి చౌదరి హ్యాట్రిక్ విజయానికి ఒక్క అడుగు దూరంలో ఉంది. సంక్రాంతికి వస్తున్నాం , అనగనగా ఒక రాజు తో బ్యాక్ టూ బ్యాక్



విజయాలు అందుకుంది. అమ్మడి ఖాతాలో మరో విజయం పడితే హ్యాట్రిక్ నమోదైనట్లే. అందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయి. ప్రస్తుతం నాగచైతన్య హీరోగా నటిస్తోన్న మిస్టికల్ థ్రిల్లర్ వృషకర్మలో హీరోయిన్గా నటిస్తోంది. కార్తీక్ వర్మ దండు దర్శకత్వం వహిస్తోన్న ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి.

## 'గాంధీ టాక్స్' టీజర్..



శబ్దంతో నిండిన సినిమా ప్రపంచం లో సైలెంట్ ఫిల్మ్తో నిశ్శబ్దాన్ని ఆవిష్కరించనున్న జీ స్టూడియోస్ స్టోరీ టెల్లింగ్లో శబ్దంతో నిండిన సినిమా ప్రపంచంలోకి సైలెంట్ ఫిల్మ్గా రూపొందిన 'గాంధీ టాక్స్' టీజర్ వచ్చేసింది. ఇది నిశ్శబ్దం గానే కాదు.. ధైర్యంగా చేసిన ఓ ప్రయత్నంగా కనిపిస్తోంది. ప్రేక్షకులను ఆకట్టుకునేలా, దృష్టిని మరల్చనీయకుండా, మాటలతో పని లేకుండా రా ఎమోషన్స్ తో, కట్టిపడేసే దృశ్యాలతో, భావోద్వేగ ప్రపంచంలోకి ఆడియెన్స్ను ఇది ఆహ్వానిస్తోంది. ఒక డైలాగ్ కూడా లేకుండా రూపొందిన ఈ టీజర్ ప్రేక్షకుల మనసుల్లో అనేక ప్రశ్నలను లేవనెత్తు తుంది. ఉద్వేగ భరితమైన నిశ్శబ్దంతో కూడిన ఈ ఇంటెన్స్ విజువల్స్ మనసుల్లో ఓ సంఘర్షణను, అశాంతి, మార్పును సూచిస్తూ.. గాంధీ నిజంగా ఏదో చెప్పబోతున్నాడనే ఆసక్తిని కలిగిస్తోంది. ఈ టీజర్ మరింత ప్రభావ వంతంగా ప్రతి ఫ్రేమ్ను గమనించేలా, భావాలను ఫీల్ అయ్యేలా చేస్తుంది. విజయ్ సేతుపతి, అరవింద్ స్వామి, అదితి రావ్ హైదరి, సిద్ధార్థ్ జాధవ్ వంటి టాలెంటెడ్ నటీనటులు ప్రధాన పాత్రల్లో నటించిన గాంధీ టాక్స్ టీజర్, మాటలు లేకుండానే భావాలను బలంగా వ్యక్తపరిచేలా వారి నటనలోని కొత్త కోణాలను ఆవిష్కరిస్తోంది. మారుతుంది.

## బండ్ల గణేశ్ 'సంకల్ప యాత్ర'



'సంకల్ప యాత్ర' ఇది రాజకీయ యాత్ర కాదు. దైవ సంకల్పం. దేవుడికి మొక్కుకున్న మొక్కు. దేవుడు నా కోరిక తీర్చినందుకు రుణం తీర్చుకోవడానికి చేస్తున్న యాత్ర అన్నారు ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేశ్. షాద్నగర్ నుంచి తిరుమలకు 'సంకల్ప యాత్ర' ప్రారంభించారు బండ్ల గణేశ్. ఈ నేపథ్యంలో మీడియా సమావేశంలో నిర్మాత బండ్ల గణేశ్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. సంకల్ప యాత్ర.. ఇది రాజకీయ యాత్ర కాదు. దైవ సంకల్పం. దేవుడికి మొక్కుకున్న మొక్కు. దేవుడు నా కోరిక తీర్చినందుకు ఆయన రుణం తీర్చుకోవడానికి చేస్తున్న యాత్ర. ఇది రాజకీయ యాత్ర కాదు. ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేదు. నా షాద్నగర్ ప్రజలు, నాకు ఈ స్థాయి ఇచ్చి, నా జీవితానికి అర్థం చెప్పి, నేనున్నానని ముందుకు నడిపించిన దైవ సమానులు పవన్ కళ్యాణ్ గారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ నేను అడుగు ముందుకు వేస్తున్నాను. చిరంజీవి గారిని చూడాలని హైదరాబాద్ కు వెళ్లాను. ఈరోజు ఆయన నటించిన సినిమా నా థియేటర్లో ఆడుతుంది. నేను పాదయాత్ర మొదలు పెడుతున్నాను ఇది భగవంతుని ఆశీస్సులుగా భావిస్తున్నాను.

## 'ఆకాశంలో ఒక తార' నుంచి సాత్విక పరిచయం



వైవిధ్యమైన సినిమాలు, పాత్రలతో బహు భాషా నటుడిగా తనదైన గుర్తింపు సంపాదించుకున్న స్టార్ దుల్కర్ సల్మాన్. కంటెంట్ బేస్డ్ మూవీస్ ప్రేక్షకులపై ఎక్కువ ప్రభావాన్ని చూపుతాయని ఆయన గట్టిగా నమ్ముతుంటారు. ఆ నమ్మకంతో ఆయన చేస్తోన్న మరో డిఫరెంట్ మూవీ 'ఆకాశంలో ఒక తార్థ. ఈ మూవీ ఫస్ట్ లుక్, టీజర్ అందరినీ ఆకట్టుకోవటంతో పాటు సినిమాపై ఉన్న అంచనాలను మరింతగా పెంచాయి. యూనిక్ సినిమాటిక్ ఎప్రోచ్, ఇన్నోవేటివ్ స్టోరీ టెల్లింగ్తో సినిమాను రూపొందించే డైరెక్టర్ పవన్ సాధినేని ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఆకాశంలో ఒక తార్థ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థలు గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా సమర్పణలో లైట్ బాక్స్ మీడియా బ్యానర్పై సందీప్ గున్నం, రమ్య గున్నం నిర్మిస్తున్నారు. పెద్ద నిర్మాణ సంస్థలు భాగం కావటంతో సినిమా ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకుంది. ఈ ప్రముఖ బ్యానర్స్ మరో బ్రిలియంట్ టాలెంట్ను ఈ సినిమాతో పరిచయం చేస్తున్నారు. సినిమాలో నటీనటులెవరనే విషయాలను ఇంకా పూర్తిగా చెప్పకపోయినప్పటికీ విడుదలైన గ్లింప్స్ మాత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఆమె ప్రయాణంలోని నిశ్శబ్దమైన క్షణాలు, చివరల్లో దుల్కర్ తళుక్కున కనిపించటం.. వంటి విషయాలు చాలా భావాలను వ్యక్తం చేస్తున్నాయి. వైవిధ్యమైన, అర్థవంతమైన కథలను ఎంచుకునే దుల్కర్ సల్మాన్ అభిరుచికి తగ్గట్లు, డైరెక్టర్ పవన్ సాధినేని క్రియేటివిటీ కలిసి ఒక ప్రత్యేకమైన, గుర్తుండిపోయే సినిమాగా 'ఆకాశంలో ఒక తార్థ సినిమా రూపొందుతోంది.

vsp - 11_vsp - 11.qxd 1/20/2026 12:00 AM Page 1



# ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తిచేయాలి

**- జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్**

**అనకాపల్లి, జనవరి 19 (ప్రభాతవార్త) :** జిల్లాలో ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లలో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పరీక్షల నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని ఆదేశించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి, ఎక్కడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పరీక్షలు సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో పక్కాగా ఏర్పాట్లు ఉండాలని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలలో వేసవికాలం దృష్ట్యా పరిశుభ్రమైన తాగునీరు ఏర్పాటు చేయాలని జీవీఎంసీ, పంచాయతీ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షను



అమలు చేయాలని, పరీక్షా కేంద్రాలకు దగ్గరలోని జెరాక్స్ సెంటర్లను పరీక్షల సమయంలో మూసివేయాలని, పరీక్షా పత్రాలకు, తనిఖీ బృందాలకు ఎస్కార్ట్, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు తెలిపారు. జిల్లా ఇంటర్మీడియెట్ ఎడ్యుకేషను అధికారి ఎం. వినోద్ బాబు ఇంటర్మీడియెట్ పరీక్షల వివరాలు తెలియజేస్తూ 23.02.2026 నుండి 24.03.2026 వరకు ఉదయం 9.00 గంటల నుండి 12.00 గంటల వరకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు, 24.02.2026 నుండి 23.03.2026 వరకు వరకు ఉదయం 9.00 గంటల నుండి 12.00 గంటల వరకు వరకు రెండవ సంవత్సరం విద్యార్థులకు వేర్వేరు రోజులలో పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. జిల్లాలో 34 సెంటర్లు ఏర్పాటుచేయడం జరిగిందని విద్యార్థులు పరీక్షా సమయానికి ఒక గంట ముందుగా చేరుకోవాలని కోరారు. పరీక్షా కేంద్రాలలోనికి సెల్ ఫోనులు నిషేధమని, విద్యార్థులతో పాటు, సిబ్బంది ఎవరూ పరీక్షా కేంద్రంలోనికి తీసుకొనరాదని తెలియజేశారు. పరీక్షల నిర్వహణ తనిఖీ చేయుటకు ఫ్లయింగ్ స్క్వాడ్లను, సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వై. సత్యనారాయణరావు, జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి ఎం హైమావతి, ఆర్.టి.సి.డిపో మేనేజరు వి ప్రవీణ, జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడు. పోలీస్ డిపార్ట్మెంట్ మోహన్ రావు. పోస్టల్ డిపార్ట్మెంట్ కే వంశీకృష్ణ, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్, జీవీఎంసీ డిపార్ట్మెంట్, ఫైర్ డిపార్ట్మెంట్ తదితర అధికారులు హాజరయ్యారు




## తిరుగు ప్రయాణాల్లో ప్రయాణికులతో కిక్కిరిసిన బస్సులు

**(యస్ రాయవరం జనవరి 19 (ప్రభాతవార్త)**





సోమవారం సంక్రాంతి సెలవులు పూర్తి కావడంతో పట్టణాల నుండి పల్లెలకు వచ్చిన కుటుంబ సభ్యులు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు తిరుగు ప్రయాణాల్లో ప్రధాన కూడలి యస్ రాయవరం, అడ్డరోడ్డు జంక్షన్, నర్సీపట్నం రైల్వే స్టేషన్ రోడ్ ,బస్సుల కోసం బస్టాండ్ లో రైల్వే స్టేషన్లో ప్రయాణికులతో రద్దీ పెరిగింది. రద్దీ దృష్ట్యా స్పెషల్ బస్సులు వేసిన. ప్రయాణికులతో బస్సులు కిక్కిరిసాయి. విద్యార్థులు కాలేజీలు,స్కూల్లు తెరవడంతో నానా ఇబ్బంది పడ్డారు. కొన్నిచోట్ల తొక్కిసలాటలు జరిగాయి.ఈ ఏడాది గత ఏడాది కంటే పట్టణాల నుండి గ్రామాల్లో సంక్రాంతి పండుగకు ఎక్కువగా వచ్చి మూడు రోజులు పండగ ఆనందంగా కుటుంబ సభ్యులతో గడిపారు.

## కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న పప్పల చలపతిరావు..

**ఎలమంచిలి,జనవరి 19,(ప్రభాతవార్త):** పట్టణంలో ధర్మవరంలో గల శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి తీర్థ మహోత్సవ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కొటారు సాంబశివరావు,క్లస్టర్ ఇంచార్జ్ కరణం రవికుమార్, బొద్దేపు రమణ, ఆడారి రమణబాబు, ఆర్ఎస్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ రికార్డులు పరిశీలించిన డిప్యూటీ ఎంపిడిఓ

**(యస్ రాయవరం జనవరి 19 (ప్రభాతవార్త)**



మండలంలో భీమవరం గ్రామ పంచాయతీలో సంబంధిత పంచాయతీ రికార్డులను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మండలంలో అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో రికార్డులను సంబంధిత కార్యదర్శులు ఎప్పటికి కప్పుడు పూర్తి స్థాయిలో రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని ఆయా గ్రామ కార్యదర్శులు బాధ్యత వహించాలని సూచనలు సలహాలు ఇచ్చారు.లేనియెడల వారిపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి: ఎస్సై నాగకార్తీక్

**చోడవరం, జనవరి 19, ప్రభాతవార్త:** సైబర్ నేరాల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని చోడవరం ఎస్ఐ నాగ కార్తీక్ విజ్ఞప్తి చేశారు. సోమవారం చోడవరం మండలం గంధవరం గ్రామంలో సిపి ఆదేశాల మేరకు సైబర్ నేరాలపై, ఆట్రీవ చట్టం ప్రాముఖ్యతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అలాగే ఆత్మ సామాజిక కార్యకలాపాల నివారణపై అవగాహన కల్పిస్తూ.. గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు సంచరిస్తే తక్ష కు సమాచారం అందించాలన్నారు. అలాగే అలాగే సెల్ఫోన్ మోజులో పడిపోవుతున్న యువకులు తమ భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు.విద్యార్థులు విద్యాభివృద్ధిపై శ్రద్ధ చూపాలన్నారు.



## పోటెత్తిన భక్తజనం.. ఘనంగా శ్రీ కనకమాలక్ష్మీ తీర్థ మహోత్సవం..

**- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు..**

**ఎలమంచిలి, జనవరి 19, ప్రభాతవార్త:** పట్టణంలో ధర్మవరంలో గల శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి తీర్థ మహోత్సవములు ఎంతో ఘనంగా నిర్వహించారు. సోమవారం తెల్లవారు జాము నుండే భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఉత్తరాంధ్రలోనే ప్రసిద్ధిగాంచిన శ్రీ కనకమాలక్ష్మీ అమ్మవారిని దర్శించేందుకు భక్తులు బారులు తీరారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఉత్సవ కమిటీ వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఉచితంగా అన్న సమారాధనా కార్యక్రమాన్ని మధ్యాహ్నం నుండి రాత్రి వరకు నిర్వహించారు. సాయంత్రం భారీ విద్యుత్ దీపాలంకరణ మధ్య అమ్మవారి తీర్థం ఎంతో ఘనంగా నిర్వహించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలో జరగకుండా ఉండేందుకు పరవాడ డిఎస్పి విష్ణు స్వరూప్ ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ్ రావు నేతృత్వంలో పట్టణ ఎస్సై సావిత్రి రూరల్ ఎస్సై ఉపేంద్ర ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ సిబ్బందితో ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేశారు. పట్టణంలోని ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండేందుకు ప్రత్యేక పోలీసు సిబ్బందినిఏర్పాటు చేసి ట్రాఫిక్ ను పట్టణంలోకి రాకుండా మళ్లించారు.







## ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం.!

**నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త**



మండలంలోని దొంకాడ గ్రామంలో సోమవారం వెంకటేశ్వర స్వామి కళ్యాణం ఘనంగా నిర్వ హించారు. పండితులు కార్య క్రమాన్ని రమణీయంగా జరిపించారు. అనంతరం పలువురు పండితులను నాయకులను గ్రామస్తులు సన్మానిం చారు. మధ్యాహ్నం భారీ అన్నదానం చేపట్టారు. సాయంత్రం గ్రామంలో వందలాది మంది భక్తులు నడుమ ఊరేగింపు నిర్వహించారు.









## ఈనెల 19 నుండి 31 వరకు పశు వైద్య శిబిరాలు

**కసింకోట, జనవరి 19, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం రైతులు పశుపోషకుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకుంది.పశువులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతోపాటు వాటి అకాల మరణంలో జరిగే నష్టాన్ని నివారించేందుకు పశు బీమా పథకాన్ని ఒకేసారి అమలు చేసేందుకు చర్యలు చేపట్టింది.ఈ మేరకు కసింకోట మండలంలో 19వ తేదీ నుండి 31వ తేదీ వరకు పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించనున్నామని డాక్టర్ సిహెచ్ చైతన్యమని తెలిపారు. దానిలో భాగంగా ఈరోజు వెదురుపర్తి గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాన్ని వెదురుపర్తి గ్రామ సర్పంచ్ శనివాడ అరుణ, ఎంపీటీసీ కొత్తెం రాము, కూటమి నాయకులు పందల ఎల్లయ్య నాయుడు, సగరపు సన్యాసి నాయుడు,కుకల రమణ, మదిని నాయుడు, మదిని అప్పారావు, బండి రామారావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ 13 రోజులు పశువులకు ఉచిత పశు వైద్య పరీక్షలు నిర్వహించడం వలన 85 పశువులకు జ్వరము, జీర్ణ సమస్యలు, గాయాలు వంటి వాటిని చికిత్స అందజేసాము.పరాన్న జీవుల నియంత్రణ కోసం 88 ఆవులకు, దూడలకు నట్టల నివారణమందు, అంటువ్యాధుల రక్షణ కోసం 123 పశువులకు వ్యాక్సినేషన్ చేసారు.గర్భధారణ మరియు పాల ఉత్పత్తి, పసు పోషణ పై అవగాహన కల్పించడం వలన పశువుల పాల ఉత్పత్తి పెరిగి రైతులకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు.



## నేడు ప్రసన్నాంజనేయ స్వామి వార్షిక మహోత్సవము..ముస్తాబైన దేవాలయం.!

**( నక్కపల్లి/ అడ్డురోడ్డు, ప్రభాతవార్త)**



మండలంలోని ఉద్దండ పురం గ్రామంలో గల ప్రసన్నాంజనేయ వార్షిక మహోత్సవం మంగళ వారం కన్నుల వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఘనంగా ఏర్పాట్లు చేసింది. కొన్ని వందల సంవత్సరాల నుంచి సంక్రాంతి వెళ్లిన రెండో మంగళవారం ఆంజనేయ స్వామి ఉత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న నేపథ్యంలో 20వ తేదీ మంగళవారం ఉత్సవాన్ని ఈ ఏడాది నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. తెల్లవారుజాము నుంచి స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేసామని ఆలయ కమిటీ చైర్మన్ పొడగట్ల రమణ (అబ్బాయి మాస్టర్) తోపాటు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ప్రసన్నాంజనేయ స్వామి జాతర మహోత్సవానికి జరిగే కార్యక్రమాల వివరాలు 20వ తేదీ మంగళవారం ఉదయం 7 గంటల నుండి స్వామివారి ప్రత్యేక పూజా కార్యక్రమం మొదలవుతుందని అన్నారు. ఉదయం 8 30 గంటల నుండి భజనలు, "కేరళ వాయిద్యాలుతో " స్వామివారి ఉత్సవ విగ్రహం గ్రామంలో ఊరేగింపు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. సాయంత్రం 400 గంటల నుండి రాత్రి 800 గంటల వరకు సీతంపాలెం గ్రామ వారిచే" శ్రీ కృష్ణ కోలాటం " కార్యక్రమము జరుగుతుందని, రాత్రి 830 గంటల నుండి ఎం వి ఆర్ డాన్స్ ఈవెంట్, ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో" డ్యాన్స్ ఈవెంట్ " నిర్వహించనున్నారు. రాత్రి 1100 గంటల నుండి విజయనగరం వారిచే "బుర్రకథ " కార్యక్రమం లైటింగ్ ఏపీ సౌండ్స్, రాత్రి 1130 గంటల నుండి ఉద్దండపురం, సామర్లకోట, సీతారామపురం, వేమగిరి, రాజుపేట, నెల్లిపూడి, జానకయ్యపేట గ్రామలు వారిచే "తప్పెడుగుళ్లు" కార్యక్రమాలు అత్యధిక వైభవంగా జరగనున్నాయి. 21వ తేదీ బుధవారం ఉదయం నుండి కూడా స్వామివారి అన్న ప్రసాదం కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలన్నీ గ్రామంలో ఉన్న గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు, ప్రజలు సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతుందని ఆలయ చైర్మన్, కమిటీ సభ్యులు చెప్పారు. స్వామివారి దర్శనార్థం వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా స్వామివారిని దర్శించుకునేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని భక్తులు సహకరించాలని కోరారు.జాతీయ రహదారి కావడంతో ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా ఉండేటట్లు సీఐ జూరెడ్డి మురళి ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశారు.



## కోడిపందాలు పేకాట, శిబిరాలపై దాడులు

**( నక్కపల్లి, ప్రభాతవార్త)**

మండలంలోని కాగిత రేబాక సీఐ జూ రెడ్డి మురళి ఆధ్వర్యంలో లో పేకాట కోడిపందాలు శిబిరాలపై సోమవారం రాబడిన సమాచారం మేరకు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో కాగిత గ్రామంలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 15120/ స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేశామని ,ఇదే కాకుండా రేబాక గ్రామం లో కోడి కోడిపందాల శిబిరంపై దాడి చేసి ఇరువురి వ్యక్తులను అదుపులో తీసుకొని వారి వద్ద నుంచి రెండు కోళ్ళు వెయ్యి రూపాయల నగదు స్వాధీనపరుచుకున్నామని తెలిపారు.

## పట్టాభిరామ్, దీపక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నానాజీ...

**ఎలమంచిలి, జనవరి 19, ప్రభాతవార్త:** విజయవాడలోని మంగళగిరి తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టీ అధ్యక్షులు సెక్రెటరీ శిక్షణ తరగతుల్లో పాల్గొన్న ఎలమంచిలి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొర్లె సత్యనారాయణ (నానాజీ) ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు పట్టాభిరామ్, దీపక్ రెడ్లను మర్యాదపూర్వకంగా కలిశారు.



## సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న టిడిపి నాయకులు

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**

వరహా లక్ష్మీనరసింహస్వామి వారినీ పాయకరావుపేట నియోజకవర్గం చెందిన టిడిపి నాయకులు మజ్జూరి నారాయణరావు, పెదరాంబద్రపురం మాజీ సర్పంచ్ కలిగట్ల శ్రీను, మండల తెలుగు యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు, యూనిట్ ఇంచార్జ్ పడాల కోటి, కోడూరి నూకరాజు, నక్కపల్లి సీనియర్ నాయకులు కర్రీ వెంకట సత్యనారాయణ సకిలేటి నాగేశ్వరరావు మండల అధ్యక్షుడు గంటా థామస్, విశ్వనాధుని బాబ్జి, యల్లపుభద్రం, మజ్జూరి సతీష్లు సోమవారం దర్శించుకున్నారు. పాయకరావుపేట నియోజకవర్గం లో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత కి సంపూర్ణ ఆరోగ్యం ప్రసాదించాలని, నియోజకవర్గ అభివృద్ధికి ఆశీర్వదించాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేశారు.



## అంగన్వాడి కేంద్రానికి సీలింగ్ ఫ్యాన్ బహుకరణ .!

**నక్కపల్లి,**

**నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త**

మండలంలోని చిన్న దొడ్డి గళ్ళు అంగన్వాడికేంద్రానికి సీలింగ్ ఫ్యాన్ స్థానిక యూత్ రాక్స్ యాక్టివ్ బాయ్స్ హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్ సభ్యులు అంగన్వాడి కేంద్ర నిర్వాహకరాలు వై. కుమారి కి సోమవారం అందజేశారు.



## డైరెక్టర్ అనిల్ రావిపూడికి బ్రహ్మరథం పట్టిన సినీఅభిమానులు

**అనకాపల్లి జనవరి 19:( ప్రభాతవార్త)**

మెగాస్టార్ చిరంజీవి కథా నాయకుడుగా నటించిన మన శంకర వరప్రసాద్ చిత్రం సంక్రాంతి విన్నర్ గా నిలచి అన్ని ఏరియాల్లో విజయవంతంగా ప్రదర్శించబడుతున్న సందర్భంగా ఈ చిత్ర దర్శకులు అనిల్ రావిపూడి సోమవారం అనకాపల్లి రామచంద్ర థియేటర్ లో ప్రేక్షకులను కలుసుకొని తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా దర్శకులు అనిల్ రావిపూడి మాట్లాడుతూ మనశంకర వరప్రసాద్ చిత్రం అన్ని ఏరియాల్లో కొత్త రికార్డులు నెలకొల్పుతుందని, నా ప్రతి చిత్రాన్ని ఆదరిస్తున్న మీకు కృతజ్ఞతలు అంటూ అనకాపల్లి రామచంద్ర థియేటర్ లో మొదటివారం టౌన్ రికార్డు కలెక్షన్ వసూలు చేయడం సంతోషం అని అన్నారు. ఈ సందర్భంగా థియేటర్ ప్రొప్రైటర్ డి.వీ.వి. గోపాలరాజు దర్శక నిర్మాతలు సాహు గారపాటి,అనిల్ రావిపూడిను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంపిణీ దారులు అన్నపూర్ణ ఫిలింస్ సుబ్బయ్య, సురేష్ మూవీస్ వేణుబాబు, వెంకటేశ్వర థియేటర్ అధినేత మళ్ల వెంకట్రావు, సత్య నారాయణ థియేటర్ బుద్ధ శ్రీను, అనకాపల్లి చిరంజీవి అభిమాన సంఘం నాయకులు గల్లా కొండలరావు,మళ్ల శ్రీను,బొడ్డేడ శ్రీనివాస రావు,తాడి రామకృష్ణ,కొమ్మోజు రాజు వెంకటేష్ అభిమాన సంఘం నాయకులు పోలమరశెట్టి చందు, రోషన్ కుమార్, రాము,రాయి వెంకట రమణ, దర్శక నిర్మాతలను ఘనంగా సత్కరించారు.



## ఊరి పండగల్లో రాజకీయం తగదు

**అనకాపల్లి జనవరి 19:( ప్రభాతవార్త)**

ఊరి పండగల్లో రాజకీయం తగదని రాష్ట్ర గవర కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ వైసిపి 81 వ వార్డ్ ఇంచార్జ్ బొడ్డేడ శివ, 80 వ వార్డ్ ఇంచార్జ్ కె ఎం నాయుడులు స్థానిక గవరపాలెం పార్కు సెంటర్లో సోమవారం వారు మాట్లాడుతూ అనకాపల్లి పట్టణం లో గవర పాలెం, వేల్పుల వీధి, కుంచా వారి వీధి ప్రాంతాలు లో ఎన్నో ఏళ్ళుగా గౌరీ పరమేశ్వరుల పండుగ లు ఎంతో వైభవంగా ఆయా ప్రాంతాల్లో చాలా ఘనంగా నిర్వహిస్తూ రాష్ట్రం లో అనకాపల్లి కి ఎంతో పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారు. పండగలు నిర్వహిస్తున్న కమిటీల వారు ఎప్పుడూ కూడా అన్ని పార్టీల నాయకులను గౌరవిస్తూ పండుగ పాంప్లెట్ లో కూడా గెలిచిన ఓడిన కూడా అధికార పార్టీ ప్రతి పక్ష పార్టీ నేతల ఫోటో లు కూడా వేల్పుల వీధి కుంచావారి వీధి పాంప్లెట్ లలో కూడా అదే గౌరవం పాటిస్తున్నారు. గత ఏడాది కూడా మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ ఫోటో కానీ, మాజీ ఎంపీ కాండ్రేగుల సత్యవతి ఫోటో కానీ, వైసిపి అనకాపల్లి నియోజకవర్గ సమన్వయ కర్త మలశాల భరత్, కానీ ప్రస్తుత అనకాపల్లి పార్లమెంట్ నియోజక వర్గ సమన్వయ కర్త బొడ్డేడ ప్రసాద్ ఫోటో కానీ వెయ్యక పోవడం వల్ల వైసిపి నాయకులు గా మాకు ఎంతో ఆవేదన కలిగిస్తుందన్నారు. ఏ పార్టీ కి అధికారం శాశ్వతం కాదు. ఎవ్వరు అధికారం లో ఉన్నా కమిటీ సభ్యులు మాత్రం అన్ని పార్టీల నాయకులను గౌరవం గా చూడాలి. యిది కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న పండగ కాదు. మన గవర పాలెం పండగ అందరి పండగ. రాష్ట్రం లో ఎంతో పేరున్న పండగ. యింత గొప్ప పండగ వివాద రహితంగా చూడవలసిన భాధ్యత అందరిది అని అన్నారు. ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.



## ఉచిత పశుఆరోగ్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**అనకాపల్లి, జనవరి 19 (ప్రభాతవార్త) :**

జిల్లాలో పశు ఆరోగ్య శిబిరాలను ఈ నెల 19వ తేదీ నుంచి 31వ తేది వరకు నిర్వహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాల గోడ,కర పత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాడి రంగంలో అభివృద్ధి సాధించాలంటే పశువులు ఆరోగ్యంగా ఉండాలన్నారు. అప్పుడే ఉత్పాదకత పెరిగి రైతు ఆర్థికంగా బలోపేతం అవుతారన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా జిల్లాలో ఈనెల 19వ తేదీ నుండి 31వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తోందన్నారు. పశు పోషకుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా జిల్లాలో 487 ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. పశు పోషకులకు నాణ్యమైన వైద్య సేవలు, వ్యాధి నివారణ, అవగాహన కార్యక్రమాలు ఉచితంగా అందిస్తారన్నారు. ఉచిత పశు ఆరోగ్య శిబిరాలలో అనేక కార్యక్రమాలను రైతులకు వివరించడం జరుగుతుందని, పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. మరిన్ని వివరాల కొరకు దగ్గర లోని పశు వైద్యశాలలు లేదా రైతు సేవా కేంద్రాలను సంప్రదించవచ్చన్నారు.కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వై.సత్యనారాయణ రావు, జిల్లా పశు సంవర్ధక శాఖా అధికారి మోహన్ రావు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## సఖి వన్ స్టాప్ సెంటర్ వాహనాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**అనకాపల్లి జనవరి 19; ప్రభాతవార్త)**

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అనకాపల్లి లో నిర్వహిస్తున్న సఖి వన్ స్టా ప్ సెంటర్ కు కేటాయించిన ప్రత్యేక వాహనాన్ని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సోమవారం కలెక్టర్ కార్యాలయం ఆవరణలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు, బాలికలు ఎదుర్కొనే హింస, వేధింపులు, వివక్ష వంటి సమస్యలకు తక్షణ సేవలు అందించడంలో సఖి వన్ స్టాప్ సెంటర్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. కొత్తగా ప్రారంభించిన ఈ వాహనం ద్వారా బాధితులకు తక్షణ చేరువ, కౌన్సిలింగ్, వైద్య, పోలీస్, న్యాయ సహాయం వంటి సేవలను వేగవంతంగా అందించవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పథక సంచాలకులు ఎస్ సూర్య లక్ష్మీ, సీనియర్ అసిస్టెంట్ మోహినుద్దీన్, సబ్ ఇన్స్పెక్టర్ రాములమ్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శంకర్ వరప్రసాద్ చిత్రయూనిట్ కు ఘనస్వాగతం

**అనకాపల్లి,రూరల్ 19:(ప్రభాతవార్త)**

అనకాపల్లి పట్టణానికి మెగాస్టార్ కొణిదెల చిరంజీవి నటించిన మన శంకర్ వరప్రసాద్ చిత్రయూనిట్ సభ్యులు విచ్చేశారు. చిత్రం విడుదలై ఘనవిజయం సాధించిన సందర్భంలో స్థానిక రామచంద్ర థియేటర్ లో ప్రదర్శించపడుతున్న సందర్భంలో ఆ చిత్ర దర్శకులు అనిల్ రావిపూడి, నిర్మాత సాహు గారపాటి చిత్ర బంధం సభ్యులకు ఘనస్వాగతం లభించింది. ఈ సందర్భంగా అనిల్ రావిపూడి మాట్లాడుతూ రానున్న రోజుల్లో కచ్చితంగా అక్కినేని నాగార్జున తో ఒక అద్భుతమైన చిత్రాన్ని తెరకెక్కించాలని గాలిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు గల్లా కొండలరావు, బొడ్డేడ శ్రీనివాసరావు, మళ్ళ శ్రీనివాసరావు, వెంకటేష్ ఫాన్స్ చందు పెద్ద ఎత్తున ప్రేక్షకులు, థియేటర్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

